
'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10
సంచిక: 149

శనివారం 19-8-2017

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



కాల్ డ్రాప్స్‌పై కఠిన చర్యలు

ప్రమాణాలు పాటించకుంటే రూ.10 లక్షల దాకా జరిమానా - బిజినెస్‌లో



అత్యుత్తమ ప్రధాని.. మోదీ

ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 349 సీట్లన్న ఇండియా టుడే సర్వే -13లో



ఉత్తరాదిన వరద బీభత్సం

యూపీ, బిహార్‌లో 155 మంది మృతి

- 13లో

నేడు కోస్తాలో భారీ వర్షాలు

మూడు రోజులు వానల జోరు

- 2లో

చర్చలు విఫలం

పళని, పన్నీర్ మధ్య కుదరని సయోధ్య

- 13లో

పక్కా స్కెచ్‌తో

ప్రలోభ పర్వం..

నంద్యాలలో ఓటమి భయంతో టీడీపీ అక్రమాలు



గాజులపల్లిలో ఎన్నికల అధికారులు సీజ్ చేసిన కంటెయినర్

- నోట్ల కట్టలతో ఓటర్లను లొంగదీసుకునే వ్యూహం
- దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురిచేసే యత్నం
- అన్ని అభాండాలనూ ప్రతిపక్షంపై మోపే పథకం
- డబ్బు పంపిణీ షురూ..ఓటుకు రూ.5వేలు నుంచి రూ.10వేలు
- అధికారాన్ని అడ్డుపెట్టుకుని యథేచ్ఛగా పంపిణీ
- పోలీసులకు సమాచారం ఇచ్చినా అటువైపు వెళ్లని వైనం
- రాష్ట్ర నలుమూలల నుంచి ఈ ఒక్కరోజే వందల కోట్లు రాక
- నోట్ల కట్టలను చూసి ముక్కున వేలేసుకుంటున్న అధికారులు

సాక్షి ప్రతినిధి, కర్నూలు

నంద్యాల ఎన్నికల తేదీ దగ్గర పడే కొద్దీ అధికారపక్షం నిజస్వరూపం మరింత స్పష్టంగా బయటపడుతోంది. డబ్బు, దౌర్జన్యాలు, అభాండాలు.. ఈ మూడు అంశాలను ఆధారం చేసుకుని ఈ ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలవడానికి అది పావులు కదుపుతోంది. గెలవడానికి గల అవకాశాలు సన్నగిల్లుతున్నాయని గ్రహించిన అధికారపార్టీ అడ్డదారులను ఆశ్రయిస్తోంది. ప్రతిపక్షనేత, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదిరోజులుగా వాడవాడలా తిరుగుతూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తుండడం, పెద్ద ఎత్తున ప్రజాస్పందన కనిపిస్తుండడంతో పరిస్థితి చేయి దాటిపోతోందని అధికారపార్టీ డబ్బు, దౌర్జన్యాలను, అభాండాలను అస్త్రాలుగా చేసుకుంటోంది. అభిమానంతో హాజరవుతున్న జనాన్ని, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడానికి అనేక ఎత్తులు వేస్తోంది. జేబులో మూడువేలు, నాలుగు వేలు

మిగతా 2వ పేజీలో ▶

నంద్యాలలో కంటెయినర్ హడావుడి

- నగదు వస్తోందని ఈసీకి ఫిర్యాదులు
- తనిఖీ చేసిన పోలీసులు, అధికారులు
- డబ్బులు లేవని తేల్చిన అధికారులు
- మరో బస్సు, రెండు ఇన్నోవాలను వదిలేశారు!
- ఫిర్యాదు చేసిన వారిపైనే కేసు నమోదు చేస్తామంటున్న పోలీసులు

2 లో

ఇన్ఫోసిస్‌కి సిక్కా షాక్!



సీఈవో, ఎండీ పదవికి అర్ధంతరంగా గుడ్‌బై

- నారాయణమూర్తే కారణమన్న ఇన్ఫీ బోర్డు
- తాత్కాలిక చీఫ్‌గా యూబీ ప్రవీణ్‌రావు
- పూర్తిస్థాయి సీఈవో నియామకానికి డెడ్‌లైన్.. వచ్చే ఏడాది మార్చి
- 13 శాతంపైగా కుప్పకూలిన షేరు ధర

- బిజినెస్‌లో

నేటి నుంచి చంద్రబాబు ప్రచారం

23న నంద్యాలలో సెలవు

- వివరాలు 6లో

కొత్త 50 నోటు



త్వరలో చలామణిలోకి

- నోటుపై హంపి రథం, స్వచ్ఛభారత్ లోగో, గాంధీ బొమ్మ, అశోక స్తంభం

- బిజినెస్‌లో

శుక్రవారం నంద్యాల దేవనగర్ రోడ్‌షోలో పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను చూపుతున్న వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్



దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా

ఓటు వేయండి

నంద్యాల ప్రజలకు ప్రతిపక్ష నేత జగన్ పిలుపు

- చంద్రబాబు అలవిగాని హామీలతో అందరినీ మోసం చేశారు
- పేదలకు కట్టించే ఇళ్లలోనూ దోపిడీకి ప్రణాళిక
- మేం అధికారంలోకి రాగానే పేదలకు ఉచితంగా ఇళ్లు ఇస్తాం
- ప్రజలతో పని ఉంటేనే బాబు నోటి వెంట వాగ్దానాలు
- ధర్మం వైపు నిలబడి శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించండి
- పదో రోజు రోడ్‌షోలో ప్రతిపక్ష నేత జగన్ పిలుపు

5 లో

మార్పుకు నాంది పలకండి

బలిజల ఆత్మీయ సమావేశంలో కాపులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు

6 లో

22 నుంచి సాక్షి ఎడ్జ్ ఆధ్వర్యంలో

స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ

సాక్షి, హైదరాబాద్: ఏ భాషలోనైనా మన అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తం చేయాలంటే చక్కటి నైపుణ్యం ఉండాలి. ఇంగ్లీష్‌లో అలాంటి ప్రావీణ్యాన్ని సంపాదించేందుకు 'సాక్షి ఎడ్జ్' ఆధ్వర్యంలోని స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ దోహదం చేస్తుంది. మీలో అంతర్గతంగా నిక్షిప్తమై ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి, ఇంగ్లీష్‌పై పట్టు సాధించే దిశగా మిమ్మల్ని నడిపిస్తుంది. ఇంగ్లీష్ నేర్చుకోవాలనే తపన ఉన్న వారికి 'సాక్షి ఎడ్జ్' వినూత్న శిక్షణ అందజేస్తుంది. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి విజేతలుగా నిలబెడుతుంది. ఈ స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులో భాషా పరిచయంతో పాటు, ఉచ్చారణలో దొర్లే తప్పులు, ఫ్లూయెన్సీ లింకింగ్‌ను అధిగమించడం, గ్రామర్ వంటి ముఖ్య అంశాలలో శిక్షణనిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు. తరగతులు 22వ తేదీ (మంగళవారం) నుంచి ప్రారంభమవుతాయి.

కాలపరిమితి: ఆగస్టు 22వ తేదీ నుంచి 30 రోజుల పాటు
వేళలు: సాయంత్రం 5.00 గంటల నుంచి 7.00 గంటల వరకు
కోర్సు ఫీజు: రూ.4,600
రిజిస్ట్రేషన్లు, తరగతులు: సాక్షి ప్రధాన కార్యాలయం, సాక్షి టవర్స్, రోడ్ నం.1, కేర్ ఆస్పత్రి సమీపంలో, బంజారాహిల్స్, హైదరాబాద్.
వివరాలకు: ఫోన్ నంబర్ 9603533300లో (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు) లేదా sakshiedge@gmail.comకు మెయిల్ చేయవచ్చు.

మోడల్ స్కూళ్ల సిబ్బంది జీతాలు విడుదల

సాక్షి, అమరావతి: మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి చెల్లించాల్సిన 3 నెలల జీతాలకు సంబంధించి బడ్జెట్‌ను ప్రభుత్వం విడుదల చేసినట్లు ఏపీ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మురళీమోహన్, ఎన్.బోసుబాబులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే, జూన్, జులై నెలల జీతాల కోసం రూ. 41.22 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

వ్యాక్సిన్ వికటించి 13 ఏళ్ల బాలిక మృతి!

- గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఘటన
- పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రుల ఫిర్యాదు
- వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శికి హెచ్‌ఆర్సీ నోటీసులు


కత్తి చెంచమ్మ మృతదేహం

అంబేద్కర్‌నగర్ (తాడేపల్లి రూరల్)/అమరావతి/హైదరాబాద్: గుంటూరు జిల్లా తాడేపల్లి పట్టణంలోని యానాదుల కాలనీలో ఎం.ఆర్.వ్యాక్సిన్ వికటించి శుక్రవారం తెల్లవారుజామున కత్తి చెంచమ్మ (13) అనే బాలిక మృతి చెందింది. ఈ మేరకు తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కత్తి రమణయ్య, కోటమ్మల ముగ్గురు సంతానంలో పెద్దదైన చెంచమ్మ స్థానిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. చెంచమ్మకు తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పాఠశాల నుంచి ఇంటికొచ్చిన బాలిక సాయంత్రం తలనొప్పి, చలి, జ్వరం తదితర లక్షణాలతో నీరసపడింది. ఆమెను అందుబాటులో ఉన్న ప్రైవేటు ఆస్పత్రులకు తరలించగా రూబెల్లా వ్యాక్సిన్ ఇచ్చినందున తాము వైద్యం చేయలేమని తిరస్కరించారు. చివరికి 108కు సమాచారం అందించగా వైద్య సిబ్బంది చెంచమ్మను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే బాలికకు వ్యాక్సిన్ వేసే సమయానికి ఆమె జ్వరం, తలనొప్పితో బాధపడుతోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. అనారోగ్యం ఉన్నప్పుడు వ్యాక్సిన్ వేయొచ్చా లేదా అన్న విషయంపై ఎవరూ సమాధానం చెప్పడం లేదని వాపోయారు.

నిపుణుల కమిటీ పరిశీలన..

బాలిక మృతి విషయం తెలుసుకున్న ఇన్‌చార్జి జిల్లా వైద్యశాఖ అధికారి టి.రమేష్‌తో పాటు ఏడుగురు సభ్యులతో కూడిన నిపుణుల బృందం బాలిక నివసించే ప్రాంతాన్ని పరిశీలించింది. శరీరం, కాళ్లపై విష పురుగులు ఏమైనా కుట్టి ఉంటాయా అన్న విషయంపై ఆరా తీసింది. చివరికి పోస్టుమార్టానికి ఆదేశించింది. దీనిపై ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోను వివరణ కోరగా వ్యాక్సిన్ ప్రభావంతో బాలిక మృతి చెందినట్లు తాము భావిస్తున్నట్లు చెప్పారు. ఇతర వివరాలు పోస్టుమార్టం రిపోర్టు ద్వారా వెల్లడవుతాయన్నారు. బాలిక మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర బాలల హక్కుల సంఘం గౌరవాధ్యక్షుడు అచ్యుతరావు రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ)కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన కమిషన్ అక్టోబరు 19 కల్లా ఈ కేసుకు సంబంధించిన సమగ్రమైన నివేదికను అందజేయాలని ఆదేశిస్తూ వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. అయితే చెంచమ్మ మృతికి మీజిల్స్, రుబెల్లా టీకాకు ఎటువంటి సంబంధం లేదని ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ అరుణ కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హెచ్‌ఐవీ సిరంజితో సూపరింటెండెంట్‌పై వైద్యుని దాడి

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో కలకలం


దాడికి ప్రయత్నించిన డేవిడ్‌రాజ్

ప్రొద్దుటూరు క్రైం : వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం మధ్యాహ్నం మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీప్రసాద్‌పై హెచ్‌ఐవీ రక్తం కలిగిన సిరంజితో సివిల్ సర్జన్ డేవిడ్‌రాజ్ దాడి చేయడం కలకలం రేపింది. వార్డులో ఉన్న ఓ హెచ్‌ఐవీ రోగి నుంచి రక్తాన్ని సేకరించి అతను సూపరింటెండెంట్‌పై దాడికి పాల్పడ్డాడు. డేవిడ్‌రాజ్ ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన రోజూ కర్నూలు జిల్లా నంద్యాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి గురువారం ఆయన ఆపరేషన్ చేసి ఆర్థో వార్డులో చేర్పించారు. తిరిగి శుక్రవారం వార్డుకు డాక్టర్ రాగా అతను కనిపించలేదు. సిబ్బందిని అడిగితే తెలియదన్నారు. దీంతో డేవిడ్‌రాజ్ విషయాన్ని ఆర్‌ఎంఓ డేవిడ్ సెల్వరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు.

హెచ్‌ఐవీ రక్తం సిరంజితో దాడి..: అనంతరం ఓపీలోకి వెళ్లిన డేవిడ్‌రాజ్.. అక్కడ సూపరింటెండెంట్ లక్ష్మీప్రసాద్‌పై తన వెంట తెచ్చుకున్న సిరంజితో దాడిచేశారు. లక్ష్మీప్రసాద్ అడ్డుకోవడంతో సిరంజిలో ఉన్న రక్తం ఆయన వీపుపై పడింది. వెంటనే కొందరు సిబ్బంది స్పందించి రక్తం పడిన ప్రదేశాన్ని వెంటనే శుభ్రం చేశారు. తనకు సూది గుచ్చుకోలేదని, కేవలం రక్తం మాత్రమే చొక్కాపై పడిందని లక్ష్మీప్రసాద్ తెలిపారు. విషయం తెలియడంతో డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సీఐ సదాశివయ్య ఆస్పత్రికి వచ్చి డేవిడ్‌రాజును విచారించారు. పేషెంట్ వెళ్లిపోవడంతో మానసికంగా ఒత్తిడికి గురయ్యానని, సూపరింటెండెంట్‌కూ ఆ బాధ తెలియాలనే అలా చేశానని చెప్పినట్లు సమాచారం. దాడిని ఖండిస్తూ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది విధులను బహిష్కరించి డేవిడ్‌రాజ్‌పై కేసు నమోదు చేయాలని ధర్నా చేశారు. డీసీహెచ్‌ఎస్ జయరాజ్ ఆస్పత్రికి చేరుకుని విచారించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని అంతవరకు అతన్ని సెలవుపై వెళ్లమని చెప్పారు.

పక్కా స్కెచ్‌తో ప్రలోభ పర్వం..

▶ మొదటి పేజీ తరువాయి

ఉన్నవారిని కూడా పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించడం, కేసులు పెట్టడం అందులో భాగమేనని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. హోటల్‌లో కూర్చుని భోజనం చేస్తున్నవారిపైన కూడా దౌర్జన్యం చేయడం అధికారపార్టీ దుర్మార్గాలకు పరాకాష్ట అని వారు విమర్శిస్తున్నారు. అదే సమయంలో తెలుగుదేశం పార్టీ నేతలు విచ్చలవిడిగా బరితెగించి మరీ డబ్బు పంపిణీకి తెగబడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. మరీ ఘోరమైన విషయమేమిటంటే పోలీసుల వ్యాన్లలోనే టీడీపీ కౌన్సిలర్లు తిరుగుతున్న విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోందని వైఎస్సార్సీపీ నేతలంటున్నారు. మంత్రుల వాహనాలలో కూడా డబ్బు సరఫరా జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారంనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నంద్యాల పర్యటనకు రానున్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికే హామీల వర్షం కురిపించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడంతో కొత్త హామీలు ఇవ్వలేరు కనుక ప్రతిపక్షంపై అభాండాలు వేసేందుకు స్వయంగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగుతున్నారని వైఎస్సార్సీపీ నేతలు విమర్శిస్తున్నారు.

సోదాలు.. స్వాధీనాలు.. అభాండాలు

ఎన్ని ప్రలోభాలకు గురిచేస్తున్నా ఓటర్ల నుంచి సానుకూల స్పందన రాకపోవటంతో అధికారపార్టీ నేతలు త్రిముఖ వ్యూహాన్ని రచించారు. విచ్చలవిడిగా డబ్బు పంచడం, దౌర్జన్యాలతో అందరినీ భయభ్రాంతులకు గురిచేయడం, అన్ని రకాల అభాండాలను ప్రతిపక్షంపై మోపడం వంటి అక్రమ మార్గాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికే రకరకాల పద్ధతుల్లో నంద్యాలకు చేర్చిన కోట్ల రూపాయలను శుక్రవారం వెలికి తీశారు. నంద్యాల పరిధిలో రహస్యప్రాంతాల్లో దాచి ఉంచిన డబ్బును ఓటర్లకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. డబ్బుల పంపిణీ ప్రారంభించటంతో మరింత నగదు అవసరం అవుతుందని రాష్ట్ర రాజధాని నుంచి కూడా భారీ ఎత్తున నగదును నంద్యాలకు దిగుమతి చేసుకుంటున్నారు. తాము డబ్బులు పంపిణీ చేసుకునేందుకు వీలుగా ముందస్తు పథకం ప్రకారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరుపున ఓటర్లకు డబ్బులు పంచుతున్నట్లు ప్రచారం చేయించారు. అందులో భాగంగా నంద్యాలలో ఉన్న కొందరిని పోలీసుల ద్వారా పట్టుకున్నారు. వారి నుంచి భారీ ఎత్తున నగదుని స్వాదీనం చేసుకున్నట్లు ప్రచారం చేయించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పార్టీతో సంబంధం లేని వ్యక్తులను సైతం అదుపులోకి తీసుకుని పెద్ద ఎత్తున హడావుడి చేశారు. వీరి నుంచి రూ.4.02లక్షలు స్వాదీనం చేసుకున్నారు. ఈ మొత్తంలో అనేక మంది సొంత అవసరాల కోసం తెచ్చుకున్న డబ్బులు కూడా ఉన్నాయి. అయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా డబ్బులు పంచుతున్నట్లు తమ అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేయించారు. వైఎస్సార్సీపీ సానుభూతిపరులను లక్ష్యంగా చేసుకుని వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ సోదాల్లో బంగారాన్ని తాకట్టు పెట్టుకుని తెచ్చిన మొత్తాన్ని కూడా సీజ్ చేశారు. ఆధారాలు చూపించినప్పటికీ పట్టించుకోలేదు. ఒకవైపు అధికారపార్టీ విచ్చలవిడిగా డబ్బుల మూటలు వెదజల్లుతుంటే... వీటి వైపు కన్నెత్తి చూడని అధికారులు, మరోవైపు పదివేలు, ఇరవైవేలు పట్టుకుంటూ హడావుడి చేస్తున్నారు. ఇక ప్రతిపక్ష నాయకులు బస చేస్తున్న లాడ్జిలల్లో ఇప్పటికే రెండు, మూడు సార్లు సోదాలు నిర్వహించిన అధికారులు... అధికారపార్టీ బస చేసిన లాడ్జీలల్లో మాత్రం కనీసం సోదాలు నిర్వహించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

టీడీపీ నేతల బరితెగింపు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు... అధికారయంత్రాంగం దృష్టిని మళ్లించి టీడీపీ నేతలు డబ్బులు, గృహోపకర వస్తువులు వంటివి పంపిణీ ప్రారంభించారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం గోస్పాడు మండల పరిధిలో డబ్బుల పంపిణీ ప్రారంభించారు. రాయలసీమ జిల్లాకు చెందిన ఎంపీ, మరో మాజీ ఎంపీ కలిసి ప్రచారం చేస్తున్నట్టు నటిస్తూనే నగదు పంపిణీ కానిచ్చేశారు. ఓటుకు రూ.2వేల నుంచి రూ.5 వేల వరకు పంపిణీ చేశారు. గోస్పాడుకు చెందిన ఓ వ్యాపారి నివాసంలోని 10 ఓట్లకు రూ.5వేల చొప్పున ఇచ్చినట్లు ఆ వ్యక్తి మీడియాకు సమాచారం ఇచ్చారు. అదే వధంగా నంద్యాల రూరల్ పరిధిలో నూనెపల్లి పరిధిలోని ఠాగూర్ స్కూల్ పరిసర ప్రాంతంలోని ఓటర్లకు మొదటి విడతగా రూ.2వేల చొప్పున పంపిణీ చేశారు. ఇంకా కానాల, బాబానగర్‌లో విస్తృతంగా డబ్బులు పంపిణీ చేశారు.

పట్టణంలో వీధి వీధిన పంపిణీ జాతర

నంద్యాల పట్టణం వీధికి 5 మంది చొప్పున ఇంటింట తిరిగి డబ్బులు పంపిణీ చేయటం కనిపించింది. దేవనగర్, 25వ వార్డు పరిధిలో నగదుతో పాటు ఉచితంగా భీమా చెల్లించి చంద్రన్న భీమా కార్డులు పంచిపెట్టారు. 10వ వార్డు పరిధిలో టీడీపీ నేతలు ఆటోల్లో డబ్బులు తీసుకుని ఇంటింటికి తిరిగి డబ్బులు పంచిపెట్టారు. ఇక్కడ కొందరికి రూ.3వేలు, మరి కొందరికి రూ.వెయ్యి చొప్పున ఇవ్వటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటున్న వారికి రూ.3వేలు ఇచ్చి... పేదవారైన తమకు వెయ్యి రూపాయలు ఇస్తారా? అంటూ ఓ మహిళా ఓటరు టీడీపీ నేతలు ఇచ్చిన వెయ్యి రూపాయలను విసిరి కొట్టినట్లు తెలిసింది. 14వ వార్డులో పద్మావతి ఆర్చ్ సెంటర్ ప్రాంతంలో టీడీపీ నేతలు ఇంటింటికి తిరిగి పార్టీ గుర్తు ఉన్న స్టిక్కర్లతో పాటు రూ.2వేల నోట్లను పంపిణీ చేశారు. 15 వ వార్డు పరిధిలో నివసిస్తున్న బుడజంగాల ఓటర్లకు డబ్బులు పంచిపెట్టటం కనిపించింది. 18వ వార్డు పరిధిలో సాయంత్రం నుంచి వీధికి 5 మంది చొప్పున డబ్బులు పంపిణీ చేశారు. 19వ వార్డులో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు గ్రూపులు ఓటర్లకు నోట్లు ఇచ్చి సైకిల్‌కు ఓటెయ్యాలని చెప్పినట్లు స్థానికులు తెలిపారు. 29వ వార్డులో ఇదే తరహా డబ్బు పంపిణీ జరిగింది. 41వ వార్డులో ఐరన్ బాక్సులతో పాటు నగదు ఇచ్చినట్లు రజకులు కొందరు చెప్పుకుంటూ వెళ్లటం కనిపించింది.

నంద్యాలకు భారీగా డబ్బు మూటలు..

ఓ వైపు కార్యకర్తలు డబ్బులు పంపిణీ చేస్తుంటే... మరో వైపు కొందరు పోలీసుల సహకారంతో వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున డబ్బు మూటలు దిగినట్లు ఇంటలిజెన్స్ అధికారి ఒకరు చెప్పారు. నెల్లూరు నుంచి వస్తున్న ఓ వ్యానును ఆపి తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా... వెంటనే ఓ మంత్రి నుంచి ఫోన్ రావటంతో ఆ అధికారి విడిచి వెళ్లిపోయినట్లు వెల్లడించారు. అదే విధంగా మరో బొలేరో వాహనాన్ని తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా అందులో ఉన్న టీడీపీ నాయకుడు బూతులు తిట్టినట్లు అధికారులు కన్నీరు పెట్టుకున్నారు. రాజధాని నుంచి మరో వాహనాన్ని పోలీసులు ఆపేందుకు ప్రయత్నించినా... డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయినట్లు అధికారి ఒకరు తెలిపారు. ఇలా అధికారపార్టీ నేతలు నంద్యాల ఓటర్లను కొనుగోలు చేసుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి శుక్రవారం ఒక్కరోజే సుమారు 200 కోట్లకుపైగా నంద్యాలకు చేరుకున్నట్లు నిఘా వర్గాల సమాచారం. నంద్యాలలో నిబంధనలకు విరుద్ధంగా కళ్లెదుటే డబ్బులు పంపిణీ చేస్తున్నా అధికారులు నోరెత్తలేని పరిస్థితి. నగదు పంపిణీపై ఎన్నికల సంఘం అధికారపార్టీ నేతలపై గట్టి చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

నంద్యాలలో కంటెయినర్ హడావుడి

సాక్షి ప్రతినిధి, కర్నూలు

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నంద్యాలకు భారీగా డబ్బులు వస్తున్నాయని సమాచారం అందడంతో గాజులపల్లె వద్ద ఓ కంటెయినర్‌ను పోలీసులు శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో) కార్యాలయం వద్దకు తీసుకెళ్లి...అక్కడ తాళాన్ని పగలపెట్టి కంటెయినర్‌ను తెరిచారు. అందులో కూరగాయలు, వంటసామాగ్రి ఉందని గుర్తించారు. పంచనామా రాసి మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అది సీఎం ప్యాంట్రీ వాహనమని అందులోని వారు చెబుతున్నారు. కానీ దానిపై పోలీసు వాహనం అని రాసి ఉంది. వాస్తవానికి ఈ వాహనం ఏపీఎస్ఆర్టీసీది కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై కూడా దర్యాప్తు చేస్తామని అధికారులు అంటున్నారు. అయితే, ఈ వాహనంతో పాటు ఒక మహారాష్ట్ర బస్సు, రెండు ఇన్నోవాలు కూడా ఉన్నాయని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ వాహనాలు ఎక్కడకు వెళ్లాయని ప్రశ్నిస్తున్నారు. ఆ వాహనాలను కూడా తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మరోవైపు ఈ మొత్తం వ్యవహారంపై ఫిర్యాదు చేసిన వారిపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. తప్పుడు ఫిర్యాదు చేసి సీఎం భద్రతా వాహనాన్ని తనిఖీ చేయించిన వ్యవహారంపై సంబంధిత వారిపై కేసులు నమోదు చేస్తామని అంటున్నారు.

ఆ రెండు వాహనాలు ఏమయ్యాయి?

నంద్యాలకు సమీపంలోని గాజులపల్లె మిట్ట వద్ద పట్టుబడిన ముఖ్యమంత్రి వంట వాహనం సృష్టించిన కలకలంపై ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అసలక్కడ పట్టుబడిన మూడు వాహనాల్లో ఒకదాన్నే ఎందుకు తనిఖీ చేశారు? మిగతా రెండింటినీ ఏ తనిఖీ లేకుండా గుట్టుచప్పుడు కాకుండా ఎందుకు పంపారు? తనిఖీ చేసిన సీఎం వంట వాహనంలో ఏమీ లేదని తేల్చడానికి గంటకుపై హైడ్రామా చేయాల్సిన అవసరం ఏమొచ్చింది. స్థానికుల కథనం ప్రకారం గాజులపల్లె మిట్ట వద్ద సీఎం ప్యాంట్రీ వాహనంతో పాటు ఒక ఇన్నోవా, మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఒక బస్సును ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ ఆపారు. వాటిని అక్కడికక్కడే తనిఖీ చేయాలని అక్కడ గుమిగూడిన స్థానికులు అధికారులపై ఒత్తిడి తెచ్చారు. కానీ పోలీసులు, అధికారులు దానికి అంగీకరించలేదు. పైగా స్థానికులను చెదరగొట్టేందుకు పోలీసులు నానా హైరానా పడ్డారు. వాహనాలను ఆర్డీవో ఆఫీసుకు తరలిస్తామని చెప్పారు. అప్పటికే మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న వాహనాన్ని, ఇన్నోవాను ముందుకు కదలించారు. ప్రజల మధ్య మాత్రం ప్యాంట్రీ కంటైనర్ వాహనం అలాగే ఉంచారు. ఆ తర్వాత దాన్ని ఆర్డీవో ఆఫీసుకు తరలించి తనిఖీ చేసి, ఏమీ లేవని తేల్చారు. కంటైనర్‌తో వచ్చిన ఇన్నోవా, మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు మాత్రం అప్పటికే కన్పించకుండా పోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. ఈ మూడు వాహనాలు విజయవాడలోని సీఎం నివాసం నుంచే బయల్దేరాయా? కేవలం కంటైనర్‌ను మాత్రమే పట్టుకుని ప్రజలను పక్కదారి పట్టించారా? మిగిలిన రెండు వాహనాల్లో గుట్టుచప్పుడు కాకుండా డబ్బు తరలించారా? అనేది ప్రతిపక్ష పార్టీల అనుమానం. ఈ కోణంలో దర్యాప్తు చేయాలనేది వారి డిమాండ్. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ అధికార పార్టీలో ఓటమి భయం పెరిగిందని రాజకీయ విశ్లేషకులంటున్నారు. అందుకే అధికార పార్టీ గెలుపుకోసం అన్ని మార్గాలను అన్వేషిస్తోందని తాజా సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణ తన పర్యటనలో బాహాటంగా నగదు కట్టలు పంపిణీ చేసిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. సర్వేల పేరుతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నారన్న ఆరోపణలు కోకొల్లలు. ఇలాంటి నేపథ్యంలో డబ్బు పంపిణీకి టీడీపీ చేస్తున్న సన్నాహాలను వైఎస్సార్ కాంగ్రెస్ ముందే పసిగట్టింది. దీనిపై నిఘా పెంచాలని రెండు రోజులుగా డిమాండ్ చేస్తోంది. ఈ కోణంలోనే ఎన్నికల సంఘం నిఘా పెంచింది. సీఎం కార్యాలయం నుంచి బయల్దేరిన వాహనాల్లో డబ్బు తరలిస్తున్నారనే సమాచారం ఈ విధంగానే ఎన్నికల కమిషన్‌కు వచ్చి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. పారదర్శకంగా అన్ని వాహనాలను తనిఖీ చేసి ఉంటే, వాస్తవం వెలుగులోకి వచ్చేది. కానీ రెండు వాహనాలను గుట్టుచప్పుడు కాకుండా పంపించి, నాటకీయంగా సీఎం వంటవాహనాన్ని తనిఖీ చేసి, ఏమీ లేదని తేల్చిందనేది విపక్షాల ఆరోపణ. మూడు వాహనాలు ఒకే శ్రేణిలో నంద్యాలకు వస్తున్నాయనేది స్పష్టంగా తెలుస్తోంది. అలాంటప్పుడు అక్కడికక్కడే తనిఖీ చేసి ఉంటే అసలు కథ బయటకు వచ్చేదేమో అని ప్రజలు అనుకుంటున్నారు. నిష్పక్షపాతంగా ఉంటే, ఈ విధంగానే తనిఖీ చేసి ఉండేవాళ్ళు. 2013లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ ఎన్నికల ప్రచారానికి వెళ్ళారు. అప్పుడు పోలీసులు ఆమె వాహనాన్నే కాదు, దుస్తులు ఉన్న సూట్‌కేసును కూడా నడిరోడ్డుపై తనిఖీ చేసిన దాఖలాలున్నాయి. తాజా ఘటనలో మాత్రం పట్టుబడిన చోటే వాహనాలను తనిఖీ చేయకపోవడం, రెండు వాహనాలను గుట్టుచప్పుడు కాకుండా పంపించేయడం వెనుక రహస్యం ఏమిటని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికార పార్టీకి కొమ్ముగాయ డం వల్లే అధికారులు ఈ విధంగా చేశారా? అనే సందేహాలు సర్వత్రా విన్పిస్తున్నాయి.


కంటైనర్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు

వాయవ్య బంగాళాఖాతంలో
అల్పపీడనం

సాక్షి, విశాఖపట్నం/అమరావతి: వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరానికి ఆనుకుని శుక్రవారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టానికి 9.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవరించి ఉంది. అలాగే అల్పపీడన ప్రాంతం నుంచి దక్షిణ తమిళనాడు వరకు కోస్తాంధ్ర, రాయలసీమల మీదుగా అల్పపీడన ద్రోణి స్థిరంగా కొనసాగుతోంది. అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో నైరుతి రుతుపవనాలు కూడా చురుకుదనం సంతరించుకున్నాయి. వీటన్నింటి ఫలితంగా రానున్న మూడు రోజులపాటు కోస్తాంధ్ర, రాయలసీమల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం శుక్రవారం తెలిపింది. అదేసమయంలో శనివారం కోస్తాంధ్రలో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే వీలుందంది. గడచిన 24 గంటల్లో షార్, భీమునిపట్నం, గంట్యాడ, జమ్మలమడుగుల్లో 5 సెం.మీ., శ్రీశైలం, దర్శి, తెర్లాం, కొమరాడల్లో 4, మంగళగిరి, అద్దంకి, బలిజపేట, కొనకనమిట్ల, రణస్థలం, తణుకు, భీమవరం, దువ్వూరుల్లో 3 సెం.మీ.ల చొప్పున వర్షపాతం నమోదైంది.

హోదాపై బీజేపీ, టీడీపీ మోసం బట్టబయలు: మధు



సాక్షి, అమరావతి: ప్రత్యేక హోదాపై బీజేపీ, టీడీపీలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయనే విషయం మరోమారు స్పష్టమైందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు అన్నారు. దేశమంతటా జీఎస్టీ అమల్లోకి వస్తున్నందున ఆయా రాష్ట్రాల్లో పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలుండవని, ప్రత్యేక ప్రాధాన్యత లేదని మంత్రులు, నాయకులు చెబుతున్నది పచ్చి అబద్ధమన్నారు. గతంలో ప్రత్యేక హోదా కలిగిన జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, సిక్కిం సహా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 4,284 పరిశ్రమలకు, 2017 జూలై ఒకటి నుంచి 2018 మార్చి 31 వరకు జీఎస్టీలో భాగంగా చెల్లించవలసిన సీజీఎస్టీ, ఐజీఎస్టీ మొత్తాలకు కేంద్ర బడ్జెట్ నుంచి మంజూరు చేస్తూ కేబినెట్ చేసిన తీర్మానాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రత్యేకహోదా కోసం జరుగుతున్న ఉద్యమాలపై చంద్రబాబు, కేంద్రమంత్రులు చెబుతున్నవన్నీ అవాస్తవాలేనని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే పదేళ్లపాటు రాయితీలొచ్చేవన్నారు.

నంద్యాలలో అర్ధరాత్రి పోలీసుల హల్‌చల్

- వైఎస్సార్‌సీపీ నేత పీపీ నాగిరెడ్డి ఇంట్లో సోదాలకు తీవ్ర యత్నం
- సెర్చ్ వారెంట్ చూపాలని నిలదీసిన నాగిరెడ్డి
- గ్రామస్తుల రాకతో వెనుదిరిగిన పోలీసులు
- పార్టీ మారలేదని కక్ష సాధింపు


నాగిరెడ్డి ఇంటి వద్ద గుమిగూడిన గ్రామస్తులు

సాక్షి ప్రతినిధి, నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికలో గెలవడానికి అధికార తెలుగుదేశం పార్టీ పడరాని పాట్లు పడుతోంది.. అన్ని అడ్డదారులను వెతుకుతోంది.. స్థానిక నేతలనూ ప్రలోభాలకు గురిచేస్తోంది.. కాదన్న వారిపై పోలీసులను అడ్డుపెట్టుకొని దౌర్జన్యం చేస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటకు గోస్పాడు మండలం దీబగుంట్లలో ఉంటున్న పార్టీ నేత, మార్క్‌ఫెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిపి నాగిరెడ్డి నివాసంలో పోలీసులు సోదాలు నిర్వహించేందుకు యత్నించడం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. శిరివెళ్ల సీఐ చిట్టిబాబు ఆధ్వర్యంలో సుమారు 10 మంది పోలీసులు ఆయన ఇంటి వద్దకు వచ్చారు. తలుపులు తెరవాలంటూ బయటి నుంచి పిలిచారు. ఆయన సెర్చ్ వారెంట్ ఉందా అని ప్రశ్నించారు. వారెంట్ లేదని పోలీసులు సమాధానం ఇవ్వడంతో తలుపులు తెరిచేందుకు ఆయన సమ్మతించలేదు. అంతలోనే పెద్ద సంఖ్యలో ఆయన మద్దతుదారులు అక్కడకు చేరుకుని పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, గతంలో సీఎం చంద్రబాబు నంద్యాలలో పర్యటించినపుడు పార్టీ మారాలని నాగిరెడ్డిపై తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. ఇటీవల పార్టీ మారుతున్నట్లు ఓ పత్రికలో (సాక్షి కాదు) కథనం వచ్చింది. దీనిపై ఆయన వివరణ ఇస్తూ.. తాను పార్టీ మారే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో శనివారం చంద్రబాబు నంద్యాలలో మరో సారి ప్రచారానికి రానుండటంతో ఆ పార్టీ ముఖ్య నేతలు కొందరు నాగిరెడ్డిపై ఒత్తిడి తెచ్చారు. వారికి ఆయన లొంగకపోవడంతో ఇలా పోలీసులను ఆయన ఇంటిపైకి పంపినట్లు తెలుస్తోంది.

ఏకలవ్యా.. ఎక్కడ?



రెండేళ్లుగా టెండర్ల దశలోనే స్కూళ్ల భవనాలు
- కేంద్ర ప్రభుత్వ ఆశయంపై రాష్ట్ర సర్కారు నిర్లక్ష్యం
- గిరిజనులను చేరని నాణ్యమైన విద్య

సాక్షి, అమరావతి

ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ భవనాల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. ఫలితంగా గిరిజనులకు నాణ్యమైన విద్య అందని పరిస్థితి నెలకొంది. కేంద్రప్రభుత్వం రెండేళ్ల కిందట రాష్ట్రానికి కొత్తగా పది ఏకలవ్య రెసిడెన్సియల్ స్కూళ్లు మంజూరుచేసింది. సొంత భవనాలు నిర్మించాకే వీటిని ప్రారంభించాలని నిబంధన విధించింది. ఒక్కో రెసిడెన్షియల్ స్కూలు భవన నిర్మాణంకోసం రూ.12 కోట్లు మంజూరుచేసింది. ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఉపయోగించుకుని భవనాలు నిర్మించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. కొత్తగా నిర్మించాల్సిన పది భవనాల్లో ఏడు భవనాలను ఒకే కాంట్రాక్టర్ టెండర్ల ద్వారా దక్కించుకున్నాడు. వెంటనే ఆయన ద్వారా పనులు మొదలు పెట్టించడంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగం విఫలమైంది.

టెండర్ వేసిన వ్యక్తికి అనుకూలంగా తీర్పు వచ్చినా..

విశాఖపట్నానికి చెందిన ఓ కాంట్రాక్టర్ ఏడు రెసిడెన్సియల్ పాఠశాల భవనాల నిర్మాణానికి టెండర్లు వేశాడు. అన్ని టెండర్లూ తక్కువకు వేయడంతో ఆయనకే దక్కాయి. టెండర్లన్నీ ఆయనకే ఎలా దక్కుతాయని మరో కాంట్రాక్టర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏడు టెండర్లను రద్దుచేస్తూ ఆదేశాలిచ్చారు. నిబంధనల ప్రకారం టెండర్లు వేశానని, అయినా ఎందుకు రద్దుచేశారో చెప్పాలంటూ టెండరుదారు హైకోర్టును ఆశ్రయించాడు. ఆయనకు అనుకూలంగా కోర్టు స్టే మంజూరుచేసింది.

చర్యలు శూన్యం

ఏడు ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి సంబంధించి ఖరారైన టెండర్లను రద్దుచేయాలని వచ్చిన ఫిర్యాదుపై ఉన్నతాధికారులు విజిలెన్స్ విచారణ జరిపించారు. ఫిర్యాదుదారుడు తప్పుడు ఫిర్యాదు చేశాడని ప్రభుత్వానికి విజిలెన్స్ వారు వారం రోజుల కిందట ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. అయినా దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టలేదు. విజిలెన్స్ వారు ఇచ్చిన రిపోర్టును కోర్టుకు చూపి గతంలో టెండర్లు వేసిన వ్యక్తి ద్వారానే పనులు చేయించవచ్చు. లేదా కాలం గడిచినందున టెండర్లలో ఉన్న నిబంధనలు మార్చి కోర్టు ఆదేశాల మేరకు పనులు ప్రారంభించవచ్చు. అయితే అధికారులు ఇంతవరకూ ఇవేవీ చేయలేదు. అయితే ఈ పాఠశాలల ద్వారా గిరిజనుల్లో ఎంతో విద్యా ప్రగతి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రచారం చేసుకుంటున్నారు.

పది స్కూళ్లు ఎక్కడెక్కడంటే..

శ్రీకాకుళం జిల్లా మిలియాపుట్టి, పాతపనుకువలస, విజయనగరం జిల్లా అనాసభద్ర, కొమరాడ, కొటికపెంట, విశాఖపట్నం జిల్లా దుబ్రిగూడ, ముంచింగ్‌పుట్‌లలో మంజూరైన ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాలు టెండర్ల దశను దాటలేదు. తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి, నెల్లూరు జిల్లా ఓజిలి, చిత్తూరు జిల్లా బుచ్చినాయుడు కండ్రిగలో భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.

ఆశయం అమోఘం.. కానీ...

గిరిజన విద్యార్థులు మెరికల్లా తయారవ్వాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటుచేసింది. ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకూ గిరిజన విద్యార్థులు ఏకలవ్య రెసిడెన్సియల్ స్కూళ్లలో చదువుకుంటారు. ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.42 వేలను కేంద్రం ఇస్తోంది. వీటితో విద్యార్థికి అన్ని సౌకర్యాలూ కల్పిస్తారు. ఒక్కో స్కూల్లో 300 మంది విద్యార్థులు ఉంటారు. ఇంటర్‌లో మూడు గ్రూపులుంటాయి. సైన్స్‌లో 60, హ్యూమానిటీస్‌లో 60, కామర్స్‌లో 60 సీట్లు ఇంటర్ విద్యార్థులకు కేటాయించారు. ఒక్కో స్కూల్లో 21 టీచింగ్ పోస్టులు, 20 నాన్ టీచింగ్ పోస్టులు ఉన్నాయి. బాలికల స్కూళ్లలో 14 పోస్టులు, బాలుర స్కూళ్లలో 13 పోస్టులు మంజూరయ్యాయి. స్కూళ్లు ప్రారంభమైతేనే పోస్టులు మంజూరవుతాయి.

ఆ ఇళ్లకు త్వరగా స్థలాలు ఇవ్వండి

- భూమి వినియోగ మార్పిడిపై ఆంక్షలు ఎత్తేయండి
- రాష్ట్రానికి కేంద్రం లేఖ

సాక్షి, అమరావతి: పట్టణ పేదల కోసం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలకు త్వరగా స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం లేఖ రాసింది. భూ వినియోగ మార్పిడిపై ఆంక్షలను ఎత్తివేయాలని ఆ లేఖలో స్పష్టం చేసింది. వ్యవసాయ భూమి లేదా గృహేతర భూమి అయినప్పటికీ పేదల ఇళ్ల నిర్మాణాలకు ఎటువంటి జాప్యం లేకుండా ఇచ్చేయాలని, తరువాత రెగ్యులరైజ్ చేయాలని సూచించింది. ప్రత్యేక అభివృద్ధి నియంత్రణ కింద నిబంధనల పేరుతో పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను జాప్యం చేయడానికి వీల్లేదని, అవసరమైతే ప్రత్యేకంగా పీఎంఏవై ఇళ్లకు నిబంధనలను సడలించాలని కూడా కేంద్రం స్పష్టం చేసింది. పీఎంఏవై భవనాల నిర్మాణాలకు రెండు వారాల్లోగా అనుమతులు మంజూరు చేసి తీరాలని పేర్కొంది. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) కూడా రెండు వారాల్లోగా ఈ ఇళ్లకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్రం చెప్పింది. అలాగే పేదలకు ఇళ్లు నిర్మించే ప్రాంతంలో రహదారులు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, తదితర మౌలిక సదుపాయాలన్నింటినీ రాష్ట్ర సర్కారు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

సామాజిక ప్రయోజనాలుండే ఆవిష్కరణలకు ప్రోత్సాహం

- ఇందుకోసం డిజైన్ ఇంపాక్ట్ అవార్డుల ఏర్పాటు
- టైటాన్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్

సాక్షి, బెంగళూరు: సామాజిక ప్రయోజనాలు కలిగిన ఆవిష్కరణలు, ఆలోచనలకు ప్రోత్సాహం అందించేందుకు ప్రఖ్యాత డిజైన్ సంస్థ టైటాన్, టాటా ట్రస్ట్‌లు కలసి డిజైన్ ఇంపాక్ట్ అవార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు టైటాన్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ భాస్కర్ భట్ తెలిపారు. బెంగళూరులో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో భట్ మాట్లాడుతూ.. సామాజిక సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఏదైనా ఒక పరికరం నమూనాను సిద్ధం చేసుంటే విస్తృత వినియోగంలోకి తెచ్చేందుకు టైటాన్, టాటా ట్రస్ట్‌లు అన్నివిధాలా సహకరిస్తాయని చెప్పారు. ప్రాజెక్టుల ఎంపికకోసం ప్రఖ్యాత శాస్త్రవేత్త సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ ఆర్.ఎ.మషేల్కర్, ఐఐఎం(అహ్మదాబాద్) ప్రొఫెసర్, హనీబీ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు అనిల్ గుప్తా, ఐఐటీ మద్రాస్‌కు చెందిన అశోక్ ఝున్‌ఝున్‌వాలాలతోపాటు కుప్పం కేంద్రంగా పనిచేస్తున్న అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అధ్యక్షుడు రామ్జీ రాఘవన్, జైపూర్ కృత్రిమ కాళ్లను డిజైన్ చేసిన సంస్థకు చెందిన ప్రొఫెసర్ వి.ఆర్.మెహతా తదితరులతో జ్యూరీని ఏర్పాటు చేశామని వివరించారు. ఒక్కో ప్రాజెక్టుకు గరిష్టంగా రూ.65 లక్షలదాకా సాయమందిస్తామని, సృజనశీలురైన వారెవరైనా ఇందులో పాల్గొనవచ్చునని తెలిపారు. ప్రాజెక్టులన్నింటికీ గుర్తింపు లభించేలా చూడటంతోపాటు అదనపు నిధులందేలా చేసేందుకు తాము ప్రయత్నం చేస్తామని చెప్పారు. అక్టోబర్ 31లోగా తమ దరఖాస్తుల్ని www.derifnimpactawardr.in వెబ్‌సైట్ ద్వారా పంపవచ్చని తెలిపారు.

'కార్తీ చిదంబరం సీబీఐ ఎదుట హాజరుకావాలి'

టీ.నగర్ (చెన్నై): కార్తీ చిదంబరం సీబీఐ ఎదుట హాజరుకావాలని, తగిన ఆధారాలు ఉన్నట్లయితే ఆయన్ను అరెస్టు చేసేందుకు అభ్యంతరం లేదని సుప్రీంకోర్టు ప్రకటించింది. పి.చిదంబరం కేంద్ర మంత్రిగా ఉండగా ఐఎన్ఎక్స్ మీడియాకు అనుమతిచ్చేందుకు ఆయన కుమారుడు కార్తీకి ముడుపులు అందినట్లు సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో కార్తీ చిదంబరం హాజరుకాకపోవడంతో ఆయనను 'వాంటెడ్ పర్సన్'గా ప్రకటిస్తూ లుక్అవుట్ నోటీసును అందించిన విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ కార్తీ చిదంబరం మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై స్టే విధించింది. దీన్ని వ్యతిరేకిస్తూ కేంద్రం సుప్రీం కోర్టులో శుక్రవారం అప్పీలు చేసింది. ఈ విచారణకు కార్తీ సుప్రీం కోర్టులో హాజరయ్యారు. ఈ సందర్భరంగా సీబీఐ కార్యాలయంలో కార్తీ ఈ నెల 23న హాజరుకావాలని న్యాయమూర్తులు ఉత్తర్వులు ఇచ్చారు.

8 మంది వైద్యాధికారులపై కేసులు

దళిత వైద్యుడి పదోన్నతి అడ్డగింతలో కోర్టు సమన్లు

గుంటూరు మెడికల్: రిజర్వేషన్ విధానానికి తూట్లు పొడిచి దళిత వైద్యుడికి పదోన్నతి రాకుండా అడ్డుకున్న 8 మంది వైద్యాధికారులపై న్యాయస్థానం కేసులు నమోదుచేసి సమన్లు జారీ చేసింది. ఈ విషయాన్ని బాధిత వైద్యుడు డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ శుక్రవారం మీడియాకు తెలిపారు. ప్రస్తుతం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల జనరల్ సర్జరీ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తనకు 2003–04 విద్యా సంవత్సరంలో పదోన్నతులు రాకుండా కొందరు అడ్డుకున్నారని చెప్పారు. వారు 100 పాయింట్ల రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా పదోన్నతులు కల్పించారని తెలిపారు. అప్పటి డీఎంఈ డాక్టర్ ఐ.వి.రావు దృష్టికి ఈ విషయం చెప్పినా పట్టించుకోకపోవటంతో కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ప్రకారం పదోన్నతులు ఇవ్వాలని న్యాయస్థానం సూచించినా వైద్యాధికారులు పట్టించుకోలేదన్నారు. దీంతో 2011లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టినట్లు చెప్పారు. పదోన్నతుల్లో అవకతవకలు జరిగాయని సాంఘిక సంక్షేమశాఖ, విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు నివేదిక ఇచ్చి.. నాతోపాటు అనేకమంది ఎస్సీ, ఎస్టీ వైద్యులు నష్టపోయిన విషయాన్ని వారు తేల్చినట్లు కిరణ్‌కుమార్ వెల్లడించారు. దీంతో వైద్యాధికారులు తనకు నోషనల్ ప్రమోషన్ ఇచ్చినట్లే ఇచ్చి అరగంట వ్యవధిలోనే ఉత్తర్వులు వెనక్కి తీసుకుని తప్పుడు నివేదిక ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. దీంతో తాను మళ్లీ హైకోర్టును ఆశ్రయించగా సదరు వైద్యాధికారులపై కేసు నమోదు చేయాలని కోర్టు సూచించినట్లు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసినా దర్యాప్తు చేయకుండా తప్పుడు కేసుగా కోర్టుకు నివేదిక ఇచ్చారన్నారు. తాను మళ్లీ కోర్టును ఆశ్రయించగా పదోన్నతుల్లో అక్రమాలకు పాల్పడిన ఎనిమిది మంది ఉన్నతాధికారులపై సెక్షన్ 120, 506, రెడ్‌విత్ 149, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసులు నమోదుచేసి న్యాయస్థానం సమన్లు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

కుర్చీని కాపాడుకునేందుకే జయలలిత మరణంపై విచారణ

సీఎం పళనిస్వామిపై దినకరన్ విమర్శలు

బొమ్మనహళ్లి: తన కుర్చీని కాపాడుకోవడం కోసమే తమిళనాడు ముఖ్యమంత్రి ఎడపాడి పళనిస్వామి దివంగత సీఎం జయలలిత మరణంపై రాజకీయాలు చేస్తున్నారని ఏఐడీఎంకే ఉప ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ విమర్శించారు. జయలలిత మరణంపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన నేపథ్యంలో పరప్పన అగ్రహార జైలులో ఉన్న శశికలతో శుక్రవారం దినకరన్ భేటీ అయ్యారు. తనకు మద్దతిస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీతో కలసి ఆయన పరప్పన అగ్రహార జైలుకు చేరుకున్నారు. తమిళనాడులో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై 2 గంటల పాటు చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పన్నీర్ సెల్వం, పళనిస్వామిలు కలవడం కార్యకర్తలెవరికీ ఇష్టం లేదన్నారు. ప్రస్తుతం తనకు మద్దతుగా 20 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, మరికొంత మంది ఎమ్మెల్యేలు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు.

సీఆర్డీఏ అధికారుల బెదిరింపులతో రైతు బలవన్మరణం

అప్పులు తీర్చే మార్గం కానరాక మనోవేదన


శివనాగరాజు మృతదేహం

కురగల్లు (మంగళగిరి): సీఆర్డీఏ అధికారుల బెదిరింపులు... తడిసిమోపెడైన అప్పులతో మనోవేదనకు గురైన ఓ కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం... కురగల్లు గ్రామానికి చెందిన తాడిబోయిన శివనాగరాజు (23) అదే గ్రామంలో రెండు ఎకరాల పొలం కౌలుకు తీసుకుని మల్లె తోటలు సాగు చేస్తున్నాడు. ఏడాదికి ఎకరాకు రూ.లక్ష చొప్పున వెచ్చించాడు. అలాగే.. చేబ్రోలు మండలం వేజెండ్లలో మరో రెండెకరాల్లో కూరగాయల పంటలు సాగుచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో తాను మల్లెసాగు చేస్తున్న భూములు రాజధాని భూసమీకరణలోకి వెళ్లాయి. స్థానిక రైతులు తమ భూములను భూసమీకరణకు ఇచ్చేయడంతో.. సీఆర్డీఏ అధికారులు గత కొంతకాలంగా మల్లెతోటలను తొలగించి చదును చేస్తామంటూ వారానికి ఒకసారి పొక్లెయిన్‌ను తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అధికారుల బెదిరింపులకు తోడు మల్లెసాగుకు చేసిన రూ.4 లక్షల ప్రైవేట్ అప్పు ఎలా తీర్చాలా అని సతమతమవుతున్నాడు. అలాగే, వేజెండ్లలో వేసిన పంట కూడా చేతికి రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శివనాగరాజు గురువారం రాత్రి 10 గంటల సమయంలో మల్లెతోటకు వెళ్లి పురుగుమందు తాగాడు. వెంటనే ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్లి పురుగుమందు తాగినట్లు చెప్పాడు. కుటుంబ సభ్యులు వెంటనే గుంటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రైతు శుక్రవారం సాయంత్రం శివనాగరాజు మృతి చెందాడు.

'పునర్విచారణ'పై ముగిసిన వాదనలు

విజయవాడ లీగల్: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బీఫార్మశీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో దాఖలైన పునర్విచారణ పిటిషన్‌పై శుక్రవారం వాదనలు ముగిశాయి. దీనికి సంబంధించి శనివారం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ యు.ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. తెనాలికి చెందిన ఆయేషా మీరా ఇబ్రహీంపట్నంలోని దుర్గ లేడీస్ హాస్టల్‌లో 2007, డిసెంబరు 26 రాత్రి అత్యాచారం, ఆపై దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుడిగా పిడతల సత్యంబాబును ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారించిన మహిళా సెషన్స్ కోర్టు సత్యంబాబుకు జీవిత ఖైదు విధించింది. దీనిపై సత్యంబాబు హైకోర్టులో అప్పీలుకు వెళ్లగా కేసు విచారించిన న్యాయస్థానం 2017, మార్చి 31న సత్యంబాబును నిర్దోషిగా పేర్కొంటూ సాక్ష్యాలు తారుమారు చేసిన విచారణాధికారులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని తీర్పునిచ్చింది.

ఆర్టీసీ ఉద్యోగుల సమైక్యాంధ్ర సమ్మెకు ప్రత్యేక సెలవు

సాక్షి, అమరావతి: 2013లో 60 రోజుల పాటు సమైక్యాంధ్ర సమ్మెలో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగులకు సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సుమితా దావ్రా ఆర్టీసీ ఎండీ మాలకొండయ్యకు ఆదేశాలిచ్చారు.

మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదం

ముగ్గురు కర్నూలు వాసుల దుర్మరణం

కర్నూలు: మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా నావుగామ్ దగ్గర శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లాకు చెందిన ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. కర్నూలుకు చెందిన రంజిత్ భార్య అనురాధ, వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన భాస్కర్‌నాయుడు భార్య రమాదేవి అక్కాచెల్లెళ్లు. భాస్కర్‌నాయుడు పెద్ద కూతురు మధుమితకు ఇటీవల కడపలో ఎంబీబీఎస్ సీటు వచ్చింది. దీంతో ఇరు కుటుంబాలు షిర్డీకి వెళ్లాయి. దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో ఆదిలాబాద్ జిల్లా బాసరకు వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున నావుగామ్ దగ్గర డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్‌ను ఢీకొట్టడంతో కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రంజిత్ భార్య అనురాధ (34), కూతురు యశిత రాయల్ అలియాస్ హనీ (7), డ్రైవర్ మిల్టన్ (26) అక్కడికక్కడే మృతిచెందారు. రంజిత్ తీవ్ర గాయాలపాలై కోమాలో ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. మరో కూతురు హృషిత రాయల్, కుమారుడు తన్విక్ రాయల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. భాస్కర్‌నాయుడు కుటుంబ సభ్యులంతా సురక్షితంగా బయటపడ్డారు.

డిస్టిలరీస్ పేరుతో రూ.5.25 కోట్ల మోసం

డీజీపీకి బాధితుడు సాంబయ్య ఫిర్యాదు

సాక్షి, అమరావతి: ఒడిశాలోని డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మద్యం తయారీ సంస్థ అమ్మకం పేరుతో రూ.5.25 కోట్లు తీసుకుని తనను మోసం చేసిందంటూ విజయవాడకు చెందిన ఇంటూరి సాంబయ్య.. డీజీపీ సాంబశివరావుకు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో నిందితులంతా విజయవాడ, విశాఖపట్నంలకు చెందిన వారు కావడంతో కేసును సీఐడీకి అప్పగిస్తూ డీజీపీ సాంబశివరావు ఆదేశించారు. బాధితుడు ఇంటూరి సాంబయ్య విజయవాడలో విలేకరులకు శుక్రవారం వివరాలు వెల్లడించారు. తాను కొందరు మిత్రులతో కలసి గోవా నుంచి మద్యం కొనుగోలు చేసి సరఫరా చేసేందుకు ఫైర్ వాటర్ బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వ్యాపార విస్తరణ కోసం తాము ఒడిశా రాష్ట్రం రాయగఢ్ జిల్లా కొమతాలపేట వద్ద ఉన్న శ్రీ శక్తి డిస్టిలరీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నట్టు చెప్పారు. శ్రీశక్తి సంస్థ డైరెక్టర్, విశాఖపట్నంకు చెందిన రాచకొండ ఉమామహేశ్వరరావు వద్ద 2015 జనవరిలో రూ.5.25 కోట్లు చెల్లించి అగ్రిమెంట్ చేసుకున్నట్టు తెలిపారు. తమ సంస్థ డైరెక్టర్‌గా ఉన్న పంచుమర్తి అచ్యుతరామయ్యను శ్రీశక్తి డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్‌గా పంపినట్టు చెప్పారు. అచ్యుతరామయ్య, అగ్రిమెంట్ దారుడైన రాచకొండ ఉమామహేశ్వర రావుతో కుమ్మక్కై సంస్థ నిధులు దుర్వినియోగం చేశారన్నారు. వారు సకాలంలో రుణం చెల్లించకపోవడంతో తమ సంస్థ ఆస్తులను నిరర్థక ఆస్తుల జాబితా (ఎన్‌పీఏ)లో ఆంధ్రాబ్యాంక్ చేర్చిందని చెప్పారు. దీనిపై తాము కోర్టును ఆశ్రయించడంతో కోర్టు వివాదం జరుగుతుండగానే అచ్యుతరామయ్య బ్యాంకు బకాయిలు చెల్లించారని తెలిపారు. ఇందుకోసం ఉమామహేశ్వరరావు షేర్లను బదలాయించుకున్న అచ్యుతరామయ్య మరికొందరు డైరెక్టర్లను నియమించుకుని మోసానికి పాల్పడ్డారని తెలిపారు.

'జీవ సమాధికి అనుమతించండి'

వేలూరు(తమిళనాడు): జైలు జీవితంపై విరక్తి చెందిన తనకు జీవ సమాధి అయ్యేందుకు అనుమతించాలని కోరుతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో నిందితుడు మురుగన్ శుక్రవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎడపాటి పళనిస్వామికి లేఖ రాశారు. జూలైలో జైలు శాఖ ఏడీజీపీ కార్యాలయానికి మురుగన్ ఈ వినతి పత్రం పంపాడు. అందులో ఆగస్టు 18వ తేదీ నుంచి తాను జైల్లోనే పస్తులుంటూ జీవ సమాధి కావాలనుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మురుగన్ శుక్రవారం జీవ సమాధికి సిద్ధమయ్యాడు. నిద్ర లేచినప్పటి నుంచి ఎవరితోనూ మాట్లాడకుండా, ఆహారం తీసుకోకుండా ఉత్తరం దిశగా తిరిగి ధ్యానం చేశాడు. జైలు అధికారులు అతనితో మాట్లాడేందుకు యత్నించగా.. తనకు జీవించేందుకు ఇష్టం లేదని, జైల్లోనే జీవ సమాధి అయ్యేందుకు అనుమతించాలంటూ సీఎం ఎడపాడికి రాసిన లేఖను జైలు అధికారులకు ఇచ్చాడు.

రైతుల చేతుల్లోనే ఒంగోలు జాతి పరిరక్షణ

- విజయవాడ సమావేశంలో ప్రముఖుల అభిప్రాయం
- ఒంగోలు, పుంగనూరు జాతులు ఏపీ సొంతమని ప్రశంస
- గో సంజీవని పుస్తకాన్ని ఆవిష్కరించిన దేవాదాయశాఖ మంత్రి

సాక్షి, అమరావతి: పాడిలో, పటుత్వంలో ప్రత్యేక విశిష్టతలున్న ఒంగోలు, పుంగనూరు పశు సంతతిని రైతులే కాపాడుకోవాలని పలువురు ప్రముఖులు, పశు సంరక్షణ నిపుణులు అభిప్రాయపడ్డారు. దేశంలో 37 రకాల ఆవు జాతులు, 13 రకాల గేదె జాతులున్నా ఒంగోలు, పుంగనూరు జాతులు ఆంధ్రప్రదేశ్ సొంతమన్నారు. ఈ నేపథ్యంలో వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత పాలకులతోపాటు రైతులపైనా ఉందన్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం విజయవాడలో ఒంగోలు జాతి పశుపోషకుల సమావేశం జరిగింది. పశు సంవర్ధకశాఖ అధికారులు డాక్టర్ కొండలరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ జి.అనిల్‌కుమార్, పశు పోషకులు కొండబాబు, రామమోహనరావు తదితరులు ప్రసంగించారు. ఒంగోలు జాతి ఆవును జాగ్రత్తగా పెంచుకోగలిగితే ఒక్కోదానిపై నెలకు రూ.25 వేలు సంపాదించవచ్చని కుమారస్వామి తెలిపారు. ఒంగోలు జాతిని పరిరక్షించాలంటే జన్యుపరమైన అభివృద్ధి జరగాలని పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు చెప్పారు. అనంతరం మాట్లాడిన పలువురు పశుపోషకులు ప్రభుత్వ విధానాల్ని తూర్పారబట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ములగలేటి శివరామ్ రచించిన గో– సంజీవని, ఎద్దుల్లో సుళ్లు అనే పుస్తకాలను దేవాదాయ మంత్రి పి.మాణిక్యాలరావు ఆవిష్కరించారు.

250 ఆసుపత్రుల భవనాల ఆధునీకరణ

- పది రోజుల్లో మంగళగిరి ఎయిమ్స్ పనులు ప్రారంభం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని వెల్లడి

మంగళగిరి: రూ.400 కోట్లతో రాష్ట్రంలోని 250 ఆసుపత్రుల భవనాల్ని అత్యాధునిక టెక్నాలజీతో ఆధునీకరిస్తున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. మంగళగిరిలోని ఆటోనగర్‌లో రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఐఎండీఎస్) కార్యాలయంలో శుక్రవారం సంస్థ డైరెక్టర్లుగా నియమితులైన నారాయణరావు, సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మంత్రి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆధునిక టెక్నాలజీతో నాణ్యమైన భవనాల్ని నిర్మించాలని, నాణ్యత లోపిస్తే బిల్లులు ఆపేయడంతోపాటు చర్యలు తీసుకోవాలని విజిలెన్స్‌కు సిఫారసు చేస్తామని తెలిపారు. మంగళగిరిలో తలపెట్టిన ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మాణానికి జాతీయస్థాయిలో టెండర్ల ప్రక్రియ ముగిసిందని, కేంద్రం రూ.600 కోట్ల నిధులు మంజూరు చేసిందని, మరో పదిరోజుల్లో పూర్తిస్థాయిలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఎయిమ్స్ నిర్మాణానికి అటవీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ లైన్ల తొలగింపు ప్రక్రియలతోపాటు రాష్ట్రప్రభుత్వం చేయాల్సిన పనులన్నింటినీ పూర్తి చేశామని తెలిపారు. మంగళగిరి ఆసుపత్రి భవనాన్ని రూ.40 లక్షలతో ఆధునికీకరిస్తామని చెప్పారు. చినకాకాని క్యాన్సర్ ఆసుపత్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేయట్లేదని, త్వరలోనే దాన్ని గుంటూరు క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌తో కలుపుతామని, ఎయిమ్స్ ఆసుపత్రి నిర్మాణం తర్వాత దానికి అనుసంధానం చేసి పనిచేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. కర్నూలుకు రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రిని కేంద్రం మంజూరు చేసిందని ఆయన చెప్పారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపు ఉత్తర్వుల జారీ

మరో ఏడాది రెన్యువల్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వివిధ శాఖల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్న ఉద్యోగుల సేవలను ప్రభుత్వం మరో ఏడాది పొడిగించింది. వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఒప్పంద గడువు గత నెలాఖరుతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఈ నెల ఒకటో తేదీ నుంచి వచ్చే ఏడాది జూలై నెలాఖరు వరకూ వీరి సేవలను పునరుద్ధరిస్తున్నట్లు ఆర్థిక శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం పనిచేస్తున్న వారి సేవలను మరో ఏడాది పాటు వినియోగించుకునేందుకు ఆయా శాఖల అధికారులకు అనుమతించినట్లు ఆర్థిఖశాఖ ప్రత్యేక కార్యదర్శి జారీచేసిన జీవోలో పేర్కొన్నారు. ఆర్థికశాఖ అనుమతితో విభాగాధిపతులు, సచివాలయ కార్యదర్శులు, కలెక్టర్లు నియమించిన కాంట్రాక్టు ఉద్యోగులకే గడువు పొడిగింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. సిబ్బంది అవసరమా కాదా? అనే విషయాన్ని సంబంధిత అధికారులు సమీక్షించుకుని అవసరమైన వారి సేవలను పునరుద్ధరించుకోవాలని ఆదేశించారు.



సాక్షి
శనివారం, ఆగస్టు, 19

రావత్ మేల్కొలుపు!

నంద్యాల ఉప ఎన్నిక ప్రచారం తారస్థాయికి చేరుకున్న వేళ కేంద్ర ఎన్నికల కమిషనర్ ఓం ప్రకాశ్ రావత్ గురువారం ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్) నిర్వహించిన ఒక సమావేశంలో దిగజారుడు నేతల తీరుపై చేసిన వ్యాఖ్యలు అత్యంత కీలకమైనవి. డబ్బు, అధికారం, మద్యం, మోసపూరిత వాగ్దానాలు వగైరాలతో ఎలాగైనా గెలిచి అధికార పీఠం అందుకోవాలని తహతహలాడే రాజకీయ పార్టీలూ, నేతలూ ఎక్కువైపోయారని ఘాటుగా విమర్శించడం మాత్రమే కాదు... ఈ బాపతు నేతల వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థే ప్రమాదంలో పడుతుందని రావత్ హెచ్చరించారు. కర్నూలు జిల్లా నంద్యాల నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఎందుకొచ్చాయో అందరికీ తెలుసు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షంతో పోలిస్తే కేవలం స్వల్ప తేడాతో అధికారం అందిపుచ్చుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అచిరకాలంలోనే అన్ని విలువలనూ గాలికొదిలి సామ, దాన, భేద, దండోపాయాలు ప్రయోగించి వైఎస్సార్ కాంగ్రెస్ టిక్కెట్‌పై గెలిచిన 21మంది ఎమ్మెల్యేలను అక్కున చేర్చుకున్నారు. అంతకు కొన్నాళ్ల ముందు పొరుగునున్న తెలంగాణలో తమ పార్టీ నుంచి టీఆర్‌ఎస్‌లోకి ఫిరాయించిన కొందరు ఎమ్మెల్యేల తీరుపైనా, తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు వైఖరిపైనా శివాలెత్తిన చంద్రబాబు తానూ ఆ సరసనే చేరారు. ఫిరాయింపుదారుల్లో ఒకరైన భూమా నాగిరెడ్డి అకాల మరణంతో నంద్యాల స్థానం ఖాళీ అయింది. సెంటిమెంటును చూపి ఎలాగోలా ఆ స్థానం ఏకగ్రీవం అయ్యేలా చూసి ఉప ఎన్నిక బెడదను తప్పించుకుందామనుకున్న బాబు ఎత్తుగడ వైఎస్సార్ కాంగ్రెస్ ముందు పారలేదు.

ఉప ఎన్నిక తేదీని ప్రకటించడానికి ముందే ఆ నియోజకవర్గంలో బాబు సర్కారు అభివృద్ధి పేరుతో నిధుల్ని వెదజల్లడం మొదలెట్టినప్పుడు నాగిరెడ్డి బావమరిది, మరో ఫిరాయింపు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఒక మాటన్నారు. ఎమ్మెల్యే ఛస్తేనే అభివృద్ధి జరుగుతుందని నంద్యాలలో అందరూ అనుకుంటున్నారని చమత్కరించారు. ఆ సంగతేమోగానీ... ఫిరాయించినవారు 'హరీ' మంటే తప్ప బాబు ఉప ఎన్నికలకుససేమిరా సిద్ధపడరని నంద్యాల రుజువు చేసింది. ఈ తప్పనిసరి 'తలనొప్పి' నుంచి క్షేమంగా బయటపడే మార్గం దొరక్క విలవిల్లాడుతున్న బాబుకూ, ఆయన బృందానికీ ఇప్పుడు రావత్ వ్యాఖ్యలు గోరుచుట్టపై రోకటి పోటులా నిలువెల్లా బాధించి ఉండొచ్చు. ఉప ఎన్నిక సందర్భంగా తెలుగుదేశం నుంచి వచ్చి చేరిన ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డికి ఆ పదవిని వదులుకోవాలని షరతు విధించడం ద్వారా నైతిక విలువలపై తనకున్న పట్టింపు ఎలాంటిదో జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించుకున్నారు. మేధావులతో, ప్రజాస్వామికవాదులతో సెబాసనిపించుకున్నారు. అందుకు విరుద్ధంగా టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు నంద్యాలలో శిబిరాలు పెట్టి నానా రకాల జిత్తుల్ని ప్రయోగిస్తున్నారు.

రావత్ వ్యాఖ్యలు వింటే ఆయనకు బాబు సాగిస్తున్న కపటనాటకాలన్నీ పూసగుచ్చినట్టు తెలుసా అన్న సందేహం కలుగుతుంది. ఎమ్మెల్యేలు ఫిరాయించేలా చేసుకోవడం తెలివైన రాజకీయపుటెత్తుగడగా... డబ్బిచ్చి లోబర్చుకోవడం, అధికారాన్ని ఉపయోగించుకుని వేధించడం వగైరాలన్నీ సృజనాత్మకతగా కీర్తించే స్థితి దాపురించిందన్న ఆయన మాటల్లోని వేదన వర్తమానాన్ని పట్టిచూపుతుంది. గెలిచినవారు అన్నిటికీ అతీతులనీ, ఫిరాయింపుదారు అధికారపక్షంలోకి గెంతడం తప్పు, నేరం కావని అనుకునే 'కొత్త రాజకీయ నైతికత' బయల్దేరిందని హెచ్చరిస్తూ దీనికి వ్యతిరేకంగా అన్ని వర్గాలూ ఏకం కావాలని రావత్ ఇచ్చిన పిలుపు ఆలోచింపజేసేది. రాజకీయ పక్షాలూ, నాయకులు, మీడియా, పౌర సమాజ సంస్థలు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ప్రజాస్వామిక వ్యవస్థపై విశ్వాసమున్నవారు సమష్టిగా కృషి చేయాలన్న ఆయన సూచన శిరోధార్యమైనదే. కానీ పరిస్థితులు అలా ఉన్నాయా? చేనుకు చీడ పడితే ఎకరాలకు ఎకరాలు తినేసినట్టు బాబు లాంటి నేతలు ఇప్పటికే సకల వ్యవస్థలనూ భ్రష్టుపట్టించి ఉన్నారు. ఇప్పుడు ఏ రంగం నిష్పాక్షికంగా, నిజాయితీగా, తప్పును తప్పుగా ఎత్తిచూపేలా వ్యవహరిస్తున్నదో తెలుసుకోవడానికి దుర్బిణితో గాలించాల్సిందే. ఎన్నికల్లో అడ్డగోలు వాగ్దానాలు చేస్తుంటే అదేమిటని ప్రశ్నించే అధికారమున్న సంస్థలు లేవు. యథేచ్ఛగా ఫిరాయింపులకు పాల్పడుతుంటే అటు పార్లమెంటులోనైనా, ఇటు అసెంబ్లీల్లోనైనా స్పీకర్లు మూగనోము పడతారు. తమకేమీ తెలియనట్టు నటిస్తుంటారు. అధికార పక్షాల కీలుబొమ్మలవుతారు. ఫిరాయింపుదార్లతో గవర్నర్ కిక్కుమనకుండా మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఈ దురంతాన్ని అత్యున్నత రాజ్యాంగ అధినేత రాష్ట్రపతి దృష్టికి తీసుకొచ్చినా ఫలితం ఉండదు. న్యాయస్థానాలు సరేసరి. అవి విచారణ పూర్తిచేసి తీర్పు వెలువరించేసరికి పుణ్యకాలం గడిచిపోతుంది. ఇన్ని విధాల అందరికందరూ నిస్సహాయులవుతుంటే... చూస్తూ ఊరుకుంటుంటే డబ్బు, కండబలం, అధికార దుర్వినియోగం, ఫిరాయింపులు వంటి జాడ్యాలు విజృంభించడంలో వింతేముంది?

ఈ ప్రజాస్వామ్య సౌధం బీటలువారకుండా కాపాడగలిగేది చైతన్యవంతులైన పౌరులు మాత్రమే. వారు తల్చుకుంటే సాధించలేనిదంటూ ఉండదు. నైతికతకు నీళ్లొదిలే, ఎంతటి హైన్యానికైనా దిగజారే నేతలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం మాత్రమే సరిపోదు. తప్పుడు వాగ్దానాలపై, ఫిరాయింపులపై, అధికార దుర్వినియోగంపై నిర్దిష్ట కాల వ్యవధిలో చర్యలు తీసుకునే వ్యవస్థల ఏర్పాటు కోసం, అందుకు అవసరమైన చట్టాల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిళ్లు తీసుకురావాలి. సూత్రబద్ధంగా వ్యవహరించే పార్టీలూ, పౌర సమాజ సంస్థలు, ప్రజాస్వామికవాదులు సమష్టిగా ఉద్యమిస్తే ఇవి సాధించడం అసాధ్యమేమీ కాదు. ఈ కృషి జరగకుంటే సమాజంలో నిర్లిప్తత, నిరాశ అలుముకుంటాయి. ఎన్నికలపై ప్రజల్లో కలిగే ఏవగింపు అంతిమంగా ప్రజాస్వామిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. సకాలంలో పౌరులను అప్రమత్తం చేసినందుకు రావత్ అభినందనీయులు.



"అంతరాత్మను కూడా చంపుకునే వారే అధికారం కోసం వెంపర్లాడతారు. అలా సాధించిన అధికారమే అవినీతిని పెంచి పోషిస్తుంది."


– అయాన్ రాండ్
అమెరికన్ రచయిత్రి, తత్వవేత్త

గ్రహం అనుగ్రహం

శ్రీహేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి బ.ద్వాదశి ఉ.6.09 వరకు, తదుపరి త్రయోదశి తె.3.58 వరకు (తెల్లవారితే ఆదివారం), నక్షత్రం పునర్వసు రా.7.20 వరకు, తదుపరి పుష్యమి, వర్జ్యం ఉ.8.05 నుంచి 9.35 వరకు, తిరిగి రా.2.53 నుంచి 4.23 వరకు, దుర్ముహూర్తం ఉ.5.46 నుంచి 7.27 వరకు, అమృతఘడియలు సా.5.04 నుంచి 6.34 వరకు.

సూర్యోదయం : 5.46
సూర్యాస్తమయం : 6.23
రాహుకాలం: ఉ.9.00 నుంచి 10.30 వరకు
యమగండం: ప.1.30 నుంచి 3.00 వరకు

నమాజ్ వేళలు



ఫజర్	4.45	మగ్రీబ్	6.39
జొహర్	12.20	ఇషా	7.54
అసర్	4.47		

సొంత నిర్ణయాలకు చెల్లుచీటీ?



శేఖర్ గుప్తా

ఒక యువతికి 24 ఏళ్ల వయస్సు రావడం తన నిర్ణయాలు తాను తీసుకోడానికి సరిపోదా? పెద్దవాళ్లయ్యారా, లేదా? అనే దాన్ని ఒక్కొక్క కేసు చొప్పున నిర్ణయిస్తారా? సాంప్రదాయకంగా పెద్దలు కుదిర్చిన సంబంధం, తల్లిదండ్రుల అంగీకారం పెళ్లికి ముందు షరతు అనే కొత్త న్యాయ సిద్ధాంతాన్ని ప్రకటిస్తున్నారా? 24 ఏళ్ల మహిళకు ఇంకా తల్లిదండ్రుల 'శ్రద్ధ, రక్షణ, మార్గదర్శకత్వం' మాత్రమే అవసరమా? ఒక ఫేస్‌బుక్ పోస్ట్‌ను బట్టి ఒక వ్యక్తి ప్రమాదకరమైన రాడికల్ అని ప్రకటించవచ్చా?

జూడీ షేండ్లిన్ అంటే ఎవరో భారతీయులలో చాలా మందికి తెలియక పోవచ్చు. జడ్జి జూడీ అంటే కొందరికి గుర్తు రావచ్చునేమో. ప్రత్యేకించి, అమెరికాలో నివసించేవారికి లేదా విలక్షణమైన అమెరికన్ రియాలిటీ టీవీ మధ్యవర్తిత్వ కోర్టు డ్రామాలను చూస్తూ అమెరికన్ జీవితాన్ని గడుపుతున్నామని అనుకునే వారికి ఆమె పేరు గుర్తుకు రావచ్చు. జడ్జి జూడీగా యాంకరింగ్ చేసే జూడీ షేండ్లిన్, మన్‌హాట్టన్ కుటుంబ న్యాయస్థానంలో జడ్జిగా పనిచేసి, పదవీ విరమణ చేశారు. ఆమె టీవీ కార్యక్రమం అత్యంత విజయవంతంగా, అవిచ్ఛిన్నంగా 21వ ఏట కూడా నడుస్తోంది. చిన్నాచితకా తాగాదాలతో వచ్చే ప్రత్యర్థులు ఆమె తీర్పును ఆమోదిస్తామని ఒప్పందంపై సంతకాలు చేసి ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇదంతా బాగానే ఉంది గానీ, అది మరీ అమెరికన్ కార్యక్రమం కదా. అలాంటి చిల్లరమల్లర విషయాన్ని జాతిహితం కాలంలోకి ఎందుకు తెస్తున్నట్టు?

జూడీ కార్యక్రమంలోని అత్యంత ఉల్లాసకరమైన, హృదయాన్ని ద్రవింపజేసే వైరల్ క్లిప్ ఒకటి అలవాటుగా ''బ్రేకింగ్ ద ఇంటర్నెట్ '' అనే కితాబుతో వెబ్‌లో ప్రత్యక్షం కావడమే ఈ ప్రస్తావన తేవడానికి కారణం. ఒక పూడుల్ జాతి కుక్క పిల్లను మహా ఇష్టపడుతూ, అది నాకంటే నాకు కావాలంటూ ఇద్దరు స్త్రీ, పురుషులు వివాద పరిష్కారం కోసం జూడీ కోర్టును ఆశ్రయించారు. ఆ కుక్క పిల్లకు పశువుల డాక్టర్ రాసిన మందుల చిట్టీలను కూడా ఆ స్త్రీ చూపించింది. జడ్జి జూడీ, కోర్టులో కుక్కపిల్లను ఎత్తుకుని ఉన్న వ్యక్తిని ''కుక్కను కిందకు దించు'' అని చెప్పింది. దృఢంగా అదే ఆదేశాన్ని మళ్లీ మళ్లీ మూడుసార్లు చెప్పింది. ఆ పూడుల్ కుక్క మగ మనిషి దగ్గరకు పరుగెడుతూ పోయి, అతనిపైకి ఎగరడం మొదలెట్టింది. అతను దాన్ని చేతులతో జాగ్రత్తగా తీసి ఎత్తుకోవడంతో కోర్టు గదంతా నీళ్లు నిండిన కళ్లతో, ప్రశంసలతో నిండిపోయింది.

అఖిలపై 'యాజమాన్యం' ఎవరిది?

ఈ విషయం మిమ్మల్ని ఈ వారంలో పతాక శీర్షికలకు ఎక్కిన ఏదైనా ముఖ్య విషయంపై ఆలోచింపజేసేట్టు చేస్తోందా? కొన్ని ఆధారాలను కూడా ఇస్తాను. ఇది మన సుప్రీం కోర్టులో జరిగినది. మీకింకా గుర్తుకు రాకపోయి ఉండే అవకాశం ఉన్నట్టయితే, ఇవిగో మరిన్ని వివరాలు: ఆ కేసులో వివాదగ్రస్తమైనది కుక్క కాదు, ఒక మహిళ. ఆమెపై ''యాజమాన్యం'' ఎవరిదో తేల్చుకోడానికి ఆమె తల్లిదండ్రులు, ఆమెను పెళ్లి చేసుకున్నానని గట్టిగా చెబుతున్న వ్యక్తి కోర్టుకెక్కారు. నాటకీయమైన ఈ కేసు కేరళ హైకోర్టు నుంచి సుప్రీం కోర్టుకు చేరింది. ముస్లింతో జరిగిన ఆమె పెళ్లి చెల్లదని హైకోర్టు కొట్టి పారేసింది. ఆమె ''భర్త'' సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకున్నాడు.

గౌరవనీయమైన మన సుప్రీం కోర్టు ధర్మాసనం ఆ మహిళ(అఖిల)ను ఎక్కడికి, ఏ ఇంటికి, ఏ మతంలోకి వెళ్లాలని కోరుకుంటున్నావని అడగలేదు. అందుకు బదులుగా, నిజనిర్ధారణ కోసం దేశంలోని అత్యున్నత స్థాయి ఉగ్రవాద (నేర) వ్యతిరేక దర్యాప్తు సంస్థను ఆదేశించింది. నిష్పాక్షికతకు హామీ ఉండేలా పదవీ విరమణ చేసిన ఒక సుప్రీం న్యాయమూర్తిని దాని పర్యవేక్షణకు నియమించింది. దర్యాప్తు సంస్థ నివేదికను సమర్పించిన తర్వాతనే ఆ యువతి అభిప్రాయాలను వింటామని చెప్పింది. జూడీలా సాదాసీదాగా ''ఆ కుక్కను కింద పెట్టు సిద్ధాంతాన్ని'' (ఇష్టం వచ్చిన వారి వద్దకు వెళ్లనివ్వండి) అది అనుసరించలేదు. ఈ నిజ జీవితపు కోర్టు డ్రామా అల్పమైన విషయాలకు అవకాశం ఇవ్వలేదు. ఆ సుప్రీం ధర్మాసనంలో ప్రధాన న్యాయమూర్తి జేఎస్ ఖేహార్, మన యువ న్యాయ మేధావులలో అత్యంత చురుకైనవారైన జస్టిస్ డీవై చంద్రచూడ్ ఇద్దరూ సభ్యులుగా ఉన్నారు. అందుకు తగ్గట్టే ఆ కేసులోని ప్రత్యర్థుల తరపున ఒకవంక కపిల్ సిబల్, ఇందిరా జైసింగ్ నిలిస్తే, అడిషనల్ సొలిసిటర్ జనరల్ మనిందర్ సింగ్, శ్యామ్, మాధవి దివాన్ తదితరులు మరోవంక ప్రాతినిధ్యం వహించారు.



షెఫీ జహాన్‌తో అఖిల (హదియా)

లేడీ డాక్టర్‌కు తల్లిదండ్రుల 'సంరక్షణ'

ధర్మాసనం నిర్ణయానికి కొంత విమర్శతో, వారి విచక్షణాయుత వైఖరికి ప్రశంసలు కూడా లభించాయి. సుప్రీం కోర్టు పట్ల కూడా మనం నిష్పాక్షికంగా ఉండాలి కాబట్టి, కొన్ని వాస్తవాలను అర్థంచేసుకోవాల్సి ఉంది. నిజ నిర్ధారణ కోసం న్యాయమూర్తులు ఇచ్చినది ఒక పేజీ ఆదేశం మాత్రమే. రెండు, పిటిషనర్లు (యువతి తరపు వారు) నిష్పాక్షికంగా వ్యవహరించేట్టయితే ఎన్ఐఏతో దర్యాప్తునకు అంగీకరిస్తామన్నారని, అందుకు వారికి హామీ లభించడంతో అందుకు అంగీకరించారని కూడా ఆ ఆదేశాలు తెలిపాయి. మూడు, ఒకసారి వాస్తవాలు కోర్టు ముందుకు వచ్చాక, ఆ మహిళ చెప్పేదాన్ని న్యాయమూర్తులు క్లోజ్డ్ రూం (వేరెవరూ లేకుండా)లో వింటామన్నారు. అప్పుడు మాత్రమే వారు తుది తీర్పు వెలువరిస్తారు.

మనల్ని ఇంత దూరం తెచ్చిన కథలోని ''మహిళ'' అఖిల (ఇప్పుడామె తనను హదియా అని పిలవడాన్ని కోరుకుంటోంది). ఆమె కేరళలోని కొట్టాయంలో వైద్య శాస్త్రంలో పట్టభద్రురాలైన వ్యక్తి. ఆమె, ముస్లిం ''రాడికల్'' సంస్థలతో సన్నిహితంగా ఉండటాన్ని చూసి బెంబేలెత్తిన ఆమె తల్లిదండ్రులు హైకోర్టు తలుపు తట్టారు. తమ ''సంరక్షణ''లోనే ఆమె సురక్షితంగా ఉంటుందని వేడుకున్నారు. జనవరి 2016లో హైకోర్టు ధర్మాసనం ఆ విజ్ఞాపనను తిరస్కరించింది. అఖిల వయసు వచ్చిన మహిళ కాబట్టి తనగురించి తానే నిర్ణయించుకుంటుందని తీర్పునిచ్చింది.

2016 ఆగస్టులో ఆమె తల్లిదండ్రులు తిరిగి మరో పిటిషన్‌తో కోర్టుకు వచ్చారు. ఈలోగా అఖిల, సత్యశరణి అనే ఒక ముస్లిం సంస్థకు తన నివాసాన్ని మార్చారు. అది మితవాద సంస్థేగానీ, నిషేధానికి గురైనది కాదు. హైకోర్టు మరో ధర్మాసనం కొత్త పిటిషన్‌ను అనుమతించింది. విచారణ జరుగుతుండగా అఖిల ఒక రోజున తాను పెళ్లి చేసుకున్నానంటూ షెఫీ జహాన్‌ను తీసుకుని కోర్టుకు వచ్చింది.

న్యాయమూర్తులు చివరకు అది బూటకపు పెళ్లని తీర్పు చెప్పి, ఆమె తనకు ఏది మంచో నిర్ణయించుకోగల శక్తిలేనిదని, అంత వయస్కురాలు కాదని, ఆమె తన తల్లిదండ్రుల సంరక్షణలో ఉండటమే అత్యుత్తమమని ప్రకటించారు. వాస్తవానికి కోర్టు తల్లిదండ్రులు వదిలిపెట్టేసిన పిల్లల విషయంలో ప్రభుత్వమే తల్లిదండ్రుల పాత్ర వహించాలనే సిద్ధాంతాన్ని పాటించింది. దాన్ని వారు 24 ఏళ్ల అర్హతగలిగిన డాక్టర్‌కు వర్తింపజేశారు. అఖిల (హదియా), ఆమె ఇప్పుడు తన భర్తగా చెప్పుకుంటున్న వ్యక్తి ఆ ఆదేశాలనే సవాలు చేశారు. ఈ సుప్రీం కోర్టు ఆదేశంలో లేదా జోక్యంలో అసాధారణమైన అంశం మెరుపు వేగం. న్యాయమూర్తులు ఇంకా హైకోర్టు తీర్పు బాగోగులలోకి వెళ్లకుండానే ఈ పని చేశారు. హైకోర్టు ఆదేశాలకు సంబంధించిన కొన్ని సమస్యాత్మక పరిశీలనలపై దేశ అత్యున్నత న్యాయమూర్తులు ఎలా ఆలోచిస్తున్నారో తెలుసుకోవడం ముఖ్యం, ఆసక్తికరం.

తిరోగమనశీల అంతరార్థాల తీర్పు

హైకోర్టు ఆదేశాల నుంచి కొన్ని ఉదాహరణలు:

1. ఆమె(అఖిల)కు తన జీవితం, భవిష్యత్తు గురించి నిలకడైన, స్పష్టమైన వైఖరి లేదు. ఆమెను తల్లిదండ్రుల నుంచి ఎలాగైనా దూరం చేసి తీసుకుపోవాలని చూస్తున్న ఇతరులు కొందరి ఆదేశానుసారం నడుచుకుంటోంది.

2. పిటిషనర్ వాదన ప్రకారం, తీవ్రవాద సంస్థలతో సంబంధాలున్న వ్యక్తులు తమ కూతుర్ని విదేశాలకు తరలించే అవకాశం ఉంది. తమ కూతురు ముస్లింను వివాహం చేసుకోవచ్చని వారి ఆందోళన. తదుపరి ఘటనలు దాన్ని నిరూపిస్తున్నాయి.. అతనికి (ఆమె భర్తకు) కూడా రాడికల్ ధోరణులు ఉన్నాయనేది ఆయన ఫేస్‌బుక్ పోస్టు ఒకదాన్ని బట్టి తెలుస్తోంది.

3. కుమారి అఖిలను, తను జీవితంలో ఏం చేయాలనుకుంటే చేయమని స్వేచ్ఛగా వదలేయడం సురక్షితమని మేం భావించడం లేదు. ఆమెకు తల్లిదండ్రుల సంరక్షణ, భద్రత, మార్గదర్శకత్వం అవసరం.

4. ఆమె 24 ఏళ్ల బాలిక అన్న వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆమె తన తల్లిదండ్రుల వద్ద మాత్రమే సురక్షితంగా ఉండగలదు.

5. 24 ఏళ్ల బాలిక బలహీనురాలు, హానికి గురికావచ్చు, పలు విధాలుగా ఆమె మోసపోవచ్చు... అనాథ పిల్లల తల్లిదండ్రుల పాత్రను నిర్వహించగల అధికార పరిధిలో కోర్టు ఆ వయసు బాలిక సంక్షేమం పట్ల ఆందోళనతో... అఖిలను సురక్షితమైన చేతుల్లో ఉంచడం ద్వారానే (తన బాధ్యతను నేరవేర్చడానికి) హామీ ఉంటుందని భావిస్తోంది.

6. వివాహం ఆమె జీవితంలో చాలా ముఖ్యమైన నిర్ణయం. తల్లిదండ్రులను కూడా కలుపుకుని మాత్రమే ఆమె ఆ నిర్ణయం తీసుకోగలదు.

7. అందువలన, కుమారి అఖిలను ఆమె తల్లిదండ్రుల సంరక్షణలో ఉంచడం మాత్రమే సమంజసం. ఆమె పట్ల శ్రద్ధ చూపి, ఆమెను హౌస్ సర్జెన్సీ కోర్సును పూర్తి చేయడానికి అనుమతించాలి. తద్వారా ఆమె స్వతంత్రంగా తన కాళ్లపై తాను నిలవగలిగేలా వృత్తిపరంగా అర్హురాలయ్యే స్థితిలో ఉంటుంది.

సుప్రీం కోర్టు తాను సముచితమని భావించిన ఏ పరిస్థితిపైనైనా, తాను కోరుకున్న సంస్థ చేతైనా విచారణను జరిపించవచ్చు. అయితే అది, హైకోర్టు తీర్పులోని సామాజికంగా తిరోగమనశీలమైన అంతరార్థాల గురించి దీర్ఘంగా ఆలోచించాల్సి ఉంది. 24 ఏళ్ల వయస్కురాలు కావడం తన నిర్ణయాలు తాను తీసుకోడానికి సరిపోదా? వయసువచ్చిన వారా కారా? అనే విషయాన్ని ఒక్కొక్క కేసు చొప్పున నిర్ణయిస్తారా? సాంప్రదాయకంగా పెద్దలు కుదిర్చిన సంబంధం, తల్లిదండ్రుల అంగీకారం పెళ్లికి ముందు షరతు అనే కొత్త న్యాయ సిద్ధాంతాన్ని ప్రకటిస్తున్నారా? 24 ఏళ్ల మహిళకు ఇంకా తల్లిదండ్రుల నుంచి మాత్రమే ''శ్రద్ధ, రక్షణ, మార్గదర్శకత్వం'' అవసరమా? ఏదైనా ఒక ఫేస్‌బుక్ పోస్ట్‌ను పట్టుకుని ఒక వ్యక్తి ప్రమాదకరమైన రాడికల్ అని ప్రకటించేయవచ్చా?


ఇది మనల్ని జడ్జి జూడీ వద్దకే మళ్లీ తీసుకొస్తుంది. ఆమె ''ఆ కుక్కను కింద వదిలిపెట్టండి'' అని ఆదేశిస్తూ నాలుగు కాళ్ల కుక్క, తనకేది మంచో నిర్ణయించుకోగలదని దానిపై నమ్మకం ఉంచారు. 24 ఏళ్ల మానవులు ''స్వతంత్రంగా తమ కాళ్లపై తాము నిలబడగలరు'' అని మనం విశ్వసించలేమా?

వ్యాసకర్త దప్రింట్ ఛైర్మన్, ఎడిటర్–ఇన్–చీఫ్
Twitter@ShekarGupta

అర్చకులపైనా మీ ప్రతాపం?!

అఖిలపక్ష సమావేశం 2007లో సెలక్ట్ కమిటీ నివేదిక ప్రాతిపదికన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం దేవాదాయ చట్టాన్ని సవరించింది. అంతే... ఆయన అస్తమయంతో అంతా స్తబ్దం... ఇప్పటికి 9 సంవత్సరాలు గడిచినా సవరించిన ఆ చట్టాన్ని అమలుపరిచే చర్యలు మాత్రం శూన్యం.

సందర్భం



సీఎస్ రంగరాజన్

మన దేశంలో సమస్యలెన్ని ఉన్నాయో, కమిటీలు కూడా అన్ని ఉన్నాయి. మలమూత్ర శాలల నుంచి రైతులు, విద్యార్థుల వరకు... సవాలక్ష సమస్యలపై లక్షల పేజీల నివేదికలను ఈ కమిటీలు సమర్పిస్తుంటాయి. వీటిలో వెలుగు చూడనివి కొన్ని అయితే, ఎక్కువ భాగం అమలుకు నోచుకోనివే. ఒక ప్రభుత్వం పోయి, ఇంకో ప్రభుత్వం వస్తుంటుంది. ప్రజాస్వామ్యాన్ని ఇవి ఎంతగా గౌరవిస్తాయంటే సమాధానం దొరకని ప్రతి సమస్యకు కమిటీ ఏర్పాటే పరిష్కారంగా భావిస్తాయి. తీరా కమిటీలు, నివేదికలు అన్నీ అయి సిఫార్సులు చేతికందే సమయానికి పాత్రధారులు మరో పాత్రలతో క్షణం తీరిక లేకుండా ఉంటారు. అమూల్యమైన డబ్బు, కాలాన్ని వెచ్చించి కమిటీలు మల్లగుల్లాలుపడి అందించిన నివేదికలు, సిఫార్సులు, విశ్లేషణలు.. అధికారుల బల్లలమీద అతి సహజంగా మరణిస్తుంటాయి.

ఈ మధ్య అర్చకుల జీతాలలో కోతలు విధిస్తూ దేవాదాయ శాఖ తీసుకున్న నిర్ణయం హేయమైనది, హాస్యాస్పదమైనది. ఇలాంటి ఆదేశాలు, హెచ్చరికలు ఎన్ని జారీ అయినా చట్టంలో అసంబద్ధత, అస్పష్టత, అసమగ్రత కొనసాగినంతకాలం మన సనాతన ఆలయ వ్యవస్థ స్ఫూర్తికి ఈ పాశవిక చట్టం కోరల్లోని విష వాయువులు సోకుతూనే ఉంటాయి.

దీని వెనుక ఉన్న విషాదగాథ 1987 నాటిది. గుళ్లలో అర్చకత్వం చేసి, ఇతరత్రా సేవలు చేసి అర్ధాకలితో బొటాబొటీ జీవితాలు గడిపే అర్చకుల కథ ఇది. సుప్రీంకోర్టు గడపలు కూడా తొక్కిన తరువాత రెండు కమిటీలను కోర్టు నియమించింది. వేతన స్కేళ్ల కమిటీ, అర్చకుల సంక్షేమ కమిటీ. వీటి నివేదికలను కూడా ప్రభుత్వం ఆమోదించి కోర్టు ముందుంచింది. కోర్టువారు కూడా సంతోషించి 1997లోనే వాటి అమలుకు ఆదేశించారు. అంతే! ఆ తరువాత అదేమీ ఎరగనట్లు ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదు.

1987లో చల్లా కొండయ్య కమిషన్ సిఫార్సుల్ని గుడ్డిగా నమ్మి అత్యంత ఆర్భాటంగా, హడావుడిగా, ఆగమేఘాలమీద అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్టం (30/87) 30 ఏళ్ల కాలంలో ఎన్నెన్నో మలుపులు తిరిగింది. పలు కింది కోర్టుల్లో పిటిషన్లు, హైకోర్టులో, సుప్రీంకోర్టులో లిటిగేషన్‌లు, తాత్కాలిక ఇంజెంక్షన్‌లు, కొన్ని సమర్థనలు, కొన్ని రద్దులు, కోర్టు నుంచి కొత్త ఆదేశాలు, ఎండోమెంట్ కమిషనర్‌ల అత్యుత్సాహభరిత సర్క్యులర్‌లు.. ఇవన్నీ చవిచూస్తూనే ఈ చట్టం– దేవాలయ వ్యవస్థలో కీలకమైన అర్చక వ్యవస్థకి మాత్రం భయంకరమైన చేదు అనుభవాన్ని చవిచూపించింది.

ప్రసాదాలు, హారతిపళ్లెంలో వాటాలు సహా అన్ని వాటాలకు అర్చకులు 'చట్టప్రకారం అనర్హులు.. అనర్హులు' అని ఎత్తిచూపుతూ, వారిని నిస్సహాయుల్ని చేసే, దౌర్జన్యాలు జరిగాయి. స్వార్థంతో అనర్హుల్ని అర్చకులుగా చేసే ప్రయత్నంలో వృద్ధ పూజారుల్ని సైతం దుర్భాషలతో అవమానపరిచిన దుర్ఘటనలు జరిగాయి. అర్చకుల శ్రమను సొంత ప్రయోజనాల కోసం దోచుకునే దుస్సాహసాలు జరిగాయి. ఎక్కడ్నుంచి ఎక్కడికైనా బదిలీ చేసెయ్యొచ్చునంటూ అర్చక కుటుంబాల్ని భయోత్పాతానికి గురిచేసే కుయుక్తులు ప్రయోగించారు. తమ అక్రమార్జనలకి సహకరించే దుష్ట శక్తుల్ని ధర్మకర్తలుగా నియమింపజేసే దురాగతాలు జరిగాయి. అవమానభారంతో, ఆకలి బాధతో, కళ్లలోంచి రక్తం చిమ్మేటంతటి ఆక్రోశంతో ఒకరిద్దరు అర్చకులు ఆత్మహత్యలు చేసుకున్నారు.

చల్లా కొండయ్య కమిషన్ నివేదిక ఆధారంగా–ఆలయ వ్యవస్థకి జీవగర్రలాంటి అర్చక కుటుంబాల మీద గత పదహారేళ్లగా సాగిన, ఇంకా సాగుతున్న ఈ దాడితో శారీరక, మానసిక క్షోభకి గురవుతున్న నిస్సహాయ అర్చక కుటుంబాల సమస్యకి శాశ్వత పరిష్కారం చూపేందుకు వైఎస్సార్ చిత్తశుద్ధితో ప్రయత్నించారు. 2004లో వైఎస్సార్ ప్రభుత్వం కొలువుదీరింది. అఖిలపక్ష సమావేశం 2007లో వైఎస్సార్ ప్రభుత్వం సెలక్ట్ కమిటీ నివేదికతో చివరకు దేవాదాయ చట్టాన్ని సవరించారు. అంతే. ఆయన అస్తమయంతో అంతా స్తబ్దం.. ఇప్పటికి 9 ఏళ్లు గడిచినా చట్టాన్ని అమలుపరిచే చర్యలు శూన్యం.



(ఫైల్ ఫొటో)

కడుపుకాలిన బాధితులు 2010లో సమ్మె చేయక తప్పలేదు. ఇంతకూ వీరు అడుగుతున్నది దేవ రహస్యం కాదు. పీఆర్సీ ప్రకారం జీతాలివ్వండని అర్చకులు, దేవాలయ సిబ్బంది కోరుతున్నారు. సీనియర్లేమో పింఛను కూడా అడుగుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమబద్ధీకరణను, మరికొందరు కారుణ్య నియామకాల్ని కోరుకుంటున్నారు.

విజయవాడ కనకదుర్గమ్మ గుడి, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం, యాదగిరి గుట్ట, ద్వారకా తిరుమల, బాసర, వేములవాడ, భద్రాచలం దేవాలయాలకు చెందిన అర్చకులు, ఆలయ సిబ్బంది అంతా సమ్మె చేయడంతో ప్రభుత్వం అక్టోబర్ 24, 2010న ఒక కమిటీని నియమిస్తూ జీఓ (జీవో ఎంఎస్ నం. 1395) కూడా జారీ చేసింది. ఈ కమిటీ జనవరి 5, 2011న నివేదిక కూడా ఇచ్చేసింది. ఆ మరుసటి రోజే ప్రభుత్వం ఆలయాల్లో పనిచేసే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు (ఈఓలకు) ఇతర ఉద్యోగులకు పీఆర్సీ స్కేళ్లు వర్తింపజేస్తూ జీఓ కూడా జారీ చేసేసింది.


తమాషా ఏమిటంటే.. భక్తుల దక్షిణలే గుళ్లకు ఏకైక ఆదాయవనరు. భక్తులిచ్చే విరాళాల్లో 21.5 శాతం ప్రభుత్వమే గుంజేసుకుంటుంది. దేవాదాయ శాఖ కమిషనర్, ఉద్యోగులు, కార్యనిర్వాహక సిబ్బంది జీతాలన్నీ ఈ నిధుల నుండే చెల్లిస్తారు. ఈ సోకులు అనుభవిస్తున్న వారంతా ప్రభుత్వానికి చెందిన 'వైట్‌కాలర్' ఉద్యోగులు కాగా, గుడి సిబ్బంది మాత్రం దిక్కూ మొక్కూ లేని ద్వితీయ శ్రేణి పౌరులు. జనవరి 5, 2011 నాటి నివేదికను ప్రభుత్వం ఆమోదించినా అమలు చేసే నాథుడేలేడు. కడుపు చించుకుంటూ దాదాపు 20వేల మంది ఆలయ సిబ్బంది మరో మారు సమ్మెతో రోడ్డెక్కారు. అంతే, మరో కమిటీ సాక్షాత్కరించింది. ఇప్పుడు ఆ కమిటీ ఎక్కడుందో, ఏమైందో పత్తాలేదు.

అర్చక కుటుంబాల సంక్షేమం కోసం సుప్రీంకోర్టు సూచించిన సమీకృత పథకాన్ని అమలు చేయకుండా, వాళ్ల అర్చక స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ, అర్చక కుటుంబాల ఆక్రోశాల మధ్య వారిని శాశ్వతంగా ఆలయాల్నుంచి తరిమివేసేలా– తద్వారా ఆలయ సంస్కృతి అంతరించిపోయేలా చేస్తున్న కొంతమంది స్వార్థపరులైన అధికారులు చెప్పే విధంగా ప్రభుత్వం నడవకూడదు. ప్రభుత్వం కోట్లాది మంది భక్తుల మనోభావాలను గౌరవించి దేవాలయాలను, అర్చక వ్యవస్థను పరిరక్షించే లక్ష్యంతో పనిచేయాలి. ఈ లక్ష్యాలకి కట్టుబడి పనిచేసే ప్రభుత్వం మాత్రమే పదికాలాలపాటు వర్ధిల్లాలని ఆలయ సంస్కృతీ పరిరక్షణాభిలాషులందరం ఆశిద్దాం. అలాంటి సంకల్పం ఈ ప్రభుత్వం తెచ్చుకుంటుందా?! **ఆ పరమాత్మకే ఎరుక!!**

వ్యాసకర్త చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు
మొబైల్ : 98851 00614

థాంక్స్ టు బైపోల్!

నంద్యాల ఎన్నికలలో చంద్రబాబు గెలిస్తే కొండను తవ్వి ఎలుకను పట్టాడంటారు. జగన్ గెలిస్తే కొండను ఢీకొట్టి నిలిచాడంటారని ఓ పెద్దమనిషి విశ్లేషించాడు.




శ్రీరమణ

దాదాపు మూడు నెలలుగా నంద్యాల పేరు సర్వత్రా మారు మోగిపోతోంది. అక్కడికి కొత్త విశ్వవిద్యాలయమో, విమానాశ్రయమో రాలేదు. అక్కడ చమురు బావి పడనూ లేదు. కొత్తగా దేవుడు వెలవలేదు. కనీసం మహత్తుల కొత్త బాబా నంద్యాల గడ్డపై అవతరించనూ లేదు. ఒక ఎమ్మెల్యే సీటుకు ఉప ఎన్నిక. కేవలం రెండేళ్ల ఆయుష్షున్న పదవికి సాగుతున్న పోరాటం. కాని అది ప్రతిష్టాత్మక పోరు అయిపోయింది. అందరూ కలసి సూదిని దూలానికి గుచ్చారు. బాధ్యులంతా వెన్నువిరగా మోస్తున్నారు. ఇది పొజిషన్‌కి, అపోజిషన్‌కి పోటాపోటీ అయింది. బాహాబాహీ అయింది. మాటల తూటాలు పేల్తున్నాయి.

అపోజిషన్ లీడర్ ఇది ధర్మానికీ అధర్మానికీ, న్యాయానికీ అన్యాయానికీ మధ్య పోరంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వ అక్రమ అవినీతి ధోరణులపై ఈ ఎన్నిక రిఫరెండమ్ అంటూ బాంబు పేల్చారు. దాంతో ట్రాక్ లేకుండానే తెలుగుదేశం గుండెల్లో రైళ్లు పరిగెత్తాయ్. దాంతో క్యాపిటల్ అమరావతి మొత్తంగా లేచి వచ్చి మిడతల దండులా నంద్యాల మీద వాలింది. ప్రతిపక్షనేత, రాబోయే 2019 ఎన్నికల కురుక్షేత్ర మహా సంగ్రామానికి ఇది నాంది ప్రస్తావనగా అభివర్ణించారు.

అక్షర తూణీరం



దాంతో నంద్యాల మరింత వేడెక్కింది. మంత్రులు, సామంతులు రెండు నెలలుగా హాల్ మకాం నంద్యాలకు మార్చారు. ఇక చంద్రబాబు అయితే సరేసరి. ఆయన దేహం అమరావతిలో ఉంది గానీ, ఆత్మ మాత్రం భయం భయంగా నంద్యాల నియోజకవర్గం చుట్టూ తిరుగుతోంది. వచ్చారు, మళ్లీ వచ్చారు, మళ్లీ మళ్లీ వస్తారు.

రోడ్ షోలతో అక్కడ దుమ్ము లేస్తోంది. జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ పక్షాన ఒంటరి పోరు చేస్తున్నారు. అక్కడే మకాం పెట్టారు. చంద్రబాబు నాయుడు కిందటి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ మాయమాటలేనని జాబితా చదువుతున్నారు. ఒకటి కాదు, రెండు కాదు సుమారు ఓ ఇరవై సంస్థలు, పథకాలు, ఇతరాలు. ఒక్కటంటే ఒక్కటైనా కనీసం పునాదిరాయికైనా నోచుకోలేదని వైఎస్సార్‌సీపీ అధినేత జనానికి గుర్తు చేస్తున్నారు. దీనికేమీ జవాబు చెప్పలేక తెలుగుదేశం నేతలు పక్కదారిన వెళ్తున్నారు. ఒక్క అర్ధాయుష్షు సీటుకోసం ఎంత డబ్బు, ఎంత శ్రమ వృథా చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు.

ఇలాంటప్పుడు గవర్నర్ పెద్దరికంతో కలగజేసుకుని, ఈ ఎనర్జీని అభివృద్ధి కోసం, శుచీ, శుభ్రత కోసం వినియోగించుకోమని సూచించవచ్చు. ఈ రెండ్రోజులూ అయిపోతే, ఊళ్లోంచి ఓ గ్రాండ్ సర్కస్ డేరా వెళ్లిపోయినట్లు సినిమా షూటింగ్ యూనిట్ ప్యాకప్ చేసినట్లు ఊరు బావురుమంటుంది– అన్నాడొక స్థానికుడు. చంద్రబాబు గెలిస్తే కొండను తవ్వి ఎలుకను పట్టాడంటారు. జగన్ గెలిస్తే కొండను ఢీకొట్టి నిలిచాడంటారని ఓ పెద్ద విశ్లేషించాడు. 'ఫేస్' వ్యాల్యూ ఉన్నవాళ్లు గడపలోకి వచ్చి సెల్ఫీలిచ్చారు. 'థ్యాంక్స్ టు బైపోల్' అన్నదో అమ్మాయి.

(వ్యాసకర్త ప్రముఖ కథకుడు)


నంద్యాలలోని దేవనగర్ మసీదు సెంటర్ వద్ద రోడ్‌షోలో ప్రసంగిస్తున్న వైఎస్ జగన్. చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి తదితరులు


నంద్యాలలోని మసీదు సెంటర్ వద్ద అభిమాన నేతతో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడుతున్న యువకులు

దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా ఓటు వేయండి

చంద్రబాబు అలవిగాని హామీలతో అన్ని వర్గాల వారినీ మోసం చేశారు: వై.ఎస్ జగన్

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

'ఎన్నికలు వచ్చేసరికి చంద్రబాబుకు ప్రజలు గుర్తుకొస్తారు. ప్రజలతో పని ఉంటేనే ఆయన నోటి వెంట వాగ్దానాలు వస్తాయి. తాజాగా నంద్యాల ఉప ఎన్నిక రాగానే ఆయనకు అభివృద్ధి గుర్తుకొచ్చింది. పేదవాళ్లకు ఇళ్లు కట్టిస్తానన్నారు. పేదలపై ప్రేమతో ఆయన ఈ ఆలోచన చేయలేదు. పేదలకు కట్టించే పక్కా ఇళ్ల పథకంలోనూ సొమ్మును ఎలా దోపిడీ చేయాలో ప్రణాళికలు రచించారు. తక్షణమే తన బినామీకి ఆ పనులు అప్పగించారు. రూ.3 లక్షలు విలువజేసే 300 చదరపు అడుగుల ఫ్లాట్‌ను రూ.6 లక్షలకు అంటగట్టాలని నిర్ణయించారు. ఇదొక ఉదాహరణ మాత్రమే. ఈ మూడున్నరేళ్లలో రైతులు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలు, విద్యార్థులు, నిరుద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేస్తూ అవినీతి పాలన ద్వారా చంద్రబాబు లంచాల రూపంలో రూ.లక్షల కోట్లు సంపాదించారు. ఆ డబ్బుతోనే ఎమ్మెల్యేలను కొన్నారు. ఇప్పుడు నంద్యాల ప్రజలను కొనడం ఓ లెక్కా అని.. నీ రేటెంత? నిన్ను ఎంతకు కొనాలి? అని అడుగుతున్న దారుణ పరిస్థితులు నంద్యాలలో కనిపిస్తున్నాయి. చంద్రబాబు చేసే మోసానికి, దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా నంద్యాల ప్రజలు ఓటు వేయకపోతే.. మళ్లీ మోసం చేయడం కోసం బాబు ఇంటికో మారుతి కారు, కేజీ బంగారం ఇస్తానంటారు. ఇలా దారుణంగా అధికారం కోసం ఎంతటి వారినైనా వంచించే గుణం ఉన్న చంద్రబాబుకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి..' అని ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం పదవ రోజు సాయిబాబా నగర్ ఆర్చి నుంచి రోడ్‌షో ప్రారంభమై.. దేవనగర్, వెంకటేశ్వర స్టోర్, పార్కురోడ్ సెంటర్, నాగులకట్ట సెంటర్, దేవనగర్ మసీదు సెంటర్ వరకు సాగింది. సాయిబాబానగర్, దేవనగర్ మసీదు సెంటర్ వద్ద జగన్ మాట్లాడారు. న్యాయానికి అన్యాయానికి.. ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికలో నంద్యాల ప్రజలు న్యాయం, ధర్మం వైపు నిలిచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. జగన్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

ఫ్లాట్ల పేరిట దోపిడీకి రంగం సిద్ధం..

''ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రతి పేదవాడికి 3 సెంట్ల స్థలం.. సొంత ఇల్లు కట్టిస్తానన్నారు. కానీ ఒక్క ఇల్లు కట్టించలేదు. ఇప్పుడు నంద్యాలలో ఉప ఎన్నిక వచ్చేసరికి ప్రతి ఒక్కరికీ 300 అడుగుల ఫ్లాట్ కట్టిస్తానంటున్నారు. ఇందులోనూ దోపిడీకి సిద్ధమయ్యారు. లిఫ్ట్, మార్బుల్ లేకుండా కట్టించే ఇంటికి చదరపు అడుగుకు ఖర్చు రూ.వెయ్యికి మించదు. రూ.వెయ్యి లెక్కన వేసినా చంద్రబాబు కట్టిస్తానంటున్న ఇంటికి రూ.3 లక్షలు అవుతుంది. కానీ ఆ ఇంటిని పేదవారికి రూ.6 లక్షలకు బాబు ఇస్తానంటున్నాడు. తన బినామీ కాంట్రాక్టర్‌కు చదరపు అడుగుకు రూ. 2,078 ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడు. దీని వెనుక భారీ అవినీతి ఉందన్నది స్పష్టమవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.1.50 లక్షల చొప్పున సబ్సిడీ ఇస్తే.. మిగిలిన సొమ్ము రూ.3 లక్షలు బ్యాంకుల్లో అప్పు ఇచ్చినట్లుగా రాసుకుంటారట. ఆ అప్పును నెలకు రూ.3 వేల చొప్పున 20 ఏళ్ల పాటు పేదవాడు చెల్లించాలట. లంచం తీసుకునేది చంద్రబాబు.. కంతులు కట్టేది మాత్రం పేదవాడట. మా ప్రభుత్వం రాగానే పేదలందరికీ ఉచితంగా ఫ్లాట్లు కట్టించడమే కాకుండా రిజిస్ట్రేషన్ సైతం ఉచితంగానే చేసి ఇస్తాం. మేము అధికారంలోకి రాగానే అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తాం. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తాం.

> మూడేళ్ల కిందట చంద్రబాబు కర్నూలు జిల్లాకు ముఖ్యమంత్రి హోదాలో వచ్చి.. స్వాతంత్ర్య దినోత్సవ జెండాను ఎగురవేసి జిల్లా ప్రజలకు వరాల జల్లు కురిపించారు. కర్నూలులో ఎయిర్ పోర్టు, స్విమ్స్ స్థాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మైనింగ్ కళాశాల, ఉర్దూ విశ్వవిద్యాలయం, కోవెలకుంట్లలో సిమెంట్ హబ్, అవుకులో పారిశ్రామిక హబ్, ఆదోని, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్, అపెరల్ పార్కులు, బెంగళూరు – హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్, కేసీ కెనాల్ రైతుల కోసం గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పారు. ఈ హామీలకు ఇప్పటిదాకా దిక్కులేకుండా పోయింది.

కళ్లకు గంతలు కట్టి ఇంద్ర లోకం అదిగో అంటారు..

ఎన్నికలు వస్తే చాలు ప్రజల కళ్లకు చంద్రబాబు గంతలు కట్టి అదిగో ఇంద్ర లోకం అంటారు. ఆయనకు మద్దతు ఇచ్చే పత్రికలు, చానళ్లు ఆహా.. ఓహో అంటూ రాసేస్తాయి. బాబు మాత్రం ఏరు దాటాక తెప్ప తగలేస్తారు. ఇదేమిటని ప్రశ్నించే వారిపై బండలు వేస్తారు. గట్టిగా ఎవరైనా నిలదీస్తే వారిపై ఉన్నవి లేనివి పోగేసి గోబెల్స్ ప్రచారం చేసి.. వారి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసి రాక్షసానందం పొందుతారు. 2014 ఎన్నికల్లో గెలవడానికి చంద్రబాబు ఎన్నో హామీలిచ్చారు. ఈ హామీలన్నింటినీ విస్మరించారు. ఇప్పుడు నంద్యాల ఉప ఎన్నిక రాగానే బాబుకు కాపులు గుర్తుకొచ్చారు. టీడీపీకి చెందిన కాపు నేతలను పిలిచి ఆత్మీయ సదస్సు నిర్వహించారు. మైనార్టీలు, కాపులు, బీసీలు, ఎస్సీ ఎస్టీలు, బ్రాహ్మణులు, ఆర్య వైశ్యులు అంటూ అందరి ముందుకు వచ్చారు. తన అవసరాల కోసం ఇది వరకు అందరినీ వాడుకుని.. ఆ తర్వాత తోసేశారు. చంద్రబాబు నైజం గురించి తెలిశాక ఆయన మోసం చేయడంలో డిగ్రీ చేశారన్నది స్పష్టమైంది. కులాలు, మతాలు పేరిట మనుషులను వాడుకోవడం.. తర్వాత ఏరుదాటాక తెప్ప తగలేయడం బాబు చేసిన డిగ్రీ. 'జామాత దశమ గ్రహం' అంటూ చంద్రబాబు నైజం గురించి అతని మామ ఎన్టీఆర్ చాలా చక్కగా చెప్పారు. పదవి కోసం, అధికారం కోసం ఎందుకిలా గడ్డి తింటున్నావని నాడు ఎన్టీఆర్ నిలదీసి అడిగారు. కూతుర్నిచ్చిన తండ్రి లాంటి తనను ఎలా మోసం చేశాడో చూడండని ఎన్టీఆర్ నాడు ప్రజలకు చెప్పుకున్నారు. ఇలా పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిచి.. ముఖ్యమంత్రి పదవి, ట్రస్టు భవన్ లాగేసుకున్న చంద్రబాబుకు ప్రజలో లెక్కా!

ముస్లింలపై కపట ప్రేమ

గత ఎన్నికల సమయంలో చంద్రబాబుకు ఒక అనుమానం ఉండేది. పొత్తుకు మోదీ ఒప్పుకుంటారా? లేదా? అని. దీంతో బాబు కళ్లు ముస్లింలపై పడ్డాయి. వెంటనే వారిని ఆత్మీయ సదస్సుకు పిలిపించారు.. ఆ వెంటనే వారి కోసం ఒక డిక్లరేషన్ ప్రకటించారు. ఎన్నికల్లో మైనార్టీలకు 15 సీట్లు ఇస్తామన్నారు. విద్యలో 10 శాతం, ఉద్యోగాల్లో 6 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. కేజీ నుంచి పీజీ దాకా ఉచిత విద్య అందిస్తామన్నారు. ఏటా రూ.2,500 కోట్లతో ప్రత్యేకంగా సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విషయం అప్పట్లో ఈనాడు పేపర్‌లో ప్రముఖంగా ప్రచురించారు. ఆ తర్వాత వీటిలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. సబ్‌ప్లాన్‌కు ఇస్తానన్న నిధుల్లో నేటికీ ఒక్క రూపాయి ఇవ్వలేదు.

సంక్షేమ పథకాలకు కత్తిరింపులు..

దివంగత నేత రాజశేఖరరెడ్డి పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే.. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం మొదలుకొని ఆరోగ్యశ్రీ, పింఛన్లు, సబ్సిడీ ధరలకే అందిస్తున్న నిత్యావసర సరుకుల్లోనూ కోత విధిస్తున్నారు. పిల్లలకు చెల్లించాల్సిన ఫీజులు పూర్తి స్థాయిలో చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు.. ఇల్లు, పొలం అమ్ముకునే దుస్థితి వచ్చింది. ఇక ఆరోగ్యశ్రీనీ అదేవిధంగా చేశారు. 108 వాహనాలకు డీజిల్ డబ్బులు, డ్రైవర్లకు వేతనాలు ఇవ్వడం లేదు. దీంతో ఆ వాహనాలు ఫోన్ కొడితే కుయ్.. కుయ్.. అంటూ వచ్చే పరిస్థితులు ఇవాళ లేవు. ఈ రోజు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీకి రూ.6 లక్షలు ఖర్చవుతుంది. అంత డబ్బు ఖర్చు చేయకుండా ఉండేందుకు చంద్రబాబు సర్కారు ఆ ఆపరేషన్‌కు అనేక షరతులు పెట్టింది. కిడ్నీ రోగులకు డయాలసిస్ అందించే విషయంలోనూ ఇదే విధంగా వ్యవహరిస్తోంది. క్యాన్సర్ రోగులకు చేసే కీమోథెరపీకి రెండుసార్లు మాత్రమే సాయం చేస్తున్నారు. ఇక రేషన్ సరుకుల్లోనూ కోత విధిస్తూ వస్తున్నారు. వైఎస్సార్ హయాంలో 9 రకాల సరుకులు అందించేవారు. ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆ బియ్యం కూడా వేలిముద్రలు సరిగా పడటం లేదని సాంకేతిక కారణాలు చూపుతూ పేదలకు దూరం చేస్తున్నారు.

రైతులు, అక్క చెల్లెమ్మలను బ్యాంకు మెట్లు ఎక్కకుండా చేశారు..

చంద్రబాబు.. ఎన్నికలకు ముందు రైతులు, పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు, విద్యార్థులు, నిరుద్యోగులను ఎవరినీ వదిలి పెట్టలేదు. రైతులకు సంబంధించి రూ.87,612 కోట్ల వ్యవసాయ రుణాలన్నీ బేషరతుగా మాఫీ చేస్తానని చెప్పారు. బ్యాంకుల్లో పెట్టిన బంగారం బయటకు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలని గొప్పగా టీవీల్లో ప్రకటనలు ఇప్పించారు. అలా చెప్పి సీఎం అయ్యారు. ఆ తర్వాత మాత్రం బంగారం బయటకు రాలేదు. రైతు రుణాల్లో ఒక్క రూపాయి మాఫీ చేయలేదు. ఫలితంగా ఏటా రూ.15 వేల కోట్ల అపరాధ వడ్డీ కడుతున్నారు. మూడేళ్లుగా రూ.45 వేల కోట్లు అపరాధ వడ్డీ కట్టాల్సిన పరిస్థితి వచ్చింది. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు సంబంధించి రూ.14 వేల కోట్ల రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు. ఒక్క రూపాయి మాఫీ చేయలేదు. రైతులు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు పావలా, సున్నా వడ్డీకి సంబంధించిన అప్పులకు రాయితీలు ఎగ్గొట్టాడు. దీంతో రైతులు, డ్వాక్రా మహిళలు బ్యాంకు మెట్లు ఎక్కలేని పరిస్థితి వచ్చింది. జాబు రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలని గోడల మీద రాతలు రాయించాడు. హోర్డింగులు పెట్టి వాటికి లైట్లు కూడా పెట్టించాడు. జాబు రాకపోతే ఇంటింటికీ రూ.2 వేల నిరుద్యోగ భృతి ఇస్తానన్నాడు. ఇప్పటికి 38 నెలలు అయ్యింది. ప్రతి ఇంటికీ రూ.76 వేలు బాకీ పడ్డాడు. ఇలా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, ముఖ్యమంత్రిగా ఇచ్చిన ఏ మాటనూ చంద్రబాబు నిలబెట్టుకోలేదు. పేద రైతులకు వ్యవసాయ భూములు ఇస్తానన్నారు. ఒక్క ఎకరా ఇవ్వలేదు. బెల్టుషాపులు రద్దు చేస్తానన్నారు. కానీ షాపులు తగ్గకపోగా.. ప్రతి కాలనీలో ఏర్పాటు చేశారు. ఫోన్ చేస్తే డోర్ డెలివరీ ఇచ్చే పరిస్థితి తీసుకొచ్చారు.

> చంద్రబాబు అధికారంలోకి వచ్చాక మట్టి, ఇసుక మొదలు.. గుడి భూములు, విశాఖ, రాజధాని భూములు, మద్యం షాపులు, ఇరిగేషన్ కాంట్రాక్టుల వరకు దేనినీ వదిలిపెట్టలేదు. లంచాల రూపంలో రూ.లక్షల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడా డబ్బులో కొంత నంద్యాల ఉప ఎన్నిక కోసం ఖర్చు చేయడానికి వస్తున్నారు.

ధర్మం వైపు నిలవండి..

చంద్రబాబు మూటలు మూటలు డబ్బులతో వస్తాడు. ఈ మూడున్నరేళ్లలో విపరీతంగా సంపాదించిన ఆ డబ్బులతో ఓటర్లను కొనుగోలు చేసే కార్యక్రమం చేస్తాడు. చేతిలో రూ.5 వేలు పెట్టి.. దేవుడి పటంపై ప్రమాణం చేయించుకుని మరీ డబ్బులు ఇచ్చే కార్యక్రమం చేస్తాడు. మీ అందరికీ నేను ఒక్కటే చెబుతున్నా. ఏ దేవుడు కూడా పాపానికి ఓటు వేయమని చెప్పలేదు. పాపానికి ఓటెయ్యండి అని చెప్పేది దెయ్యాలు మాత్రమే. ఇపుడు ఆ దెయ్యాలు మీ ఇంటికి వస్తాయి. దెయ్యాలతో గొడవ పడాల్సిన అవసరం లేదు. మనసులో దేవుణ్ణి తలచుకోండి. ధర్మంవైపే మేముంటామని అనుకుని ఆ తర్వాత న్యాయానికే ఓటు వేయండి. చంద్రబాబు మాదిరిగా నా దగ్గర డబ్బుల్లేవు. నా దగ్గర ముఖ్యమంత్రి పదవి లేదు. పోలీసుల బలం నా దగ్గర లేదు. చంద్రబాబు మాదిరిగా లేనిది ఉన్నట్టుగా.. ఉన్నది లేనట్టుగా చూపించే టీవీ చానళ్లు.. రాసే పేపర్లు నా దగ్గర లేవు. చంద్రబాబు మాదిరిగా నా దగ్గర దుర్బుద్ధి లేదు. అధికారం కోసం ఎంతకైనా దిగజారిపోయే మనస్తత్వం అంతకన్నా లేదు. నాకున్న ఆస్తి ఆ ప్రియతమ నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోతూ ఇచ్చిన ఇంత పెద్ద కుటుంబం. నాన్న గారి సంక్షేమ పథకాలు ఇంకా మీ గుండెల్లో బతికే ఉండటం నాకున్న ఆస్తి. జగన్ అబద్ధం ఆడడు.. జగన్ మోసం చేయడు.. జగన్ మాట ఇస్తే తప్పడు.. జగన్ ఏదైనా చెబితే చేస్తాడన్న విశ్వసనీయతే నాకున్న ఆస్తి. విలువలతో కూడిన రాజకీయాలు చేయడం.. నవరత్నాలతో జగన్ కూడా ప్రతీ పేదవాడి ఇంట్లో వెలుగులు నింపుతాడు.. అవకాశం ఇస్తే వాళ్ల నాన్న మాదిరిగానే మంచి పరిపాలన అందిస్తాడని ప్రజల్లో ఉన్న నమ్మకం నాకున్న ఆస్తి. దేవుడి దయ, మీ దీవెనలే నాకున్న ఆస్తి'' అని జగన్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ప్రజలు ధర్మం వైపు నిలిచి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.


నంద్యాలలోని సాయిబాబానగర్‌లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగిస్తున్న సందర్భంలో చేతులెత్తి ఆయనకు మద్దతు తెలుపుతున్న ప్రజలు


ఆంధ్రప్రదేశ్ అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ అనూప్ సింగ్, డిప్యూటీ ఎలక్టోరల్ ఆఫీసర్ సత్యవాణిలకు నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ ప్రలోభాలపై ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్ సీపీ జనరల్ సెక్రటరీ శివకుమార్ తదితరులు

టీడీపీ ప్రలోభాలపై ఈసీకి వైఎస్సార్‌సీపీ ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: నంద్యాల ఉప ఎన్నికలో అధికార తెలుగుదేశం పార్టీ అన్ని రకాల ప్రలోభాలకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నంద్యాల రోడ్డు షోలో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలంటూ వంద రూపాయల నోట్లను పంపిణీ చేయడం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయని నంద్యాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి తరఫున పార్టీ ప్రధాన కార్యదర్శి శివకుమార్ హైదరాబాద్‌లో ఈసీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కమిషన్‌కు సమర్పించారు. నంద్యాలలో టీడీపీ నేతలు విచ్చలవిడిగా డబ్బు పంపిణీ చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

పథకాలు నిలిపివేస్తామని బెదిరింపులు

తమ పార్టీకి మద్దతివ్వకపోతే స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వపరంగా రావాల్సిన ప్రయోజనాలు నిలిపివేస్తామని టీడీపీ నేతలు బెదిరిస్తున్నారని కూడా ఈసీకి ఫిర్యాదు చేశారు. పట్టణ స్థాయి సమాఖ్య బృందాలు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ అధికార పార్టీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. టీఎల్ఎఫ్ సభ్యురాలు రోజారమణి, వీరకుమారి టీడీపీ కండువాలు కప్పుకుని వ్యవహరిస్తున్న తీరును ఆయన ఈసీ దృష్టికి తెచ్చారు.

పోలవరం పనుల్లో వేగం పెంచండి

- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ
- 2019 నాటికి ఏపీలో మిగులు జలాలు: కమిటీ చైర్మన్
- పనుల పూర్తికి కమిటీ సహకరించాలి: సీఎం
- నిర్వాసితులను అడ్డుకున్న అధికారులు


పోలవరం ప్రాజెక్టును సందర్శించిన పార్లమెంటరీ కమిటీ. చిత్రంలో టీడీపీ ఎంపీలు

సాక్షి ప్రతినిధి, ఏలూరు/పోలవరం/సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు పనులు 2019 నాటికి పూర్తి చేసేలా వేగం పెంచాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచించింది. కమిటీ చైర్మన్ హుకుంసింగ్ నేతృత్వంలో 9 మంది పార్లమెంట్ సభ్యుల బృందం శుక్రవారం పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులను పరిశీలించింది. వీరు పట్టిసీమ ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం పోలవరం ప్రాజెక్టుకు చేరుకుని అక్కడ ప్రాజెక్టు మ్యాప్ చూసి, నిర్మాణం గురించి తెలుసుకున్నారు. వ్యూ పాయింట్, స్పిల్‌వే కాంక్రీట్ పనులు, రేడియల్ గేట్ల తయారీ పనులను వారు పరిశీలించారు. అనంతరం హుకుంసింగ్ మీడియాతో మాట్లాడారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ 2019 నాటికి మిగులు జలాలు సాధించే ఘనత దక్కించుకోనుందని హుకుంసింగ్ అన్నారు. దేశ వ్యాప్తంగా పలు ప్రాజెక్టులను సందర్శించామన్నారు. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పోలవరం ప్రాజెక్టు నిర్మాణం శరవేగంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో దేశంలో నీటికొరత లేకుండా చూసేందుకు అవసరమైన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందిస్తామన్నారు. రాజమండ్రి ఎంపీ మాగంటి మురళీమోహన్ మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు పనులపై బృందం సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. అనుకున్న ప్రకారం 2019 నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని 2018లో కొంతమేర గ్రావిటీ ద్వారా నీరందించేందుకు యత్నాలు జరుగుతున్నాయన్నారు. జలవనరుల శాఖమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారని చెప్పారు. కాగా, ఈ బృందానికి ప్రాజెక్టు ప్రయోజనాలను, నిర్మాణ పనుల వివరాలను జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్, పోలవరం ప్రాజెక్టు సీఈ రమేశ్‌బాబు వివరించారు. భూసేకరణపై కలెక్టర్ కాటంనేని భాస్కర్ నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టాండింగ్ కమిటీలో సిద్ధాంత్ మహాపాత్ర, అపరూప పొద్దార్, వి.సత్యభామ, రాపోలు ఆనంద భాస్కర్, ప్రదీప్ తంటా, బల్వీందర్ సింగ్ భుందేర్, ఏపీ సింగ్, హర్షవర్ధన్ సింగ్ దుంగార్పూర్ ఉన్నారు. కార్యక్రమంలో ఏలూరు ఎంపీ మాగంటి బాబు, రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులపై ఆంక్షలు

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీని నిర్వాసితులు కలవకుండా రాష్ట్ర అధికారులు ఆంక్షలు విధించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్, రెవెన్యూ అధికారులు నిర్వాసితులకు హెచ్చరికలు జారీ చేశారు. రోడ్డు పక్కన నిలబడి ప్లకార్డులు ప్రదర్శించేందుకూ అనుమతి ఇవ్వలేదు. పాతపైడిపాకకు చెందిన నీరుడు అబ్బులు, బొట్టా త్రిమూర్తులు, శ్రీకాకుళపు అయ్యప్పలపై కేసులు నమోదు చేశారు. ఎట్టకేలకు పట్టిసీమ డెలివరీ పాయింట్ వద్ద నీరుడు నరేశ్ తదితరులు కమిటీని కలసి వినతి పత్రం ఇచ్చారు. తమకు ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ పూర్తిగా చెల్లించలేదని, ఇళ్లు నిర్మించలేదని పేర్కొన్నారు. వసతులు లేకుండా ఇంకా పాత గ్రామంలో ఉంటున్నామని, ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు తమను బెదిరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.


పనులకు సహకరించండి: సీఎం

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి సహకరించాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులను సీఎం చంద్రబాబు కోరారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులకు ఆయన విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం అల్పాహార విందు ఇచ్చారు. అనంతరం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి పోలవరం పనులపై వర్చువల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకూ దేశంలో అన్ని నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రాల మధ్య జల వివాదాలకు తెరపడుతుందన్నారు. నదుల అనుసంధానం కోసం స్టాండింగ్ కమిటీ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం తర్వాత కమిటీ సభ్యులు పోలవరం వెళ్లారు.

ప్రజలందరికీ ఆహార భద్రత లక్ష్యం

పలు అంశాలపై సీఎం సమీక్ష

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు స్టేట్ ఫుడ్ కమిషన్ కృషి చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఆహార భద్రతతో పాటు ధరల నియంత్రణ, నాణ్యత గల పౌష్టికాహారాన్ని అందించడం వంటి బాధ్యతలతో ఈ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్నారు. సీఎం శుక్రవారం సచివాలయంలో పౌర సరఫరాల మంత్రి పత్తిపాటి పుల్లారావుతో కలసి ఫుడ్ కమిషన్, రైతు బజార్లు, విలేజ్ మాల్స్ వంటి అంశాలపై సమీక్షించారు. జిల్లాల జాయింట్ కలెక్టర్–2 ఇక నుంచి జిల్లా ఫిర్యాదుల పరిష్కార అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. ఫుడ్ కమిషన్ భాగస్వాములు, డీజీఆర్‌వోలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, పాఠశాల విద్యాశాఖ అధికారులతో త్వరలో ఒక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతు బజార్లను పౌర సరఫరాల శాఖకు అనుసంధానం చేయాలన్న ప్రతిపాదనపై సమావేశంలో చర్చించారు. 10 వేల జనాభాకు ఒకటి చొప్పున మొత్తం 500 రైతు బజార్లను ఏర్పాటు చేస్తున్నట్టు పౌర సరఫరాల శాఖ కమిషనర్ రాజశేఖర్ వివరించారు. ఎరువులు, విత్తనాలు కూడా రైతు బజార్లలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో విలేజ్ మాల్స్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై సీఎం కొన్ని సూచనలు చేశారు. చిత్తూరు జిల్లాలో అన్ని రకాల ఉత్పత్తులను అందించే 'స్టోర్ బాక్స్' ప్రయోగం మంచి ఫలితాలను సాధించిందన్నారు. మహిళలకు పౌష్టికాహారాన్ని అందించే 'అన్న అమృతహస్తం', ఏడు మాసాల నుంచి మూడేళ్ల వయసు వరకు గల చిన్నారులకు ఉద్దేశించిన 'బాలామృతం' పథకాలపై అధికారులతో చర్చించారు.



మార్పుకు నాంది పలకండి

- బలిజల ఆత్మీయ సమావేశంలో కాపులకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు
- ధర్మం, న్యాయం వైపు నిలవండి..
- మోసపూరిత రాజకీయాలకు చరమగీతం పాడండి



బలిజల ఆత్మీయ సమావేశంలో ప్రసంగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బలిజ కులస్తులు

నంద్యాల నుంచి సాక్షి ప్రతినిధి: ''రాజకీయాల్లో ఇచ్చిన హామీ అమలు చేయకపోతే ప్రజలు నిలదీస్తారు.. ప్రశ్నిస్తారు అనే భయం లేకపోతే నాయకులు ఎలాంటి హామీలైనా ఇస్తారు. మీ అందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. మీరంతా ఏకతాటిపై నిలిచి రాజకీయ వ్యవస్థలో మార్పునకు నాంది పలకండి. హామీలను విస్మరించిన వారికి బుద్ధి చెప్పండి'' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపులకు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా నంద్యాల టౌన్‌హాల్‌లో శుక్రవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివరాం అధ్యక్షతన నిర్వహించిన బలిజ సంఘీయుల ఆత్మీయ సమావేశంలో జగన్ మాట్లాడారు. 'జీవితంలో అబద్ధం చెప్పని వ్యక్తిని సత్యహరిశ్చంద్రుడు అంటే, జీవితంలో ఒక్క నిజం కూడా చెప్పని వ్యక్తిని నారా చంద్రబాబు నాయుడు అంటాం. అవసరానికి తగ్గట్లు కుల, మతాల పేరిట అందర్నీ వాడుకోవడం, ఆ తర్వాత వంచించడం ఆయన నైజం' అని అన్నారు. 'ఎన్నికలు రాగానే అదిగో ఇంద్ర లోకం అని చంద్రబాబు అనగానే.. ఆహా.. ఓహో అంటూ కొన్ని చానళ్లు, పత్రికలు ఆకాశానికెత్తేస్తాయి.. ఆ తర్వాత అంతా మోసం. ఒక్క హామీ అమలవ్వదు.. ఎందుకిలా మోసం చేస్తున్నావంటే చంద్రబాబు చిందులు వేస్తాడు. అడిగేవారు గట్టివారైతే.. ఏ ముద్రగడో, ఏ జగన్‌మోహన్‌రెడ్డో అయితే వ్యక్తిత్వం దెబ్బతీసేలా మాట్లాడుతాడు. అదీ చంద్రబాబునాయుడు నైజం. ఇపుడు ఎన్నికలు జరుగుతున్న నంద్యాల, కాకినాడల్లో కాపు, బలిజల ఓట్లు భారీగా ఉన్నందున ఆత్మీయ సమ్మేళనం అంటూ బాబు ముందుకొచ్చారు' అని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

ముద్రగడ బయటికి వస్తే వచ్చే నష్టమేమిటీ..?

''మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రతిరోజూ ఇంటి నుంచి బయటికు రావడం, అలా వచ్చిన ఆయన్ను పోలీసులు అడ్డుకోవడం చూస్తున్నాం. ముద్రగడ బయటికి వస్తే వచ్చే నష్టమేమిటి? అని చంద్రబాబును అడుగుతున్నా. ముద్రగడ మంచి వ్యక్తి. ఆయన సొంతానికి ఏమీ ఆందోళన చేయడం లేదు. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాన్ని నిలదీస్తూ అడుగుతున్నారు. మీరు ఆ హామీ ఇచ్చి మూడేళ్లు దాటిపోయింది.. అమలు చేయండని అడుగుతున్నారు. ముద్రగడ చేస్తున్న ఆందోళన మీకు ఎందుకు నచ్చలేదని ప్రశ్నిస్తున్నా. ఎన్నికలకు ముందు అన్ని వర్గాల వారికీ హామీలిచ్చారు.. తర్వాత అవి నెరవేర్చకుండా అందరినీ మోసం చేశారు. రైతులు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు రుణమాఫీ అన్నారు.. మోసం చేశారు. ఇంటింటికీ ఉద్యోగం అన్నారు.. అదీ లేదు. నిరుద్యోగ భృతి అన్నారు.. అదీ అంతే. ఈ లెక్కన ప్రతి ఇంటికి రూ.76 వేలు నిరుద్యోగ భృతి బాకీ పడ్డారు. ప్రతి పేద వాడికి 3 సెంట్లు స్థలమిస్తా.. ఇళ్లు నిర్మిస్తా అన్నారు.. అలా చెప్పి పేదలను మోసం చేశాడు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ముష్టి వేసినట్లు కోత కోసి ఇస్తున్నారు. ఏడాదికి రూ.లక్ష పైగా ఫీజులు పెంచుతారు. విద్యార్థులకు మాత్రం రూ.35 వేలు మాత్రమే ఇస్తారు.

కుల రాజకీయాలు చేసింది చంద్రబాబే...

అవసరానికి తగ్గట్లు కుల రాజకీయాలు చేసింది చంద్రబాబు నాయుడే. కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. బోయలను ఎస్టీలుగా చేస్తామన్నారు. ఎస్సీల్లో మాదిగలనూ వదల్లేదు. ఆర్య వైశ్యులు, బ్రాహ్మణులు.. ఇలా ప్రతి సామాజిక వర్గాన్ని ఎన్నికలకు వాడుకోవడం.. తర్వాత వదిలేయడం బాబుకు అలవాటే. మరోవైపు కట్టడి చేసే కార్యక్రమాలు కొనసాగిస్తారు. ఇందులో భాగంగానే అవసరమైనప్పుడు పవన్‌కల్యాణ్ వస్తుంటారు. చంద్రబాబు కులాల్లో కూడా చీలికలు తేగలరు. ఇచ్చిన హామీ అమలు చేయండని తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో నిరసన వ్యక్తం అవుతోంది. కాపుల పట్ల చంద్రబాబు కంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే చిత్తశుద్ధితో ఉంది. అందుకు ఎన్నికల్లో కేటాయించిన సీట్లే నిదర్శనం. తెలుగుదేశం పార్టీ కాపులకు 20 ఎమ్మెల్యే సీట్లు ఇస్తే, వైఎస్సార్‌సీపీ 32 సీట్లు ఇచ్చింది. టీడీపీ 2 ఎంపీ టికెట్లు ఇస్తే, వైఎస్సార్‌సీపీ 6 ఎంపీ టికెట్లు ఇచ్చింది. ఇక్కడున్న వారంతా నాకు తోడుగా ఉండడానికి కారణం వారికున్న ఆత్మీయతే'' అని జగన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, శాసనమండలిలో విపక్షనేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథరెడ్డి, ఎమ్మెల్సీ ఆళ్ల నాని, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ, వైఎస్సార్‌సీపీ నేతలు జక్కంపూడి విజయలక్ష్మి, అంబటి రాంబాబు, కిలారి వెంకట రోశయ్య, మనోహర్‌నాయుడు, జక్కంపూడి రాజా, దుర్గేష్ తదితరులు ప్రసంగించారు. బలిజ సంఘం నాయకులు సిద్ధం శివరాం, కై లాస్‌నాథ్, బొజ్జయ్య, రంగయ్య, రాజగోపాల్, రామకృష్ణ, రంగనాయకులు, శ్రీనివాసులు, గిరిబాబు, శేఖర్, రాముడు పాల్గొన్నారు.

నేటి నుంచి నంద్యాలలో చంద్రబాబు ప్రచారం

సాక్షి, అమరావతి: సీఎం చంద్రబాబునాయుడు శనివారం నుంచి రెండురోజుల పాటు నంద్యాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి తిరుపతి వెళ్లిన చంద్రబాబు అటు నుంచి శనివారం ఉదయం నంద్యాల చేరుకుంటారు. ఉదయం 10.30 గంటలకు నంద్యాల రూరల్ మండలం అయ్యలూరు బహిరంగసభతో తన ప్రచారాన్ని ప్రారంభిస్తారు. తర్వాత పలు ప్రాంతాల్లో రోడ్‌షోలలోను, సూరజ్ గ్రాండ్ సర్కిల్, గాంధీచౌక్ వద్ద జరిగే సభల్లోనూ ఆయన పాల్గొంటారు. 20వ తేదీన కూడా చంద్రబాబు నంద్యాలలో ప్రచారం నిర్వహిస్తారు. కాగా ఉపఎన్నిక పోలింగ్ నేపథ్యంలో ఈనెల 23న నంద్యాల నియోజకవర్గం పరిధిలోని అన్ని కార్యాలయాలకు ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది.

ఉప ఎన్నిక కోసం లోక్‌సత్తా 'ఎన్నికల వాచ్' కమిటీ

సాక్షి, అమరావతి: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా ప్రభుత్వం చేసే అక్రమాలు, పోటీలో ఉన్న ఇతర రాజకీయ పార్టీల ఎన్నికల నిబంధనావళి ఉల్లంఘనలను పరిశీలించేందుకు లోక్‌సత్తా పార్టీ 'ఎన్నికల వాచ్' పేరుతో కమిటీని నియమించింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.బాలసుబ్రమణ్యం నేతృత్వంలో మరో ముగ్గురు సభ్యులతో కూడిన ఈ కమిటీ నంద్యాల నియోజకవర్గంలో పర్యటిస్తుంది. అక్కడి పరిస్థితిని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తుంది.

13వ వార్డులో టీడీపీ అభ్యర్థి ప్రచారం



ఓటు అడుగుతున్న టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

నూనెపల్లె (నంద్యాల): నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పట్టణంలోని 13వ వార్డు పరిధిలో గల బాలాజీ కాంప్లెక్స్, మారుతీ టౌన్‌షిప్, అష్టలక్ష్మి టెంపుల్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ప్రజల కోసం నిరంతర పోరాటాలు చేస్తామన్నారు. ఉప ఎన్నికల్లో తనను గెలిపించాలని అభ్యర్థించారు.

నంద్యాల టీడీపీ అభ్యర్థికి నోటీసులు

కర్నూలు (అగ్రికల్చర్): ఈ నెల 17న ఆంధ్రజ్యోతి కర్నూలు జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురితమైన 'సమయం లేదు మిత్రమా' అనే కథనానికి సంబంధించి నంద్యాల ఉప ఎన్నిక టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి జిల్లా కలెక్టర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ నోటీసు ఇచ్చారు. ఈ వార్తా కథనం టీడీపీ అభ్యర్థికి ప్రచారం కల్పించేలా ఉందని, దీన్ని పెయిడ్ న్యూస్‌గా భావించి ఖర్చును అభ్యర్థి ఖాతాలో ఎందుకు వేయకూడదో చెప్పాలని నోటీసులో పేర్కొన్నారు. నోటీసుకు 24 గంటల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.

'సాక్షి' మీడియాను నియంత్రించండి

ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు



ఎన్నికల సంఘం అధికారి అనూప్ సింగ్‌కు ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

సాక్షి, హైదరాబాద్: 'సాక్షి' మీడియా సంస్థలపై తెలుగుదేశం పార్టీ ఎన్నికల సంఘానికి (ఈసీ) ఫిర్యాదు చేసింది. నంద్యాల ఉపఎన్నికకు సంబంధించి సాక్షి పత్రిక, చానల్‌లో వస్తున్న కథనాలను పెయిడ్ ఆర్టికల్స్‌గా పరిగణించాలని కోరింది. సాక్షి మీడియా సంస్థలను నియంత్రించాలని విజ్ఞప్తి చేసింది. టీడీపీ నేతలు కొనకళ్ల నారాయణ, కేశినేని శ్రీనివాస్, మల్యాద్రి శుక్రవారం హైదరాబాద్‌లో ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. 'సాక్షి' మీడియా ఏకపక్షంగా వార్తలు ప్రసారం చేయడాన్ని కోడ్ ఉల్లంఘన కింద పరిగణించాలని కోరారు.

ఉప ఎన్నికకు గట్టి బందోబస్తు: డీజీపీ

కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర డీజీపీ సాంబశివరావు తెలిపారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం ఆయన రాయలసీమ ఐజీ షేక్ అహమ్మద్ ఇక్బాల్, కర్నూలు రేంజ్ డీఐజీ ఘట్టమనేని శ్రీనివాస్, ఎస్పీ గోపీనాథ్ జట్టితో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉప ఎన్నికల బందోబస్తుకు పారా మిలిటరీ బలగాలను వినియోగిస్తున్నట్లు తెలిపారు.

బాలకృష్ణ డబ్బు పంపిణీపై ఈసీ సీరియస్

కర్నూలు (అగ్రికల్చర్): టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నంద్యాలలో ఓటర్లకు బహిరంగంగా నగదు పంపిణీ చేయడంపై ఎన్నికల కమిషన్ (ఈసీ) తీవ్రంగా స్పందించింది. ఎన్నికల నియమావళి ప్రకారం ఓటర్లకు డబ్బు పంపిణీ చేయడం ప్రలోభాలకు గురిచేయడమేనని ఎన్నికల అధికారులు భావిస్తున్నారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సత్యనారాయణను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ ఆదేశించారు. బాలకృష్ణ డబ్బు పంపిణీ చేయడంపై 'మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ టీం' కూడా విచారణ జరుపుతోంది.

వాహన పర్మిట్ లేకుండానే బాలయ్య ప్రచారం

ఎట్టకేలకు వాహనం సీజ్.. అపరాధ రుసుం వసూలు

సాక్షి ప్రతినిధి, కర్నూలు: అధికార పార్టీ అడిగిందే తడువుగా వెనకా ముందు చూసుకోకుండా అధికారులు కళ్లు మూసుకుని అనుమతులు ఇచ్చేస్తున్నారని స్పష్టమైంది. ఇందుకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఇటీవల నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ఉపయోగించిన వాహనమే ఉదాహరణ. తెలంగాణ రిజిస్ట్రేషన్ అదీ తాత్కాలిక రిజిస్ట్రేషన్ ఉన్న వాహనం ఆంధ్రప్రదేశ్‌లో తిరిగేందుకు అనుమతి ఉండదు. అలాంటి వాహనాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అనుమతించాలంటే ముందుగా రవాణా శాఖ నుంచి పర్మిట్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే బాలకృష్ణ ప్రచారానికి ఉపయోగించిన వాహనం (ఏపీ10యుఎస్‌టీఆర్ 3798) తెలుగుదేశం పార్టీ పేరు మీద టెంపరరీ రిజిస్ట్రేషన్‌తో ఉంది. దీనికి ఆంధ్రప్రదేశ్‌లో ఎటువంటి పర్మిట్ తీసుకోలేదు. అయినప్పటికీ అధికారులు మాత్రం రైట్ రైట్.. అంటూ వెహికల్ పాసు ఇచ్చారు. బాలకృష్ణ కూడా దర్జాగా ఒక రోజు ప్రచారం నిర్వహించి వెళ్లారు. అధికారులు కనీసం దీని జోలికి వెళ్లి పత్రాలు పరిశీలించ లేదు. అయితే ఎన్నికల సంఘం పరిశీలకుడు ఈ విషయాన్ని గుర్తించి వెంటనే ఆ వాహనాన్ని సీజ్ చేయాలని ఆదేశించారు. దీంతో రవాణాశాఖ అధికారులు వాహనాన్ని సీజ్ చేసి, అపరాధ రుసుం వసూలు చేశారు.

నంద్యాల ఉపఎన్నికపై

బాబు దొంగ ప్రచారం

- ధ్వజమెత్తిన ఎమ్మెల్యేలు బుగ్గన, ఐజయ్య
- ఆ స్లిప్ ద్వారా ఓటు వేసినట్లు తెలుస్తుందే తప్ప ఎవరికి వేశామన్నది బయటకు రాదు



విలేకరులతో మాట్లాడుతున్న బుగ్గన, ఐజయ్య

సాక్షి బృందం, నంద్యాల: నంద్యాల ఉపఎన్నికపై ముఖ్యమంత్రి చంద్రబాబు దొంగ ప్రచారం చేస్తున్నారని పీఏసీ చైర్మన్, డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య ధ్వజమెత్తారు. వారు శుక్రవారం నంద్యాలలో విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఉపఎన్నికను వాయిదా వేయించేందుకు వైఎస్సార్‌సీపీ కుట్ర పన్నుతోందని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదమన్నారు. పోలీస్, ఇంటెలిజెన్సీ వ్యవస్థ, అధికార యంత్రాంగాన్ని మొత్తం కనుసన్నల్లో ఉంచుకున్న చంద్రబాబు.. వైఎస్సార్‌సీపీ వారు గొడవ సృష్టించి ఎన్నికలు వాయిదా వేయిస్తారని చెప్పడం సిగ్గుచేటన్నారు. మంత్రివర్గం మొత్తం స్థానిక సూరజ్ హోటల్‌లోనే మకాం వేసి, భయభ్రాంతులను సృష్టించి ఎన్నికలను వాయిదా వేయాలని కుట్ర చేస్తున్నారని చెప్పారు. టీడీపీ ఏ స్థాయికైనా దిగజారే పరిస్థితి ఉందని గ్రహించే తమ పార్టీ పార్లమెంటరీ కమిటీ ఎన్నికల కమిషన్‌కు వినతిపత్రం అందజేసిందని గుర్తుచేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి నంద్యాలకు వచ్చి ఓటుకు రూ.5వేలు ఇవ్వగలనని, తనకు ఓటు వేయకపోతే తాను ఇచ్చే పింఛన్ తీసుకోవద్దని, తాను వేసిన రోడ్డుపై నడవద్దని చెప్పారని దుయ్యబట్టారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో వీవీ ప్యాడిసిస్టమ్ అనేది కొత్తగా వచ్చిందని, ఈ స్లిప్ ద్వారా ఓటు వేసినట్లు తెలుస్తుందే తప్ప ఎవరికి వేశామన్నది ఎక్కడా బయటకు రాదన్నారు. కానీ ఓటు వేస్తే ఎవరికి వేసిందీ తెలిసిపోతుందంటూ సర్వేల పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబు రాజకీయ అఘోరా

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, నారాయణ స్వామి తదితరులు

నంద్యాల వ్యవసాయం: దేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు పేరుగాంచిన రాజకీయ అఘోరా అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే చంద్రబాబు నంద్యాలకు వచ్చి తనకు ఓట్లు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తానని ప్రజలను భయపెట్టే విధంగా మాట్లాడారని విమర్శించారు. ఆయన శుక్రవారం నంద్యాల పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... టీడీపీ పతనం నంద్యాల నుంచే ప్రారంభమవుతుందని గమనించే మంత్రులందరూ రాష్ట్ర పరిపాలన గాలికి వదిలేసి ఇక్కడే తిష్టవేశారని చెప్పారు. నంద్యాలలో ఫలితం భిన్నంగా రాబోతుందని భావించి ఉప ఎన్నికను వాయిదా వేయించడానికి టీడీపీ అధినేత కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. అలాంటి చంద్రబాబుకు బుద్ధి చెప్పే అవకాశం నంద్యాల ప్రజలకు ముందే వచ్చిందన్నారు. ఉప ఎన్నికలో వైఎస్సార్సీపీని గెలిపించి టీడీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేయడానికి ఒక కారణమైనా పార్టీ నేతలు చూపాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి డిమాండ్ చేశారు. ఫ్యాన్ గుర్తుపై గెలిచిన భూమా నాగిరెడ్డి మంత్రి పదవి కోసం పార్టీ ఫిరాయించారని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన వారికి మళ్లీ ఓట్లు వేసి గెలిపించాలా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలపైన టీడీపీ నాయకులు దాడులు చేస్తున్నారని, ఆ పార్టీకి ఉపఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే నారాయణస్వామి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సీమకు చంద్రబాబు చేసిందేమీ లేదు

ఆర్పీఎస్ అధ్యక్షుడు బైరెడ్డి విమర్శ



సభలో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

నూనెపల్లె (నంద్యాల): రాయలసీమ ప్రాంతానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమీ చేయలేదని రాయలసీమ పరిరక్షణ సమితి (ఆర్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఆర్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాలలో ఉప ఎన్నిక ప్రచార యాత్ర చేపట్టారు. ఈ యాత్ర ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రారంభమై సాయిబాబానగర్, శ్రీనివాస సెంటర్, సంజీవ నగర్ గేటు, ఆర్టీసీ బస్టాండ్, చామకాలువ సెంటర్, రైల్వేస్టేషన్ మీదుగా సాగింది. ప్రచారయాత్రలో బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలను మభ్యపెట్టేందుకే సీఎం చంద్రబాబు మళ్లీ నంద్యాలకు వస్తున్నారని విమర్శించారు. ప్రజలను ప్రలోభాలకు గురిచేసేందుకు డబ్బు, మద్యం కూడా తెస్తున్నారన్నారు. టీడీపీకి ఓటు వేస్తే రాష్ట్రం వెనక్కు పోతుందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ఆర్పీఎస్ అభ్యర్థి భవనాసి పుల్లయ్యను గెలిపించాలని కోరారు.

ఇంటెలిజెన్స్ రిపోర్ట్ చూసి...

బాబుకు దిమ్మతిరుగుతోంది

టీడీపీకి వ్యతిరేకత ఉందని పవన్‌కల్యాణ్ తెలుసుకున్నారు: రోజా



నంద్యాల సాక్షి బృందం: నంద్యాల ఉపఎన్నికపై కేంద్ర, రాష్ట్ర ఇంటెలిజెన్స్ వర్గాలిచ్చిన నివేదికను చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి దిమ్మ తిరుగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆర్కే రోజా విమర్శించారు. కర్నూలు జిల్లా నంద్యాల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 'ఇంటెలిజెన్స్ రిపోర్టు చూసిన చంద్రబాబు పిచ్చెక్కి.. నంద్యాలలో ఎన్నికను వాయిదా వేయించేందుకు వైఎస్సార్సీపీ సిద్ధమవుతోందని అంటున్నారంటే అంతకన్నా హాస్యాస్పదం మరొకటి లేదు. బాబు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే కుట్రలకు పేటెంట్ రైట్స్, బ్రాండ్ అంబాసిడర్ ఎవరయ్యా అంటే అది చంద్రబాబే అని అందరికీ తెలుసు. పార్టీ పెట్టిన కొత్తలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప పార్లమెంటు ఉప ఎన్నికలో పోటీచేసినప్పుడు కాంగ్రెస్ పార్టీతో కలిసి చంద్రబాబు ఎలా భయభ్రాంతులకు గురిచేశారో చూశాం. అయినా, జగన్‌మోహన్‌రెడ్డి, విజయమ్మకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నంద్యాలలో టీడీపి ఓడిపోతుందని పవన్‌కల్యాణ్‌కు తెలిసిపోయింది. అందుకే నంద్యాలలో ఏ పార్టీకి మద్దతు ఇవ్వడంలేదని చెప్పి తప్పించుకున్నారు. రాయలసీమకు రావాల్సిన ఎయిమ్స్‌ని తరలించి, మెడికల్ సీట్లలో ఇక్కడున్న అమ్మాయిలకు అన్యాయం జరిగేలా జీవో 120 విడుదలచేసి వారంతా అసహ్యించుకునే పరిస్థితి చంద్రబాబుకు వచ్చింది. కర్నూలు మెడికల్ ఆసుపత్రిని క్విమ్స్‌గా స్థాయి పెంచుతానని చెప్పి పట్టించుకోక ఆసుపత్రిలో ఉన్న 300 ఎలుకలను పట్టుకునేందుకు రూ.60 లక్షలు ఖర్చు చూపి దోచుకున్నారు. అనంతపురం జిల్లాలో కరువుతో రైతులు అల్లాడుతుంటే రెయిన్‌గన్‌ల పేరుతో రూ.200 కోట్లు దోచుకుని ఒక్క ఎకరాను కూడా తడపలేదు. ఏదో విధంగా ఎన్నికలను ఆపేందుకే చంద్రబాబునాయుడు నంద్యాలకు వస్తున్నారని.. ప్రజలు గమనించాలి' అని రోజా కోరారు.

ఆ సీఐ వివరాలు పంపండి..

- జిల్లా ఎన్నికల అధికారికి ఈసీ ఆదేశం
- త్రీ టౌన్ సీఐ దేవేంద్రకుమార్ వ్యవహారం వివాదాస్పదం



సీఐ దేవేంద్రకుమార్

సాక్షి బృందం, నంద్యాల: నంద్యాల మూడో పట్టణ సీఐగా పని చేస్తున్న దేవేంద్రకుమార్ తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడిగా వ్యవహరిస్తుండటంపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఆయన వ్యక్తిగత వివరాలు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశించింది. చిత్తూరు జిల్లా కుప్పం మండలం రామ్‌నగర్ ప్రాంతానికి చెందిన దేవేంద్రకుమార్.. 2009లో ఎస్ఐగా ఎంపికయ్యారు. కర్నూలు జిల్లా గోనెగండ్లలో ఎస్ఐగా పని చేస్తున్న సమయంలో గంజేళ్ల గ్రామానికి చెందిన రాముడు అనే వ్యక్తిని అకారణంగా చిత్రహింసలకు గురి చేయడంతో అతను 2016 మే 5న ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహంతో ఆందోళన చేశారు. ఎస్ఐ దేవేంద్రకుమార్‌ను సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అప్పట్లో అక్కడ పని చేస్తున్న డీఎస్పీ రమణమూర్తి, సీఐ రంగనాయకులు బాధితులతో చర్చించి ఎస్ఐని బదిలీ చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి మూడున్నర లక్షల రూపాయలను దేవేంద్రకుమార్ ఇచ్చే విధంగా పంచాయితీ చేశారు. (దేవేంద్ర కుమార్ ఆ బాధిత కుటుంబానికి ఇంకా రూ.50 వేలు బకాయి ఉన్నారు) ఇదొక్కటే కాదు.. పలు ఘటనల్లో దేవేంద్రకుమార్ తీరు వివాదాస్పదమే. పదోన్నతిపై రైల్వే శాఖకు సీఐగా వెళ్లిన దేవేంద్రకుమార్.. మంత్రి అఖిలప్రియ సిఫారసుతో నెల క్రితం నంద్యాల మూడో పట్టణ సీఐగా వచ్చారు. అప్పటి నుంచి టీడీపీకి అనుకూలంగా పనిచేస్తూ ఇతర పార్టీల నేతలను వేధిస్తూ కేసులు పెడుతున్నారు. ఈ విషయమై ఫిర్యాదులు వెళ్లడంతో ఆయన వ్యవహార శైలిపై ఎన్నికల కమిషన్ ఆరా తీస్తోంది.



ప్రజలకు టీడీపీ కండవాలు వేసి మున్సిపల్ కార్యాలయానికి తరలించిన దృశ్యం



ఎవరూ బయటకు వెళ్లకుండా కర్ర పట్టుకుని కాపలా ఉన్న టీడీపీ కార్యకర్త



మున్సిపల్ కార్యాలయం వద్ద చేష్టలుడిగి చూస్తున్న పోలీస్

జగన్ రోడ్‌షోకు వెళ్లకుండా అడ్డగింత

- నంద్యాల ప్రజలకు టీడీపీ కండువాలు వేసి మున్సిపల్ కార్యాలయానికి తరలింపు
- అక్కడి నుంచి బయటకు వెళ్లకుండా కర్రలు పట్టుకొని కాపలా

నంద్యాల: ఉపఎన్నిక జరిగే నంద్యాలలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్‌షోకు వెళ్లకుండా ప్రజలను టీడీపీ నాయకులు శుక్రవారం కూడా అడ్డగించారు. బలవంతంగా వారికి పార్టీ కండువాలు వేసి, ఒక్కొక్కరికీ రూ. 300 ఇచ్చి నంద్యాల మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని దేవనగర్, వీసీ కాలనీ, హనీఫ్‌నగర్, సలీంనగర్‌లలో ప్రతిపక్ష నేత రోడ్‌షో చేపట్టారు. జగన్ రోడ్‌షోకు వెళ్లకుండా టీడీపీ నాయకులు ఆ కాలనీవాసులను అక్కడి నుంచి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. రోడ్‌షో ముగిసేవరకు కార్యాలయ ఆవరణలోనే ఉండాలని ఆదేశించారు. సుమారు వెయ్యి మందిని కార్యాలయంలో ఉంచి బయటకు వెళ్లకుండా కర్రలు పట్టుకుని కాపలాకాశారు. అక్కడే ఉన్న పోలీసులు దీనిని పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. మున్సిపల్ కార్యాలయం పక్కనే సూరజ్ హోటల్ ఉంది. అక్కడే మంత్రులంతా ఉన్నారు. కార్యాలయంలో ఉన్న ప్రజలను చూస్తూ మంత్రులు నవ్వుకుంటూ బయటకు వెళ్లడంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలను సైతం గంటలపాటు కార్యాలయంలోనే ఉంచారు. ఇక్కడకు ఎందుకు వచ్చారని విలేకరులు ప్రశ్నించగా.. తమ కాలనీలో జగన్ రోడ్‌షోకు వెళ్లకుండా తమకు రూ. 300 ఇచ్చి కండువాలు కప్పి ట్రాక్టర్లలో ఇక్కడికి తీసుకొచ్చారని వారు చెప్పారు. ఈ వ్యవహారంపై టీడీపీ నేతలను ప్రశ్నించగా.. వీరందరికీ ఇళ్లు మంజూరయ్యాయని, డెమోలు ఇవ్వడానికి తీసుకొచ్చామని చెప్పడం విడ్డూరం.

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలపై నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

- కాకినాడలోని ఎస్‌ఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహణ
- 5 జిల్లాల పార్టీ నేతలు హాజరు కావాలని విజయసాయిరెడ్డి విజ్ఞప్తి



సాక్షి, హైదరాబాద్: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు ఈ నెల 29న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో శనివారం కాకినాడలోని ఎస్‌ఎస్ ఫంక్షన్ హాలులో ఐదు జిల్లాల పార్టీ నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే ఈ సమావేశానికి ఉభయగోదావరి, విశాఖపట్నం, విజయనగరం, కృష్ణా జిల్లాలకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అసెంబ్లీ నియోజక వర్గాల సమన్వయకర్తలు, ఇతర ముఖ్యనేతలు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పై జిల్లాల నేతలు హాజరై కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచార బాధ్యతలను స్వీకరించాలని కోరారు. ఎన్నికల ప్రచారం ముగింపు తేదీ అయిన ఆగస్టు 27 వరకూ నేతలు కాకినాడలోనే ఉండి పార్టీ అభ్యర్థుల విజయంకోసం కృషి చేయాలని సూచించారు. శనివారం నాటి ఈ కీలక సమావేశానికి హాజరై ఆయా డివిజన్ల వారీగా బాధ్యతలు తీసుకోవాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

గోడ దూకి పాదయాత్ర చేస్తా

పోలీసులతో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం



కిర్లంపూడిలోని తన ఇంటి వద్ద నిరసన తెలుపుతున్న ముద్రగడ, కాపు నేతలు

కిర్లంపూడి: కాపుల ఆకలి ఆఖరి పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పిలుపునిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలోని తన స్వగృహంలో శుక్రవారం పాదయాత్రకు బయలుదేరిన ముద్రగడ పద్మనాభంను ఇంటి గేటు వద్ద పోలీసులు నిలువరించారు. దీంతో పోలీసులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తనను ఇలా హింసిస్తున్నందుకు నిరసనగా ఏదో ఓ రోజు గోడ దూకి, ఎక్కడో ఓ చోట నుంచి పాదయాత్ర చేస్తానని చెప్పారు. అనంతరం గేటు వద్ద జేఏసీ నాయకులు, అధిక సంఖ్యలో కాపు నాయకులతో కలిసి కుర్చీలో బైఠాయించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం నిరసన దీక్ష విరమించే ముందు కాపులను ఉద్దేశించి ముద్రగడ మాట్లాడుతూ... ఇది ఆకలితో కూడుకున్న ఆఖరి పోరాటం, ఇప్పుడు సాధించుకోలేకపోతే ఎప్పుడూ సాధించుకోలేం, ఈ ఆఖరి పోరాటంలో యావత్తు కాపుజాతి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వాసిరెడ్డి యేసుదాసు, ఆకుల రామకృష్ణ, గౌతుస్వామి, జీవీ రమణ, తుమ్మలపల్లి రమేష్, గోపు అచ్యుతరామయ్య, నరిసే శివాజీ, గణేశుల రాంబాబు, మలకల చంటిబాబు, ఆకుల సూర్యభాగ్యలక్ష్మి, కనిశెట్టి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబి, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన అధిక సంఖ్యలో కాపు నాయకులు పాల్గొన్నారు.

మంత్రులు X క్యాడర్

కాకినాడ అభ్యర్థుల ఎంపికలో మంత్రుల ఏకపక్ష వైఖరి

- రెబెల్ అభ్యర్థులను నిలపడంపై బీజేపీ గుర్రు
- ముద్రగడ దీక్ష నేపథ్యంలో కాపుల నుంచి అందని సహకారం
- ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల వైఖరిపట్ల వివిధ వర్గాల్లో వ్యతిరేకత

కాకినాడ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచే తెలుగుదేశం పార్టీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సాంకేతిక కారణాలు చూపించి ఎన్నికలు జరగకుండా టీడీపీ నేతలు చేసిన ప్రయత్నాలకు ఆదిలోనే గండిపడింది. నోటిఫికేషన్ జారీ అయిన తరువాత ఎన్నికలు నిలుపుదల చేసే అవకాశాలు లేవని బుధవారం హైకోర్టు తీర్పునివ్వడంతో టీడీపీ నేతలు కంగుతిన్నారు. ఇక అభ్యర్థుల ఎంపికలో మంత్రులు యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, కిమిడి కళావెంకట్రావులు కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అభిప్రాయాలకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు. మేయరు అభ్యర్థిగా జ్యోతుల ఇందిరను మొదటి నుంచి ఎమ్మెల్యే వనమాడి ప్రతిపాదిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా 40వ డివిజన్‌లో ఆమె ప్రచారం కూడా చేసుకున్నారు. అయితే మంత్రి యనమల రామకృష్ణుడు వర్గానికి చెందిన సుంకర శివప్రసన్నకు (భర్త తిరుమలకుమార్) సీటు ఖరారు చేశారు. ఎమ్మెల్యే వర్గానికి చెందిన జ్యోతుల ఇందిరకు ఆ డివిజన్ కాకుండా మరో డివిజన్ కేటాయించడంతో ఆమె పోటీ నుంచి విరమించుకున్నారు. అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే కొండబాబుకు ముగ్గురు మంత్రులు ప్రాధాన్యత ఇవ్వకపోవడం పట్ల ఆ సామాజికవర్గంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ ఎన్నికలో



కాకినాడ కార్పొరేషన్ కార్యాలయం

ఆ వర్గానికి 20 వేల వరకు ఓట్లున్నాయి. వారంతా తమ సామాజికవర్గ నాయకుడైన ఎమ్మెల్యే కొండబాబుకు ఎదురైన పరాభవాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రచార కార్యక్రమంలో కూడా ఆయన అంతంత మాత్రంగానే పాల్గొంటున్నారు. సీట్ల సర్దుబాటులో బీజేపీకి తొమ్మిది డివిజన్లు కేటాయించి ఆ తరువాత మూడు డివిజన్లలో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోకుండా రెబల్స్‌గా బరిలో నిలిచారు. దీనిపై బీజేపీ నేతలు స్థానిక టీడీపీ నేతల్ని కలిసినా ప్రయోజనం లేకపోయింది. మంత్రులను సంప్రదించేందుకు కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ఇన్‌చార్జి, విశాఖ రూరల్ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ప్రయత్నించినా వారెవరూ స్పందించకపోవడంతో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు.

చంటిబాబు రాజీనామాతో...

పార్టీ ఆవిర్భావ సమయంలో మెట్ట కేంద్రమైన జగ్గంపేట నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్‌ను నిలబెట్టిన ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ జ్యోతుల చంటిబాబు తగిన గుర్తింపు ఇవ్వకపోవడమే కాకుండా, ఆతనిపై పోటీ చేసిన వరుసకు చిన్నాన్న అయిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తనయుడు నవీన్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ జ్యోతుల చంటిబాబు పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. ఓ వైపు ఎమ్మెల్యే కొండబాబు, మరో వైపు మెట్ట ప్రాంతానికి చెందిన చంటిబాబులకు జరిగిన పరాభవాలు ఆ పార్టీ క్యాడర్ జీర్ణించుకోలేకపోతోంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఇంత వరకు కాకినాడ కార్పొరేషన్ మేయరు పీఠం ఆ పార్టీకి దక్కలేదు. గతంలో పార్టీకి మంచి ఊపున్నప్పుడే టీడీపీ మేయరు దక్కించుకోలేకపోయింది. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ కాకినాడ కార్పొరేషన్‌ను ఏలుతూ వచ్చింది. ప్రస్తుతం పార్టీలో ఉన్న పరిణామాల నేపథ్యంలో ఈ దఫా కూడా తమకు పరాభవం తప్పదనే భావంలోనే క్యాడర్ ఉంది. ఈ సెంటిమెంట్ భయం వారిని వెన్నాడుతోంది. ఈ పరిణామాలన్నీ టీడీపీ అభ్యర్థుల్లో గుబులు రేపుతోంది.

కాపు సెగ.. దళితుల నిరసనలు..

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం కీలకంగా ఉంది. జిల్లాకు చెందిన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వకుండా, 24 రోజులుగా గృహనిర్బంధంలో ఉంచడంపై ఆ సామాజికవర్గం తీవ్ర అసంతృప్తితో ఉంది. వీరు టీడీపీకి వ్యతిరేకంగా పనిచేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబు, మంత్రి ఆదినారాయణరెడ్డిలు దళితుల పట్ల వ్యవహరించిన తీరు ఆ సామాజిక వర్గంలో చర్చనీయాంశమైంది. దళితులుగా పుట్టాలని ఎవరూ కోరుకోరని గతంలో సీఎం వ్యాఖ్యలు చేయగా... ఎస్సీలు శుభ్రంగా ఉండరు.. చదువుకోరని తాజాగా మంత్రి ఆది చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాలు మండిపడుతున్నాయి. ఇక ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ నంద్యాలలో ఆయన అభిమానిపై చేసిన వీరంగం సోషల్ మీడియాలో హల్‌చల్ చేయడంతో యువతలో అసంతృప్తి సెగలు ఎగిసిపడుతున్నాయి.

కాకినాడలో పొత్తు ధర్మం పాటించట్లేదు

బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు



విశాఖ సిటీ: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ పొత్తు ధర్మం పాటించట్లేదని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు. ఆయన శుక్రవారం విశాఖలో విలేకరులతో మాట్లాడారు. పొత్తు కుదరక ముందు 23 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని, అయితే టీడీపీ పెద్దలతో కలసి సీట్ల పంపకాలపై చర్చలు జరిపాక కుదిరిన పొత్తు ఒప్పందం మేరకు తొమ్మిది స్థానాల్లోనే అభ్యర్థుల్ని ఉంచామని తెలిపారు. 4, 5, 9, 29, 35, 36, 39, 41, 47 డివిజన్లు మినహా మిగిలిన 14 స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించారని చెప్పారు. కానీ ఈ 9 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించలేదన్నారు. పొత్తు ధర్మానికి విరుద్ధంగా స్థానిక ఎమ్మెల్యే వారితో నామినేషన్లు ఉపసంహరించుకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయాన్ని టీడీపీ పెద్దల దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై సరైన నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారని చెప్పారు. అయితే టీడీపీ అభ్యర్థులకు ఆ పార్టీ తరఫున బీ ఫారం ఇవ్వనప్పటికీ.. వారంతా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోనే ఉన్నారని, పసుపు కండువాపై తమకు కేటాయించిన గుర్తులు ముద్రించి ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు.

సియెర్రాలియోన్ వరదల్లో 400 మంది మృతి

600 మంది ఆచూకీ గల్లంతు

జెనీవా: ఆఫ్రికాలోని సియెర్రాలియోన్ దేశంలో వరదలు బీభత్సం సృష్టించాయి. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు, వరదలకు తోడు మట్టిపెళ్లలు విరిగి పడడంతో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 600 మంది ఆచూకీ దొరకడం లేదని రెడ్‌క్రాస్ అధికారులు తెలిపారు. మృతుల్లో 109 మంది చిన్నారులు ఉన్నారని యునిసెఫ్ ప్రతినిధి హమిద్ ఎల్ బషీర్ చెప్పారు. పేద దేశమైన సియెర్రాలియోన్ అతి పెద్ద విపత్తు ఎదుర్కొంటుందని, అంతర్జాతీయ సమాజం చేయూతను అర్థిస్తుందని రెడ్‌క్రాస్ అంతర్జాతీయ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎల్‌హాజ్ సై విజ్ఞప్తి చేశారు. సరైన వసతి లేక వరదలకు నిరాశ్రయులైన ప్రజలు ఆరుబయటే నిద్రిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విపత్తు సమయంలో ఆదుకునేందుకు అందరూ ముందుకు రావాలని, రెడ్‌క్రాస్ తరఫున అత్యవసర సహాయ నిధిని ఏర్పాటు చేస్తున్నామని సై వెల్లడించారు. భారీ వర్షాలతో సోమవారం నుంచి దేశ రాజధాని ఫ్రీటౌన్, చుట్టుపక్కల ప్రాంతాల్లో వదరల బీభత్సం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దేశంలో ఊహించని విధ్వంసం చోటుచేసుకుందని, అనేక మంది చిన్నారుల పరిస్థితి దయనీయంగా ఉందని యునిసెఫ్ పేర్కొంది. బాధిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, మందులు, ప్లాస్టిక్ టెంట్లు సరఫరా చేస్తున్నామని తెలిపింది.

నేడు గోరఖ్‌పూర్‌కు రాహుల్‌గాంధీ

గోరఖ్‌పూర్: కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం గోరఖ్‌పూర్‌లో పర్యటించనున్నారు. స్థానిక బీఆర్డీ ఆసుపత్రిలో వరసగా మృత్యువాత పడిన చిన్నారుల కుటుంబాలను కలుసుకుని పరామర్శిస్తారు. ఇప్పటి వరకు ఇక్కడ మెదడువాపు వ్యాధి, ఇతర కారణాలతో సుమారు 71 మంది పిల్లలు చనిపోయారు. మరోవైపు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా గోరఖ్‌పూర్ వస్తున్నారు. రోజంతా జరిగే పర్యటనలో సీఎం...స్వచ్ఛ్ ఉత్తరప్రదేశ్–స్వస్థ్య ఉత్తరప్రదేశ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం ఆగస్టు 20–25 మధ్య రాష్ట్రమంతా జరుగుతుంది. మెదడువాపు వ్యాధి, వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం పర్యటిస్తారని బీజేపీ అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

పాడేరులో పండ్లతోటలు

- విరివిగా పండించేందుకు గిరిజన సంక్షేమశాఖ ప్రణాళికలు
- రైతులకు ట్రైకార్ నుంచి సబ్సిడీ



సాక్షి, అమరావతి: విశాఖపట్నం జిల్లాలోని పాడేరు ప్రాంతంలో గిరిజనులు పండ్లతోటలు పండించేందుకు గిరిజన సంక్షేమశాఖ ప్రణాళికలు రూపొందించింది. ఇందుకోసం ప్రత్యేకించి ప్రాజెక్టు రిపోర్టును కూడా అధికారులు తయారుచేశారు. మొత్తం 300 ఎకరాల్లో పండ్లతోటలు సాగుచేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నారు. అలాగే 100 ఎకరాల్లో పూలతోటలను సాగుచేస్తారు. ప్రస్తుతం విశాఖ జిల్లాలోని 11 మండలాల్లో ఉన్న గిరిజనులు అడవుల్లో, అడవులకు సమీపంలో ఉన్నారు. వారు తెచ్చిన ఉత్పత్తులను గిరిజన కార్పొరేషన్ వారు సేకరించి అమ్మకాలు చేస్తున్నారు. కార్పొరేషన్ ప్రస్తుతం సేకరిస్తున్న పండ్లకు మంచి ధర వస్తుందని అధికారులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెరీ ఫ్రూట్, లీచీ, సీమరేగు, అప్రికాట్, బాదం, అనాస, జాఫ్రా, రెడ్ క్యాబేజీ, బ్రొక్కోలీ పండ్లను గిరిజనులు పండిస్తున్నారు. సాధారణంగా అడవుల్లో ఈ పండ్లు గిరిజనులకు అందుబాటులో ఉన్నాయి. వారు ఎక్కడైతే సేకరిస్తున్నారో వాటిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ పంటలకు అవసరమైన నీటిని అందించేందుకు గిరిజనులకు 300 ఆయిల్ ఇంజిన్లు అందజేసినట్లు గిరిజన కార్పొరేషన్ (ట్రైకార్) ఎండీ రవీంద్రబాబు తెలిపారు. ఈ తోటల అభివృద్ధికి రూ.2,19,52,500తో ప్రతిపాదనలు తయారు చేశారు.

వంద ఎకరాల్లో పూలతోటలు

వంద ఎకరాల్లో పూలతోటలు పండించేందుకు 36.25 లక్షలు కేటాయించారు. ఈ మొత్తాన్ని విత్తనాల కొనుగోలుకు గిరిజన కార్పొరేషన్ అందజేస్తుంది. ట్యూబ్‌రోజ్, చినఆస్టార్, మ్యారీగోల్డ్, గ్లాడియోలస్ పూల మొక్కలు పెంచాల్సి ఉంటుంది. పండ్లతోటల కోసం 300 మంది గిరిజన రైతులు, పూల తోటల కోసం 100 మంది లబ్ధిదారులు ఎంపికవుతారు.

గిరిజన రైతులతో యాపిల్ సాగు

గిరిజన రైతుల ద్వారా యాపిల్ పంట పండించేందుకు అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే పాడేరు ప్రాంతంలో కొన్ని రకాల యాపిల్స్ పండుతున్నాయి. యాపిల్ పండాలంటే ఉష్ణోగ్రత మైనస్ పది డిగ్రీల్లో ఉండాలి. ఆ పరిస్థితి విశాఖ జిల్లాలోని అన్ని గిరిజన ప్రాంతాల్లో లేనందున అందుకు అనుగుణంగా పండే యాపిల్స్ రకాలైన అన్న, డోర్‌సెట్ గోల్డెన్ మొక్కలు తెప్పించారు. అలాగే కాఫీ తోటలు ఇప్పటికే ఏజెన్సీ ఏరియాలో ఉన్నాయని, ప్రస్తుతం 10 వేల ఎకరాల్లో సాగవుతున్నట్లు రవీంద్రబాబు చెప్పారు. ఈ ఏడాది మరో 12 వేల ఎకరాల్లో సాగు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

28న పీజీ ఈసెట్, సెప్టెంబర్ 4న ఎడ్‌సెట్ కౌన్సెలింగ్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్టు (పీజీ ఈసెట్) కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. జీపాట్, గేట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి పీజీ ఈసెట్ ద్వారా సీట్లు కేటాయిస్తుంటారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జీపాట్ అభ్యర్థుల ఫలితాలను ఇటీవల ఏపీసీటీఈ సవరించింది. వీరికి మొత్తం స్కోరులో పది మార్కులను అదనంగా కలిపి జాబితాను రూపొందించింది. పీజీ ఈసెట్ ద్వారా సీట్లు పొందేందుకు ఆయా అభ్యర్థులు తాజాగా రిజిస్ట్రేసన్ చేసుకోవచ్చని ఉన్నత విద్యామండలి పేర్కొంది. ఈనెల 28 నుంచి కౌన్సెలింగ్‌కు సంబంధించి తాజా నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. బీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభం కానుంది. బీఈడీ కోర్సుల్లో ప్రమాణాల పెంపుపై జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి ఆయా కాలేజీలకు అనుమతుల మంజూరు పూర్తి చేసి కొత్త జాబితాను విడుదల చేసిందని, ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 4 నుంచి ప్రవేశాల ప్రక్రియను చేపట్టనున్నట్లు మండలి తెలిపింది. ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీఈసెట్) ప్రవేశ ప్రక్రియను సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభించనున్నట్లు పేర్కొంది. లాసెట్ ప్రవేశాలను త్వరలో చేపట్టనున్నట్లు తెలిపింది.

3,521 మంది సీఆర్‌పీలకు న్యాయం చేయండి

సీఎంకు పీసీసీ అధ్యక్షుడు రఘువీరా లేఖ

సాక్షి, అమరావతి: సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్టులో పనిచేస్తోన్న 3,521 మంది క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల (సీఆర్‌పీ) డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి శుక్రవారం లేఖ రాశారు. సుప్రీంకోర్టు తీర్పునసరించి సమాన పనికి సమాన వేతనం అందజేయాల్సి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సెంట్రల్ అప్రూవల్ బోర్డు అమలు పరుస్తోన్న బడ్జెట్ ప్రకారం సీఆర్‌పీలకు వేతనాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఆర్‌పీలకు రూ. 23,500 వేతనం ప్రకటించి ప్రస్తుతం వారికి రూ. 17,755 మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సీఆర్‌పీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వీవీఐటీని సందర్శించిన సింగపూర్ ప్రభుత్వ బృందం

సాక్షి, అమరావతి: సింగపూర్ ప్రభుత్వ సంస్థ ఐటీఈ ఎడ్యుకేషన్ సర్వీసెస్, ఆసియా గ్రూప్ డైరెక్టర్ లిం బూన్ టియాంగ్ ఆధ్వర్యంలోని బృందం ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్‌ఎస్‌డీసీ) అధికారులతో కలిసి శుక్రవారం వీవీఐటీని సందర్శించింది. విద్యార్థులను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన వారిగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా తాము వీవీఐటిని సందర్శించినట్లు బృంద సభ్యులు వెల్లడించారు. వీవీఐటీలో మౌలిక వసతులను పరిశీలించిన బృందం ఇక్కడ ల్యాబొరేటరీలు, ఇన్‌క్యుబేషన్ సెంటర్లను నెలకొల్పడానికి అనుకూలంగా ఉన్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీ



వీవీఐటీ కళాశాల యాజమాన్యంతో సింగపూర్ ప్రభుత్వ బృందం

ఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్.నాగేశ్వర రావు, వీవీఐటీ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, కార్యదర్శి ఎస్. బదరీ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ ఎం.శ్రీకృష్ణ, ప్రిన్సిపాల్ వై. మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల వేతనాల పెంపులో సర్కారు కోత

అరకొరగా వేతనాల పెంపు

- ఎస్‌ఎస్‌ఏ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల కష్టాలు
- అన్యాయం జరిగిందంటున్న ఉద్యోగ సంఘాల నేతలు

సాక్షి, అమరావతి: సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) పరిధిలో అనేక ఏళ్లుగా పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది అరకొర వేతనాలతోనే ఇన్నేళ్లూ కాలం గడుపుతూ వస్తున్నారు. ఇటీవల ఎస్ఎస్ఏ వీరికి వేతనాలు పెంచాలని నిర్ణయించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే ఈ వేతనాల పెంపు ఉంటుంది. అయినా సరే ఎస్ఎస్ఏ చేసిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి జీతాల పెంపులో భారీ కోత పెట్టింది. కేంద్రం నిధులతో పెంచే వేతనాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇలా కోత విధించడం అన్యాయమని ఎస్ఎస్ఏ ఉద్యోగులు వాపోతున్నారు. తాము రాత్రింబవళ్లు పనిచేస్తున్నా పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముందుగా ప్రతిపాదించిన వేతనాలు ఇవి..

ఎస్ఎస్ఏ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలను పెంచుతూ ఎస్ఎస్ఏ గత నెల చివరి వారంలో మంత్రి గంటా శ్రీనివాసరావుకు ప్రతిపాదనలు అందించింది. అప్పట్లో ఎస్ఎస్ఏ ప్రతిపాదనల ప్రకారం జీతాల పెంపు ఇలా ఉంది. కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీసర్లకు రూ.25,000 నుంచి రూ.34,591కు, సీఆర్టీలకు రూ.20,000 నుంచి రూ.27,672కు, ఉర్దూ టీచర్‌కు రూ.12,000 నుంచి రూ.20,755, పార్ట్‌టైమ్ టీచర్‌కు రూ.5,000 నుంచి రూ.16,503, అకౌంటెంట్‌కు రూ.10,000 నుంచి రూ.23,522కు, హెడ్ కుక్‌కు రూ.6,000 నుంచి రూ.19,370కు, అసిస్టెంట్ కుక్‌కు రూ.4,500 నుంచి రూ.16,603కు, ఇన్‌స్ట్రక్టర్ (పార్ట్/ఫుల్‌టైమ్)కు రూ.6,100 నుంచి రూ.20,755. డివిజనల్ స్థాయి ఉద్యోగుల్లో డివిజనల్ మానిటరింగ్ సిబ్బంది, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ (ఎమ్మార్సీ), ఎంఐఎస్ కోఆర్డినేటర్ (ఎమ్మార్సీ)కు రూ.14,000 నుంచి రూ.23,522, డేటా ఎంట్రీ ఆపరేటర్లలో డీపీఓ, ఎస్పీఓలకు రూ.11,500 నుంచి 24,905, సిస్టమ్ అనలిస్టుకు రూ.15,000 నుంచి రూ.33,205, మెసెంజర్స్, స్వీపర్స్ (డీపీఓ, ఎస్పీఓ)లకు రూ.7,500 నుంచి రూ.20,755, మండల రిసోర్స్ సెంటర్ల సిబ్బందిలో అకౌంటెంట్‌కు రూ.14,000 నుంచి రూ 23,522,



ఐఈఆర్‌టీకు రూ.15,000 నుంచి రూ.26,289, మెసెంజర్లకు రూ.7,500 నుంచి రూ.20,755కు పెరుగుతుందని ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.

ప్రతిపాదనలకు భారీగా కోత పెట్టిన ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా పెంచుతూ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ వేతనాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఐపీఓ డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు రూ.15,000, సిస్టమ్ అనలిస్టులకు 17,500. మెసెంజర్లకు రూ.12,000, మండల స్థాయి ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.15,000, ఐఆర్‌టీఎస్‌లకు రూ.17,500, సీఆర్‌పీఎస్‌లకు రూ.15,000, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు రూ.12,000, కేజీబీవీ స్పెషలాఫీసర్లకు రూ.25,000, సీఆర్టీఎస్, ఉర్దూ టీచర్లు, పీఈటీలకు రూ.19,000 ఇస్తామని పేర్కొంది.

‘వేతనాల పెంపులో అన్యాయం’

వేతనాల పెంపులో కొన్ని కేటగిరీల ఉద్యోగులకు అన్యాయం జరిగిందని కేజీబీవీ టీచర్ల ఫెడరేషన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఎస్ఏలకు 34,591, సీఆర్టీలకు 27,672కు పెంచుతామని గతంలో పేర్కొని ఇప్పుడు వాటిని చాలా తగ్గించారని విమర్శించింది. రేయింబవళ్లు వీరు కేజీబీవీల్లో అసాధారణ సేవలు చేస్తున్నారని, కానీ కేవలం రూ.5 వేలు మాత్రమే పెంచి వారి ఆశల్ని అడియాసలు చేశారని సంఘం నేతలు విజయగౌరి, శాంతి ప్రియదర్శిని, కె.రత్నమాలినీదేవిలు పేర్కొన్నారు. అదనపు చాకిరీ, సెలవుల్లో కూడా పనిచేయించడం, రాత్రిపూట విధులకు కేటాయిస్తూ వీరితో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటోందని దుయ్యబట్టారు. జీతాల పెంపులో మాత్రం చిన్నచూపు చూడడం తగదన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే పోరాటానికి సిద్ధమన్నారు.



నంద్యాలలోని పార్కు రోడ్డులో వైఎస్ జగన్‌కు హారతి పడుతున్న మహిళలు, చిత్రంలో పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి

దువాలు.. దీవెనలు.. హారతులు

పదో రోజూ అదే తీరు... నంద్యాలలో వైఎస్ జగన్‌కు తరగని జనాదరణ

నంద్యాల నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: వైఎస్సార్‌సీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం శుక్రవారం పదో రోజున దారి పొడవునా ప్రజల దువాలు (ప్రార్థనలు) దీవెనలు, హారతుల మధ్య సాగింది. పేద, మధ్య తరగతి ప్రజలు అధికంగా గల సాయిబాబానగర్ నుంచి జగన్ ప్రచారం ప్రారంభించినపుడు అడుగడుగునా అపార ఆదరణ లభించింది. రెండు కిలోమీటర్ల దూరం ప్రచారానికి ఆయనకు పది గంటలు పట్టింది. దాదాపుగా ఆహ్వానించిన వారందరి ఇళ్లల్లోకి వెళ్లి పలుకరించారు. ముస్లిం మహిళలు జగన్‌తో సెల్ఫీల కోసం ఉత్సుకత చూపగా కాదనకుండా సహకరించారు. హిందూ మహిళలైతే జగన్ తమ ఇంటి ముంగిట్లోకి వచ్చారన్న ఆనందంతో హారతులు పట్టి స్వాగతం పలికారు. మరి కొందరు ఆయన క్షేమం కోరుతూ ఎర్ర నీళ్లతో దిష్టి తీసి నుదుట తిలకం దిద్దారు. ఇలా ఎవరికి తోచిన రీతిలో వారు వైఎస్సార్‌సీపీకి విజయం చేకూరాలని ఆకాంక్షించారు.

రసూల్ అబ్దుల్ ఖాన్ ఆశీస్సులు

రసూల్ అబ్దుల్ ఖాన్ అనే ఓ ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ మొదట జగన్‌ను తన ఇంటిలోకి ఆహ్వానించి దువా చేశారు. ‘మీ తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు 4% రిజర్వేషన్లు కల్పించి తమ వర్గానికి ఎంతో మేలు చేశారు. దానివల్ల ఎంతోమంది నిరుపేద ముస్లింలు చదువుకోగలిగారు, ఉద్యోగాలు పొందగలిగారు’ అని ఆయన ఆర్ద్రతతో వివరించినపుడు జగన్ సంతోషించారు. భవిష్యత్తులో మీరు పాలనలోకి రావాలని ముస్లింలకు మరింత మేలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. అక్కడి నుంచి బయలుదేరిన జగన్‌ను పలువురు తమ ఇంటి ఆహ్వానించారు. వయోవృద్ధులైన మహిళలు తన వద్దకు వచ్చే యత్నం చేసినపుడు గమనించిన జగన్... జాగ్రత్తమ్మా అంటూ తానే



నంద్యాలలోని సాయిబాబా నగర్‌లో ముస్లిం మత పెద్ద రసూల్ అబ్దుల్‌ఖాన్ ఇంట్లో దువా చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

వారి వద్దకు వెళ్లారు. వారు జగన్‌ను చూశామన్న ఆనందంతో ఉద్వేగానికి లోనయ్యారు. తన కోసం ప్రార్థించాలని ఆయన వారికి చెబుతూ ముందుకు సాగారు. పర్యటన గంటల తరబడి ఆలస్యంగా సాగినా పెద్ద సంఖ్యలో జనం జగన్ రాక కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. పర్యటనలో పాల్గొనకుండా ఉండాలని టీడీపీవారు డబ్బులిచ్చి అభ్యర్థించినా ప్రజలు లెక్కచేయకుండా జగన్ వెంట నడిచారు. మరోవైపు సమీపంలో మంత్రులు అఖిలప్రియ, పరిటాల సునీతల రోడ్‌షోకు తగినంత స్పందన లేకపోవడం గమనార్హం.

విజయచందర్ హడావుడి

చలన చిత్రాల్లో యేసు క్రీస్తు, షిరిడీ సాయిబాబా పాత్రలు వేసి ప్రేక్షకులను ఆకట్టుకున్న నటుడు విజయచందర్ శుక్రవారం నంద్యాలలో హడావుడి చేశారు. జగన్ రోడ్‌షో ముందు వడివడిగా అడుగులు వేస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయమంటూ విజ్ఞప్తి చేశారు. యువతులు సెల్ఫీలు దిగడానికి ప్రయత్నించగా వారికి సహకరిస్తూ... ‘మీరంతా నా మనుమరాళ్లమ్మా...’ అని ఆప్యాయంగా పలుకరించారు.

దళితులను అవమానించినా స్పందించరా?

చంద్రబాబుపై బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దారా సాంబయ్య ధ్వజం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో దళితులపై వరుసగా దాడులు జరగుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా విమర్శించింది. రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరిచేలా మాట్లాడినా ముఖ్యమంత్రి ఇంతవరకూ స్పందించలేదని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దారా సాంబయ్య దుయ్యబట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ మోర్చా పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్యదినోత్సవం రోజున మంత్రి ఆది.. రిజర్వేషన్లు కొనసాగింపుపై, దళితులు చదువుకోరు, శుభ్రంగా ఉండరంటూ చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో చర్చ జరిగింది. సాంబయ్య మాట్లాడుతూ.. మంత్రి ఆది వ్యాఖ్యలపై ప్రభుత్వం ఇంత వరకూ స్పందించకపోవడం శోచనీయమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా గరగపర్రులో జరిగిన సాంఘిక బహిష్కరణ విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందన్నారు.

సాక్షి
భవిత
స్వర్ణయా వర్ధతే విద్య
శనివారం 19-8-2017

విద్య నేటి విద్యలో..
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

- జనరల్ స్టడీస్: జనరల్ అవేర్‌నెస్
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: ఇంగ్లిష్ లాంగ్వేజ్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

పరీక్ష తేదీలు



- నైనిటాల్ బ్యాంక్‌లో క్లర్క్ పోస్టులకు ఆన్‌లైన్ ఎగ్జామ్: ఆగస్టు 20
- సిటీ యూనియన్ బ్యాంక్‌లో సీనియర్ అసోసియేట్/మేనేజర్ (అసిస్టెంట్/డిప్యూటీ/సీనియర్/చీఫ్) పోస్టులకు రాతపరీక్ష: ఆగస్టు 20
- బ్రాత్‌వైట్ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో సబ్‌స్టాఫ్, స్టాఫ్ పోస్టులకు రాతపరీక్ష: ఆగస్టు 20
- కొంకణ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో జేఈ/ఎలక్ట్రికల్ పోస్టులకు ఎగ్జామ్: ఆగస్టు 20

కాంపిటీటివ్ కౌన్సెలింగ్

పోటీపరీక్షల కోణంలో జీవ వైవిధ్యం, శీతోష్ణస్థితి మార్పు అంశాలకు ఎలా సిద్ధమవాలి?
- ఆర్.రాఘవ, కాకినాడ.



- జీవవైవిధ్యం (Bio diversity).. పోటీపరీక్షల కోణంలో ఒక ముఖ్యమైన అంశం. జీవ వైవిధ్య రకాలు, జీవ వైవిధ్యానికి ఏర్పడుతున్న ప్రమాదాలు, జీవవైవిధ్య పరిరక్షణ పద్ధతులపై పోటీపరీక్షల ఔత్సాహికులు అవగాహన పెంపొందించుకోవడం అవసరం.
- జాతీయ, అంతర్జాతీయ స్థాయి విభిన్న జీవ జాతులు ఎదుర్కొంటున్న ప్రమాదాలపై అవగాహన పెరగాలి. ఐయూసీఎన్ (ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సెస్) ప్రకటించిన అంతరించే ప్రమాదమున్న జీవజాతుల జాబితాను **(Red list)** క్షుణ్నంగా అధ్యయనం చేయాలి. ఉదా: బట్ట మేక పక్షి **(Great Indian Bustard).**
- దీని శాస్త్రీయ నామం, ఆవాసాలు, భారత్‌లో జనాభా, వచ్చే ప్రమాదాలు, కార్యక్రమాలు, దీనికి సంబంధించిన ఇతర జాతుల సమాచారం సేకరించాలి. ఈ విధమైన సమాచారం ద్వారా ఈ పక్షిపై వచ్చే ప్రశ్నలకు సమాధానాన్ని సులభంగా గుర్తించవచ్చు.
- బట్టమేక పక్షి – **Great Indian Bustard**
- శాస్త్రీయ నామం – ఆర్డయోటిస్ నైగ్రిసెప్స్ **(Ardeotis nigriceps)**
- దేశంలో రాజస్థాన్‌లో అధికంగా కనిపిస్తాయి.
- ప్రధాన ప్రమాదాలు – రహదారుల, సౌర, జల విద్యుత్ ప్రాజెక్టులు, అడవుల నరికివేత.
- దీని సంబంధిత జాతులు: **Lesser florican; Bengal florican; Houbara bustard**(ఇది వలస జాతి).
- ఇలా ఆసియా సింహం, బెంగాల్ పులి, ఒంటి కొమ్ము ఖడ్గమృగం, నక్షత్ర తాబేలు, కస్తూరి జింక, ఉడుము తదితర జంతువులపై సమగ్ర సమాచార సేకరణ అవసరం. జీవ వైవిధ్యానికి ముప్పుగా పరిణమిస్తున్న దండెత్తే జాతులపై అవగాహన పెంచుకోవాలి. పార్థీనియం లాంటి కామెరా అనే కలుపు మొక్కలు, అంతర్జాతీయ స్థాయిలో అమెరికన్ కేన్ టోడ్, బంబుల్ బీ వంటి వాటిపై అవగాహన అవసరం.
- శీతోష్ణస్థితి మార్పు మరో ముఖ్యమైన అంశం. శీతోష్ణస్థితి మార్పు ప్రమాదాలను ఎదుర్కొనే లక్ష్యంతో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, శీతోష్ణస్థితి మార్పుపై నేషన్ యాక్షన్ ప్లాన్ (ఎన్ఏపీసీసీ), అందులోని జాతీయ మిషన్లు, వాటిలో సాధించిన ప్రగతి, కాప్ సదస్సు వివరాలు.. ముఖ్యమైన అంశాలు.

What are Native plants?



SECTION-I

1. Briefly discuss contemporary developments of Science & Technology in India.
2. Emerging Technologies in IT & Agriculture..
3. Briefly write about the evolution of science policies in the country.
4. Role of IT in Agriculture sector.
5. Significance of Polar Satellite Launch Vehicle (PSLV) in Indian Space Programme?
6. Applications of space programme in Agriculture & Rural development.
7. Discuss the development of solar energy in India.
8. Short Questions..
   1) Geothermal energy
   2) Types of Ocean wave energy
   3) Waste-to-Power
9. Effects of climate change on India?
10. Discuss National disaster management system.

SECTION-II

11. a) Major differences between Invertebrates and Vertebrates.
    b) Classification of viruses.
12. a) Differences between Insulin and growth hormone.
    b) Applications of Genetic Engineering.
13. a) What are Native plants?
    b) Important Native plants and their threats.
14. a) Discuss the medical importance of animals.
    b) Role of animals in progress of medicine.
15. a) Ebola virus b) Zika fever
    c) Yellow fever
16. Write briefly about Pathogenesis, Diagnosis, Treatment and Preventive measures of Malaria.
17. Write about general procedure of Tissue culture & its applications.
18. Reasons for opposition to G.M. crops in India. Suggest measures.
19. a) Mission Indradhanush.
    b) Pulse Polio Programme.
20. a) Antibodies types and functions.
    b) Cellular immunity Vs Humoral immunity.

SECTION-III

21. a) Food chain, types of food chains with examples.
    b) Significance of Food chain.
22. a) Hotspots of Biodiversity (what is criteria?)
    b) Indian Biodiversity Hotspots.
23. a) Illegal mining in India.
    b) Mines & Minerals (Development & Regulation) Act and recent amendments.
24. a) Pradhan Mantri Krishi Sinchayee Yojana.
    b) Namami Gange Mission.
25. a) Bharat Stage Emission Norms
    b) What is air quality index India?
26. a) Recycling Methods
    b) Benefits of recycling
27. a) Discuss the history of Environmentalism.
    b) Write a note on Chipko Movement in India.
28. What is ENVIS? How did it help to protect environment in India?
29. What are the objectives of Montreal Protocol and its progress and achievements.
30. What are the objectives of Wildlife Protection Act 1972/Schedules of Act.

ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పేపర్-4 మోడల్ ప్రశ్నలు

డిజిటల్ ఇండియా లక్ష్యాలు?

Digital India
Power To Empower

సెక్షన్-1

1. ఎమర్జింగ్ టెక్నాలజీలు అంటే ఏమిటి? వాటి లక్షణాలేవి? సమకాలీన ఎమర్జింగ్ టెక్నాలజీల గురించి రాయండి.
2. మన దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో సైన్స్, టెక్నాలజీ పాత్రను వివరించండి. (లేదా) జాతి నిర్మాణంలో సైన్స్, టెక్నాలజీ పాత్రపై చర్చించండి.
3. 2013 నాటి సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్ విధాన ముఖ్యాంశాలపై చర్చించండి.
4. డిజిటల్ ఇండియా లక్ష్యాలను, సాధించిన ప్రగతిని వివరించండి.
5. భారత అంతరిక్ష కార్యక్రమంలో పీఎస్ఎల్వీ పాత్ర ఏమిటి?
6. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో అంతరిక్ష కార్యక్రమం ఉపయోగాలేవి?
7. దేశంలో సౌర శక్తి అభివృద్ధి గురించి క్లుప్తంగా వ్యాసం రాయండి.
8. 1) జియో థర్మల్ ఎనర్జీ
   2) సముద్ర శక్తి రకాలు 3) వేస్ట్ టు పవర్
9. దేశంలో శీతోష్ణస్థితి మార్పు నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి రాయండి.
10. వరదలకు కారణాలు, నిర్వహణ చర్యలు గురించి రాయండి.

సెక్షన్-2

11. ఎ) అకశేరుకాలు–సకశేరుకాలు మధ్య భేదాలు.
    బి) వైరస్‌ల వర్గీకరణ.
12. ఎ) అమైనో ఆమ్లాలు, కర్బన ఆమ్లాల మధ్య భేదాలేవి?
    బి) ఆల్కహాల్స్, యాంటీబయాటిక్స్ ఉపయోగాలేవి?
13. ఎ) వ్యవసాయ ఆవిర్భావ కారణాలు
    బి) వావిలావ్ వ్యవసాయ ఆవిర్భావ కేంద్రాలు
14. వైద్య రంగంలో జంతువుల పాత్ర గురించి వివరించండి.
15. 1) ఎబోలా జ్వరం 2) జికా జ్వరం
    3) పచ్చ జ్వరం
16. మలేరియా రోగోత్పత్తి, నిర్ధారణ, చికిత్స, నివారణ చర్యల గురించి రాయండి.
17. ఎ) జన్యు ఇంజనీరింగ్ సాధారణ ప్రక్రియ.
    బి) డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్.
18. వ్యవసాయంలో జీవ ఎరువులు, జీవ క్రిమిసంహారకాల పాత్ర ఏమిటి?
19. ఎ) మిషన్ ఇంద్రధనుస్సు
    బి) పల్స్ పోలియో కార్యక్రమం
20. టీకాలు వేసే ముందు, వేసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించండి.

సెక్షన్-3

21. ఎ) ఆహార శృంఖలం అంటే ఏమిటి? అందులోని రకాలను ఉదాహరణలతో రాయండి.
    బి) ఆహార శృంఖలాల ప్రాధాన్యతను తెలపండి?
22. ఎ) జీవ వైవిధ్య హాట్‌స్పాట్స్ అంటే ఏమిటి? వీటిని గుర్తించే ప్రమాణాలేవి?
    బి) భారత్ బయోడైవర్సిటీ హాట్‌స్పాట్ గురించి రాయండి.
23. ఎ) భారత్‌లో అక్రమ మైనింగ్ గురించి రాయండి.
    బి) మైన్స్ అండ్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టం–ఇటీవలి సవరణల గురించి రాయండి.
24. ఎ) ప్రధానమంత్రి కృషి సించాయి యోజన.
    బి) నమామి గంగే కార్యక్రమం.
25. ఎ) ఓషన్ అసిడిఫికేషన్.
    బి) పార్టికులేట్ మ్యాటర్ కాలుష్యం.
26. ఎ) సముద్ర కాలుష్యం.
    బి) భార లోహాల కాలుష్యం.



సి.హరికృష్ణ
డైరెక్టర్, విన్-విన్ ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్

Govt revises grain output



INTERNATIONAL

BIMSTEC committed to fight against Terrorism

BIMSTEC countries reiterated commitment to combat terrorism, which remains the single most significant threat to peace and stability in our region. The 15th BIMSTEC countries two day summit was held in Nepal in Kathmandu on 10th and 11th August. In the summit the member countries agreed..

- Emphasized need for greater cooperation in trade and investment in order to deepen regional integration in the Bay of Bengal region.
- Great concern of the increasing threat to our planet and livelihoods of the people from climate change and agree to combat the same at local, national and regional levels.
- Memorandum of Understanding (MoU) on the Establishment of the BIMSTEC Grid Interconnection is ready for signature. All countries agreed to complete the internal procedures to sign the MoU at the earliest.
- Decided to enhance cooperation in Agriculture.
- BIMSTEC Meetings and events including the First BIMSTEC Film Festival in Dhaka.

Facebook launches 'Watch'

Facebook has rolled out 'Watch' - a redesigned video platform for creators and publishers. Watch is a new platform that aggregates and highlights the best in video content the site has to offer. It will let users discover videos outside of their own feed more easily, while also giving them a way to create Watchlists, and an easier means of following the videos made by a favorite artist, brand or publisher like those from Tastemade or Major League Baseball. The feature will roll out to a limited number of users, and video creators, in the U.S. first.

Trump, China's Xi committed to denuclearization of Korean peninsula

U.S. President Donald Trump and Chinese President Xi Jinping reiterated their mutual commitment to denuclearize the Korean peninsula during a phone conversation on 11th August. Trump and Xi also agreed that the recent adoption of a UNSC resolution on North Korea was an important step toward achieving peace and stability on the peninsula.

NATIONAL

India-Asean Youth Summit begins in Bhopal

The five-day long India-Asean Youth Summit started in Bhopal on 14th August, with Madhya Pradesh Chief Minister Shivraj Singh Chouhan calling upon the participants to work for eradication of terrorism, poverty and drug menace. The summit with the theme - "Shared Values, Common Destiny" - has been jointly organised by the Ministry of External Affairs, India Foundation and the state government. Over 200 delegates from Indonesia, Singapore, Philippines, Malaysia, Brunei, Thailand, Cambodia, Laos, Myanmar, Vietnam and India are participating in it.

Knee-implants get cheaper as govt caps price

The National Pharmaceutical Pricing Authority (NPPA) has capped the prices of orthopaedic knee implants. The cobalt chromium knee implant, available at over Rs 1,58,000 at hospitals, will now be available for a ceiling price of Rs 54,720. At present, such implants have a market share of 80 per cent. Implants with special metals like Titanium or Oxidized Zirconium are priced at almost Rs 4,50,000 lakh. The new ceiling price will now be Rs 76,600.

Govt revises grain output

The government revised upward the country's overall foodgrain production by 2.3 million tonnes to a record 275.68 million tonnes in 2016-17 crop year that ended in June. According to the 4th Advance Estimates of production of major crops for 2016-17..

- Record production has been achieved in rice, wheat, coarse cereals and pulses.
- The previous record of 265.04 million tonnes was achieved in 2013-14 crop year while the production had declined to 251.57 million tonnes in 2015-16.
- As per the estimates, rice output is estimated at record 110.15 million tonnes which is higher by 3.50 million tonnes than previous record production of 106.65 million tonnes achieved during 2013-14.
- Wheat production is also estimated at record 98.38 million tonnes and it is higher by 2.53 million tonnes than the previous record production of 95.85 million tonnes in 2013-14.

Approval for completion of Koel Reservoir Project

The Union Cabinet has given its approval to the proposal to complete the balance works of the North Koel Reservoir Project in Jharkhand and Bihar at an estimated expenditure of Rs.1622.27 crore to be incurred during three financial years from the start of the project. The Cabinet also approved storage of water in dam restricted at lower level than envisaged earlier to reduce the submergence and to protect Betla National Park and Palamau Tiger Reserve. The project is situated on North Koel river which is a tributary of Sone river finally joining the river Ganga.

ECONOMY

Approval to raise over Rs 9000 cr through Nabard

The Union Cabinet has approved raising extra budgetary resources up to 9,020 crore rupees for Long Term Irrigation Fund in 2017-18. The amount will be raised by NABARD through Bonds. The Fund seeks to make loans from NABARD attractive for states by ensuring lending rate of 6 per cent per annum.
The loans are for implementation of Accelerated Irrigation Benefits Programme works of 99 ongoing prioritized irrigation projects under Pradhan Mantri Krishi Sinchayee Yojana. The completion of projects will generate immediate wage and other employment opportunities during the construction phase.
The utilization of irrigation potential of 76 lakh hectares is expected to transform the agriculture sector in the region resulting in more employment opportunities.

Other decisions of Cabinet

- Union Cabinet approved a new metro rail policy for expanding the metro network across various cities in the country. The policy seeks to enable realization of growing metro rail aspirations of a large number of cities in a responsible manner. It will open a big window for private investments across a range of metro operations. It makes Public Private Partnership component mandatory for availing central assistance for new metro projects.
- The Cabinet Committee on Economic Affair has approved the closure of Andaman and Nicobar Islands Forest and Plantation Development Corporation Limited.
- Also, the Cabinet Committee on Economic Affairs has approved the proposal of Department of Investment and public Asset Management, DIPAM for the strategic disinvestment. The approval will help in speedy completion of strategic disinvestment transactions.

Aadhar made mandatory for subsidized farm loans

Reserve Bank of India said that farmers need to mandatorily link Aadhaar numbers to their accounts to avail subsidized farm loan. According to RBI, farmers can avail of short-term crop loans of up to Rs 3 lakh at subsidized interest rate of 7% that could go down to 4% on prompt repayment. The RBI has also announced an interest subvention (subsidy by government) of 2% for the first year on loans that have been restructured following natural calamities.

Approval for creation of corpus fund for Secondary

The Union Cabinet has accorded its approval on 16th August for creation of a non-lapsable pool in the Public Account for secondary and higher education known as "Madhyamik and Uchchtar Shiksha Kosh (MUSK)" into which all proceeds of "Secondary and Higher Education Cess" will be credited. The funds arising from the MUSK would be utilized for schemes in the education sector which would be available for the benefit of students of secondary and higher education, all over the country.

SPORTS

India wins 3-0 against Sri Lanka in tests

India on 14th August defeated Sri Lanka in the third test math, with this, India clinched the series between the two countries. In all the three test matches India has won. Hardik Pandya was declared Man of the Match while Shikhar Dhawan emerged as Man of the Series. This is the first time India have white-washed the opposition in an away Test series of 3 or more matches. Virat Kohli is now second on the list of captains with the most wins after their first 29 Tests at the helm. In comparison to Kohli's 19 wins, Ricky Ponting and Steve Waugh had 21 Test wins each.

Hardik Pandya created record

Hardik Pandya has set a new record in the last test match. He scored 26 runs in Pushpakumara's one over during the second day of the third Test in Pallekele on 13th August. By doing so, he set a new record of most number of runs scored by an Indian in one over in Tests. He broke the Sandeep Patil and Kapil Dev's record, both of them scored 24 runs in one over.

Lakshya wins Bulgaria Open

Indian shuttler Lakshya Sen on 17th August clinched the Bulgaria Open International Series title. In final he defeated Croatia's Zvonimir Durkinjak in the men's singles final in Sofia, Bulgaria.

Rajendra Sharma
Current Affairs Faculty, Hyderabad



ప్రతి వారం మీ భవిత మెయిన్ పేజీల్లో...

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
10+2/గ్రాడ్యుయేట్ స్పెషల్	ఇంజనీరింగ్/ ఎంబీఏ స్పెషల్	జాబ్ పాయింట్	కెరీర్ గైడెన్స్/ టెక్నాలజీ స్పెషల్	ఫారెన్ ఎడ్యుకేషన్ స్పెషల్	గవర్నమెంట్ జాబ్స్/ కరెంట్ అఫైర్స్ (ఇంగ్లిష్)	జాబ్ స్కిల్స్/ గెస్ట్ కాలమ్
గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం

టీఎస్‌పీఎస్సీ
నోటిఫికేషన్స్ రౌండప్



తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) తెలంగాణలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో 2,345 ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఆయా నోటిఫికేషన్ల వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

- **మొత్తం ఖాళీలు :** 1,857
- **వేతనం:** రూ.16,400–రూ.49,870
- **అర్హతలు :** ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత.
- **వయో పరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–31 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో నిబంధనల మేర సడలింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** ఎత్తు–పురుషులు 163 సెం.మీ, మహిళలు 150 సెం.మీ ఉండాలి. ఛాతీ–పురుషులు 84 సెం.మీ. (సాధారణం)–89 సెం.మీ. (వ్యాకోచించినపుడు). ఎస్టీ అభ్యర్థులకు నిబంధనల మేర ఎత్తులో సడలింపు ఉంటుంది. అభ్యర్థులందరికీ తగినంత దృష్టి సామర్థ్యం ఉండాలి.
- **నడక పరీక్ష (వాకింగ్ టెస్ట్):** పురుషులు 25 కి.మీ. దూరాన్ని, మహిళలు 16 కి.మీ. దూరాన్ని 4 గంటల్లో నడవగలగాలి.
- **ఎంపిక విధానం :** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్ (ఆబ్జెక్టివ్ టైప్), వాకింగ్ టెస్ట్ (నడక పరీక్ష), మెడికల్ టెస్ట్.
- **పరీక్ష విధానం :** ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహిస్తారు. ఇది పేపర్–1, పేపర్–2 విభాగాలుగా ఉంటుంది. పేపర్–1లో జనరల్ నాలెడ్జ్, పేపర్–2లో జనరల్ మ్యాథమెటిక్స్ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో అంశం నుంచి 100 ప్రశ్నల చొప్పున మొత్తం 200 ప్రశ్నలు, ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం 200 మార్కులకు ఎగ్జామినేషన్ ఉంటుంది. పేపర్–1కు 90 నిమిషాలు, పేపర్–2కు 90 నిమిషాలు వ్యవధి.
- **దరఖాస్తు ఫీజు :** రూ.280 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ–రూ.200 + ఎగ్జామినేషన్ ఫీ–రూ.80). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/18–31 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు; ఎక్స్–సర్వీస్‌మెన్ కేటగిరీ అభ్యర్థులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం :** టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

- **మొత్తం ఖాళీలు:** 90
- **వేతనం:** రూ.21,230–రూ.63,010
- **అర్హతలు:** బోటనీ/ ఫారెస్ట్రీ / హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/స్టాటిస్టిక్స్/జియాలజీ/ అగ్రికల్చర్‌లో ఏదో ఒక సబ్జెక్టుతో డిగ్రీ లేదా ఇంజనీరింగ్ బ్యాచిలర్స్ డిగ్రీ (కెమికల్/ మెకానికల్/సివిల్).
- **వయో పరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–31 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిలో నిబంధనల మేర సడలింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు :** ఎత్తు–పురుషులు 163 సెం.మీ, మహిళలు 150 సెం.మీ ఉండాలి. ఛాతీ–పురుషులు 84 సెం.మీ. (సాధారణం)–89 సెం.మీ. (వ్యాకోచించినపుడు). ఎస్టీ అభ్యర్థులకు నిబంధనల మేర ఎత్తులో సడలింపు ఇస్తారు. అభ్యర్థులకు తగినంత దృష్టి సామర్థ్యం ఉండాలి.
- **నడక పరీక్ష (వాకింగ్ టెస్ట్):** పురుషులు 25 కి.మీ. దూరాన్ని, మహిళలు 16 కి.మీ. దూరాన్ని 4 గంటల్లో నడవగలగాలి.
- **ఎంపిక విధానం :** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్ (ఆబ్జెక్టివ్ టైప్), వాకింగ్ టెస్ట్ (నడక పరీక్ష), మెడికల్ టెస్ట్.
- **పరీక్ష విధానం :** ఆబ్జెక్టివ్ పద్ధతిలో పేపర్–1, పేపర్–2 విభాగాలుగా ఉంటుంది. పేపర్–1లో జనరల్ నాలెడ్జ్, పేపర్–2లో జనరల్ మ్యాథమెటిక్స్ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో అంశం నుంచి 100 ప్రశ్నల చొప్పున మొత్తం 200 ప్రశ్నలు, ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం 200 మార్కులకు ఎగ్జామినేషన్ ఉంటుంది. పేపర్–1కు 90 నిమిషాలు, పేపర్–2కు 90 నిమిషాలు వ్యవధి ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.280 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ–రూ.200 + ఎగ్జామినేషన్ ఫీ– రూ.80). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/18–31 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు; ఎక్స్–సర్వీస్‌మెన్ కేటగిరీ అభ్యర్థులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

- **మొత్తం ఖాళీలు :** 67
- **వేతనం :** రూ.31,460–రూ.84,970
- **అర్హతలు:** అగ్రికల్చర్/బోటనీ/కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్/కంప్యూటర్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ఫారెస్ట్రీ/ జియాలజీ/హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/స్టాటిస్టిక్స్/వెటర్నరీ సైన్స్/జువాలజీ సబ్జెక్టుతో డిగ్రీ లేదా ఇంజనీరింగ్ (అగ్రికల్చర్/కెమికల్/మెకానికల్/సివిల్/ కంప్యూటర్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/ మెకానికల్).
- **వయో పరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–28 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిలో నిబంధనల మేర సడలింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** ఎత్తు–పురుషులు 163 సెం.మీ., మహిళలు 150 సెం.మీ. ఉండాలి. ఛాతీ–పురుషులు 84 సెం.మీ. (సాధారణం)– 89 సెం.మీ. (వ్యాకోచించినపుడు). ఎస్టీ అభ్యర్థులకు నిబంధనల మేర ఎత్తులో సడలింపు ఉంటుంది. తగినంత దృష్టి సామర్థ్యం ఉండాలి.
- **నడక పరీక్ష (వాకింగ్ టెస్ట్):** పురుషులు 25 కి.మీ దూరాన్ని, మహిళలు 16 కి.మీ దూరాన్ని 4 గంటల్లో నడవగలగాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్ (ఆబ్జెక్టివ్ టైప్), వాకింగ్ టెస్ట్ (నడక పరీక్ష), మెడికల్ టెస్ట్. ఇంటర్వ్యూ.
- **పరీక్ష విధానం:** ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహిస్తారు. జనరల్ ఇంగ్లిష్ పేపర్ నుంచి 100 ప్రశ్నలు (మార్కులు:100; వ్యవధి: 100 నిమిషాలు), మ్యాథమెటిక్స్ (పదో తరగతి/హయ్యర్ స్కూల్ స్టాండర్డ్) నుంచి – 100 ప్రశ్నలు (మార్కులు: 100; వ్యవధి: 100 నిమిషాలు) ఇస్తారు. వీటిలో నిర్ణీత మార్కులను అభ్యర్థుల క్వాలిఫైకి పరిగణిస్తారు. అనంతరం 150 మార్కులకు జనరల్ స్టడీస్ పేపర్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్ నుంచి 150 ప్రశ్నలు 300 మార్కులకు ఉంటాయి. వ్యవధి రెండున్నర గంటలు. ఇంటర్వ్యూ 50 మార్కులకు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.320 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ–రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ– రూ.120). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/18–28 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు; ఎక్స్–సర్వీస్‌మెన్ కేటగిరీ అభ్యర్థులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

హెచ్‌ఎంఅండ్‌ఎఫ్‌డబ్ల్యూలో ట్యూటర్

- **మొత్తం ఖాళీలు:** 65
- **విభాగాల వారీ ఖాళీలు:** క్లినికల్–33; నాన్ క్లినికల్–32.
- **వేతనం:** రూ.15,600–39,100
- **వయో పరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–44 ఏళ్ల లోపు ఉండాలి; రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేర వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **అర్హతలు:** ట్యూటర్ (క్లినికల్) పోస్టులకు ఎంబీబీఎస్; ట్యూటర్ (నాన్ క్లినికల్) పోస్టులకు ఎంబీబీఎస్/ఎంఎస్సీ(సంబంధిత మెడికల్ విభాగంలో). తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు తప్పనిసరి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.320 (ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెస్ ఫీ–రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ రూ.120); తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/ బీసీ/18–44 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు; ఎక్స్–సర్వీస్‌మెన్ కేటగిరీ అభ్యర్థులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్ (ఆబ్జెక్టివ్ టైప్), ఇంటర్వ్యూ.
- **పరీక్ష విధానం:** క్లినికల్ విభాగం పోస్టులకు పార్ట్–ఎ కింద రాత పరీక్ష.. పేపర్–1, పేపర్–2 విభాగాలుగా ఉంటుంది. పేపర్–1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 150, వ్యవధి రెండున్నర గంటలు. పేపర్–2లో క్లినికల్ పోస్టులకు మెడికల్ సైన్స్ అండ్ జనరల్ మెడిసిన్ (డిగ్రీ లెవెల్), నాన్ క్లినికల్ పోస్టులకు అనాటమీ ఫిజియాలజీ/బయో కెమిస్ట్రీ/ఫార్మకాలజీ/మైక్రో బయాలజీ (పీజీ లెవెల్) నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి రెండున్నర గంటలు. పార్ట్–బి కింద 50 మార్కులకు ఇంటర్వ్యూ ఉంటుంది. పార్ట్–ఎ (పేపర్–1+పేపర్–2), పార్ట్–బి(ఇంటర్వ్యూ) కలిపి మొత్తం 500 మార్కులు. వీటిలో మార్కుల ఆధారంగా తుది ఎంపిక చేపడతారు.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్

హెచ్‌ఎంఅండ్‌ఎఫ్‌డబ్ల్యూలో లెక్చరర్లు

- **మొత్తం ఖాళీలు :** 6
- **విభాగాలు:** రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిసిస్ట్స్
- **వేతనం:** రూ.37,100–91,450
- **వయో పరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–44 ఏళ్ల లోపు ఉండాలి; రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేర సడలింపు ఉంటుంది.
- **అర్హతలు:** ప్రథమ శ్రేణి మార్కులతో ఎంఎస్సీ (ఫిజిక్స్/ న్యూక్లియర్ సైన్స్) లేదా తత్సమాన విద్యార్హతతోపాటు బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) నుంచి ఏడాది హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో ఏడాది పీజీ ట్రైనింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.320 (ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెస్ ఫీ–రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ రూ.120); తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ /ఎస్టీ/ బీసీ/18–44 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు; ఎక్స్–సర్వీస్‌మెన్ కేటగిరీ అభ్యర్థులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్(ఆబ్జెక్టివ్ టైప్), ఇంటర్వ్యూ.
- **పరీక్ష విధానం:** పార్ట్–ఎ కింద రాతపరీక్ష.. పేపర్–1, పేపర్–2 విభాగాలుగా ఉంటుంది.

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్

పేపర్–1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 150, వ్యవధి రెండున్నర గంటలు. పేపర్–2లో రేడియోలాజికల్ ఫిజిక్స్/మెడికల్ ఫిజిక్స్ (పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా లెవెల్) నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి రెండున్నర గంటలు. పార్ట్–బి కింద 50 మార్కులకు ఇంటర్వ్యూ ఉంటుంది. పార్ట్–ఎ(పేపర్–1+పేపర్–2), పార్ట్–బి (ఇంటర్వ్యూ) కలిపి మొత్తం 500 మార్కులు. వీటిలో వచ్చిన మార్కుల ఆధారంగా తుది ఎంపిక చేపడతారు.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

సివిల్ అసిస్టెంట్ సర్జన్



- **మొత్తం ఖాళీలు:** 43
- **వేతనం:** రూ.40,270–రూ.93,780
- **అర్హతలు:** ఎంబీబీఎస్ లేదా తత్సమాన విద్యార్హత. నిబంధనలు అనుసరించి పర్మినెంట్ మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్.
- **వయో పరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–44 ఏళ్ల లోపు. రిజర్వేషన్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనలు అనుసరించి గరిష్ఠ వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.320 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ రూ.120). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/ దివ్యాంగ/ 18–44 ఏళ్ల లోపు వయసు ఉన్న నిరుద్యోగులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్(ఆబ్జెక్టివ్ టైప్), ఇంటర్వ్యూ.
- **పరీక్ష విధానం:** పార్ట్–ఎలో రాతపరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో పేపర్–1, పేపర్–2గా ఉంటుంది. పేపర్–1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి రెండున్నర గంటలు. పేపర్–2లో మెడికల్ సైన్స్ అండ్ జనరల్ మెడిసిన్ (డిగ్రీ లెవెల్) నుంచి 150 ప్రశ్నలు 300 మార్కులకు ఉంటాయి. వ్యవధి రెండున్నర గంటలు. పార్ట్–బి కింద 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. పార్ట్–ఎ (పేపర్–1+పేపర్–2), పార్ట్–బి (ఇంటర్వ్యూ) నుంచి వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్

అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

- **మొత్తం ఖాళీలు:** 02
- **వేతనం :** రూ.17,890–రూ.53,950
- **అర్హతలు:** డిప్లొమా ఇన్ ఫిజియోథెరపీ లేదా తత్సమాన విద్యార్హత.
- **వయో పరిమితి :** 2017 జూలై 1 నాటికి 18–44 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనలు అనుసరించి గరిష్ఠ వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు :** రూ.320 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ రూ.120). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/ దివ్యాంగ/ 18–44 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం :** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్ (ఆబ్జెక్టివ్ టైప్)
- **పరీక్ష విధానం:** రాతపరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో మొత్తం 300 మార్కులకు ఉంటుంది. పేపర్–1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు 150 మార్కులకు, పేపర్–2లో ఫిజియోథెరపీ(డిప్లొమా లెవెల్) నుంచి 150 ప్రశ్నలు 150 మార్కులకు ఉంటాయి.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్

- **మొత్తం ఖాళీలు:** 205
- **విభాగాల వారీ ఖాళీలు:** ఒబెస్ట్రిక్స్ అండ్ గైనకాలజీ –41; పీడియాట్రిక్స్– 27; అనస్థీసియా–39; ఆర్థోపెడిక్స్–5; ఈఎన్‌టీ–20; డెర్మటాలజీ–1; పాథాలజీ–16; జనరల్ మెడిసిన్–34; సైకియాట్రిక్–3; రేడియోలజీ–3; జనరల్ సర్జరీ–16
- **వేతనం:** రూ.40,270–రూ.93,270.
- **అర్హతలు:** సంబంధిత విభాగాలను అనుసరించి పీజీ డిగ్రీ/డిప్లొమా లేదా తత్సమాన విద్యార్హత. దీంతోపాటు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నుంచి పర్మనెంట్ రిజిస్ట్రేషన్.
- **వయోపరిమితి:** 2017 జూలై 1 నాటికి 18–44 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిలో నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.320 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ రూ.120). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/దివ్యాంగ/ 18–44 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్ (ఆబ్జెక్టివ్ టైప్), ఇంటర్వ్యూ.
- **పరీక్ష విధానం:** పార్ట్–ఎలో రాతపరీక్ష (ఆబ్జెక్టివ్ పద్ధతి) పేపర్–1, పేపర్ –2గా ఉంటుంది. పేపర్–1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి రెండున్నర గంటలు. పేపర్–2 (సంబంధిత సబ్జెక్టు)లో సెక్షన్–ఎ కింద బేసిక్ అండర్ గ్రాడ్యుయేషన్ సిలబస్ (అందరికీ) నుంచి 75 ప్రశ్నలు, సెక్షన్–బి కింద జనరల్ మెడిసిన్/జనరల్ సర్జరీ విభాగాలకు సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు 300 మార్కులకు ఉంటాయి. పార్ట్–బిలో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. పార్ట్–ఎ (పేపర్–1+పేపర్–2), పార్ట్–బి (ఇంటర్వ్యూ) నుంచి వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

తెలంగాణ వైద్య విధాన పరిషత్

డెంటల్ అసిస్టెంట్ సర్జన్

- **మొత్తం ఖాళీలు:** 10
- **వేతనం:** రూ.40,270–రూ.93,270
- **అర్హతలు:** బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రిబ్యునల్ (టీఎస్‌డీఆర్‌టీ) లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్ (ఏపీఎస్‌డీసీ)లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి.
- **వయో పరిమితి :** 2017 జూలై 1 నాటికి 18–44 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితిలో నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.320 (అప్లికేషన్ ప్రాసెస్ ఫీ రూ.200+ ఎగ్జామినేషన్ ఫీ రూ.120). తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సీ/ఎస్టీ/బీసీ/ దివ్యాంగ/ 18–44 ఏళ్ల లోపు వయసున్న నిరుద్యోగులకు ఎగ్జామినేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఉంది.
- **దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్/ఓఎంఆర్ విధానంలో ఎగ్జామినేషన్(ఆబ్జెక్టివ్ టైప్), ఇంటర్వ్యూ.
- **పరీక్ష విధానం :** పార్ట్–ఎలో రాతపరీక్ష (ఆబ్జెక్టివ్ పద్ధతి) పేపర్–1, పేపర్–2 విభాగాలుగా ఉంటుంది. పేపర్–1లో జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి రెండున్నర గంటలు. పేపర్–2లో డెంటల్ సర్జరీ(డిగ్రీ లెవెల్) నుంచి 150 ప్రశ్నలు 300 మార్కులకు ఉంటాయి. పార్ట్–బిలో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. పార్ట్–ఎ (పేపర్–1+పేపర్–2), పార్ట్–బి (ఇంటర్వ్యూ) నుంచి వచ్చిన మొత్తం మార్కుల ఆధారంగా తుది ఎంపిక చేపడతారు.
- **వెబ్‌సైట్:** www.tspsc.gov.in

సాక్షి **బిజినెస్**

శనివారం 19-8-2017

WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
271 ▽	67 ▽
31,525	9,837

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు సూచీలు రాత్రి 11.30)


సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	6,232	△	10
డోజోన్స్	21,743	▽	7
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,324	▽	64
డాక్స్	12,165	▽	38
షాంఘై	3,269	△	1
నికాయ్	19,470	▽	232

• అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			• కొనుగోలు	• అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	63.35	65.03
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	81.25	84.21
€	యూరో	ఎస్‌బీఐ	73.96	76.57
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.65	59.69
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	49.73	51.70
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	46.24	47.82
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.52	18.40
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.89	18.57
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.79	11.03

ఇన్ఫోసిస్‌కి.. సిక్కా షాక్!



సీఈఓ, ఎండీ పదవికి అర్థంతరంగా గుడ్‌బై...

పదేపదే నిరాధార, కుట్రపూరిత ఆరోపణలవల్లేనని వెల్లడి • రాజీనామాకు నారాయణమూర్తే కారణమన్న ఇన్ఫీ బోర్డు

తాత్కాలిక చీఫ్‌గా యూబీ ప్రవీణ్‌రావుకు బాధ్యతలు • పూర్తిస్థాయి సీఈఓ నియామకానికి వచ్చే ఏడాది మార్చి డెడ్‌లైన్

అప్పటివరకూ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్‌గా సిక్కా... • 13 శాతంపైగా కుప్పకూలిన షేరు ధర...

దేశీ కార్పొరేట్ రంగంలో టాటా–మిస్త్రీ వార్ ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతుండగా... మరో ఉరుములేని పిడుగు పడింది. రెండో అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్‌లో ప్రమోటర్లకు, యాజమాన్యానికి మధ్య నడుస్తున్న తీవ్ర పోరులో కీలక వికెట్ పడింది. కంపెనీ సీఈఓ, ఎండీ విశాల్ సిక్కా తన పదవికి అర్థంతరంగా రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తనపై ఇష్టానుసారంగా పదేపదే నిరాధార, కుట్రపూరిత ఆరోపణలు చేయడంవల్లే ఇక తప్పనిసరి పరిస్థితుల్లో వైదొలగుతున్నానని సిక్కా స్పష్టం చేశారు. కంపెనీ ప్రమోటర్లలో ఒకరైన నారాయణమూర్తి గుప్పిస్తున్న ఆరోపణలే సిక్కా గుడ్‌బైకి కారణమంటూ ఇన్ఫోసిస్ డైరెక్టర్ల బోర్డు ఎటాక్ ప్రారంభించింది. బోర్డు చేసిన నిరాధార ఆరోపణలపై తగిన సమయంలో, తగిన విధంగా స్పందిస్తానని.. ఇప్పుడు మాట్లాడితే తనకు అగౌరవమంటూ మూర్తి తిప్పికొట్టారు. మొత్తంమీద ఏరికోరి తొలి ప్రమోటరేతర సీఈఓగా మూర్తి బృందం తీసుకొచ్చిన సిక్కాను తొలగించడంలో ప్రమోటర్లు ఒకరకంగా విజయం సాధించినట్లే. అయితే, దేశంలో కార్పొరేట్ నైతిక నియమావళికి ఒకప్పుడు మారుపేరుగా నిలిచిన ఇన్ఫీలో ఇప్పుడు ఇది ప్రశ్నార్థకంగా మారడం గమనార్హం.

న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ షేర్ల బైబ్యాక్ ప్రకటనతో ఇన్వెస్టర్లలో నెలకొన్న ఆనందం ఒక్కరోజులోనే ఆవిరైంది. కంపెనీ సీఈఓ, ఎండీ విశాల్ సిక్కా అనూహ్యంగా గురువారం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి అందరికీ షాకిచ్చారు. తనపై పదేపదే వ్యక్తిగతంగా మాటల దాడి చేయడంతోపాటు నిరాధార ఆరోపణలు గుప్పించడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యానని.. అందుకే ఈ రాజీనామా అంటూ ఆయన పేర్కొన్నారు. అయితే, నేరుగా నారాయణమూర్తి పేరును ఎక్కడా ఆయన ప్రస్తావించలేదు. సిక్కా రాజీనామాను ఆమోదించామని.. ఆయన స్థానంలో తాత్కాలిక సీఈఓ, ఎండీగా ప్రస్తుత చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీఎఫ్ఓ) యూబీ ప్రవీణ్‌రావుకు తక్షణం బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఇన్ఫీ బోర్డు ప్రకటించింది. ఇక పూర్తి స్థాయి సీఈఓ–ఎండీని నియమించేందుకు 2018, మార్చి 31ని బోర్డు డెడ్‌లైన్‌గా నిర్ణయించింది. అప్పటివరకూ బాధ్యతల మార్పిడి సజావుగా సాగడం కోసం సిక్కా కంపెనీకి చేదోడుగా ఉంటారని తెలిపింది. ఆయన ఇకపై ఎగ్జిక్యూటివ్ వైస్–చైర్మన్ హోదాలో కొనసాగుతారని... వార్షిక వేతనం ఒక డాలరు మాత్రమే తీసుకుంటారని కంపెనీ బోర్డు వివరించింది. కాగా, ఇన్ఫీ దృక్పథం, సంస్కృతికి తగిన సీఈఓను ఎంపిక చేయడంపైనే బోర్డు ఇక ప్రధానంగా దృష్టిపెడుతుందని ఇన్ఫీ సహ–చైర్మన్ రవి వెంకటేశన్ పేర్కొన్నారు. సీఈఓ పదవి రేసులో తాను ఉండబోనని స్పష్టం చేశారు.

ప్రమోటర్లతో ఏడాదిగా నడుస్తున్న వార్...

ప్రస్తుతం నారాయణమూర్తి సహా ఇన్ఫీ సహ–ప్రమోటర్లందరికీ కలిపి కంపెనీలో 12.75 శాతం వాటా ఉంది. ఒక్క నారాయణమూర్తికి 3.35 శాతం మేర వాటా ఉన్నట్లు తాజా గణంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, సిక్కాను ఎలాగైనా సాగనంపాలన్న ఉద్దేశంతోనే గత ఏడాదికాలంగా ఆయన నిర్ణయాలపై మాజీలు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూవస్తున్నారు. ప్రధానంగా సిక్కా నేతృత్వంలో జరిగిన కంపెనీల కొనుగోలు నిర్ణయాలతో పాటు సిక్కా ఇతరత్రా ఎగ్జిక్యూటివ్‌లకు భారీ వేతన ప్యాకేజీలు ఇవ్వడాన్ని కూడా మూర్తి సహా కొందరు ప్రమోటర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఉదంతంపై బహిరంగంగానే అసంతృప్తిని వెళ్లగక్కారు కూడా. కంపెనీలో కార్పొరేట్ నైతిక నియమావళి(గవర్నెన్స్) లోపించిందంటూ స్వయంగా మూర్తి చేసిన ఆరోపణలు సంచలనంగా నిలిచాయి. అన్నింటికంటే ప్రధానంగా మూర్తి ఇటీవలే బోర్డు డైరెక్టర్లకు రాసిన ఒక లేఖ(ఇది మీడియాకు లీకైంది) సిక్కా గుడ్‌బైకి ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇన్ఫోసిస్ బోర్డులోని కొందరు ఇండిపెండెంట్ డైరెక్టర్లు సిక్కా సీఈఓ పోస్టుకు పనికిరాడని.. సీటీఓగా సరిపోతాడంటూ తనకు చెప్పారని మూర్తి ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. కాగా, ఇజ్రాయెల్‌కు చెందిన పనాయా అనే సాఫ్ట్‌వేర్ సంస్థను ఇన్ఫోసిస్ అధిక విలువకు కంపెనీ కొనుగోలు చేసిందని.. ఈ డీల్‌లో కంపెనీకి చెందిన కొందరు ఎగ్జిక్యూటివ్‌లు లబ్ధి పొందారని ఆరోపిస్తూ కొందరు ఇన్వెస్టర్లు మన స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ, అమెరికా నియంత్రణ సంస్థ ఎస్‌ఈసీకి కూడా లేఖలు రాయడం తర్వాత వెలుగులోకి వచ్చింది. దీనిపై జరిగిన స్వతంత్ర దర్యాప్తులో ఎలాంటి అవకతవకలూ చోటుచేసుకోలేదని తేలింది. అయినప్పటికీ.. దరాప్తు నివేదికను మొత్తాన్ని బహిరంగపరచాలని మూర్తి తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. దీనికి ఇన్ఫీబోర్డు నిరాకరించింది. భారీ నగదు నిల్వలను(దాదాపు రూ.39,000 కోట్లు) వాటాదారులకు పంచాలంటూ కంపెనీ మాజీ ఎగ్జిక్యూటివ్‌ల నుంచి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. దీంతో నేడు(శనివారం) బైబ్యాక్‌పై బోర్డు నిర్ణయం తీసుకోనుంది. ఇంతలోనే సిక్కా అనూహ్య రాజీనామా వార్తతో ఐటీ రంగంతోపాటు యావత్ కార్పరేట్ ఇండియా ఆశ్చర్యానికి గురైంది.

రూ.22,500 కోట్లు ఆవిరి...

సిక్కా ఆకస్మిక రాజీనామాతో ఇన్ఫీ షేరు కకావికలం అయింది. శుక్రవారం బీఎస్‌ఈలో 13 శాతంపైగానే కుప్పకూలి రూ.884కి పడిపోయింది. ఇది ఏడాది కనిష్టస్థాయి కూడా. చివరకు దాదాపు 10 శాతం నష్టంతో రూ.923 వద్ద ముగిసింది. ఒక్క రోజులోనే కంపెనీ మార్కెట్ విలువ రూ.22,519 కోట్లు ఆవిరై... రూ.2,12,033 కోట్లకు దిగజారింది. బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈ రెండు ఎక్స్ఛేంజీల్లో కలిపి అనూహ్య స్థాయిలో 9 కోట్ల మేర షేర్లు చేతులుమారడం గమనార్హం. కాగా, బైబ్యాక్ వార్తలతో గురువారం ఇన్ఫీ షేరు 5 శాతంపైగా దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. మర్నాడే ఈ మహా పతనం చోటుచేసుకుంది.



అంతా మూర్తే చేశారు..!

ఇన్ఫీ బోర్డు ఆరోపణ

సిక్కాకు బాసట

సిక్కా వైదొలగడానికి నారాయణమూర్తే కారణమంటూ ఇన్ఫీబోర్డు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించింది. సిక్కా పనితీరు చాలా అద్భుతంగా ఉందని ఆయనకు బాసటగా నిలిచింది. అంతేకాదు కంపెనీలో మూర్తి సహా మరే ఇతర సహ–వ్యవస్థాపకులకు మళ్లీ చోటుకల్పించే అవకాశాల్లేవంటూ తేల్చి చెప్పడం గమనార్హం. సిక్కా రాజీనామా నేపథ్యంలో బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. 'నారాయణమూర్తి బోర్డుకు రాసిన లేఖ పలు మీడియా సంస్థలకు కూడా నేరుగా వెళ్లింది. ఈ లేఖలో బోర్డు, యాజమాన్యం సమగ్రతను దెబ్బతీసేవిధంగా వ్యాఖ్యలు చేయడంతోపాటు కంపెనీలో కార్పొరేట్ గవర్నెన్స్ ప్రమాణాలు దిగజారాయంటూ మూర్తి ఆరోపణలు గుప్పించారు. అయితే, ఇవన్నీ పూర్తిగా నిరాధారం. ఆయన పదే పదే అసంబద్ధమైన డిమాండ్‌లు చేస్తూ వస్తున్నారు. కంపెనీలో పటిష్టమైన కార్పొరేట్ గవర్నెన్స్‌ను కోరుకునే మూర్తి దీనికి విరుద్ధంగా వ్యవహరించారు' అని బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. 'ప్రమోటర్లు లేవనెత్తిన అంశాలపై చట్టపరిధిలో కంపెనీ స్వతంత్రతకు ఎలాంటి భంగం వాటిల్లకుండా పరిష్కారం కోసం కృషిచేశాం. అయితే, మూర్తి చర్యలు, డిమాండ్‌లు కంపెనీ ప్రతిష్ట, సమగ్రతను దెబ్బతీశాయి. కార్పొరేట్ గవర్నెన్స్‌లో అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాం' అని బోర్డు వ్యాఖ్యానించింది. 'కంపెనీ మేనేజ్‌మెంట్‌లోని సభ్యులపై పదేపదే ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. దీనివల్ల కంపెనీ ఉద్యోగుల ఆత్మస్థైర్యం దెబ్బతినడంతోపాటు ప్రతిభాశీలి అయిన సీఈఓను కోల్పోయేలా చేశారు' అని ఇన్ఫీ సహ–చైర్మన్ రవి వెంకటేశన్ పేర్కొన్నారు. కాగా, పనయా డీల్‌పై దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగలేదంటూ మూర్తి చేసిన తాజా ఆరోపణలను ఇన్ఫీ చైర్మన్ ఆర్.శేషసాయి కొట్టిపారేశారు. కాగా, మూర్తిపై చట్టపరమైన చర్యలను శేషసాయి, రవి వెంకటేశన్‌లు కొట్టిపారేశారు.



బెంగళూరు ఇన్ఫీ ప్రధాన కార్యాలయంలో రవి వెంకటేశన్, తాత్కాలిక సీఈఓ ప్రవీణ్ రావు

సరైన సమయంలో సమాధానమిస్తా

తాను పదేపదే నిరాధార ఆరోపణలు చేయడం వల్లే సిక్కా గుడ్‌బై చెప్పారంటూ ఇన్ఫీ బోర్డు చేసిన వ్యాఖ్యలపై నారాయణమూర్తి తీవ్రంగా మండిపడ్డారు. 'నాకు ఎలాంటి డబ్బు ఆశలేదు. అదేవిధంగా నాకు, నా పిల్లలకుగానీ అధికార వ్యామోహం కూడా లేదు. ఎంతో శ్రమకోర్చి ఉన్నత ప్రమాణాలతో స్థాపించిన ఇన్ఫోసిస్‌లో కార్పొరేట్ గవర్నెన్స్ దిగజారుతోందనేదే నా ఆందోళనంతా. అదే విధంగా కంపెనీ మేనేజ్‌మెంట్ చేపట్టిన కొన్ని కొనుగోళ్లు(పనయా ప్రధానంగా)పై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తులు కూడా సరిగ్గా జరగలేదు. తూతూమంత్రంగా చేసి చేతులుదులుపుకున్నారు. నాపై బోర్డు చేసిన ఆరోపణలన్నింటికీ తగిన సమయంలో తగిన వేదికపై తగిన విధంగా సమాధానం ఇస్తా. ఇప్పుడు మాట్లాడితే నాకు అగౌరవం' అని మూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిరాధార ఆరోపణలతో కలత చెందా: సిక్కా

గత కొద్ది నెలలుగా తనపై నిరాధార, కుట్రపూరితమైన వ్యక్తిగత దూషణలు పదేపదే జరగడం దారుణమని.. ఈ ఉదంతంతో తీవ్రంగా కలతచెందినట్లు సిక్కా తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. అయితే, మూర్తితోసహా ఎవరి పేరునూ ఆయన ప్రస్తావించలేదు. 'నాపై వచ్చిన ఆరోపణలన్నీ పలు స్వతంత్ర సంస్థలు నిర్వహించిన దర్యాప్తుల్లో తప్పని తేలింది. కంపెనీలో జరుగుతున్న గొప్ప మార్పుకు మద్దతుగా నిలవాల్సిన కొంతరు కీలక వ్యక్తులే ఈ విధమైన వ్యక్తిగత ఆరోపణలను గుప్పించడం దారుణం' అని సిక్కా వ్యాఖ్యానించారు. అదేవిధంగా మాజీ సీఎఫ్ఓ రాజీవ్ బన్సాల్‌కు ఇచ్చిన వీడ్కోలు ప్యాకేజీ భారీగా ఇచ్చారంటూ అదేపనిగా పలుమార్లు ఆరోపించడం, పనయా డీల్‌ను తప్పుబట్టడం గత కొద్ది నెలలుగా రోతపుట్టించే స్థాయికి చేరింది. ఈ రాద్ధాంతం కారణంగా నేను కొన్ని వందల గంటల విలువైన సమయాన్ని దీనిపై అనవసరంగా వెచ్చించాల్సి వచ్చింది. ఇక దీనికి ముగింపు పలకాలన్న ఉద్దేశంతోనే రాజీనామా నిర్ణయం తీసుకున్నా' అని సిక్కా వివరించారు. కాగా, రాజీనామాపై వివరణ ఇస్తూ కంపెనీ ఉద్యోగులకు కూడా సిక్కా ఒక ఈమెయిల్ పంపారు. 'జీవితం చాలా చిన్నది. అనవసర విషయాలపై బహిరంగంగా ఇలా వాదోపవాదనలు చేసుకోవడం ద్వారా మనం చేసే పనిపై దృష్టిని పెట్టలేకపోవడం కంటే దుర్భరం మరొకటి ఉండదు. దీనివల్ల విలువైన సమయం వృథా అవుతుంది. కంపెనీ భవిష్యత్తు వృద్ధికి అవసరమైన భారీ మార్పునకు నా వంతు చేయూతనందించేందుకు సిద్ధమే. అయితే, ఇప్పుడు జరుగుతున్న రాద్ధాంతాన్ని దాటుకొని మనం ముందుకెళ్లాల్సి ఉంటుంది' అని సిక్కా పేర్కొన్నారు.



యాభై ఏళ్ల విశాల్ సిక్కా 2014 ఆగస్ట్ 1న ఇన్ఫీలో తొలి నాన్–ప్రమోటర్ సీఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ముచ్చటగా మూడేళ్లుమాత్రమే ఆ పదవిలో కొనసాగిన సిక్కాకు ఐటీ రంగంలో అత్యుత్తమ కెరీర్ ఉంది.

- ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో ఆయన ప్రతిభకుగాను స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ 1996లో సిక్కాకు పీహెచ్‌డీ ప్రదానం చేసింది.
- సిక్కా నెలకొల్పిన రెండు స్టార్టప్‌లనూ ఇతర కంపెనీలు భారీ మొత్తానికే చేజిక్కించుకున్నాయి.

గ్లోబల్ టెకీ.. సిక్కా

- 2002లో జర్మనీ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ అగ్రగామి ఎస్‌ఏపీలో జాయిన్ అయ్యారు. 2007లో కంపెనీ తొలి చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్(సీటీఓ) పదవిని దక్కించుకున్నారు.
- విశాల్ సిక్కా... మూడేళ్ల ప్రస్థానంలో ఇన్ఫోసిస్ ఆదాయం 25 శాతం మేర ఎగబాకింది. అంతేకాదు ఏఐతో పాటు క్లౌడ్ ఇతరత్రా డిజిటల్ టెక్నాలజీలపైపు ఇన్ఫీ దృష్టిసారించేలా చేయడంలో కీలకంగా వ్యవహరించారు.
- 2014లో ఐదేళ్లపాటు సీఈఓగా నియమించారు. అయితే, సిక్కా పనితీరుపై నమ్మకం ఉంచుతూ కంపెనీ బోర్డు 2021 వరకూ(మరోరెండేళ్లు) సీఈఓగా కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

వీడిన వాళ్లకు జోక్యం చేసుకునే హక్కులేదు

బీవీఆర్ మోహన్‌రెడ్డి

హైదరాబాద్: విశాల్ సిక్కా వంటి మంచి సీఈవో గొప్ప సంస్థ అయిన ఇన్ఫోసిస్‌ను వీడడం బాధాకరమని నాస్కాం మాజీ చైర్మన్, సైయంట్ వ్యవస్థాపకులు బీవీఆర్ మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కంపెనీని వీడిన తర్వాత ప్రమోటర్లకు అట్టి సంస్థలో జోక్యం చేసుకునే హక్కు లేదని స్పష్టం చేశారు. ఇటువంటి ఘటన పశ్చిమ దేశాల్లో జరిగితే వాటాదారులు కంపెనీపై కోర్టులో దావా వేస్తారని అన్నారు. 12.8 శాతం వాటా ఉన్నవారు సమస్య సృష్టిస్తే, 87.5 శాతం వాటాదారులు ఇబ్బంది పడతారని తెలిపారు.

చైర్మన్‌గా నీలేకని రావాలి..



ఇన్ఫోసిస్ బోర్డు తమ సీఈవోను కాపాడుకోలేకపోయిందని ది ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ అడ్వైజరీ సర్వీసెస్ (ఐఐఏఎస్) వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో నాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా బోర్డులో చేరేలా ఇన్ఫీ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన నందన్ నీలేకనిని సంస్థ ఒప్పించాలని సూచించింది. దేశ ఐటీ రంగానికి ఇన్ఫోసిస్ గుండెలాంటిది కాబట్టి నీలేకని కూడా దీన్ని కార్పొరేట్ ఉద్యోగంలాగా భావించకుండా తన వంతు కృషి చేయాలని పేర్కొంది. 'ఎప్పటికప్పుడు టెక్నాలజీలో మారిపోయే కొత్త ధోరణులను ఆయన అందిపుచ్చుకున్నారు. దేశాన్ని డిజిటలైజ్ చేయడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు అధికారుల్లోను, అంతర్జాతీయంగా నాయకులతోనూ ఆయనకు మంచి పరిచయాలు ఉన్నాయి. పైగా ఇన్ఫీ ఆవిర్భావం నుంచి ఉన్నందున.. ఇటు కంపెనీ సంస్కృతితో పాటు అటు వ్యవస్థాపకుల ఆలోచనా ధోరణులపై ఆయనకు మంచి అవగాహన ఉంటుంది' అని ఐఐఏఎస్ తెలిపింది. ఇన్ఫీ గెలుపు.. భవిష్యత్‌లో దేశీ ఐటీ పరిశ్రమ దిశానిర్దేశాన్ని సూచించగలదని ఐఐఏఎస్ తెలిపింది. మరోవైపు, సిక్కా సారథ్యంలో కంపెనీ మెరుగ్గా రాణించినప్పటికీ.. 2020 నాటికల్లా 20 బిలియన్ డాలర్ల ఆదాయమంటూ ఆయన స్వయంగా విధించుకున్న లక్ష్యానికి దరిదాపుల్లో లేదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ హెడ్ (పీసీజీ విభాగం) వీకే శర్మ వ్యాఖ్యానించారు. అటు ప్రస్తుత పరిణామాల ప్రభావం తాత్కాలికమేనని సమస్యలను అధిగమించి ఇన్ఫీ స్టాక్ మళ్లీ పుంజుకోగలదని ఏంజెల్ బ్రోకింగ్ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్ విభాగం) సరబ్‌జిత్ కౌర్ నంగ్రా అభిప్రాయపడ్డారు.

బైబ్యాక్ యథాతథం..

సిక్కా రాజీనామా కారణంగా కంపెనీ ప్రతిపాదించిన షేర్ల బైబ్యాక్(దాదాపు రూ.13,000 కోట్లు) ప్రణాళికల్లో ఎలాంటి మార్పులూ ఉండబోవని ఇన్ఫీ ప్రకటించింది. బైబ్యాక్‌పై నిర్ణయం కోసం కంపెనీ నేడు(శనివారం) బోర్డు సమావేశం నిర్వహించనున్న సంగతి తెలిసిందే.

ఈ ఇన్వెస్టర్ల చేతిలో ఇన్ఫీ భవిష్యత్

ఇన్ఫోసిస్ సంస్థను స్థాపించి, వటవృక్షంగా వృద్ధిచేసిన ప్రమోటర్లకు ఆ కంపెనీలో ప్రస్తుతం వున్న వాటా చాలా తక్కువ. ఇన్ఫోసిస్‌లో ఏ ఉన్నత నియామకాల్ని, నిర్ణయాల్ని శాసించేంత వాటా వారికి లేదు. మూర్తి, నీలేకని, క్రిస్ గోపాలకృష్ణన్ తదితర ప్రమోటర్లందరికీ కలిపి ఇప్పుడు ఇన్ఫోసిస్‌లో 12.8% వాటా మాత్రమే ఉంది. మిగిలిందంతా వివిధ విదేశీ, దేశీ సంస్థలు, ఫండ్స్, రిటైల్ ఇన్వెస్టర్ల చేతిలో వుంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వద్ద 38.59% వాటా వుంది. ఇందులో అత్యధికంగా డాయిష్‌బ్యాంక్ ట్రస్ట్ కంపెనీ అనే అమెరికా సంస్థ వద్ద 16.81% వాటా ఉంది. ఇక ఇండియాలో మ్యూచువల్ ఫండ్స్, ఆర్థిక సంస్థలు, బీమా కంపెనీల వద్ద 20.39% వాటా వుండగా, దేశీ సంస్థాగత ఇన్వెస్టర్లలో ఎక్కువగా 7.17% వాటా ఎల్‌ఐసీ వద్ద వుంది. విదేశీ ఇన్వెస్టర్లలో అపెన్‌హైమర్ ఫండ్, గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఫండ్, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్‌ల వద్ద గణనీయమైన వాటా వుండగా, దేశీ సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ ఈక్విటీ ఫండ్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, ఎస్‌బీఐ ఈటీఎఫ్ ఫండ్‌లు ఇన్ఫీలో పెద్ద ఇన్వెస్టర్లు. ఇన్ఫోసిస్ బోర్డు నిర్ణయాల్లో వేటినైనా వీటో చేయగలిగే సత్తా వీటికి వుంది. వీరికి నచ్చినవారినే ఇన్ఫీ బోర్డు కొత్త సారథిగా నియమించగలుగుతుంది. నారాయణమూర్తి, నీలేకనిలతో సహా ప్రమోటర్లలో ఎవరైనా తిరిగి యాజమాన్య పగ్గాలు చేపట్టదలిస్తే.. ఈ ఇన్వెస్టర్లను ఒప్పించాల్సిందే.



నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

సరుకు	ధర
పత్తి (వరంగల్, వ్యాపారస్తులు)	రూ.4,900 (కనిష్టం), రూ.5,240 (గరిష్టం)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.2,000 (కనిష్టం), రూ.5,000 (గరిష్టం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.3,400 (కనిష్టం), రూ.7,931 (గరిష్టం)
ఉల్లి (కర్నూలు)	రూ.260 (కనిష్టం), రూ.840 (గరిష్టం) (20న ముగింపు)
చక్కెర	రూ.4,080
బియ్యం (కరీంనగర్)	రూ.3,600 (హెచ్‌ఎంటీ)
కందిపప్పు	రూ.7,800
సుబాబులు (కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	రూ.6,781

భారత సంస్కృతితో కొత్త రూ.50 నోట్లు



ఆర్‌బీఐ త్వరలో మహాత్మా గాంధీ నూతన సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను చెలామణిలోకి తీసుకురానుంది. ఇవి నీలి రంగులో (ఫ్లోరోసెంట్ బ్లూ) ఉంటాయి. వీటిపై ఒకవైపు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా హంపీ రథం, స్వచ్ఛ్ భారత్ లోగో.. మరొకవైపు మహాత్మా గాంధీ ఫోటో, అశోక స్తంభం చిహ్నం ఉంటాయి. కొత్త నోట్లు మార్కెట్‌లోకి వచ్చినా పాత రూ.50 నోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బీఐ తెలిపింది.

ఇంధనాలపై అమ్మకం పన్ను తగ్గించాలి: జైట్లీ

న్యూఢిల్లీ: ముడిచమురు, సహజ వాయువు తదితర ఇంధనాలపై విధిస్తున్న అమ్మకం పన్ను తగ్గించాలంటూ రాష్ట్రాలకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ లేఖ రాశారు. జీఎస్‌టీ పరిధిలోకి వచ్చే వివిధ ఉత్పత్తులకు క్రూడాయిల్, పెట్రోల్, డీజిల్, సహజ వాయువు, విమాన ఇంధనం (ఏటీఎఫ్) ముడి వనరులుగా ఉపయోగపడుతున్నాయి.

కొత్త విభాగాల్లోకి నవభారత్ వెంచర్స్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: నవభారత్ వెంచర్స్ కొత్త విభాగాల్లోకి ఎంట్రీ ఇస్తోంది. హెల్త్‌కేర్ అనుబంధ సేవలతోపాటు ఇతర విదేశీ వ్యాపారాల్లో ప్రవేశించడం వీలుగా సింగపూర్‌లో అనుబంధ కంపెనీని ఏర్పాటు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. రాబోయే కాలంలో ఈ ఎస్‌పీవీ ద్వారా సుమారు రూ.70 కోట్ల పెట్టుబడి పెట్టనుంది.

కాల్ డ్రాప్స్‌పై కఠిన చర్యలు

న్యూఢిల్లీ: కాల్ డ్రాప్స్ సమస్య పరిష్కారంపై టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ మరింత సీరియస్‌గా దృష్టి సారించింది. వరుసగా మూడు త్రైమాసికాలు ఆపరేటర్లు గానీ ప్రమాణాలు పాటించకపోతే దశలవారీగా రూ. 10 లక్షల దాకా జరిమానా చెల్లించాల్సి వచ్చేలా కఠినతరమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

సిక్కా ఎఫెక్ట్-సెన్సెక్స్ 271 పాయింట్లు డౌన్

నిఫ్టీ 66 పాయింట్ల పతనం

ప్రపంచ ట్రెండ్ కూడా ప్రతికూలమే

ముంబై: ప్రపంచ మార్కెట్ల ట్రెండ్ ప్రతికూలంగా వున్నరోజునే ఇన్ఫోసిస్ సీఈఓ విశాల్ సిక్కా రాజీనామా బాంబుపేల్చడంతో ఇన్ఫోసిస్ షేరుతోపాటే భారత్ సూచీలు పతనమయ్యాయి. స్పెయిన్‌లో ఉగ్రవాదుల దాడులు జరగడం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక ఎజెండాపై అనుమానాలు తలెత్తడంతో గత రాత్రి అమెరికా మార్కెట్ కుప్పకూలడంతో శుక్రవారం ఆసియా సూచీలు బలహీనంగా ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో విశాల్ సిక్కా రాజీనామా విషయం వెల్లడికావడంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 400 పాయింట్లకుపైగా పతనమయ్యాయి. ముగింపు సమయంలో కనిష్టస్థాయి వద్ద స్వల్ప కొనుగోళ్లు జరగడంతో నష్టాల్లో కొంత భాగాన్ని సెన్సెక్స్ పూడ్చుకుని, చివరకు 271 పాయింట్ల క్షీణతతో 31,525 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 9,783 పాయింట్ల స్థాయివరకూ పతనమైన ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ సూచీ.. చివరకు 66 పాయింట్ల తగ్గుదలతో 9,837 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. అయితే ఈ వారంలో మొత్తంమీద సెన్సెక్స్ 311 పాయింట్లు, నిఫ్టీ 127 పాయింట్ల చొప్పున లాభపడగలిగాయి.



సూచీలకు ఇన్ఫీ దెబ్బ.... ప్రధాన సూచీల్లో ఇతర రంగాల షేర్లు స్వల్ప హెచ్చుతగ్గులకు లోనైనప్పటికీ, ఇన్ఫోసిస్ టెక్నాలజీస్ షేరు పతనం మార్కెట్‌ను బాగా దెబ్బతీసింది. సెన్సెక్స్, నిఫ్టీల్లో 10 శాతం వరకూ వెయిటేజి వున్న ఇన్ఫోసిస్ ఇంట్రాడేలో 14 శాతం వరకూ పతనమై 52 వారాల కనిష్టస్థాయి రూ. 884 వద్దకు పడిపోయింది. చివరకు 9 శాతం క్షీణతతో రూ. 923 వద్ద ముగిసింది. రెండు ఎక్స్ఛేంజీల్లో కలిపి 9 కోట్ల ఇన్ఫోసిస్ షేర్లు చేతులు మారాయి. ఇంత భారీ ట్రేడింగ్ పరిమాణం ఇన్ఫీ చరిత్రలో నమోదు కావడం ఇదే ప్రథమం. ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజులోనే రూ. 22,518 కోట్లు తగ్గింది. ప్రస్తుత ధర వద్ద కంపెనీ విలువ రూ. 2,12 లక్షల కోట్లు వుంది. హిందుస్తాన్ యూనీలీవర్, ఆర్‌ఐఎల్ వంటి ఇతర బ్లూచిప్ షేర్లు పెరగడంతో సూచీల క్షీణత 0.6 శాతానికి పరిమితమయ్యింది.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్‌ఈ	3,864
ఎన్‌ఎస్‌ఈ (ఈక్విటీ)	28,953
ఎన్‌ఎస్‌ఈ (డెరివేటివ్స్)	4,61,058
ఎఫ్‌ఐఐ	-2,182
డీఐఐ	585

మరో 2 సంస్థల ట్రేడింగ్ ఆంక్షలపై స్టే

న్యూఢిల్లీ: షెల్ కంపెనీలనే అభియోగాలపై ట్రేడింగ్ ఆంక్షలు ఎదుర్కొంటున్న మరో రెండు సంస్థలకు ఊరట లభించింది. ఇంటర్‌గ్లోబ్ ఫైనాన్స్, శాంకో ఇండస్ట్రీస్ స్టాక్స్‌లో సెబీ విధించిన ట్రేడింగ్ ఆంక్షలపై సెక్యూరిటీస్ అప్పీలేట్ ట్రిబ్యునల్ (శాట్) స్టే ఉత్తర్వులు ఇచ్చింది. ఆయా కంపెనీలు మూడేళ్లుగా వార్షిక టర్నోవరుకు సంబంధించి సెబీ నిబంధనల ప్రకారం నివేదికలు సమర్పిస్తూనే ఉన్నాయని, ఈ నేపథ్యంలో సెబీ ఆంక్షలపై స్టే విధిస్తున్నట్లు పేర్కొంది. అయితే, ఈ కంపెనీలపై సెబీ, స్టాక్ ఎక్స్ఛేంజీలు తదుపరి దర్యాప్తు జరపడానికి ఈ ఉత్తర్వులేమీ అడ్డంకి కాబోవని స్పష్టం చేసింది.

22న అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఐపీవో

ప్రైస్ బ్యాండ్ రూ.171-175 • రూ.152 కోట్లు సమీకరణ




మీడియాతో కార్వీ హోల్‌టైం డైరెక్టర్ టి.ఆర్.ప్రశాంత్‌కుమార్, సత్యనారాయణ మూర్తి, సుబ్రహ్మణ్య చౌదరి (ఎడమ నుంచి)

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రొయ్యల ఉత్పత్తి రంగంలో ఉన్న అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఆగస్టు 22న ఐపీవోకి వస్తోంది. ప్రైస్‌బ్యాండ్ రూ.171-175గా నిర్ణయించింది. రూ.10 ముఖ విలువ కలిగిన 87,00,000 షేర్లను ఆఫర్ చేయనుంది. వీటిలో ఫ్రెష్ ఇష్యూ కింద 72,50,000 షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్‌నకు చెందిన 14,50,000 షేర్లున్నాయి. ఆగస్టు 24న ఐపీవో ముగియనుంది. ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈలో షేర్లను లిస్ట్ చేస్తారు. ఐపీవో ద్వారా సుమారు రూ.152 కోట్ల దాకా సమీకరించనున్నారు. ఇందులో రూ.90 కోట్లను కాకినాడ వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ కోసం వ్యయం చేయనున్నట్టు అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ సీఎండీ కారుటూరి సత్యనారాయణ మూర్తి శుక్రవారమిక్కడ మీడియాకు తెలిపారు. 100 శాతం ఉన్న ప్రమోటర్ల వాటా ఇష్యూ అనంతరం 72 శాతానికి చేరుతుందని చెప్పారు. కంపెనీ 1,340 ఎకరాల్లో రొయ్యలు పండిస్తోంది. రెడీ టు కుక్, రెడీ టు ఈట్ ఉత్పత్తులను యూఎస్, యూరప్ తదితర మార్కెట్లకు ఎగుమతి చేస్తోంది. ప్రస్తుతం కంపెనీ వార్షిక ప్రాసెసింగ్ సామర్థ్యం 9,240 మెట్రిక్ టన్నులు. థర్డ్ పార్టీ ప్లాంటు ద్వారా మరో 6,000 మెట్రిక్ టన్నులు ప్రాసెస్ చేస్తోంది. డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తులను సరఫరా చేయలేకపోతోంది. దీంతో విస్తరణకు వెళ్తున్నట్టు అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ ఈడీ సుబ్రహ్మణ్య చౌదరి తెలిపారు.

సిటీలో బస్ జర్నీ.. సో ఈజీ

హైదరాబాద్‌లో మినీ బస్సు సర్వీసులందిస్తున్న కమ్యూట్

- కి.మీ.కు రూ.3 చార్జీ; రోజుకు 2 వేల మంది ప్రయాణం
- ప్రస్తుతం 75 మినీ బస్సులు; 2 నెలల్లో 200 వాహనాల లక్ష్యం



కమ్యూట్ టీమ్

స్టార్టప్ డైరీ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హైదరాబాద్‌లో రోజూ 30 కి.మీ. దూరంలో ఉన్న ఆఫీసుకు వెళ్లి రావాలంటే? కనీసం బస్సులో అయితే గంటల తరబడి ప్రయాణం, సీటుకు నో గ్యారంటీ! పోనీ, ఓలా లేదా ఉబర్ వంటి క్యాబ్‌లను బుక్ చేద్దామంటే సర్‌చార్జీ పేరిట జేబు గుల్ల! పోనీ, బైక్ మీద వెళ్దామంటే గతుకుల రోడ్లు, ట్రాఫిక్! మరెలా? వీటన్నింటికీ వన్ స్టాప్ సొల్యూషన్ అందిస్తోంది హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్.. కమ్యూట్.కామ్. ప్రయాణ సమయం, స్థలం ఎంపిక చేస్తే చాలు.. ఇంటికొచ్చి మిమ్మల్ని పికప్ చేసుకొని గమ్యస్థానంలో చేరవేయటం దీని ప్రత్యేకత. మరిన్ని వివరాలు కమ్యూట్.కామ్ కో-ఫౌండర్ చరణ్ మాటల్లోనే..

కమ్యూట్.కామ్ ఫౌండర్లలో నాతో పాటు హేమంత్ జొన్నలగడ్డ, ప్రశాంత్ గారపాటి, సందీప్ కాచవరపు, అక్షయ్ చిన్నపాటి, శృజయ్ వరికట్టి కూడా ఉన్నారు. 2015 నవంబర్‌లో కమ్యూట్.కామ్ ప్రారంభమైంది. **బుకింగ్ చాలా ఈజీ..:** కమ్యూట్ బస్‌లో ప్రయాణం బుకింగ్ చేసుకునే విధానం కూడా చాలా సులువు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్స్, వెబ్‌సైట్ నుంచి బుక్ చేసుకోవచ్చు. ముందుగా కమ్యూట్.కామ్‌కు లాగిన్ అయి.. రిజిస్టర్ చేసుకోవాలి. తర్వాత పేరు, ఫోన్ నంబర్, పికప్, డ్రాపింగ్ పాయింట్లు, సమయాన్ని ఎంచుకొని కమ్యూట్ వ్యాలెట్ నుంచి చార్జీలు చెల్లిస్తే చాలు. ఆఫీసు సమయాల్లో అంటే ఉదయం 7 నుంచి 11 మధ్య, సాయంత్రం 5 నుంచి 8 మధ్య ప్రతి 15 నిమిషాలకొక బస్సును నడుపుతున్నాం. మిగిలిన సమయాల్లో అరగంటకొక బస్సు నడుస్తుంది.

50 రూట్లు, 75 మినీ బస్సులు..

ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, ఉప్పల్, బాచుపల్లి వంటి నగరం మొత్తం 50 రూట్లలో బస్సులను నడుపుతున్నాం. 12, 15, 21 సీట్ల మినీ బస్సులు 75 వరకు ఉన్నాయి. 45 వేల మంది రిజిస్టర్ యూజర్లున్నారు. ఇప్పటివరకు 4.5 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారు. రోజుకు 2 వేల మంది మా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. 75-80 ఆక్యుపెన్సీ ఉంటుంది. రోజుకు వాహనాల్ని కలిపి 6 వేల కి.మీ. తిరుగుతున్నాయి. కి.మీ.కు రూ.3 చార్జీ ఉంటుంది. వారం, నెల వారీగా కూడా ప్యాకేజీలుంటాయి. వీటికి అదనపు డిస్కౌంట్లుంటాయి.

ఏడాది ముగింపు నాటికి నిధుల సమీకరణ..

ప్రతి నెలా 20% ఆదాయ వృద్ధిని సాధిస్తున్నాం. ప్రస్తుతం మా సంస్థలో 20 మంది ఉద్యోగులున్నారు. "[illegible] కొనుగోలు చేశాం. 2 నెలల్లో 200 వాహనాలను చేర్చాలని లక్ష్యించాం. ఇప్పటికే [illegible] నుంచి రూ.1.3 కోట్ల నిధులను సమీకరించాం. ఈ ఏడాది చివరకల్లా మరో విడత నిధులను సమీకరించనున్నాం. తర్వాతే ఇతర నగరాలకు విస్తరిస్తామని" చరణ్ వివరించారు.

అద్భుతమైన స్టార్టప్‌ల గురించి అందరికీ తెలియజేయాలనుకుంటే startups@sakshi.comకు మెయిల్ చేయండి...

పొదుపు ఖాతాలపై మరిన్ని బ్యాంకుల రేట్ల కోత!



ముంబై: పొదుపు ఖాతాలపై డిపాజిట్ రేట్ల కోత విషయంలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)ను శుక్రవారం మరికొన్ని బ్యాంకులు అనుసరించాయి. వీటిలో ప్రైవేటు రంగంలోని దిగ్గజ బ్యాంకులు- ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంకులు ఉన్నాయి. దీనితోపాటు ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), యూనియన్ బ్యాంక్ కూడా తమ పొదుపు ఖాతాలపై డిపాజిట్ రేటును తగ్గించాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.50 లక్షల్లోపు పొదుపు డిపాజిట్ల రేటును అరశాతం తగ్గించింది. దీనితో ఈ రేటు 3.5 శాతానికి చేరింది. రూ.50 లక్షల పైన రేటు యథాతథంగా కొనసాగుతుంది. కొత్త రేట్లు ఆగస్టు 19 నుంచీ అమల్లోకి వస్తాయి. ఇక రూ. 25 లక్షల వరకూ పొదుపు వడ్డీరేటును యూనియన్ బ్యాంక్ 0.5 శాతం తగ్గించింది. దీనితో ఈ రేటు 3.5 శాతానికి చేరింది. అయితే రూ.25 లక్షల పైన రేటు యథాతథంగా 4 శాతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది. కొత్త రేటు ఆగస్టు 21 నుంచీ అమల్లోకి వస్తుంది.

బులియన్ (రూ.లలో)

	ధర	మార్పు
ముంబై		
బంగారం (99.9, 10గ్రా)	29,285	▲ 175
బంగారం (99.5, 10గ్రా)	29,135	▲ 175
వెండి (కిలో)	39,300	▲ 300
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	– –	
బంగారం (22 క్యారెట్లు)	27,950	▲ 190
వెండి (కిలో)	– –	
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	29,720	▲ 50
బంగారం (22 క్యారెట్లు)	27,790	▲ 50
వెండి(కిలో)	39,115	▼ 415
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	29,950	0
బంగారం (22 క్యారెట్లు)	27,730	0
వెండి(కిలో)	40,000	▼ 300
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	30,380	▲ 230
బంగారం (22 క్యారెట్లు)	27,950	▲ 210
వెండి(కిలో)	40,500	0
విజయవాడ		
బంగారం (24 క్యారెట్లు)	30,050	▲ 50
బంగారం (22 క్యారెట్లు)	28,050	▲ 50
వెండి(కిలో)	40,500	▲ 100
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	30,280	▲ 200
బంగారం (22 క్యారెట్లు)	28,040	▲ 190
వెండి(కిలో)	40,500	▲ 200

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	48.41 (రాత్రి 11.30కు)	$47.09 (గురువారం ముగింపు)
బ్రెంట్	52.62 (రాత్రి 11.30కు)	$51.03 (గురువారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్/100కు రూ.లలో) 19-8-2017

విశాఖ	362-00
చిత్తూరు	390-00
వరంగల్	357-00
ముంబై	400-00
చెన్నై	397-00
విజయవాడ	359-00
గోదావరి	359-00
నమక్కల్	387-00
18-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	355-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.15
బెంగళూరు	382-00
ఢిల్లీ	370-00
కోల్‌కతా	393-00

ఎన్‌ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1794.3	1780.1
ADANI PORT	386.2	389.3
AMBUJA CEME	274.95	270.9
ASIAN PAINT	1140	1134.95
AXIS BANK L	490.4	497.15
BAJAJ AUTO	2811.35	2825.85
BANK OF BAR	147.2	148.25
BHARTI AIRT	421	416.35
BOSCH LIMIT	22034	22037.95
BHARAT PETR	503.3	493.7
CIPLA LTD	565.3	573.2
COAL INDIA	243.35	246.95
EICHER MOTO	31511.45	30928
GAIL (INDIA	381.25	376.2
HCL TECHNOL	876.25	871.4
HDFC LTD	1735.05	1759.25
HDFC BANK L	1752.15	1765.4
HERO MOTOCO	3986.7	3997.85
HINDALCO I	230.05	230.3
HIND.Unilever	1202.2	1177.3
INDIABULLS	1202.4	1200.45
ICICI BANK	293.15	293.15
INDUSIND BA	1621.05	1628.5
BHARTI INFR	395.3	379.35
INFOSYS LIM	923.25	1020.85
INDIAN OIL	427.35	426.3
ITC LTD	281.85	280
KOTAK MAHIN	983.55	989
LARSEN & TO	1130.6	1134
LUPIN LIMIT	938.35	953.95
MAHINDRA &	1370	1367
MARUTI SUZU	7598.8	7582.45
NTPC LTD	173.4	176.8
OIL AND NAT	160.9	160.6
POWER GRID	222.95	219.45
RELIANCE IN	1575.4	1567.1
STATE BANK	278.7	280.85
SUN PHARMAC	470.15	488.25
TATA MOTORS	380.4	385.3
TATA MOTORS	226.95	228.6
TATA POWER	80.3	81.65
TATA STEEL	625.65	625.4
TATA CONSUL	2513.8	2485.65
TECH MAHIND	428.85	424.4
ULTRATECH C	4014.35	3932.9
VEDANTA LIM	298.4	304.8
WIPRO LTD	288.1	288.35
YES BANK LI	1720.75	1738.1
ZEE ENTERTA	511.6	526.75

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ABB INDIA L	1372.5	1365.6
ASHOK LEYLA	103.65	105.3
BAJAJ FINSE	5309.5	5304.45
BAJAJ FINAN	1704.95	1728.75
BHARAT ELEC	182.5	183.15
BHEL	129.9	129.25
BRITANNIA I	4251.45	4250.5
CADILA HEAL	473.4	481.6
COLGATE PAL	1074.2	1059.65
CONTAINER C	1254.15	1241.75
CUMMINS IND	899	901.5
DABUR INDIA	310.05	307.95
DLF LIMITED	183.45	185.2
EMAMI LIMIT	1101.65	1090.7
GLAXOSMITHK	2395.8	2392.55
GLENMARK PH	610.9	619.4
GODREJ CONS	918.4	919.6
GLAXOSMITHK	5357	5296
HAVELLS IND	478.25	472.85
HIND.Petroleum	442.4	433.95
HIND.Zinc	294.5	294.8
ICICI PRU L	427.25	425.25
IDEA CELLUL	90.3	89.35
INTERGLOBE	1269.5	1312.4
JSW STEEL L	237.05	234.6
LIC HOUSING	658.1	661.4
MARICO LIMI	319.9	319.85
UNITED SPIR	2601.9	2601.4
MOTHERSON S	325.5	323.75
NHPC LTD	30.15	30.85
NMDC LTD.	120.75	122.9
ORACLE FIN	3432.5	3508.4
OIL INDIA L	286.45	282.75
PIRAMAL ENT	2695	2713.85
PETRONET LN	228.55	228.15
POWER FIN C	123.1	125.6
P&G HYGIENE	8228.65	8198.35
PIDILITE IN	821.55	818.2
PUNJAB NATI	142.15	146.3
RURAL ELEC	166.9	169.1
STEEL AUTHO	59.7	59.05
SHREE CEMEN	17347.95	17296.45
SIEMENS LTD	1308.75	1322.9
SHRIRAM TRA	972.35	976.75
SUN TV NETW	742.4	752.8
TITAN COMPA	623.5	621.5
TORRENT PHA	1270.65	1311.7
UNITED BREW	802.4	805.9
UPL LIMITED	844.95	855.25

A B C D

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
3M INDIA LI	13760.4	13790.45
63 MOONS TE	59.95	62.3
8K MILES SO	489.45	492.15
AARTI DRUGS	509.5	504.8
AARTI INDUS	862.7	858.15
ABAN OFFSHO	177.1	185.3
ABBOTT INDI	4268.3	4330.75
ACCELYA KAL	1410.25	1403.05
ACCORD SYNE	54.75	55.6
ACTION CONS	61.95	64.2
ADANI ENTER	112.25	113.4
ADANI TRANS	110.3	111.45
ADF FOODS L	244.5	238.15
ADITYA BIRL	98.1	93.45
ADITYA BIRL	170.9	170.25
ADLABS ENTE	56.35	57.7
ADOR WELDIN	395.75	380.55
ADVANCED EN	284.3	296.9
ADVANI HOT.	55.95	57.1
AEGIS LOGIS	188.1	189.2
AGRI-TECH (	82.65	80.35
AGRO TECH F	513.55	509.6
AHLUWALIA C	277.2	278.75
AIA ENGINEE	1414.9	1400.3
AIRAN LIMIT	150	150
AJANTA PHAR	1205.6	1215.45
AJMERA REAL	184.25	185.9
AKASH INFRA	75.1	78.4
AKSHARCHEM	744.5	763.2
AKZO NOBEL	1767.1	1785.55
ALBERT DAVI	310.1	313.7
ALEMBIC PHA	517.95	515.55
ALICON CAST	522.75	526.05
ALKALI META	57.75	59.3
ALKEM LABOR	1799.85	1818.5
ALKYL AMINE	398.1	387.75
ALLAHABAD B	66.15	67.25
ALLCARGO LO	165.2	164.5
ALLSEC TECH	340.8	352.05
ALPHAGEO (I	787.2	811.45
AMBIKA COTT	1323.4	1356.95
AMRUTAJAN H	595.2	608
ANANT RAJ L	54.9	55.75
ANJANI PORT	205	209.75
APAR INDUST	765.6	771.75
APCOTEX IND	403.3	416.05
APL APOLLO	1524.75	1527.45
APOLLO HOSP	1068.25	1101.45
APOLLO SIND	717.2	701.65
APOLLO TYRE	270.15	269.25
APTECH LIMI	229.3	220
ARCHIDPLY I	89.05	90.3
ARCOTECH LI	82.05	84.3
ARIHANT SUP	174.35	175.65
ARMAN FIN S	182.35	185.1
ARO GRANITE	63.65	64.55
ARROW GREEN	557.3	536.6
ARSHIYA LIM	71.55	73
ARTEM GLOBA	129.8	128.1
ARVIND LIMI	370	370.6
ARVIND SMAR	134.45	135.2
ASAHI INDIA	293.15	296.25
ASAHI SONGW	291.85	296.85
ASHAPURA IN	394.95	396.1
ASHAPURA MI	55.15	50.9
ASHIANA HOU	170.9	175.05
ASHOKA BUIL	189.95	190
ASIAN GRANI	409.1	411.35
ASIAN HOTEL	133.6	130
ASIAN HOTEL	165	165.05
ASIAN HOTEL	277.3	267.15
ASTEC LIFES	581.8	587.45
ASTRA MICRO	123	124.45
ASTRAL POLY	660.3	662.15
ASTRAZENECA	910.35	928.25
ATLANTA LIM	91	92.4
ATUL AUTO L	454.2	456.95
ATUL LTD	2070.65	2099.6
AU SMALL FI	537.75	543.5
AURIONPRO S	117.65	116.45
AUTOLINE IN	81.2	82.05
AUTOLITE (I	59	60.15
AUTOMOTIVE	70.6	71.8
AUTOMOTIVE	749.15	756.4
AVANTI FEED	1920.75	1906.1
AVENUE SUPE	926.25	920.8
AXISCADES E	146.5	145.25
AYM SYNTEX	61.5	61.6
BAJAJ CORP	397.35	405.35
BAJAJ ELECT	329.6	328.9
BAJAJ HOLDI	2636.35	2583.85
BAL PHARMA	94.1	95.7
BALAJI TELE	157.55	161.7
BALKRISHNA	79.8	79.3
BALKRISHNA	1488.8	1524.05
BALMER LAWR	238.45	244.95
BALRAMPUR C	166.95	165.7
BANARAS BEA	51.3	51.55
BANCO PRODU	211.25	213.2
BANK OF IND	143.35	145.75
BANNARI AM	305.05	304.9
BANNARI AMM	1908.55	1912
BANSWARA SY	138.25	138.05
BASF INDIA	1458	1443.45
BATA INDIA	679.65	676
BAYER CROPS	4291.75	4290.5
BEARDSELL L	52.85	53.4
BEML LIMITE	1884.65	1858.85
BERGER PAIN	240.55	242.1
BF INVESTME	160	164.25
BF UTILITIE	331.65	339.5
BGR ENERGY	131.35	133.7
BHAGERIA IN	256.95	260.15
BHANSALI EN	83.5	77.9
BHARAT BIJL	1223.1	1226.6
BHARAT FIN	876.6	847.7
BHARAT FORG	1169.95	1185.85
BHARAT GEAR	145.25	148.35
BHARAT RASA	3005.4	3027.4
BHARAT WIRE	85.1	85.4
BHARTIYA IN	557.05	571.65
BHUSHAN STE	68.4	71.15
BIGBLOC CON	84.4	84.65
BINANI INDU	70.85	72.15
BIOCON LIMI	328.95	328.4
BIRLA CORPO	944.4	955.15
BLISS GVS P	166.55	166.7
BLS INTL SE	180.45	183.7
BLUE DART E	4070.5	4000.25
BLUE STAR L	712.75	739.15
BODAL CHEMI	163.85	166.4
BOMBAY BURM	895.75	906.6
BOMBAY DYEI	77.85	78.8
BOMBAY RAYO	139.75	131.35
BPL LTD	60.45	62.15
BRIGADE ENT	263.9	264.05
BROOKS LAB	105.2	107.9
BSE LIMITED	998.9	1011.65
BSL LTD	58.35	59.9
BTRFLY GAND	166.05	170.15
CAMBRIDGE T	69.2	67.85
CAMLIN FINE	78.4	77.8
CAN FIN HOM	2898.1	2959.6
CANARA BANK	332.7	335.1
CANTABIL RE	67.85	66.65
CAPITAL FIR	729.95	731.85
CAPITAL TRU	439.2	454.75
CAPLIN POIN	674.8	670.45
CAPRI GLOBA	65.1	63.7
CARBORUNDUM	337.65	345.45
CARE RATING	1575	1590.35
CAREER POIN	95.3	97.15
CASTROL IND	387.65	383
CCL PRODUCT	276.7	280.1
CEAT LIMITE	1704.2	1731.3
CENTRAL BAN	74.45	72.05
CENTRAL DEP	321.35	327.6
CENTUM ELEC	606.5	623.55
CENTURY ENK	317.15	316.35
CENTURY PLY	248.9	250.9
CENTURY TEX	1189.85	1205.8
CERA SANITA	2831.4	2803
CESC LTD	940.9	954
CG POWER AN	81.4	80.3
CHAMBAL FER	140.3	141.25
CHENNAI PET	398.75	392.6
CHOLAMANDAL	1157.4	1155.4
CIGNITI TEC	213.3	217.1
CIMMCO LIMI	81.65	82.7
CINELINE IN	69.95	71.85
CITY UNION	154.1	159.8
CKP PRODUCT	53.9	54
CL EDUCATE	399.35	400.5
CLARIANT CH	584.9	587.85
CMI LIMITED	196.95	199.8
COCHIN SHIP	534.45	537.55
COFFEE DAY	242.3	242.65
CONSO. FIN.	58.5	60.6
CONTROL PRI	398.85	390.4
CORAL INDIA	64	69.3
CORDS CABLE	107.7	108.95
COROMANDEL	442.8	445.1
COSMO FILMS	375.15	383.1
COX & KINGS	273.4	267.25
CREATIVE PE	114.5	111.95
CREST VENTU	170.65	177
CRISIL LTD	1829.75	1823.15
CROMPT GREA	225.2	222.7
CUPID LIMIT	290.45	294.85
CYBERTECH S	55.8	57.4
CYIENT LIMI	510	507.05
D-LINK INDI	93.9	94.15
D.B.CORP LT	376.5	371.9
DALMIA BHAR	161.95	161.7
DALMIA BHAR	2606.65	2618.6
DAMODAR IND	83.85	84.85
DATAMATICS	99.7	101.7
DCB BANK LI	183.1	184.35
DCM LTD	116.95	121.2
DCM SHRIRAM	388.75	381.3
DE NORA IND	269.4	269.25
DECCAN CEME	1146.6	1154.25
DEEP INDUST	215.7	221.4
DEEPAK FERT	388.05	372.4
DEEPAK NITR	158.5	155.05
DELTA CORP	169.9	170.4
DEN NETWORK	83.45	82.9
DEV INFO TE	54.5	53
DEWAN HOUSI	450.35	448.45
DFM FOODS L	1418.25	1422.1
DHAMPUR SUG	260.6	265.35
DHANUKA AGR	733.6	744.7
DHUNSERI IN	379.3	378.35
DHUNSERI PE	82.85	82.65
DHUNSERI TE	289.65	282.9
DIC INDIA L	518.8	520.15
DILIP BUILD	571.2	563.85
DISH TV IND	78.15	74
DOLLAR INDU	2066.15	2088.35
DOLPHIN OFF	87.35	92.1
DONEAR IND.	58.95	60
DR. LAL PAT	808.55	808.65
DWARIKESH S	65.3	65.7
DYNAMATIC T	2111.8	2151.65
DYNEMIC PRO	119.4	118.65

E F G H

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ECE INDUSTR	206.5	215
ECLERX SERV	1275.15	1278.6
EDELWEISS F	252.25	254.9
EID PARRY I	324.85	336.65
EIH ASSOCIA	317.85	314.5
EIH LIMITED	135.2	131.6
EIMCO ELECO	534.55	547.9
ELGI EQUIPM	216.5	220
EMAMI INFRA	153.75	158.25
EMMBI INDUS	184.25	181
ENDURANCE T	985.9	1003.1
ENGINEERS I	153.1	151.85
ENTERTAIN N	795.25	795.45
EQUITAS HOL	158.8	160.5
ERIS LIFESC	590.2	582
EROS INTL M	191.35	195
ESAB INDIA	678.1	676.65
ESCORTS IND	626.8	629.35
ESSEL PROPA	259.8	264.45
EURO (I) FR	143.5	144.85
EVEREADY IN	304.65	301
EVEREST IND	350.4	341.85
EXCEL CROP	1782.9	1782.4
EXCEL INDUS	433.5	420.8
EXCEL REALT	53.75	55.1
EXIDE INDUS	208.95	213.3
FAIRCHEM SP	419.3	411.8
FDC LIMITED	173.15	171
FEDDERS ELE	63.65	65.15
FEDERAL BAN	108.55	110.05
FEDERAL-MOG	523.85	526.5
FIEM INDUST	885.25	885.05
FILATEX IND	139.3	139.95
FINOLEX CAB	524.9	530.05
FINOLEX IND	590	599
FLEXITUFF I	82.05	82.75
FOCUS LIGHT	111	111
FORTIS HEAL	145.15	151.45
FORTUNE FIN	274.15	290.15
FOSECO INDI	1338.05	1330.45
FUT LIFESTY	358.95	345.4
FUTURE MKT	71.15	71.05
FUTURE RETA	480.35	490.2
G M BREWERI	407.4	417.5
GABRIEL IND	174.95	177.95
GANDHI SPL.	299.95	301.6
GANESH HOUS	127.6	132.85
GANESHA ECO	343.75	347.55
GARWARE-WAL	875.95	894.3
GATEWAY DIS	243.7	245.65
GAYATRI PRO	162.4	163.2
GE POWER IN	662	665.4
GE T&D INDI	380.05	373.6
GEECEE VENT	114.35	115.1
GENESYS INT	240	240.2
GENUS POWER	50.9	52.1
GEOJIT FINA	103.6	104.15
GHCL LIMITE	227.35	227.55
GIC HOUSING	492.85	509.6
GILLANDERS	60.6	61.75
GILLETTE IN	5345.3	5346.5
GITANJALI G	61.5	62.4
GKW LIMITED	435	435.35
GLOBAL EDUC	212.75	205
GLOBAL VEC	133.15	136.2
GLOBUS SPIR	67.2	69.4
GNA AXLES L	263.05	265.2
GOCL CORPOR	540.55	546.95
GODAWARI PO	116.7	118
GODFREY PHI	1086.65	1076.85
GODREJ INDU	598	605.25
GODREJ PROP	510.7	510.5
GOKALDAS EX	85.5	86.8
GOLDIAM INT	83.5	82.15
GOODLUCK IN	82.75	82.75
GP PETROLEU	81.85	83.7
GPT INFRAPR	147.85	151.9
GRAPHITE IN	265.2	270.2
GRASIM INDU	1098.05	1100.7
GRAVITA IND	110.4	108.95
GREAVES COT	144.35	150.1
GREENLAM IN	871.15	859.8
GREENPLY IN	274	278
GRINDWELL N	394.65	392
GRP LIMITED	1337.9	1325
GRUH FINANC	483.55	483.1
GTPL HATHWA	141.9	141.8
GUFIC BIOSC	70.8	71.85
GUJ IND POW	120.95	122.4
GUJ NAR VAL	272.4	276.25
GUJ STATE F	137.95	137
GUJ. APOLLO	192.9	194.15
GUJARAT ALK	404.4	405
GUJARAT AMB	117.9	122.35
GUJARAT FLU	747.55	746.7
GUJARAT GAS	770	772.35
GUJARAT MIN	138.2	141.15
GUJARAT PIP	138.4	137.95
GUJARAT STA	184.35	183.3
GULF OIL LU	814.45	816.35
GULSHAN POL	83.35	84.7
HARITA SEAT	736.4	759.45
HARRISON MA	76.1	76.55
HATSUN AGRO	626.85	633.75
HEALTHCARE	272.8	271.25
HEG LTD	470.8	475.85
HEIDELBERGC	121	121.75
HERCULES HO	135.2	135.1
HESTER BIOS	862.45	869.75
HEXAWARE TE	273.75	278.25
HI-TECH PIP	165	167
HIKAL LIMIT	207	208.3
HIL LIMITED	1143.1	1160.8
HIMADRI SPE	81.3	81
HIMATSINGKA	327.15	335.45
HIND NATL G	82.85	80.2
HIND RECTIF	88.35	88.45
HINDUJA GLO	506.4	506.7
HINDUJA VEN	478.25	474.95
HIND.Copper	62.4	62.95
HIND.Composites	516.7	535.4
HIND.Media	269.35	269.85
HIND.Oil explo	75.8	77.7
HITECH CORP	190.75	192.65
HONDA SIEL	1444.1	1449.6
HONEYWELL A	12975.6	12921.65
HOUSING DEV	59.7	61.4
HPL ELECTRI	138.7	136.15
HSG & URBAN	80.15	81.55
HSIL LIMITE	353	350.65
HT MEDIA LI	87.05	86.9
HUBTOWN LIM	113.85	101.95
HUHTAMAKI P	230.05	240.75

I J K L

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
I G PETROCH	441.3	445.05
ICRA LIMITE	3871.2	3925.6
IDBI BANK L	54.3	53.8
IDFC BANK L	55.85	56.4
IDFC LIMITE	55.85	56.45
IFB AGRO IN	399.3	400.45
IFB INDUSTR	677.25	661.4
IFGL REFRAC	240.9	240.75
IGARASHI MO	994.8	1006.9
IIFL HOLDIN	584.95	596.45
IL&FS TRANS	78	79.55
IMP POWERS	85.55	87.3
IND MOTOR P	809.85	792.6
IND TERRAIN	197.5	199.7
INDIA GLYCO	165.7	169.55
INDIA GRID	96.46	96.58
INDIA NIPPO	788.9	791.4
INDIA TOUR.	513.25	523.95
INDIABULLS	201.15	203
INDIABULLS	229.55	237
INDIAN BANK	304.1	304.65
INDIAN CARD	179.75	181.95
INDIAN HUME	527.95	537.1
INDIAN META	479.95	489.45
INDO COUNT	114.4	115.65
INDO TECH T	192.45	190.95
INDOCO REME	194.85	195
INDRAPRASTH	52.85	53.25
INDRAPRASTH	1277.5	1274.35
INDUSTRIAL	77	77
INEOS STYRO	877.85	865.4
INFIBEAM IN	1418.55	1414.95
INFINITE CO	206.7	205.7
INFO EDGE (	952.35	957.2
INFOBEANS T	62	62
INGERSOLL-R	805.45	810.05
INOX LEISUR	239.65	245.45
INOX WIND L	128.6	107.3
INSECTICIDE	779.7	790.1
INTELLECT D	111.85	112.4
INTENSE TEC	86.25	84.85
INTERNATION	294.25	295.8
INTRASOFT T	436.5	415.1
IOL CHEM AN	63.05	62.35
IPCA LABORA	416.65	415.95
IRB INFRA D	213.4	211.05
IRB INVIT F	96.09	96.1
ITD CEMENTA	163	162.8
ITI LTD	86.25	87.5
IVP LTD	152.9	152.6
IZMO LIMITE	51.25	52
J & K BANK	81.8	80.7
J B CHEMICA	289.35	289.6
JAGRAN PRAK	172.6	176.65
JAI CORP LI	81.5	79.5
JAIN DVR EQ	64.2	66.2
JAIN IRRIGA	98.05	97.95
JAMNA AUTO	250.25	252.9
JAY BHARAT	552.9	553.05
JAYANT AGRO	484.8	488.4
JAYSHREE TE	102.15	103.2
JBF INDUSTR	160	162.7
JBM AUTO LI	343.35	334.8
JET AIRWAYS	580.25	591.2
JET FREIGHT	93.7	95.7
JHS SVEND.	67.15	66.95
JIND POL IN	57.4	56.45
JINDAL DRIL	163.2	169.9
JINDAL PHOT	65.9	67.55
JINDAL POLY	365.3	375.8
JINDAL SAW	92.35	91.15
JINDAL STAI	82.65	83.15
JINDAL STAI	168.3	172.4
JINDAL STEE	136.3	139.85
JINDAL WORL	827.9	806.2
JK CEMENT L	999.35	1028.8
JK LAKSHMI	416.85	418.65
JK PAPER LI	93.5	93.25
JK TYRE & I	151.7	153.95
JKUMAR INFR	208.55	211.45
JM FINANCIA	125.7	126.6
JMC PROJECT	346.05	346.2
JOCIL LIMIT	167.65	170.2
JOHNSON CON	2036.35	2038.7
JSW ENERGY	63.95	64.25
JSW HOLDING	1752.25	1734.15
JUBILANT FO	1394.55	1399.4
JUBILANT IN	220.05	227.65
JUBILANT LI	703.4	722.1
JULLUNDUR M	220.65	227.55
JUSTDIAL LT	363.7	361.5
JYOTHY LABS	375.15	374
KABRA EXTRU	124.05	125.85
KAJARIA CER	643.45	635
KALPATARU P	351.75	359.95
KALYANI INV	1759.25	1789
KALYANI STE	414.4	421.75
KAMAT HOTEL	61.7	61.55
KAMDHENU LI	124.6	125.55
KANORIA CHE	77.75	77.5
KANSAI NERO	460.65	467
KARNATAKA B	146.3	148.5
KARUR VYSYA	142.55	144.85
KAVERI SEED	560.4	548.45
KAYA LIMITE	892.75	886.8
KDDL LIMITE	192.45	190.3
KEC INTL. L	294.65	302
KEI INDUSTR	215.7	210.35
KELLTON TEC	89.7	90.35
KESAR ENTER	68.35	70
KESAR TER &	201.2	205.95
KESORAM IND	130	129.3
KEWAL KIRAN	1649.85	1637.2
KILITCH DRU	51.1	51.35
KINGFA SCI	657.4	671.55
KIOCL LIMIT	76.7	76.2
KIRI INDUST	296.55	293.6
KIRLOSKAR B	251.6	254.1
KIRLOSKAR E	51.05	51.25
KIRLOSKAR I	1598.5	1571.35
KIRLOSKAR O	385.4	392.95
KITEX GARME	236.9	241.75
KOHINOOR FO	70	67.95
KOKUYO CAML	90.05	92.8
KOLTE PATIL	165.5	165.6
KOPRAN LTD	71.4	73.65
KOTHARI PRO	175.85	175.9
KPIT TECHNO	113.45	115.1
KPR MILL LT	770.85	775.25
KRBL LIMITE	467.95	474.75
KRIDHAN INF	83.35	85.2
KSB PUMPS L	686.55	680.05
KWALITY LIM	135.6	136.15
L&T FINANCE	175.8	175.7
L&T INFOTEC	773.35	775.75
L&T TECHNOL	740.5	733.15
LA OPALA RG	462.45	466.6
LAKSHMI MAC	6129.5	6127.55
LAKSHMI VIL	178.7	177.65
LAMBODHARA	60.1	61.7
LAURUS LABS	534.9	544.8
LEEL ELECTR	178.1	182.8
LG BALAKRIS	713.45	723.3
LIBAS DESIG	62	67.8
LIBERTY SHO	177.2	179.45
LINC PEN &	247.25	250.05
LINCOLN PHA	154.35	158.45
LINDE INDIA	412	422.75
LOVABLE LIN	225	228
LT FOODS LI	63.6	63.35
LUMAX AUTO	509.45	526.45
LUMAX INDUS	1318.35	1320.25
LUX INDUSTR	1170.7	1145.45
LYKA LABS L	54	55.2

M N O P

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
M K PROTEIN	72.6	76.4
M&M FIN. SE	415.55	420.9
MAAN ALUMIN	86.5	86.75
MADHAV COPP	287.55	275
MADHAV MARB	66.55	62.9
MAGMA FINCO	180	179.05
MAHAMAYA ST	90.1	89.8
MAHANAGAR G	1040.5	1035.45
MAHARASHTRA	405.35	410.3
MAHARASHTRA	2361.5	2373.3
MAHESHWARI	130	130
MAHINDRA CI	236.05	238.3
MAHINDRA HO	367.3	364.55
MAHINDRA LI	404.3	411.85
MAITHAN ALL	489.35	501.05
MAJESCO LIM	360.4	363.1
MAN INDUSTR	87.7	88.5
MAN INFRA L	66.35	64.9
MANAKSIA LT	72.35	73.25
MANAPPURAM	84.8	87.8
MANG.CHEM.F	64.5	64.6
MANGALAM CE	359.95	360.25
MANGALAM DR	137.65	140.45
MANPASAND B	819.8	820.8
MARATHON NX	283.25	283.9
MASTEK LTD	282.85	288.55
MAWANA SUGA	88.95	89.9
MAX FINANCI	596	599.95
MAX INDIA L	136.85	138.85
MAX VENTURE	85.35	86.65
MAYUR UNIQU	350.85	348.35
MAZDA LIMIT	370.6	367.4
MCLEOD RUSS	175.2	176.65
MEGHMANI OR	74.6	65.35
MENON BEARI	77.9	79.05
MEP INFRA.	115.6	116.8
MERCK LIMIT	1139.1	1128.55
MINDA CORPO	109.8	108
MINDA INDUS	780.05	792.1
MINDTECK (I	68.9	68.4
MINDTREE LI	466.2	475.7
MIRZA INTER	156.95	159.05
MM FORGINGS	608	612.2
MMTC LIMITE	56.3	57.05
MOHIT INDUS	55.7	56.1
MOIL LIMITE	359.1	363.3
MOLD-TEK PA	293	284.3
MONSANTO IN	2444.8	2491.65
MONTE CARLO	463.85	491.8
MOTILAL OSW	1180.4	1196
MPHASIS LIM	591.15	590.5
MPS LIMITED	578.45	573.8
MRF LTD	63684.15	64484.5
MRPL	124.55	121.15
MT EDUCARE	61.25	61.5
MUKAND LTD.	81.5	82.9
MUKTA ARTS	86.1	88
MULTI COMMO	1030	1066.35
MUNJAL AUTO	66.35	67.95
MUNJAL SHOW	226.35	223.2
MUSIC BROAD	376.1	374.25
MUTHOOT CAP	529.15	514.1
MUTHOOT FIN	464	463.75
N R AGARWAL	267.85	267.65
N.B.I. IND.	3734	3783.8
NAGA DHUNSE	578.6	569.95
NAHAR CAP &	113.8	115.65
NAHAR INDS	91.45	92.85
NAHAR POLY	51.2	52
NAHAR SPINN	105.7	106.25
NALWA SONS	1085.95	1118.65
NANDAN DENI	145.75	147.2
NARAYANA HR	295.1	297.7
NATH BIO-GE	400.35	348.8
NALCO	69.95	70.35
NATIONAL FE	68.3	64.6
NAVIN FLUOR	680.35	692.2
NAVKAR CORP	188.9	191.85
NAVNEET EDU	157.1	158.15
NBCC (INDIA	208.3	207.3
NCC LIMITED	87.15	87.8
NELCAST LIM	63.8	65.05
NELCO LTD	90.05	90.75
NESCO LTD.	2384.1	2375.4
NESTLE INDI	6653.4	6652.8
NETWORK18 M	51.55	52.65
NIIT LIMITE	90.45	92.4
NIIT TECHNO	496.65	499.1
NILKAMAL LI	1648.1	1665.2
NITCO LIMIT	69.35	63.2
NITIN SPINN	118	116.4
NITIRAJ ENG	77	77
NLC INDIA L	95.55	97.85
NOCIL LIMIT	137.85	137.1
NRB BEARING	121.95	118.35
NUCLEUS SOF	286.8	282.55
OBEROI REAL	369.9	369.1
OCL INDIA L	1218.6	1227.7
OM METALS I	54.4	54.55
OMAX AUTOS	68.5	69.4
OMAXE LIMIT	201.35	203.8
OMKAR SPL C	87.2	89.2
ONMOBILE GL	58.15	59.5
ONWARD TECH	91.75	94.05
OPTIEMUS IN	54.5	54.05
ORBIT EXPOR	145	147.45
ORICON ENTE	59.45	57.7
ORIENT BELL	247.25	255.1
ORIENT CEME	155.05	154.6
ORIENT PAPE	96.4	96.4
ORIENT REFR	137.1	135.25
ORIENTAL BA	123.1	125.4
ORIENTAL CA	1218.1	1254.35
ORISSA MIN	1705.45	1751.2
PAGE INDUST	17110.2	16886.3
PALRED TECH	87.35	87.6
PANACEA BIO	156.65	150
PANACHE DIG	100.6	97
PANAMA PETR	203.05	214.35
PARAG MILK	235.75	235.85
PATEL ENGIN	71.6	73.65
PATEL INT.	75.8	76.75
PC JEWELLER	372.65	356.5
PDS MULTINA	249	250
PEARL GLOBA	146.3	149.15
PENNAR ENG	93.95	86.7
PENNAR INDU	59.95	58.7
PERSISTENT	623.3	616.85
PFIZER LTD	1793.2	1789.15
PG ELECTROP	330.25	339.4
PHILIPS CAR	618.85	636.2
PHOENIX LAM	213.9	216.2
PI INDUSTRI	763.9	739.6
PINCON SPIR	56.65	58.6
PLASTIBLEND	261	261.1
PNB GILTS L	52.7	52.95
PNB HOUSING	1526.75	1535.2
PNC INFRATE	145.6	141.35
PODDAR HOUS	1349.15	1124.3
PODDAR PIGM	262.05	263.85
POKARNA LIM	1205.5	1228.7
POLY MEDICU	212.55	209.45
POLYPLEX CO	444.75	441.65
PONNIE SUGA	168.35	172.25
POWER MECH	545.8	550.25
PPAP AUTOMO	333.75	343.15
PRABHAT DAI	130.55	129.15
PRAJ INDUST	68.5	70.25
PRAKASH IND	112.4	115.4
PRECISION C	109.5	110.9
PRECISION W	145.05	143.4
PRECOT MERI	74	74.45
PREMIER EXP	479.4	481.7
PRESSMAN AD	58.65	59.7
PRESTIGE ES	263.6	262.3
PRICOL LIMI	81.65	82.45
PRIME FOCUS	106.05	104
PSP PROJECT	315.5	310.5
PTC INDIA L	113.95	116.95
PUNJAB CHEM	362.05	360.9
PURAVANKARA	71.6	73.6
PUSHPA REAL	58.45	57.9
PVR LIMITED	1321.75	1301.25

R S T U

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
QUESS CORP	893.95	897.75
QUICK HEAL	184.2	187.65
R R MOHOTA	168.25	172.6
R. S. SOFTW	60.75	62.2
R.P.P INFRA	245.7	250.6
RADICO KHAI	166.55	168.7
RAIN INDUST	138.15	129.8
RAJ TV NETW	60	60.55
RAJESH EXPO	719.45	719.8
RAJSHREE SU	54.1	54.4
RALLIS INDI	228.8	228.85
RAMA STEEL	123.75	124.3
RAMCO INDUS	227.5	232.8
RAMCO SYSTE	345.85	343.45
RAMKRISHNA	541.9	540.7
RAMKY INFRA	81.6	79.8
RANE (MADRA	498.9	509.35
RANE BRAKE	1286.4	1304.45
RANE ENG VA	606.15	607.15
RANE HOLDIN	1634.95	1656.25
RASHTRIYA C	97.25	98.35
RATNAMANI M	831.15	842.3
RAYMOND LTD	774.35	746
RBL BANK LI	527.25	516.95
REDINGTON (	148.55	149
RELAXO FOOT	490.25	491.4
RELIANCE CA	783.55	783.25
RELIANCE DE	52.9	53.25
RELIANCE IN	422.6	425.6
RELIANCE IN	487.8	491.4
RELIGARE EN	66.5	67.9
REMSONS IND	67.4	69.95
RENAISSANCE	193.45	194.8
REPCO HOME	662.65	681.9
REPRO INDIA	526.6	516.1
REVATHI EQU	678	709.35
RICO AUTO I	76.1	75.2
ROLTA INDIA	53.75	55.1
ROSSELL IND	98.6	99.1
ROYAL ORCHI	109.1	110.2
RPG LIFE SC	316.7	322.6
RSWM LIMITE	333.35	340.65
RUCHIRA PAP	151.55	154.35
RUPA & COMP	419.3	428.7
RUSHIL DECO	778.15	777.25
S CHAND AND	500.7	503.75
S H KELKAR	252.35	256.5
S. P. APPAR	399.85	397.75
S.E. INVEST	178.7	186.35
SADBHAV ENG	268.7	270.75
SADBHAV INF	101.55	103.5
SAKSOFT LIM	199	202
SAKUMA EXPO	104.7	103.85
SALASAR TEC	208.6	215.4
SALONA COTS	55.35	56.5
SALZER ELEC	186.85	185.55
SANDESH LTD	855	870.25
SANGAM (IND	253.7	256.9
SANGHVI MOV	144.85	145.35
SANOFI INDI	4028.25	4097.65
SARDA ENERG	369.45	357.8
SAREGAMA IN	394.25	403.55
SASKEN TECH	456	462.5
SATIN CREDI	283.25	280.4
SAVITA OIL	1124.2	1122.05
SCHAEFFLER	4355.7	4390.65
SCHNEIDER E	118.95	120.35
SEAMEC LIMI	155.2	153.9
SECURITY IN	791.5	815.05
SELAN EXPLO	169.35	175.9
SEQUENT SCI	119.85	119.7
SESHASAYEE	692.7	704.35
SHAKTI PUMP	507	501.85
SHANKARA BL	1043.85	1070.65
SHANTHI GEA	131.05	134.35
SHARDA CROP	440.8	446
SHARDA MOTO	2713.75	2694.6
SHEELA FOAM	1297.5	1260.05
SHEMAROO EN	349.8	341.4
SHILPA MEDI	560.85	571.5
SHIPPING CO	90.75	87.6
SHIRPUR GOL	138.05	135.8
SHIVA TEXYA	371.9	373.5
SHIVAM AUTO	64	65
SHOPPERS ST	331.25	335.8
SHRE PUSH C	202.1	202.9
SHRENIK LIM	83.5	80.25
SHREYANS IN	152.7	153.75
SHREYAS SHI	389.45	393.7
SHRIRAM CIT	2153.8	2176.15
SICAL LOGIS	236.3	238.65
SIL INVESTM	167.85	170.25
SIMPLEX INF	487.35	481.65
SIYARAM SIL	2014	2024.5
SKF INDIA L	1538.5	1552.25
SKIPPER LIM	202.6	203.65
SKM EGG PRO	71.25	70.1
SMARTLINK N	89.95	89.95
SML ISUZU L	948.2	951.5
SMS PHARMAC	74.35	75.15
SOBHA LIMIT	386.3	392.45
SOLAR INDUS	863.7	867.15
SOM DIST &	139.35	140.9
SOMANY CERA	789.5	798.9
SONA KOYO S	112.65	114.15
SONATA SOFT	157.55	161.95
SORIL INFRA	105.2	110.05
SPECIALITY	117.95	116.9
SPML INFRA	161.25	162.25
SQS INDIA B	440.1	437.6
SREI INFRAS	119.8	120.6
SRF LTD	1488.9	1490.65
SRI ADHIKAR	219.45	222.7
SRIKALAHAST	365.45	362
STAR CEMENT	116.05	114
STAR PAPER	185.5	186.5
STEEL CITY	97	99.6
STEEL EXCHA	84.25	84.3
STEEL STRIP	844.8	843.85
STEL HOLDIN	73	73.85
STERLING TO	245	245.55
STERLITE TE	223.55	227.9
STRIDES SHA	906.6	916.35
SUBROS LIMI	225.3	228.6
SUDARSHAN C	378.8	380
SUMMIT SECU	553.95	570.65
SUN PHARMA	398.65	379.3
SUNDARAM BR	503.25	513.75
SUNDARAM CL	4495.05	4508.25
SUNDARAM FI	1642.1	1658.75
SUNDRAM FAS	390.5	390.35
SUNTECK REA	250.1	250.05
SUPERHOUSE	146.6	145.5
SUPRAJIT EN	280.95	277.75
SUPREME IND	1065.8	1072.3
SUPREME INF	75.05	78.1
SUPREME PET	332.2	326.2
SURYA ROSHN	276.75	278.85
SUTLEJ TEXT	834.25	830.1
SWAN ENERGY	118.5	120.55
SWARAJ ENGI	1958.8	1939.95
SWELECT ENE	521.85	532.8
SYMPHONY LI	1218.25	1242.35
SYNDICATE B	64.25	64.9
SYNGENE INT	452.85	449.5
TAINWALA CH	76.1	79.95
TAKE SOLUTI	135.25	138.75
TALBROS AUT	196.15	195.9
TALWALKAR F	290.3	296.1
TAMILNADU N	340.15	347.75
TAMILNADU P	51.15	51.7
TASTY BITE	5616.15	5733.2
TATA CHEMIC	592.7	591.35
TATA COFFEE	135.1	133.85
TATA COMMUN	641.95	641.2
TATA ELXSI	1680.9	1685.8
TATA GLOBAL	194.4	190.6
TATA INVEST	851.95	857.3
TATA METALI	650.8	662.75
TATA SPONGE	825.05	823.8
TCI DEVELOP	406.65	390.5
TCI EXPRESS	515.35	528.95
TD POWER SY	217.7	216.9
TEAMLEASE S	1454.1	1453
TECHNO ELT	366.9	374.15
TECHNOCRAFT	398	402.25
TECHNOFAB E	241.45	240.7
TEJAS NETWO	334.15	342.85
TERA SOFTWA	64.4	65.15
TEXMACO RAI	89.2	90.45
TGB BANQUET	51.65	52.1
THANGAMAYIL	381.5	391.2
THE BYKE HO	189.65	191.75
THE GE SHPG	385.85	389.85
THE GROB TE	289.95	290.75
THE HI-TECH	337.5	340.6
THE INDIA C	182.75	184.8
THE INDIAN	123.95	126.5
THE MANDHAN	148.45	149.25
THE P K TEA	143.15	146.5
THE PHOENIX	539.25	528.35
THE RAMCO C	684.3	694.5
THE RUBY MI	312.95	317.75
THE STATE T	155.15	157.7
THE TINPLAT	141.35	141.15
THEMIS MEDI	450	456.55
THERMAX LTD	898	875.2
THIRU AROOR	55.45	56.05
THIRUMALAI	1165.05	1169.15
THOMAS COOK	219.15	219.8
THYROCARE T	708.2	709.65
TIDE WATER	5702.85	5701.2
TIL LTD	415	421.8
TIME TECHNO	188.3	191.25
TIMKEN INDI	712.3	722.7
TIPS INDUST	61.8	61.85
TITAGARH WA	109.35	109.65
TOKYO PLAST	128.6	138.75
TORRENT POW	214.1	211.25
TOURISM FIN	100.45	99.3
TPL PLASTEC	451.5	445.75
TRANS & REC	326.35	323
TRENT LTD	266.4	271.9
TRF LIMITED	222.6	207.5
TRIB BHIMJI	103.2	105
TRIDENT LIM	81.55	81.55
TRIVENI ENG	91.6	92.3
TRIVENI TUR	130.55	132.1
TTK HEALTHC	743.5	732.95
TTK PRESTIG	6160.8	6234.35
TUBE INVEST	826.1	821.85
TV TODAY NE	240.05	245.15
TV VISION L	217.6	214.7
TVS ELECTRO	179.75	182.55
TVS MOTOR C	584.6	580.05
TVS SRICHAK	3392.55	3327.65
UCAL FUEL S	190.3	195.4
UFLEX LIMIT	406.95	413.55
UFO MOVIEZ	340.2	347.35
UJJIVAN FIN	321.3	321.2
UMANG DAIRI	71.05	72
UNICHEM LAB	248.8	251.3
UNION BANK	132.05	133.4
UNIPHOS ENT	87.05	88
UNIPLY INDU	260.15	266.3
UNITED NILG	303.7	306.2
UNIVERSAL C	105.95	107.05
UTTAM SUGAR	190.5	190.45

V W X Z

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
V-GUARD IND	179.8	179.6
V2 RETAIL L	350.65	354.35
VA TECH WAB	630.1	628.45
VADILAL IND	853.8	839.7
VAIBHAV GLO	518.9	513.1
VAKRANGEE L	449.6	449.95
VARDHMAN HO	3245.8	3203.3
VARDHMAN SP	130.7	131.25
VARDHMAN TE	1178.55	1141.4
VARUN BEVER	547.4	520.45
VENKY'S (IN	2063.8	2112.95
VENUS REMED	91.7	94.6
VESUVIUS IN	1348.55	1341.35
VETO SWITCH	205.65	207
VIDHI SPCLT	59.15	59.8
VIJAYA BANK	64.6	68.35
VINATI ORGA	1022.5	1023.35
VINDHYA TEL	1034.9	1044.85
VINYL CHEMI	70.65	71.05
VIP CLOTHIN	57.7	58.9
VIP INDUSTR	195.05	195.45
VIPUL LIMIT	82.35	83.4
VISHNU CHEM	249.25	248.75
VLS FINANCE	61.3	62.65
VMART RETAI	1224.75	1214.9
VOLTAMP TRA	1086.3	1084.65
VOLTAS LTD	537.7	543.35
VRL LOGISTI	332.45	330.75
VST TILLERS	2090.25	2014.1
WABCO INDIA	5521.15	5558.4
WALCHANDNAG	140.3	136.05
WEBSOL ENER	115.5	115.05
WEIZMANN FO	739.2	764.5
WELSPUN COR	123.3	121.5
WELSPUN ENT	129.55	132.25
WELSPUN IND	75.5	77.4
WENDT (INDI	2421	2432.7
WEST COAST	190.65	189.4
WHEELS INDI	1460.05	1458
WHIRLPOOL O	1173.15	1175.85
WINDSOR MAC	54.3	55.8
WOCKHARDT L	553.3	566.8
WONDERLA HO	341.15	342.55
XCHANGING S	57	57.6
ZANDU REALT	1175.6	1200.05
ZEN TECHNOL	51.2	52.4
ZENSAR TECH	795.65	795.45
ZODIAC CLOT	183.7	193.85
ZOTA HEALTH	131.9	131.8
ZUARI AGRO	381.3	381.75
ZUARI GLOBA	116.5	119.05
ZYDUS WELLN	861.45	860.35

బీఎస్‌ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.51	8.95
Alphageo	788.05	815.25
Alu Flouride	56.5	54.45
Amar Raja Bat	796.5	807.45
And Bank	50.8	51.2
And Cemen	9.09	8.91
And Paper	293	296.85
And Petro	27.1	27.6
Anjani Portl	206.3	209
Aries Agro Ltd	145	151.15
Aurobindo Ph	704.5	703.5
Avantel Soft	234	222.05
Avanti Feeds	1922.15	1906.05
AvonOrg	5.16	5.24
BN Rathi Sec	31.45	32.65
Balaji Amin	320	312.05
Bambino Agro	176.5	173.1
Bartronics	14	14.1
Bhagira Chem	196	195.05
Bhagya Nag	23.1	23.45
Bhagya Wood	26	24.8
Brilliant Sec	7.61	7.25
CIL Securi	31.05	32.5
Color Chip	47.5	47.45
Combat Drugs	11.71	11.71
Cont Coffee	276	280.2
CoroFert	444.7	443.9
Cosboard Ind	46.25	45
Country Club	13.29	13.69
Cubex Tub	16.15	17
DR Reddy	1982.9	2010
Danlaw Tec	48.9	50.15
DecCement	1142	1148.25
Divi's Lab	634.1	645.5
Divya Granit	100.9	100
Dredgin Corp	610.65	606.6
Empee Sugars	5.4	5.33
Everest Org	96.5	94.3
Fortune Info	86.5	84.15
Four Soft	85.35	89
GMR Ferro	4.45	4.24
GMR Infra	18.3	18.6
GVK Power	13.48	13.24
Gati Corpn	109.2	112.8
Gayatri Bio	10.29	10.83
Gayatri Proj	160.7	163.2
Gayatri Sugrs	8.6	8.7
Gennex Lab	3.94	3.87
GodavDru	36.4	39
Goldstn Tele	130.35	124.15
Goldstone Tech	12.05	11.48
Granules (I)	126.75	126.8
HBL Nife Pow	44.5	45.6
HYDIndus	1170	1154.55
Heritage Food	1300.8	1294.7
ICSA Ltd	2.69	2.75
IDL Industrs	543.25	546.9
IQMS Soft	14.6	15.9
IVRCL Infras	5.09	5.24
Incap	61	59
IndoNationl	855	840.6
Infotech En	511.9	507.4
Innaredy Com	2.69	2.75
Invinex Lab	111.15	116.95
JSTL	40	38.6
KCP LTD	102.9	105.15
KNR Constructio	218.6	220.1
KakatiCem	342.35	346.75
Kallam Spg	33.5	28.15
Kernex Micro	33.4	33.2
Krebs Bio	92.35	96
LGS Global	6.64	6.82
LancoIndus	364.2	363.2
Lokesh Mach	79.65	80.55
MIC Elec	7.9	8.14
Madhucon Proje	29.5	30.2
Maytas Infra	41.55	42.8
Medinova Dia	19.8	20.8
Mold-tek	49.25	49.25
Moldtek Plastic	293	283.25
Moschip Semi	45.75	44.35
NCLInd	221.3	221.2
NETTLINX	98	97.6
NMDC Ltd	120.65	123.3
NagarAgrich	35.9	37.05
NagarConst	87.2	87.7
Natco Pharma	752.8	772.6
Nava Bh Ventur	127.7	128.85
Neha Inter	4.99	4.98
Neocure Ther	3.2	3.45
Neuland Lab	1269.65	1299
Nihar Info Glo	16.5	15.05
Nile	616	621.85
Oil Country	42.6	43.45
Ortin labs	16	17.05
Padmalaya Tele	7.85	7.48
Pankaj Poly	12.4	12.62
Panyam Cemen	60.45	60.6
PennInd	59.6	58.7
PennProf	2.31	2.43
Phytochem I	47.45	46.7
Pitti Lamin	64.3	53.6
Pokarna	1200.1	1227.5
Prajay Engs	7.71	7.94
PremiExpl	478	481.45
Prism Cement	111.5	111.9
Ragsan Petro	63	66.05
Rain Industries	138	130
Raj Packagin	55	57.55
Ram Informat	48.9	47.8
RavilFin	7.93	7.56
Reg.Ceramic	5.4	5.5
Restile Cer	4.73	4.72
Roopa Indus	13.05	12.43
Sagar Cem	810	825
Samkrg Pist	257.95	263.2
Sampre Nutri	41	41
SangInd	81.6	82.8
Satvah. Ispat	38	39.35
Saven Techno	22.4	22.35
Softpro Sys	4.93	4.7
South Bio Tech	3.13	3.39
SrRayAlk	28	28.35
Srinivasa Ship	59.35	57.3
Sujana Metal	1.65	1.66
Sujana Towers	4.38	4.15
Sujana Univers	0.94	0.98
Surana Strip	2.13	2.23
Surana Tele	4.65	4.66
Suryachakra Pow	1.2	1.26
Suryalata Sp	138	132.05
Suryava Spin	9.24	8.98
SuvarCem	156	153
Suven Pharma	160.85	163.8
TCI Finance	21	21.7
Taj Gvk Hotel	161	162.7
Tanla Solutions	33.6	31.5
Trans Biotek	2.31	2.22
Transport Co	276.4	285.95
Ushakiran Fi	5	5
Usher Agro	6.75	6.75
V&K Soft	4.25	4.35
VBC Ferro	39.9	38.2
VST Indus	2840	2888.35
Vamshi Rubb	59	62.05
Viceroy Hotels	16.9	17.05
VijayGrowth	20.85	21.9
VijayTextil	59	59.85
Vimta Labs	129.5	131
Virat Crane	37	38.35
Virinchi Con	77.85	80.15
VisakaInd	496	506
Vista Pharma	31.25	29.8
Vivimed Labs	106	106.5
ZenoTech Lab	46	46.05

పోరాడే బతుకుపై వేలాడే తీగ!



సాక్షి, అమరావతి

శ్రీకాకుళం జిల్లాలోని ఓ గ్రామం. అంజన్న అనే రైతు బోరుబావికి కరెంట్ రాక పోవడంతో దగ్గర్లోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూశాడు. ఫ్యూజ్ పోయిందని తెలుసుకుని దాన్ని వేసే ప్రయత్నం చేశాడు. విద్యుత్ షాక్ కొట్టి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

తూర్పు గోదావరి జిల్లాలో మరో గ్రామం. ఉతికిన దుస్తులు ఆరేసేందుకు ఓ గృహిణి మేడపైకి వెళ్లింది. చేతికందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగకు తడి చీర తగిలింది. ఆ ఇల్లాలు అక్కడికక్కడే చనిపోయింది.

పై రెండు సంఘటనలే కాకుండా ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. విద్యుత్ ప్రమాదాల వల్ల ఏటా 500 మంది చనిపోతున్నారని డిస్కమ్‌లే చెబుతున్నాయి. లెక్కల్లోకి రాని మరణాల సంఖ్య రెట్టింపు ఉంటోంది. విద్యుత్ ప్రమాద ఘటనలన్నీ 90 శాతం పల్లెల్లోనే నమోదవుతున్నాయి. ఇంకా చెప్పాలంటే పొలాల్లో.. పాతకాలం కాలనీల్లోనే ఉంటున్నాయి. విద్యుత్ షాక్ వల్ల ఏటా 1500 మంది ప్రమాదానికి గురవుతున్నారు. మూగ జీవాల సంగతి సరేసరి. తెగిపడే విద్యుత్ తీగలు, పంటపొలాలకు వేసే విద్యుత్ కంచెలు, స్టే వైర్లకు విద్యుత్ సరఫరా అవ్వడం ఇలాంటి కారణాల వల్ల ఏడాదికి 5,800 వరకూ మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. పట్టణాల్లో కాస్త మెరుగ్గా ఉన్నప్పటికీ.. పల్లెల్లో విద్యుత్ లైన్ల పరిస్థితి అస్తవ్యస్తంగానే ఉంది. చెయ్యి పైకెత్తితే విద్యుత్ వైర్లు తగిలే గ్రామాలు, శివార్లు, కాలనీలు ఇంకా 215 వరకూ ఉన్నాయని అధికారిక లెక్కలే చెబుతున్నాయి. చిన్న గాలి వస్తే చాలు వంగిపోయే స్తంభాలు వేలల్లో ఉన్నాయి. తీర ప్రాంతంలో ఉప్పు నీటితో తుప్పు పట్టి ఒక్కసారిగా జనం మీద పడే విద్యుత్ లైన్లూ ఉన్నాయి. ఇలాంటి ఘటనలతో జరిగిన జన నష్టంపై ఒంగోలు న్యాయస్థానం తనకు తానుగా స్పందించింది. కేసును సుమోటోగా తీసుకుని సమాధానం ఇవ్వాలని పంపిణీ సంస్థలకు సమన్లు జారీ చేసింది.

- ఇప్పటికీ దశాబ్దాల నాటి విద్యుత్ లైన్లే
- రోడ్ల ఎత్తు పెరిగినా.. స్తంభాలు మాత్రం పెరగవు
- చెయ్యెత్తితే తీగ తగలకుంటే ఒట్టు!
- సమూల మార్పుకు రూ.1500 కోట్లు అవసరం
- నిధుల కొరతే అసలు సమస్య
- విద్యుత్ షాక్‌తో ఏటా వందల మంది మృతి

తాతలనాటి లైన్లు



మూడు దశాబ్దాల క్రితం వేసిన విద్యుత్ లైన్లు, తీగలే పల్లెల్లో ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అప్పట్లో విద్యుత్ వినియోగదారులు తక్కువ. అంతేకాకుండా ఎక్కువ శాతం పూరిళ్లే ఉండేవి. ఆ కాలంలో వేసిన విద్యుత్ స్తంభాలు అప్పటి అవసరాలకు తగ్గట్టుగానే ఉన్నాయి. నివాస ప్రాంతాల పక్క నుంచీ లైన్లు వేసినా ఎవరికీ ఇబ్బంది రాలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు వేరు. 1990లో ఆంధ్రప్రదేశ్‌లో 500 ట్రాన్స్‌ఫార్మర్లుంటే.. ఇప్పుడు వాటి సంఖ్య 2 వేలకు పెరిగింది. ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో కనీసం 4 వేల విద్యుత్ కనెక్షన్లుంటాయి.


- పాతకాలం నాటి విద్యుత్ తీగలు ఇప్పటి లోడ్‌ను తట్టుకోలేకపోతున్నాయి. ఫ్రిజ్‌లు, ఏసీలు, కూలర్లు, హీటర్లు ఒకటేమిటి నిత్య జీవితంలో ఇవన్నీ తప్పనిసరి అయ్యాయి. వీటి వాడకంతో తీగలపై లోడ్ పడుతోంది. ఆ లోడ్‌కు తగ్గట్టు అధిక సామర్థ్యంతో విద్యుత్ సరఫరా చేసే వైర్లు, కండెన్సర్లు వేయలేదు. ఈ కారణంగా తీగలు త్వరగా వేడెక్కుతున్నాయి. కండెన్సర్లు తరచూ పగిలిపోతున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లలో ఫ్యూజులు పోతున్నాయి.
- 30 ఏళ్లనాటి ఊరు, వాడ పూర్తిగా మారిపోయింది. సిమెంట్, తారు రోడ్లు వచ్చాయి. దీంతో రోడ్ల ఎత్తు పెరిగింది. పూరి గుడిసెల స్థానంలో డాబాలు వెలిశాయి. వీధి రోడ్డును మించిన ఎత్తు ఉండేలా నిర్మాణం చేయడం సహజం. ఇన్ని మార్పులొచ్చినా అదే వీధిలో.. అదే ఇళ్ల మధ్య విద్యుత్ స్తంభాలను అలాగే ఉంచారు. రోడ్డు ఎత్తు పెరగడంతో స్తంభాలు కిందకు ఉన్నట్టు అనిపిస్తోంది. ఇక తీగలు చేతికందే ఎత్తుల్లోనే ఉంటున్నాయి.
- రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలను అవసరమైన ఎత్తులేపాల్సిన అవసరం ఉందని అధికారులూ అంగీకరిస్తున్నారు. ఈ పనిచేయాలంటే సుమారు రూ.1500 కోట్లు కావాలని చెబుతున్నారు. డిస్కమ్‌లు స్వతంత్ర సంస్థలు. అప్పు తెస్తే తప్ప సమూల మార్పులు తేవడం సాధ్యం కాదు. భారం మొత్తాన్ని ప్రజలపై వేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ఛార్జీల భారంతో అల్లాడిపోతున్న జనంపై అదనపు భారం మోపడానికి డిస్కమ్‌లు సాహసించడం లేదు.
- ఇక్కడ ఇంకో వాదన కూడా తెరమీదకొస్తోంది. విద్యుత్ తీగలు వేసిన పరిసర ప్రాంతంపై తమకే సర్వ హక్కులూ ఉన్నాయనేది డిస్కమ్‌ల వాదన. ఇది పట్టించుకోకుండా వాటి పక్కనే ఇల్లుకట్టి, తీగలు తగులుతున్నాయని, స్తంభాలు మార్చమని డిమాండ్ చేస్తున్నారని విద్యుత్ అధికారులు అంటున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని వాళ్లు చెబుతున్నారు.

పంట పొలాల్లో ఇంకో కథ..



వ్యవసాయ క్షేత్రాల్లోనూ విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగానే జరుగుతున్నాయి. దీనికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి.

- గతంలో రైతు పొలంలోంచి విద్యుత్ లైన్లు వేసినా పరిహారం ఇచ్చేవాళ్లు కాదు. ఇచ్చినా అది నామమాత్రం. ఒక స్తంభం.. దాని పక్కన స్టే వైరు. అప్పట్లో బీడు భూములు కాబట్టి రైతు పెద్దగా పట్టించుకోలేదు. మాగాణిగా మారిన తర్వాత ఆ ప్రాంతాన్ని రైతు దున్నుకుంటున్నాడు. క్రమంగా స్టే వైర్లకు ట్రాక్టర్లు తగిలి ఊడిపోతున్నాయి. ఫలితంగా విద్యుత్ లైన్లు కిందకు వంగిపోతున్నాయి.
- వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెరిగినా.. పాతకాలం నాటి విద్యుత్ లైన్లే ఉన్నాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్‌లు తరచూ పోతున్నాయి. వీటిని వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు.
- వాస్తవానికి విద్యుత్ సంస్థల్లో 23 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డిస్కమ్‌ల్లో కీలకమైన జూనియర్ లైన్‌మెన్, ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది పోస్టులు 15 వేల వరకూ ఉంటాయి. నాలుగు, ఐదు గ్రామాలకు ఒక లైన్‌మెన్ పనిచేస్తున్నాడు. ఫలితంగా సకాలంలో సేవలు అందించలేకపోతున్నారు. దీంతో రైతులే ఫ్యూజులు వేసుకోవడం, ట్రాన్స్‌ఫార్మర్‌కు చిన్నిచిన్న మరమ్మతులు చేసుకోవడం చేస్తున్నారు. ఇవి కొన్నిసార్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి.
- ఎక్కడన్నా తీగ తెగిపోతే వెంటనే ఫ్యూజ్ కట్ అవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఫ్యూజులు రాలిపోనంత దట్టమైన వైర్లు వేస్తున్నారు. తెగి నేలమీద పడితే విద్యుత్ సరఫరా జరుగుతోంది. ప్రాణాలు పోవడానికి ఇవి ప్రధాన కారణాలు.
- బోర్లు వేసేప్పుడు సరైన పరిజ్ఞానం ఉండటం లేదు. విద్యుత్ వైర్ల సమీపంలో బోర్ వేసే యంత్రాలు వాడుతున్నారు. విద్యుత్ తీగలను పట్టించుకోకుండా పైకి లేపడం వల్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి.



ప్రమాణాల మాటేంటి?

గాలి దుమ్ముకు కూడా స్తంభాలు ఎందుకు పడుతున్నాయి? అంటే.. ప్రమాణాలు పాటించడం లేదనే అభిప్రాయం నిపుణుల నుంచి వ్యక్తమవుతోంది. 27 అడుగుల ఎత్తు ఉండే విద్యుత్ స్తంభాన్ని కనీసం 4.5 అడుగుల లోతు మేర భూమిలోకి దించాలి. స్తంభం కదలకుండా చుట్టూ కాంక్రీట్ చేయాలి. అధిక ఓల్టేజీ లైన్లు వేసినప్పుడు స్తంభాల ఎత్తు, వాటిని భూమిలో పాతే లోతు కూడా పెరుగుతుంది. గ్రామాల్లో వీధుల వెంట వెళ్లే తీగలు 18 అడుగుల ఎత్తులో ఉండాలి. వీధులు దాటే సమయంలో తీగలు 19 అడుగులు ఉండాలి. తీగలు వదులు కావడం వల్లే ఎత్తు తగ్గిపోతుంది. ఇది చూసుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతాయి. స్తంభాల తయారీ, వాటిని పాతే విషయంలో సరైన పర్యవేక్షణ ఉండటం లేదనే విమర్శలొస్తున్నాయి. చాలా సందర్భాల్లో అవి మధ్యకు విరిగిపోవడం, గాలికి ఒరిగిపోవడం నాణ్యత లోపాలను తేటతెల్లం చేస్తున్నాయి.

2016-17లో విద్యుత్ ప్రమాద వివరాలు..
(డిస్కమ్‌లు ఏపీఈఆర్‌సీకి సమర్పించినవి)

ప్రమాదాల సంఖ్య	మరణించినవారు	చనిపోయిన మూగజీవాలు
524	430	212

డిస్కమ్‌లు ఏమంటున్నాయి?

విద్యుత్ లైన్లు సరిగా లేకున్నా, ఇబ్బంది కలిగినా తమకు ఫిర్యాదు చేస్తే స్పందిస్తామని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎస్‌పీడీసీఎల్) సీఎండీ హెచ్‌వై దొర తెలిపారు. దీనిపై అన్ని గ్రామాల్లోనూ పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేశామన్నారు. కానీ ప్రజలు పెద్దగా ఫిర్యాదులు చేయడం లేదని ఆయన అన్నారు. ఒకసారి ప్రమాదం జరిగినా.. జరుగుతుందని గుర్తించినా లైన్లు మారుస్తున్నామని పేర్కొన్నారు. అయితే స్తంభాలు మొత్తం మార్చడానికి పెద్ద ఎత్తున ఖర్చవుతుందని, దీన్ని ప్రభుత్వం భరించాలని విద్యుత్ అధికారులు అంటున్నారు.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ నియామకం

సాక్షి, అమరావతి: బాలల హక్కుల రక్షణకు కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిషన్ చైర్‌పర్సన్‌గా గంటా హైమావతిని (విజయగనరం) నియమించారు. సభ్యులుగా పీవీవీ ప్రసాద్ (శ్రీకాకుళం), పీఎస్‌వీ కృష్ణ కుమార్ (విజయవాడ), వి.గాంధీ బాబు (తూర్పు గోదావరి), కెసలి అప్పారావు (విజయనగరం), వై.రాజేశ్వరమ్మ(కర్నూలు), టి.పద్మలత (గుంటూరు)లను నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి కె.సునీత నోటిఫికేషన్ జారీ చేశారు.

మద్యం పాలసీపై 89.4 శాతం మంది సంతృప్తి

ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మద్యం పాలసీపై 89.4 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు వెల్లడించారు. శుక్రవారం తాత్కాలిక సచివాలయంలోఆయన విలేకరులతో మాట్లాడారు. బెల్ట్ షాపుల నియంత్రణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై 88 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ఇసుక పాలసీపై 81 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి గణనీయంగా తగ్గిందని, ఎన్‌సీఐఆర్‌ఏ 2017 సర్వేలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 19వ స్థానంలో నిలిచిందని చెప్పారు.

నేటి నుంచి ఆంధ్ర యాత్రికుల హజ్ యాత్ర

సాక్షి హైదరాబాద్: తెలంగాణ నుంచి హజ్ యాత్ర ముగిసిందని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకాధికారి ఎస్ఏ షుకూర్ తెలిపారు. ఈ నెల 14 నుంచి 18 వరకు తెలంగాణ నుంచి 3,634 మంది హజ్‌కు వెళ్లారని చెప్పారు. నేటి నుంచి ఆంధ్ర హజ్ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఆంధ్ర యాత్రికుల ప్రయాణం ఈ నెల 21 వరకు ఉంటుందన్నారు. ఇప్పటికే ఆంధ్ర రాష్ట్ర హజ్ యాత్రికులు హజ్ హౌస్‌కు చేరుకున్నారని, యాత్రికులకు ఎలాంటి లోటు కాకుండా భోజన, వసతులు ఏర్పాట్లు చేశామన్నారు.

సాంఘిక సంక్షేమ గురుకులాలకు 200 టీచర్ పోస్టులు

సాక్షి, అమరావతి: సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీకి కొత్తగా 200 ఉపాధ్యాయ పోస్టుల మంజూరుకు ఆర్థిక శాఖ అనుమతి మంజూరు చేసింది. సొసైటీ ప్రతిపాదనల మేరకు అనుమతి ఇస్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి హేమ మునివెంకటప్ప శుక్రవారం విడుదల చేసిన జీవోలో పేర్కొన్నారు. 137 గురుకుల విద్యాలయాల్లో ఈ పోస్టులు భర్తీ చేస్తారు.

ఢిల్లీ పర్యాటకురాలిపై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్: ఢిల్లీకి చెందిన పర్యాటకురాలిపై అత్యాచారం చేసిన ప్రధాన నిందితుడితోపాటు మరో ముగ్గురిని హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని శనివారం కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించనున్నారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఓయో సిటీ హోటల్‌లో దిగిన ఆ యువతి(20)ని అదే హోటల్‌లో బస చేసిన నలుగురు యువకులు అదేరోజు రాత్రి బలవంతంగా తమ గదిలోకి లాక్కెళ్లారు. ఆమెపై ఒక యువకుడు అత్యాచారం చేశాడు. దీంతో బాధితురాలు ఈ నెల 17న ఫిర్యాదు చేయగా పోలీసులు రంగంలోకి దిగి అక్కడ సీసీ ఫుటేజీలు, హోటల్ రికార్డులను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. అత్యాచారం చేసిన నెల్లూరుకు చెందిన వంశీకృష్ణారెడ్డితోపాటు మహేందర్‌రెడ్డి, ఎం.డి. షబ్బీర్, వి.అశోక్‌ను శుక్రవారం అరెస్ట్ చేశారు.

గంగుల ప్రతాప్‌రెడ్డికి షాక్!

- పార్టీ మారడాన్ని జీర్ణించుకోలేకపోతున్న అనుచరులు
- ఫోన్లు చేసి పిలిచినా ఒక్కరూ రాని వైనం



సాక్షి బృందం, నంద్యాల: అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్ని అడ్డదారులు తొక్కి అయినా నంద్యాల ఉప ఎన్నికలో గెలవాలని అధికార టీడీపీ పడరాని పాట్లు పడుతోంది. అలవికాని హామీలిస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, స్థానికంగా చిన్న చితకా లీడర్లను కొనుగోలు చేస్తోంది. అయినా అనుకున్న రీతిలో జనానికి చేరువ కాలేక పోవడంతో స్వయంగా సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత గంగుల ప్రతాప్‌రెడ్డిని రెండు రోజుల క్రితం తన వద్దకు పిలిపించుకుని పార్టీ కండువా కప్పారు. ప్రతాప్‌రెడ్డి చేరికతో టీడీపీకి బలం చేకూరిందంటూ సంబరపడ్డారు. ప్రతాప్‌రెడ్డి కూడా నంద్యాలలో తన సత్తా చూపిస్తానని, టీడీపీ అభ్యర్థిని గెలిపించుకొస్తానని చంద్రబాబుకు హామీ ఇచ్చారు. టీడీపీలో చేరిన అనంతరం ఆయన ఆళ్లగడ్డకు చేరుకున్నారు. అత్యవసర సమావేశం ఏర్పాటు చేశాం.. ముఖ్య అనుచర వర్గమంతా రావాలని స్వయంగా ఫోన్లు చేసి పిలిచినట్లు సమాచారం. అయితే.. ఒక్క నాయకుడు, కార్యకర్త కూడా వెళ్లలేదు. దీంతో ఆయనకు పెద్ద షాక్ తగిలినట్లయ్యింది. కొందరు నాయకులు ఫోన్‌లోనే.. 'సొంతంగా మీరు పోటీ చేసి ఉండింటే మద్దతిచ్చే వాళ్లం. అయినా సుమారు 30 ఏళ్లుగా భూమా వర్గంతో ప్రత్యక్షంగా పోరాడుతూ ప్రాణ, ఆస్తి నష్టాన్ని చవిచూశాం. ఇప్పుడు ఆ కుటుంబానికి చెందిన వ్యక్తిని గెలిపించేందుకు రమ్మంటే ఎలా వస్తాం?' అని ప్రతాప్‌రెడ్డిని నిలదీసినట్లు.. ఆయనకు అత్యంత సన్నిహితుడైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధి ద్వారా తెలిసింది. అధికార పార్టీ నుంచి ఏదో ఆశించి.. ఆ మేరకు మాట్లాడుకుని.. ఎవరికీ చెప్పాపెట్టకుండా ఆ పార్టీలో చేరిన ప్రతాప్ రెడ్డి పిలిస్తే వెంట వెళ్లడానికి ఎవరూ సిద్ధంగా లేమని ఇటు ఆళ్లగడ్డ, అటు నంద్యాలలో పలువురు నేతలు తెగేసి చెబుతుండటంతో ఆయన తలపట్టుకున్నట్లు తెలుస్తోంది.

టీడీపీ ఆశలు గల్లంతు

గంగుల ప్రతాప్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నికలో చక్రం తిప్పుతారని భావించిన టీడీపీ నాయకులకు ప్రస్తుతం నిరాశే ఎదురవుతోంది. గోస్పాడు మండలంతో పాటు నంద్యాల పట్టణంలో ప్రతాప్‌రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందని, దీంతో పార్టీకి లాభం చేకూరుతుందని అధికార పార్టీ నాయకులు భావించారు. అయితే.. గోస్పాడు మండలంలోని అనేక మంది నేతలు, ప్రజాప్రతినిధులు, అనుచరులు ఇపుడు ప్రతాప్‌రెడ్డితో కలవడానికే ఇష్టపడడం లేదు. ఫోన్ చేసి పిలిచినా గోస్పాడు మండలం నుంచి ఏ ఒక్క నాయకుడు కూడా వెళ్లి కలవలేదు. పైగా.. దయచేసి తమఇంటి వద్దకు వచ్చి టీడీపీకి మద్దతివ్వాలని అడగొద్దని ఫోన్‌లోనే సున్నితంగా తేల్చి చెబుతున్నట్లు సమాచారం.

గాంధీజీ కుమారులు తాగి తందనాలాడారు

- టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి వ్యాఖ్యలు
- మహాత్ముడు మంచోడు కాబట్టి వాళ్లను పీఎంలుగా చేయమనలేదు
- పోలవరం ప్రాజెక్టు పూర్తి కాదు
- చంద్రబాబేమీ సాయిబాబా కాదు



సాక్షి బృందం, నంద్యాల: 'మహాత్మాగాంధీ కుమారులు తాగి తందానాలు ఆడి బజారున పడి పొర్లాడారు. ఆయన మంచోడు కాబట్టి వారిని ప్రధాన మంత్రులుగా చేయాలని అడగలేదు' అని టీడీపీ ఎంపీ జేసీ దివాకరరెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, సినీనటుడు వేణుమాధవ్‌తో కలసి విలేకరులతో మాట్లాడారు. మహానేత మంచివాడు అని, అయితే ఆయన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలా అంటూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఇదే సందర్భంలో గాంధీజీ కుటుంబ సభ్యులపై జేసీ వ్యాఖ్యలు చేశారు. ఎంపీ టీజీ వెంకటేష్ వారిస్తున్నా వినకుండా తాను ఎవరికీ భయపడనని, ఉన్నదే చెబుతున్నానన్నారు. సీఎం చంద్రబాబు అనుకున్న పనులేవీ రాత్రికి రాత్రే కావని, అలా కావడానికి ఆయనేమీ సాయిబాబా కాదని వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికాదని చెబుతున్నా చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. 2019 ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చంద్రబాబు వస్తేనే ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు.

అందరూ సత్యహరిశ్చంద్రులే..

ఎన్నికల్లో డబ్బు పంచే విషయంలో అందరూ సత్యహరిశ్చంద్రులేనని ఎంపీ జేసీ వ్యాఖ్యానించారు. తాము పంచట్లేదని ప్రతి పార్టీ చెబుతుందని, అయినా రాత్రికి రాత్రే కోట్ల రూపాయలను ప్రజలకు ఎరగా వేసి ఓట్లు వేయించుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. తమ నాయకులు చెబుతున్నట్లు నంద్యాలలో వేల మెజారిటీ ఏమీ ఉండదని, అయితే..టీడీపీ అభ్యర్థి గెలుస్తారన్నారు. ఉప ఎన్నికలో గెలుపు కోసం వైఎస్సార్ సీపీ కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని మంత్రి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాలలో ఎన్ని రోజులుండి ప్రచారం చేసినా టీడీపీ గెలుపు ఖాయమని మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు.

ఇళ్ల పట్టాల కోసం మహిళల ఆందోళన

- సీఎంకు వినతి పత్రం ఇచ్చేందుకు విజయవాడ నుంచి 50 మంది రాక
- సచివాలయంలోకి అనుమతించకపోవడంతో బైఠాయింపు



తాత్కాలిక సచివాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

సాక్షి, అమరావతి: ఇళ్ల పట్టాల కోసం కొందరు మహిళలు తాత్కాలిక సచివాలయం ఎదుట ఆందోళనకు దిగారు. విజయవాడ శివారు యనమలకుదురు గ్రామంలో కృష్ణా నది ఒడ్డున గుడిసెలు వేసుకుని ఉంటున్న పలు కుటుంబాలకు చెందిన 50 మంది మహిళలు శుక్రవారం సచివాలయం వద్దకు వచ్చారు. సీఎంను కలిసేందుకు వారు చేసిన ప్రయత్నాన్ని భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో అక్కడికక్కడే ఆందోళనకు దిగారు. మూడేళ్లగా ఇళ్ల పట్టాల కోసం ప్రతి జన్మభూమిలోనూ అర్జీలు పెట్టుకుంటూనే ఉన్నామని.. తమ గోడు పట్టించుకునే వారే లేరని మహిళలు వాపోయారు.

ఇళ్ల పట్టాలేమన్నా చాక్లెట్లా.. చిన్న వర్షం వచ్చినా మోకాలు లోతు బురదలో నది ఒడ్డున నివాసం ఉంటున్న 73 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని టీడీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను కలిస్తే ఆయన నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని, ఇళ్ల పట్టాలేమన్నా చాక్లెట్లా.. అడగ్గానే ఇవ్వడానికి అని అంటున్నారని ఆందోళనలో పాల్గొన్న మీనాక్షి అనే మహిళ 'సాక్షి'కి తెలిపారు. తమను లోపలికి పంపే వరకూ కదిలేదిలేదని మహిళలు భీష్మించుకుని కూర్చోవడంతో చివరకు ఐదుగురు మహిళలను లోపలికి పంపేందుకు భద్రతా సిబ్బంది అనుమతించారు. కాగా, సీఎం కార్యాలయం అధికారులు వినతిపత్రం స్వీకరించి, కలెక్టరుతో మాట్లాడతామని చెప్పి పంపినట్టు సమాచారం.

'విద్యుత్' పరిహారం నిర్ణయాధికారం కలెక్టర్లదే!

ఏపీఈఆర్‌సీ చైర్మన్ జస్టిస్ భవానీప్రసాద్



జస్టిస్ భవానీప్రసాద్

సాక్షి, విశాఖపట్నం: విద్యుత్ తీగలు, స్తంభాల ఏర్పాటులో సంబంధిత యజమానులకు వాటిల్లే నష్టపరిహారాన్ని నిర్ణయించే అధికారం ఇకపై జిల్లా కలెక్టర్లకే ఇస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుందని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్‌సీ) చైర్మన్ జస్టిస్ జి. భవానీప్రసాద్ తెలిపారు. విశాఖలో శుక్రవారం జాతీయ ఇంధన సదస్సులో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. పొలాలు, స్థలాలు, ఇళ్ల పై నుంచి గాని, సమీపం నుంచి గాని విద్యుత్ తీగలు, స్తంభాలు ఏర్పాటుచేయాల్సి వస్తే నష్టపరిహారం చెల్లింపుపై ఇన్నాళ్లూ స్పష్టతలేదన్నారు. 2006లో కేంద్ర ప్రభుత్వం పరిహారంపై ఆదేశాలిచ్చినా సరైన మార్గదర్శకాలు లేక సంబంధిత యజమానులకు న్యాయం జరగడంలేదన్నారు. ఈ నేపథ్యంలో రెండు నెలల క్రితం రాష్ట్ర ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ సలహాదారు కె.రంగనాథన్ కేంద్రాన్ని స్పష్టత కోరుతూ లేఖ రాశారన్నారు. దీనికి స్పందించిన కేంద్రం.. కేంద్ర ప్రభుత్వ సంస్థల అవసరాల కోసం వేసే స్తంభాలు, లైన్లు తదితర వాటివల్ల కలిగే నష్టం/ఇబ్బందులకు నష్టపరిహారాన్ని అంచనా వేసి నిర్ణయించే అధికారాన్ని ఇకపై సంబంధిత జిల్లా కలెక్టర్లుకు ఇస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసిందని భవానీ ప్రసాద్ చెప్పారు. కలెక్టర్ నిర్ణయించే పరిహారంపై సంతృప్తి చెందని పక్షంలో రాష్ట్రానికి సంబంధించి ఏపీఈఆర్‌సీకి, కేంద్రానిదైతే సెంట్రల్ ఈఆర్‌సీకీ అప్పీలు చేసుకోవచ్చని వివరించారు. కాగా, ఈపీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్‌లు తమ ఆదాయ వ్యయాలను నవంబర్, డిసెంబర్‌ల్లో నివేదించాక విద్యుత్ చార్జీలపై నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. గతంలో దాదాపు పాతికేళ్ల పాటు కొనసాగేలా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు జరిగాయని, ఇప్పుడు వాటిని మార్చడం సాధ్యం కాదన్నారు. కొత్తగా కుదుర్చుకునే ఒప్పందాలతో సాధ్యమైనంత తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసుకునే వీలుందని జస్టిస్ భవానీప్రసాద్ చెప్పారు.



● మాకు స్వాతంత్ర్యం 18నే..

పశ్చిమబెంగాల్‌లోని నాదియా జిల్లాలోని మజీదాలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పడవ పోటీల్లో పాల్గొన్న మహిళలు. ఈ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను మూడు రోజులు ఆలస్యంగా(ఆగస్టు 18న) జరుపుకుంటారు. 1947లో హిందూ మెజారిటీగా గల ఈ ప్రాంతాన్ని అప్పటి తూర్పు పాకిస్తాన్(ఇప్పటి బంగ్లాదేశ్)లో కలపాలని నిర్ణయించడమే ఇందుకు కారణం. ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో మూడురోజులు ఆలస్యంగా వైస్రాయ్ మౌంట్‌బాటన్ ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం ప్రకటించారు.

దివ్యాంగ ఉద్యోగినులకు 'పిల్లల భత్యం' రెట్టింపు

న్యూఢిల్లీ: దివ్యాంగ మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ భత్యాన్ని కేంద్రం రెట్టింపు చేసింది. దీంతో ఇప్పటి దాకా నెలకు ఇస్తున్న రూ.1500 మొత్తం రూ.3 వేలకు పెరిగింది. ఏడో వేతన సంఘం సిఫార్సుల ఆధారంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. పిల్లలు పుట్టినప్పటి నుంచి వారు రెండేళ్ల వయసు వచ్చేదాకా ఈ భత్యం అందుతుందని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం(డీఓపీటీ) తెలిపింది. వేతన సవరణలో భాగంగా డీఏలో 50 శాతం పెరుగుదల చోటుచేసుకున్నప్పుడల్లా దివ్యాంగ ఉద్యోగినిలకు పిల్లల సంరక్షణ భత్యం 25 శాతం పెరుగుతుందని వెల్లడించింది. అలాగే సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్(సీఎస్ఎస్) అధికారుల డెస్క్ భత్యాన్ని డీఓపీటీ రద్దు చేసింది. ప్రస్తుతం వీరికి నెలకు రూ.900 చొప్పున డెస్క్ భత్యం చెల్లిస్తున్నారు. నెలకు రూ.2,250 చొప్పున పిల్లల విద్యా భత్యం రీయింబర్స్‌మెంట్‌కు కూడా డీఓపీటీ ఆదేశాలు జారీచేసింది.

ఆర్టీఐ పరిధిలోకి ఎందుకు రావడం లేదు?



న్యూఢిల్లీ: బీజేపీ పార్లమెంటరీ పార్టీని ప్రజాధికార సంస్థగా ప్రకటించడంతో పాటు సమాచార హక్కు చట్టం పరిధిలోకి ఎందుకు తీసుకురాకూడదో తెలపాలని కేంద్ర సమాచార కమిషన్(సీఐసీ) లోక్‌సభలో బీజేపీ పక్షనేత, పార్టీ చీఫ్ విప్‌లను ప్రశ్నించింది. ఈ అంశంపై సెప్టెంబర్ 7 మధ్యాహ్నం 2 గంటలకు సమాధానమివ్వాలని ఆదేశించింది. బిహార్‌కు చెందిన విష్ణుదేవ్ భండారీ తన నియోజకవర్గం మధుబనీలో ఎంపీ ల్యాడ్స్ నిధులను ఏ ప్రాతిపదికన ఖర్చుచేస్తున్నారో తెలిపాలంటూ గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖను కోరారు. మంత్రిత్వశాఖతో పాటు ఉన్నతాధికారులెవరూ స్పందించకపోవడంతో సీఐసీని ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన ప్రధాన సమాచార కమిషనర్ శ్రీధర్ ఆచార్యులు స్పందిస్తూ.. ప్రతి ఎంపీకి ఏటా ప్రభుత్వం కేటాయిస్తున్న రూ.5 కోట్ల నిధులు ప్రజలు చెల్లించే పన్నుల నుంచే వస్తున్నాయన్నారు. పిటిషన్‌పై 30 రోజుల్లోగా స్పందించాలని మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

చిట్టి 'తల్లి'కి నష్టపరిహారంపై స్పందనేంటి?

న్యూఢిల్లీ: అత్యాచారానికి గురై ఓ బిడ్డకు జన్మనిచ్చిన పదేళ్ల బాలికకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించే విషయంపై తమ స్పందన తెలియజేయాలని కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. జాతీయ న్యాయ సేవల సంస్థ (ఎన్ఎల్ఎస్ఏ), ఛత్తీస్‌గఢ్‌లోని జిల్లా న్యాయ సేవల సంస్థ(డీఎల్ఎస్ఏ)లకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను ఈనెల 22వ తేదీకి వాయిదా వేస్తూ న్యాయమూర్తులు జస్టిస్ మదన్ బీ లోకూర్, జస్టిస్ దీపక్ గుప్తాల బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. తన గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ బాధిత బాలిక దాఖలు చేసిన పిటిషన్‌ను గత నెలలో కోర్టు తిరస్కరించింది. ఈ నేపథ్యంలో ఆ బాలిక గురువారం బిడ్డకు జన్మనిచ్చింది. 'పదేళ్ల వయసున్న బాధిత బాలిక.. చిన్నారిని పోషించుకోలేదు. ఆమెకు రూ.10 లక్షల నష్టపరిహారాన్ని అందించండి' అని న్యాయవాది ఇందిరా జైసింగ్ కోర్టుకు విన్నవించారు.

ఈ గ్రహణానికెన్నో ప్రత్యేకతలు...



మయామి: ఈనెల 21న అమెరికాలో సంపూర్ణ సూర్య గ్రహణం చోటుచేసుకోబోతోంది. ఈ శతాబ్దంలో అక్కడ ఈ దృగ్విషయం జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. 'అమెరికా మహా గ్రహణం'గా పిలిచే దీని నీడ దాదాపు దేశం మొత్తంపై పడుతుంది. ఇది వాయువ్య మూల అయిన ఒరెగాన్ నుంచి ఆగ్నేయ మూల అయిన దక్షిణ కరోలినా తీరం వరకు సాగుతుంది. అమెరికాలో 1991లో చోటుచేసుకున్న సంపూర్ణ సూర్య గ్రహణం ఒక్క హవాయ్ దీవిలోనే కనిపించింది. 1979లో సంభవించిన మరో సూర్య గ్రహణం వాయువ్య రాష్ట్రాలకే పరిమితమైంది. సంపూర్ణ సూర్య గ్రహణం అమెరికా అంతటా కనిపించడం అరుదు. చివరిసారి ఇలా 1918లో జరిగింది. ఒరెగాన్‌లోని లింకన్‌బీచ్‌లో ఉదయం 9.05 గంటలకు ఈ గ్రహణాన్ని తొలుత చూడొచ్చు. మధ్యాహ్నం 2.48 గంటలకు దక్షిణ కరోలినాలోని చార్లెస్‌టన్‌లో చివరిసారిగా కనబడుతుంది. సూర్యుడి బాహ్య వలయాన్ని అధ్యయనం చేయడానికి సంపూర్ణ సూర్య గ్రహణం ఖగోళ శాస్త్రజ్ఞులకు దోహదపడుతుంది.

ఉత్తరాదిన వరద బీభత్సం

గోరఖ్‌పూర్: దేశ ఉత్తరాదిన వరద పరిస్థితి మరింత దిగజారింది. యూపీలో వరదల బారిన పడి ఇంతవరకూ మొత్తం 36 మంది ప్రాణాలు కోల్పోయారు. యూపీలో 22 జిల్లాల్లో వరద పరిస్థితి కొనసాగుతుందని, 2,013 గ్రామాల్లో 14.5 లక్షల మంది వరదల్లో చిక్కుకున్నారని రాష్ట్ర అధికారులు తెలిపారు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో వరద పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. వరద బీభత్సంతో రైల్వేకు దాదాపు రూ. 150 కోట్ల నష్టం వాటిల్లిందని రైల్వే శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బిహార్‌లో వరద పరిస్థితి మరింత దిగజారింది. గురువారం నాటికి మృతుల సంఖ్య 119కి చేరింది. 16 జిల్లాల్లోని 98 లక్షల మంది వరదల బారిన పడ్డారు. వరదలతో భారత్‌లో 1.10 కోట్ల మందికిపైగా ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని రెడ్‌క్రాస్ తెలిపింది. ఈసారి రుతుపవన వర్షాలతో దక్షిణాసియాలో 1.6 కోట్ల మంది వరదల బారిన పడ్డారని తెలిపింది.

ఆన్‌లైన్‌లో మదరసాల నమోదు

లక్నో: ఇస్లాం విద్యా సంస్థలు మదరసాల్లో అక్రమాలు నిరోధించేందుకు, వాటిని ఆన్‌లైన్‌లో నమోదుచేసేలా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక పోర్టల్‌ను ప్రారంభించింది. మదరసాల్లో అక్రమాలపై చాలా ఫిర్యాదులు వచ్చాయని, వాటి నమోదును ఆన్‌లైన్ చేయడం వల్ల మదరసాల నిర్వహణ, ఉపాధ్యాయులు తదితర వివరాలు అందుబాటులో ఉంటాయని వక్ఫ్ మంత్రి మోహసిన్ రాజా చెప్పారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్న డిజిటల్ విధానంలో ఈ చర్య ఓ భాగమని అన్నారు. పోర్టల్ ద్వారా మదరసాల నిర్వహణలో పారదర్శకత నెలకొంటుందని తెలిపారు. ఆధునీకరణతో ఈ విద్యార్థులు ఇతరులతో పోటీ పడతారని, మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందుతారని మైనారిటీ వ్యవహారాల మంత్రి పేర్కొన్నారు.

చైనాలో తొలి సైబర్ కోర్టు ప్రారంభం



బీజింగ్: ఇంటర్నెట్‌కు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించడానికి తన తొలి సైబర్ కోర్టును చైనా ప్రారంభించింది. జెజియాంగ్ ప్రావిన్స్‌లో ఈ-కామర్స్ సంస్థలకు కేంద్రమైన హాంగ్జూ నగరంలో ఈ కోర్టును ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్‌లో వాణిజ్య వివాదాలతో పాటు కాపీరైట్ చట్టం ఉల్లంఘనలను ఈ న్యాయస్థానం విచారిస్తుందని చైనా అధికారిక పత్రిక జిన్హువా పేర్కొంది. సైబర్ కోర్టుకు న్యాయమూర్తులతో పాటు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని హాంగ్జూ మున్సిపాలిటీ ఇప్పటికే నియమించినట్లు తెలిపింది. ఈ కోర్టులో విచారణ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుందని వెల్లడించింది. ఈ ఏడాది జూన్ నాటికి చైనాలో ఇంటర్నెట్‌ను వినియోగించేవారి సంఖ్య 751 మిలియన్లకు చేరుకున్నట్లు పేర్కొంది.

ఎవరైనా నామినేట్ చేయవచ్చు



పద్మ అవార్డు ప్రతిపాదనల్లో కేంద్రం మార్పులు

న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పద్మ అవార్డులను ఎవరికివ్వాలో ప్రజలెవరైనా ప్రతిపాదించవచ్చని కేంద్రం తెలిపింది. ఈ మేరకు 2018 ఏడాదికి పద్మ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ కేంద్ర హోంశాఖ ప్రకటన విడుదల చేసింది. కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, వాణిజ్యం తదితర రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డు అందజేస్తారు. 'పద్మ అవార్డుల నామినేషన్లు స్వీకరించడానికి చివరితేదీని సెప్టెంబర్ 15గా నిర్ణయించాం. ప్రజల్లో ఎవరైనా పద్మ అవార్డుల కోసం ఎవరి పేర్లయినా ప్రతిపాదించవచ్చు. దీనివల్ల వెలుగులోకి రాని చాలామంది అర్హులైన వ్యక్తులకు సరైన గుర్తింపు లభిస్తుంది' అని హోంశాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రజలందరూ తమ ప్రతిపాదనలను అధికారిక వెబ్‌సైట్ www.padmaawards.gov.in కు పంపాలని కోరింది. కేవలం ఆన్‌లైన్ ద్వారానే ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సామాన్యులతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వాలు, సీఎంలు, గవర్నర్లు, మంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాలు, భారత రత్న, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీతలు కూడా పద్మ అవార్డు కోసం వ్యక్తుల పేర్లను ప్రతిపాదించవచ్చని హోంశాఖ వెల్లడించింది. ప్రధాని మోదీ నియమించిన పద్మ అవార్డుల కమిటీ అవార్డుల ప్రదానంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపింది. గతంలో రాజకీయ నేతలు, మంత్రులు సిఫార్సు చేసిన వారికే పద్మ అవార్డులు అందేవి.

మోదీనే అత్యుత్తమ ప్రధాని

ఇండియా టుడే-కార్వీ ఇన్‌సైట్స్ 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వేలో వెల్లడి

- ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 349 సీట్లు
- ప్రధానిగా మోదీకే 63 శాతం మంది మద్దతు
- అవినీతి రహిత పాలనపైనే సంతృప్తి.. ఉద్యోగ కల్పనపై అసంతృప్తి

న్యూఢిల్లీ: స్వతంత్ర భారత చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన ప్రధానిగా నరేంద్ర మోదీకి భారతీయులు పట్టంగట్టారు. ఇండియా టుడే- కార్వీ ఇన్‌సైట్స్ సంయుక్తంగా నిర్వహించిన మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే ఈ విషయాన్ని వెల్లడించింది. పెద్దనోట్ల రద్దుతో ప్రజలు ఇబ్బందులు పడ్డా.. నల్లధనంపై మోదీ ప్రయోగించిన అస్త్రంగా ప్రజలు భావించారని పేర్కొంది. ఇప్పటికిప్పుడు దేశంలో ఎన్నికలు వస్తే ఎన్డీయేకు 349 సీట్లు వస్తాయని వెల్లడించింది.

అత్యుత్తమ ప్రధానిగా..


సర్వేలో పాల్గొన్న వారిలో ప్రథమ ప్రధాని నెహ్రూ, ఇందిరా గాంధీ, వాజ్‌పేయిల కన్నా మోదీపైనే ఎక్కువ మంది సానుకూలత వ్యక్తం చేశారు. ఐదు సార్లు దేశవ్యాప్తంగా ఈ సర్వే నిర్వహించారు. తాజా (జూలై 2017) ఫలితాల్లో 33శాతంతో మోదీ ముందంజలో ఉన్నారు. ఇందిరా గాంధీ 17శాతంతో రెండో స్థానంలో, వాజ్‌పేయి 9శాతం, నెహ్రూ 8శాతంతో మూడు నాలుగు స్థానాల్లో నిలిచారు. తొలిసారి ఆగస్టు 2015లో జరిగిన సర్వేలో ఇందిర 21 శాతంతో తొలిస్థానంలో ఉండగా.. మోదీ 20 శాతంతో రెండో స్థానం సంపాదించారు. దేశంలో పన్నుల సంస్కరణలు తీసుకొచ్చి జీఎస్టీని అమల్లోకి తేవటం ద్వారా లంచం, పన్ను ఎగవేతలకు మోదీ చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

హవా కొనసాగితే 2019లోనూ..

ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు జరిగితే 349 సీట్లు ఎన్డీయే ఖాతాలో చేరతాయన్న సర్వే.. ఇదే జోరు కొనసాగితే 2019లోనూ ఇదే కూటమి అధికారాన్ని నిలుపుకుంటుందని పేర్కొంది. బిహార్ సీఎం నితీశ్ కుమార్ మహాకూటమి నుంచి బయటకు రాకముందే ఈ సర్వే జరిగింది. అయితే.. తర్వాత పరిణామాలతో ఎన్డీయేకు 400 సీట్ల రావొచ్చని సర్వే అభిప్రాయపడింది. తాజా సర్వే వివరాల ప్రకారం యూపీఏకు 75, ఇతర విపక్షాలకు 119 సీట్లు వస్తున్నాయి. మోదీ పాపులారిటీతో బీజేపీ 298 స్థానాల్లో విజయం సాధిస్తుందని సర్వే వెల్లడించింది. పశ్చిమ, ఉత్తర భారత్‌లలోనే బీజేపీ 249 సీట్లు పొందనుండగా.. తూర్పు, దక్షిణ భారత్‌లో 107 (286 స్థానాలకు గానూ) స్థానాలు దక్కనున్నాయి. దక్షిణ భారతదేశంలో ఎన్డీయే, యూపీయేతర పార్టీలకే ఎక్కువ సీట్లు వస్తాయని సర్వేలో తేలింది.

అవినీతి రహిత పాలనతోనే!

సర్వేలో వివిధ అంశాలపై ప్రజలు తమ స్పందన తెలిపినా.. అవినీతి రహిత పాలనే నరేంద్ర మోదీ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా అత్యధికులు అభిప్రాయపడ్డారు. స్వచ్ఛ భారత్, పాకిస్తాన్‌పై సర్జికల్ దాడులు, మౌలికవసతుల కల్పన, పేదలు, రైతుల అనుకూల పథకాలు కూడా మోదీపై ప్రజాభిమానానికి కారణాలుగా సర్వే వెల్లడించింది. అందుకే దేశవ్యాప్తంగా 63 శాతం మంది ప్రధానిగా మోదీకే పట్టంగట్టగా.. కేవలం 12 శాతం మంది మాత్రం అసంతృప్తి వ్యక్తం చేశారు. 23 శాతం మంది కేంద్రపాలన పర్వాలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందంటూ సర్వే అడిగిన ప్రశ్నల్లో 24 శాతం మంది.. ప్రధాని ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం నచ్చిందని పేర్కొన్నారు. అయితే 23 శాతం మంది మోదీవి మాటలే తప్ప చేతలు కనిపించటం లేదని అభిప్రాయపడ్డారు. పేదలు, రైతుల పక్షపాతి అని 15 శాతం, మైనారిటీ వ్యతిరేకి అని 12 శాతం మంది అభిప్రాయపడ్డారు. బీజేపీ, ఆరెస్సెస్‌లలో మోదీకి ఎవరు సరైన పోటీ అని అడిగిన ప్రశ్నకు 13 శాతం మంది యోగి ఆదిత్యనాథ్‌కు ఓటేయగా.. కేంద్ర మంత్రులు సుష్మ, జైట్లీ, రాజ్‌నాథ్‌లు చెరో 10 శాతం ఓట్లు సంపాదించారు.



నిరుద్యోగం ఓ హెచ్చరిక

ఈ సర్వే ఎన్డీయేకు, బీజేపీకి సానుకూల పవనాలను చూపించటంతోపాటుగా ప్రజల్లో పలు అంశాలపై ఉన్న అసంతృప్తినీ గుర్తుచేసింది. ఉద్యోగకల్పనపై ప్రజల్లో ఆందోళన ప్రభుత్వానికి హెచ్చరికగా పేర్కొంది. ఆగస్టు 2015లో సర్వే మొదలైనప్పటినుంచీ తాజా సర్వే (జూలై 2017) వరకు ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదనే అభిప్రాయం వ్యక్తమైంది. ప్రధాని కూడా యువకులు ఉద్యోగం కోసం వెతకటం కన్నా స్వయం ఉపాధితోపాటుగా ఉద్యోగాలు సృష్టించే ఆలోచన చేయాలని చెబుతూ వస్తున్నారు. ఇందుకోసం పలు పథకాలనూ ఆయన ప్రారంభించారు. వీటి ఫలితం వచ్చే ఎన్నికల వరకు కనబడితే యువతలో అసంతృప్తి దూరం అవుతుందని సర్వే పేర్కొంది. అటు 2014 ప్రచారంలో మోదీ చెప్పిన అచ్ఛే దిన్‌పై 39 శాతం మంది సానుకూలత, 34 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.

విలీన చర్చలు విఫలం

కీలక అంశాలపై పళని, పన్నీర్ వర్గాల మధ్య విభేదాలు

సాక్షి ప్రతినిధి, చెన్నై: అన్నాడీఎంకేలో పళని, పన్నీర్ వర్గాల విలీనం మరోసారి వాయిదాపడింది. ప్రతిష్టంభనకు ముగింపు పలికేందుకు ఇరు వర్గాలు శుక్రవారం వేర్వేరుగా జరిపిన సుదీర్ఘ చర్చలు విఫలమయ్యాయి. కీలక అంశాలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఇరు వర్గాల నేతలు మీడియాతో మాట్లాడకుండానే వెనుదిరిగారు. అంతకముందు అమ్మ సమాధి సాక్షిగా విలీనమంటూ ఉదయం నుంచి ప్రచారం సాగింది. రెండు వర్గాల విలీనానికి మెరీనా బీచ్‌లోని జయలలిత సమాధి వద్ద ఏర్పాట్లు చేయడంతో ఏ క్షణం ఎలాంటి ప్రకటన వెలువడుతుందోనని ఉత్కంఠ కొనసాగింది. ఉదయం నుంచి చెన్నైలో వాతావరణం వేడెక్కింది. ఉదయం సీనియర్ నేతలు, మంత్రులు, తమ వర్గం నేతలు, ఎమ్మెల్యేలతో సీఎం పళని స్వామి భేటీ అయ్యారు. జయలలిత మరణంపై విచారణకు ఆదేశించడం, వేద నిలయాన్ని స్మారక మందిరంగా మార్చడం వంటి పన్నీర్ వర్గ డిమాండ్లను నెరవేర్చిన నేపథ్యంలో విలీనంపై ఈ భేటీలో చర్చించారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి వీకే శశికళ, ఆమె మేనల్లుడు దినకరన్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలన్న డిమాండ్‌పై కూడా సానుకూలంగానే ఉన్నట్లు పళని వర్గం సంకేతాలిచ్చింది. కాగా శుక్రవారం సాయంత్రం పన్నీర్ సెల్వం కూడా తన వర్గ నేతలతో సమావేశమయ్యారు. ప్రభుత్వ తాజా నిర్ణయాలపై వారు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. పన్నీర్‌సెల్వం ఎలాంటి ప్రకటన చేసినా వెంటనే స్పందించేందుకు వీలుగా పళని స్వామి సైతం పార్టీ ప్రధాన కార్యాలయంలో మంత్రివర్గం, సీనియర్ నేతలతో భేటీ అయ్యారు. మెరీనాబీచ్‌లోని అమ్మ సమాధి సాక్షిగా విలీనంపై ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. దీంతో రాత్రి 7 గంటల సమయంలో జయ సమాధిని హడావుడిగా అలంకరించారు. పళని, పన్నీర్ కోసం రెండు పుష్పగుచ్ఛాల్ని సిద్ధం చేశారు. భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నేతలు, కార్యకర్తలు సమాధివద్దకు చేరుకున్నారు. ఇరు వర్గాల నేతలు సాయంత్రం 5 గంటలకు ప్రారంభించిన చర్చలు రాత్రి 10 గంటలు దాటినా కొలిక్కిరాకపోవడంతో ప్రతిష్టంభన కొనసాగింది. మా నాయకుడు అన్ని వివరాలు చెబుతారంటూ పన్నీర్ సెల్వం వర్గం నేతలు మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. ప్రభుత్వం, పార్టీలో పరిణామాల్ని శశికళకు వివరించేందుకు దినకరన్ శుక్రవారం బెంగళూరు బయల్దేరి వెళ్లారు. వేదనిలయంపై తమకే హక్కు ఉందని, ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేస్తామని జయలలిత మేనకోడలు దీప ప్రకటించారు. వేద నిలయం తనకు, దీపకు చెందుతుందని, కావాలంటే చట్టపరంగా స్వాధీనం చేసుకోవాలని సీఎంకి దీపక్ లేఖ రాశారు. జయ తల్లి సంధ్య రాసిన వీలునామా దీపక్ వద్ద ఉన్నట్లు సమాచారం.

ఆ ఉగ్రవాదులను మట్టుబెట్టారు!

- బార్సిలోనాలోని కాంబ్రిల్స్‌లో మరో ఉగ్రదాడి
- రెండు ఘటనల్లో 14 మంది మృతి.. 100 మందికి గాయాలు



దాడి మృతులకు నివాళులర్పిస్తున్న స్పెయిన్ రాజు, ప్రధాని తదితరులు

బార్సిలోనా: స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఉగ్ర ఘటన జరిగిన కొద్ది గంటల్లోపే సమీపంలోని కాంబ్రిల్స్ అనే సముద్ర తీర నగరంలోనూ ఉగ్రవాదులు దాడి చేశారు. బార్సిలోనా లాగే.. కాంబ్రిల్స్‌లోనూ వాహనంతో పర్యాటకులను ఢీకొట్టారు. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా.. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటన జరిగిన కాసేపటికే ఈ దాడులకు పాల్పడిన ఐదుగురు ఉగ్రవాదులను పోలీసులు హతమార్చారు. వారి వద్దనుంచి విస్ఫోటక పదార్థాలతో ఉన్న బెల్టులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కాల్పుల్లో చనిపోయిన ఐదుగురే బార్సిలోనాలోనూ దాడికి పాల్పడ్డారని ప్రాథమికంగా నిర్ధారించారు. కాగా, ఈ దాడులకు పాల్పడింది తమ సైనికులేనని ఐసిస్ ప్రకటించింది. ఈ రెండు ఉగ్ర ఘటనల్లో 14 మంది మృతిచెందగా 100 మందికి గాయాలయ్యాయి. లాస్ రాంబ్లాస్ వద్ద వ్యాన్‌తో దాడికి పాల్పడిన ఘటనకు సంబంధించి నలుగురు అనుమానితులను పోలీసులు అరెస్టు చేశారు. అయితే.. వ్యాన్ డ్రైవర్ ఇంకా పరారీలోనే ఉన్నాడని పేర్కొన్నారు. మరింత మంది ఈ ఘటనలకు సాయం చేసుంటారనే అనుమానంతో ఉగ్రవాదుల కోసం వేట ముమ్మరం చేశారు. ఈ ఉగ్ర ఘటనల బాధితుల్లో 18 దేశాలకు (ఫ్రాన్స్, వెనిజులా, ఆస్ట్రేలియా, ఐర్లండ్, పెరూ, అల్జీరియా, చైనా సహా పలుదేశాలు) చెందిన పర్యాటకులున్నట్లు స్పెయిన్ అధికారులు తెలిపారు. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ సహా వివిధ దేశాధినేతలు ఖండించారు. కలిసికట్టుగా ఉగ్రవాదంపై పోరాటం చేయాలన్నారు.

కొత్త 'ఫిరాయింపు' సిద్ధాంతం

కేంద్ర ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్ ఆందోళన



న్యూఢిల్లీ: అధికార పార్టీలోకి ఫిరాయిస్తే చేసిన పాపాలన్నీ ప్రక్షాళన అయిపోతాయనే, నేరాలన్నీ సమసిపోతాయనే భావన పెరిగిపోతోందని కేంద్ర ఎన్నికల కమిషనర్ ఓపీ రావత్ వ్యాఖ్యానించారు. 'అధికార పార్టీలోకి ఫిరాయిస్తే తాను చేసిన నేరాలతో పాటు అన్ని అపరాధాలు తొలగిపోతాయనే భావనలో ఉన్నారు. ఈ తరహా కొత్త రాజకీయ విధానం బాగా విస్తరిస్తోంది' అని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభల సభ్యులను తమ వైపు తిప్పుకోవడం, డబ్బులు వెదజల్లి ఆకర్షించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి బెదిరించడం మొదలైనవి తెలివైన రాజకీయ నిర్వహణగా చెప్పుకోవడం పరిపాటిగా మారిందన్నారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు, మీడియా, ప్రజా సంఘాలు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్నవారు పోరాడాలి' అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల వల్ల ఎన్నికల వ్యవస్థలోకి నల్లధనం ప్రవేశించే అవకాశం ఉందన్నారు. అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) ఎన్నికలు, రాజకీయ సంస్కరణలకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన సదస్సులో రావత్ ప్రసంగించారు. ప్రైవేటు పీఆర్ సంస్థలు డబ్బులు తీసుకుని సోషల్ మీడియా ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు చురుకుగా పనిచేస్తున్నాయి. దీనిపై ఈసీ దృష్టికి సారించింది. సోషల్ మీడియా పాలసీని రూపొందిస్తోంది' అని రావత్ వెల్లడించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే వికృత చేష్ట

మహిళా ఎమ్మెల్సీపై చేయి వేసిన ఎమ్మెల్యే



ఎమ్మెల్సీపై చేయి వేసిన వీడియో దృశ్యం

బెంగళూరు: కర్ణాటకలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ,అదే పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్సీ చేయిని అసభ్యకరంగా తాకుతున్న వీడియో ఒకటి వెలుగుచూసింది. దీంతో సదరు ఎమ్మెల్యేపై అన్ని వైపుల నుంచి విమర్శలు మొదలయ్యాయి. సిల్క్ బోర్డు చైర్మన్ టీపీ రమేశ్, ఎమ్మెల్సీ వీణా అచయ్య చేతిపై తన చేయి వేయగా ఆమె వెంటనే ఆయన నుంచి విడిపించుకున్నట్లు వీడియోలో కనిపించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాదికేరిలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించిన ఈ వీడియోలో...అందరి ముందే రమేశ్, పక్కనే కూర్చున్న వీణ చేయిపై తన చేయి వేయగా, ఆమె దాన్ని తోసేసింది. అయినా రమేశ్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. ఎమ్మెల్యే తన తీరును సమర్థించుకున్నారు. 'వీణ, నేను ఒకే ప్రాంతం నుంచి వచ్చాం. ఆమె నాకు సోదరిలాంటిది. ఆ సమయంలో మా ఆరోగ్యం గురించి మాట్లాడుకుంటున్నాం. ఆమెను తాకడం వెనక ఎలాంటి దురుద్దేశం లేదు' అని అన్నారు.

ఫైవ్‌స్టార్ హోటల్‌లో కీచకుడు

- మహిళా ఉద్యోగి చీర పట్టుకు లాగిన సెక్యూరిటీ మేనేజర్
- బాధితురాలినే ఉద్యోగం నుంచి తొలగించిన యాజమాన్యం



ఉద్యోగిని చీర లాగుతున్న దృశ్యం

న్యూఢిల్లీ: రాజధాని ఢిల్లీలో మరో కీచక సంఘటన వెలుగుచూసింది. ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో సెక్యూరిటీ మేనేజర్ మహిళా ఉద్యోగిని తన గదికి పిలిపించుకుని ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. జూలై 29న జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన సీసీటీవీ పుటేజీ పలు టీవీ చానెళ్లలో ప్రసారమైంది. జూలై 31నే బాధితురాలు ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేశారు. సెక్యూరిటీ మేనేజర్ తనపై లైంగిక దాడికి ప్రయత్నించాడని మహిళ హోటల్ మానవ వనరుల విభాగానికి ఫిర్యాదుచేస్తే ఆమెనే ఉద్యోగం నుంచి తొలగించారు. లైంగిక సంబంధం పెట్టుకోవాలని అతను కొన్నాళ్లుగా ఒత్తిడి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. బర్త్‌డే పార్టీ పేరిట సెక్యూరిటీ మేనేజర్ తనను గదికి పిలిచిన తరువాత అక్కడున్న సహాయకుడిని బయటికి పంపించి, తనకు కానుకలు ఇస్తానని చెప్పాడని, ఆ తరువాత వివస్త్రను చేయడానికి ప్రయత్నించాడని తెలిపింది. బాధితురాలు ఫిర్యాదు చేసిన తరువాత పోలీసులు విచారణ జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు సమర్పించిన సీసీటీవీ పుటేజీ, ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నామని ఢిల్లీ పోలీస్ అధికారి చెప్పారు. హోటల్‌లో సదరు మహిళకు ఓ బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడని నిందితుడు పేర్కొన్నట్లు మరో అధికారి తెలిపారు. వారిద్దరి ప్రవర్తన సరిగా ఉండేది కాదని నిందితుడు ఆరోపించినట్లు చెప్పారు. మహిళపై ఆమె బాయ్‌ఫ్రెండ్ దాడి చేస్తున్న ఘటన కెమెరాలో రికార్డయిందని, దాని తరువాత అతడిని ఉద్యోగం నుంచి తొలగించారని చెప్పాడు. తన బాయ్‌ఫ్రెండ్‌కు ఉద్యోగం ఇవ్వాలని అడిగేందుకే తన వద్దకు వచ్చిందని చెప్పాడు.

శ్రీశైలం ఆలయ తలుపులకు బంగారు రేకులు


సువర్ణమయమైన ఆలయ తలుపులు

శ్రీశైలం: శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి గర్భాలయ, అంతరాలయ తలుపులకు బంగారు రేకులను అమర్చే ప్రక్రియ శుక్రవారం పూర్తయింది. గత ఆదివారం శాస్త్రోక్తంగా సంప్రోక్షణ చేసిన ఈ బంగారు రేకులను ఆలయ తలుపులకు అమర్చారు. దాతల సహకారంతో సుమారు 220 కేజీల రాగి రేకులపై 1.50 కేజీల బంగారాన్ని వినియోగించి 2.69 మైక్రాన్ల మందంతో బంగారు తాపడం చేశామని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నారాయణ భరత్‌గుప్త తెలిపారు.

'ప్రసాద్' కింద శ్రీశైలం సమగ్రాభివృద్ధికి రూ. 50 కోట్లు

ఇతర దేవాలయాల అభివృద్ధికీ పర్యాటక శాఖ ప్రణాళికలు

సాక్షి, అమరావతి: శ్రీశైలం దేవాలయం సమగ్రాభివృద్ధికి పిలిగ్రిమేజ్ రెజునివేషన్ అండ్ స్పిరిచ్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్ (ప్రసాద్) పథకం కింద కేంద్రం రూ. 50 కోట్లు మంజూరు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే శ్రీశైలంతో పాటు రాష్ట్రంలోని ఇతర దేవాలయాలను కూడా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పర్యాటక శాఖ ప్రణాళికను సిద్ధం చేసింది. సమగ్రాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. పర్యాటకానికి శ్రీశైల పుణ్యక్షేత్రం ఒక మైలురాయి కానుందని అన్నారు. మంజూరైన రూ. 50 కోట్లలో ప్రధాన దేవాలయానికి రూ. 16.50 కోట్లు, శిఖరానికి రూ.4.28 కోట్లు ఖర్చు చేస్తామని వెల్లడించారు.

సెప్టెంబరు 23 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

27న రాత్రి 7.30 గంటలకు గరుడసేవ

సాక్షి,తిరుమల: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబరు 23 నుంచి అక్టోబరు 1 వరకు జరగనున్నాయి. ఇందుకోసం టీటీడీ సమాయత్తమవుతోంది. బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు ఇప్పటికే దృష్టిసారించారు. పుష్కరిణి నీటిని తొలగించి శుద్ధి పనులు చేస్తున్నారు. ఇక బ్రహ్మోత్సవాల అనుబంధ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సెప్టెంబరు 27వ తేది రాత్రి 7.30 గంటలకు శ్రీవారి గరుడవాహన సేవ ప్రారంభించనున్నారు. ఈసారి ఉత్సవాల్లో కొత్త సర్వభూపాల వాహనం వాడనున్నారు. సెప్టెంబరు 6న పౌర్ణమి గరుడవాహన సేవను మాదిరి బ్రహ్మోత్సవ గరుడవాహన సేవగా నిర్వహించి లోటుపాట్లు గుర్తించి, సవరించనున్నారు.


శ్రీవారి గరుడ వాహనం (ఫైల్ ఫొటో)

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

తేది	ఉదయం	రాత్రి
23.09.2017	ధ్వజారోహణం(సా.6గం)	పెద్ద శేషవాహనం
24.09.2017	చిన్నశేషవాహనం	హంసవాహనం
25.09.2017	సింహవాహనం	ముత్యపుపందిరి వాహనం
26.09.2017	కల్పవృక్షవాహనం	సర్వభూపాల వాహనం
27.09.2017	మోహినీ అవతారం	గరుడ వాహనం
28.09.2017	హనుమంత వాహనం, (సా.) స్వర్ణ రథోత్సవం	గజవాహనం
29.09.2017	సూర్యప్రభ వాహనం	చంద్రప్రభ వాహనం
30.09.2017	రథోత్సవం	అశ్వ వాహనం
01.10.2017	చక్రస్నానం	ధ్వజావరోహణం

స్పోర్ట్స్, ఎన్‌సీసీ కోటా మెరిట్ లిస్ట్ విడుదల

విజయవాడ (హెల్త్ యూనివర్సిటీ): రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న స్పోర్ట్స్, ఎన్‌సీసీ కేటగిరీ అభ్యర్థుల ప్రాథమిక మెరిట్ లిస్టును డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ శుక్రవారం విడుదల చేసింది. మెరిట్ లిస్టును యూనివర్సిటీ వెబ్‌సైట్ (http://ntruhs.ap.nic.in)లో పొందుపరిచారు. మెరిట్ లిస్టుపై తమ అభ్యంతరాలను స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు 'sportsinap@gmail.com'కు, ఎన్‌సీసీ అభ్యర్థులు 'medadm2017@gmail-.com'కు ఈ నెల 19న సాయంత్రం 5 గంటల్లోగా పంపాలని రిజిస్ట్రార్ ఎస్.అప్పలనాయుడు తెలిపారు.

గ్రామీణ అర్చకుల వేతనాలు రూ.5 వేలే

సాక్షి, అమరావతి: ఆదాయం లేని ఆలయాల్లో రూ.10 వేల చొప్పున ఇవ్వాలన్న అర్చకుల వేతనాలు తగ్గించాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదని శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వనరులు లేని ఆలయాల్లో పనిచేసేవారికి పారితోషిక నిధి నుంచి రూ.5 వేలు చెల్లించడంపై గతంలో అర్చకులతో చర్చలు జరిగాయని పేర్కొంది.

2030 నాటికి దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు

కేంద్ర ఇంధన శాఖ మంత్రి పీయూష్ గోయల్

మైసూరు: సంప్రదాయ ఇంధన లభ్యత తగ్గుతున్న దృష్ట్యా 2030 నాటికి దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర ఇంధన శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. శుక్రవారం ఆయన నగరంలోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెట్రోల్, డీజల్ ఉత్పత్తి తగ్గుతుండడంతో పాటు విదేశాల నుంచి ఇంధనం దిగుమతి చేసుకోవడానికి వ్యయం కూడా పెరుగుతోందన్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. 2014తో పోలిస్తే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ సమస్యను అధిగమించామన్నారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే కర్ణాటకపై కేంద్రం వివక్ష చూపుతోందంటూ వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.

అన్ని పంచాయతీల్లో ఎల్ఈడీ బల్బులు

- త్వరలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ ఆదా పరికరాలు
- ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్

సాక్షి, విశాఖపట్నం : వచ్చే ఏడాదికల్లా రాష్ట్రంలోని 13వేల గ్రామ పంచాయతీల్లో 40 లక్షల వీధి లైట్లకు ఎల్ఈడీ బల్బులు అమర్చనున్నట్టు ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్ వెల్లడించారు. ఇంత భారీ సంఖ్యలో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటుకావడం ప్రపంచంలోనే తొలిసారన్నారు. వీటి ఏర్పాటువల్ల రానున్న పదేళ్లలో 444 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా అవుతుందన్నారు. శుక్రవారం విశాఖలోని ఓ హోటల్‌లో జరిగిన 'ఎన్‌హెన్సింగ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ' జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యుత్‌ను ఆదాచేసే 2.16 కోట్ల ఎల్ఈడీ బల్బులను గృహ వినియోగదారులకు పంపిణీ చేశామని.. పురపాలక సంఘాల్లో ఆరు లక్షల ఎల్ఈడీ వీధి లైట్లను ఏర్పాటుచేశామని వివరించారు. వీటి ద్వారా 1800 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఆదా చేయగలిగామన్నారు. రాష్ట్రంలో రైతులకు లక్ష వ్యవసాయ పంపు సెట్లను ఉచితంగా మంజూరు చేసే ప్రక్రియ ప్రారంభమైందని అజయ్‌జైన్ చెప్పారు. అలాగే, రాష్ట్రంలోని పాఠశాల భవనాలు, కోర్టులు, ఆస్పత్రులు, కలెక్టర్ కార్యాలయాలు,



విద్యుత్‌శాఖ భవనాల్లోనూ త్వరలో విద్యుత్‌ను ఆదా చేసే పరికరాలను ఏర్పాటుచేస్తామన్నారు. విద్యుత్ సరఫరా నష్టాలను 5 శాతంకంటే తగ్గించిన ఏపీఈపీడీసీఎల్.. దేశంలోనే అగ్రస్థానం నిలిచిందన్నారు.

విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) చైర్మన్ జస్టిస్ జి.భవానీప్రసాద్ మాట్లాడుతూ.. విద్యుత్ పొదుపు చర్యలను ఈఆర్సీ ప్రోత్సహిస్తుందని, వినియోగదారునిపై సాధ్యమైనంత వరకు భారం పడకుండా, విద్యుత్ సంస్థకు నష్టం రాకుండా చూస్తుందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు ఎల్ఈడీ ఫ్యాను ధరను రూ.1050కి తగ్గించారన్నారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్ మాట్లాడుతూ, తమ డిస్కం పరిధిలో 80 లక్షల ఎల్ఈడీ బల్బులను సరఫరా చేశామని, విద్యుత్ ఆదా చేసే ఫ్యాను, ట్యూబ్‌లైట్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. సదస్సులో మేఘాలయ రాష్ట్ర ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.ఎస్.రావు, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) డైరెక్టర్ జనరల్ అభయ్ భాక్రే, స్టేట్ ఎనర్జీ మిషన్ సీఈవో ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బీఈఈ కార్యదర్శి పంకజ్‌కుమార్, 29 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి ఇంధనశాఖ అధికారులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలకు తొలగిన అడ్డు

సాక్షి, అమరావతి: కారుణ్య నియామకాలకు విద్యార్హత నిబంధనలను ప్రభుత్వం స్వల్పంగా సవరించింది. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగి మరణించినా, పనిచేయలేని ఆరోగ్య సమస్యలు ఏర్పడినా కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా వారి వారసులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలని సబార్డినేట్ సర్వీసు రూల్స్‌లో ఉంది. జూనియర్ అసిస్టెంట్, టైపిస్టుల నియామకానికి గతంలో ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండేది. అయితే కంప్యూటరీకరణ నేపథ్యంలో ఈ ఉద్యోగ నియామకాలకు డిగ్రీ కనీస విద్యార్హత ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వులను సవరించింది. అలాగే కంప్యూటర్ ఆపరేట్ చేసే నైపుణ్యం ఉండాలని పేర్కొంది. చిన్న ఉద్యోగాలు చేస్తూ మరణించినా, విధివశాత్తూ పనిచేయలేని విధంగా ఆరోగ్య సమస్యల్లో చిక్కుకున్నా.. వారసులకు డిగ్రీ, కంప్యూటర్ నైపుణ్యం లేకపోతే ఉద్యోగం పొందే అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. గతంలో మాదిరిగా ఇంటర్మీడియట్‌నే కనీస విద్యార్హతగా పరిగణించాలని కోరారు. దీన్ని పరిశీలించిన ప్రభుత్వం అందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు సవరించింది. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఐదేళ్లలోపు డిగ్రీ పూర్తి చేసి రెండేళ్లలో శాఖాధిపతులు/ఏపీపీఎస్సీ నిర్వహించే కంప్యూటర్ పరీక్ష ఉత్తీర్ణులవ్వాలి అనే షరతులు విధించింది.

కరవు ప్రాంతాల్లో రైతులకు రూ. 10 వేల పింఛన్ ఇవ్వాలి

ప్రభుత్వానికి సీపీఐ లేఖ

సాక్షి, అమరావతి: కరవు నుంచి బయటపడేవరకు రైతులందరికీ నెలకు రు.10 వేల పింఛన్ ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. ఖరీఫ్ విఫలమైన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు వంద శాతం సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని, రుణమాఫీ కింద ఇంకా ఇవ్వాల్సిన నిధులన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్ కుమార్‌కు శుక్రవారం లేఖ రాశారు. ఏపీ రైతు సంఘం నాయకులతో కలిసి తమ పార్టీ ప్రతినిధులు రాష్ట్రంలోని కరవు ప్రాంతాలను ఇటీవల పర్యటించి గుర్తించిన సమస్యలను లేఖ రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. రాయలసీమలో ప్రధాన పంట వేరుశనగ పూర్తిగా వాడుముఖం పట్టిందని, వైఎస్సార్, అనంతపురం జిల్లాల్లో ఉద్యాన పంటలు నీళ్ల లేక ఎండిపోతున్నాయని, కృష్ణా, గోదావరి డెల్టాల్లో చాలినంత వర్షం లేక 45 శాతం భూమిలో కూడా పంటలు పడలేదని లేఖలో పేర్కొన్నారు. కరవు నెలకొన్న ప్రాంతాల్లో తక్షణ ఉపశమన చర్యల్ని చేపట్టాలని కోరారు.

హత్య కేసులో వీఆర్వో వద్ద సాక్ష్యానికి చట్ట ప్రకారం ఆమోదయోగ్యమే

జీవిత ఖైదు అప్పీల్‌ను కొట్టేసిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: హత్య కేసుల్లోని నిందితులు న్యాయాధికారాలు లేని వీఆర్వో ఎదుట తాము నేరం చేసినట్లుగా అంగీకారం తెలిపిన సాక్ష్యాలు చట్ట ప్రకారం ఆమోదయోగ్యమేనని హైకోర్టు స్పష్టం చేసింది. న్యాయాధికారాలు లేని వీఆర్వో ముందు హత్య కేసు నిందితులు తమ నేరాంగీకార ఒప్పుకోలుకు (ఎక్స్‌ట్రా జ్యుడీషియల్ కన్ఫెషన్) కోర్టులు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాయని ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీవీ సంజయ్‌కుమార్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం ప్రకటించింది. న్యాయాధికారి వద్ద ఒప్పులేదని చెప్పి హత్య కేసుల నుంచి నిందితులు తప్పించుకోజాలరని శుక్రవారం హైకోర్టు తేల్చి చెప్పింది. హత్య కేసులో ఇద్దరు నిందితులకు చిత్తూరు జిల్లా మదనపల్లె ఏడో అదనపు జిల్లా జడ్జి 2011లో విధించిన యావజ్జీవశిక్షను ధర్మాసనం సమర్థిస్తూ పై విషయాన్ని తెలిపింది. కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ముద్దాయిలు ఎం.మంజునాథ, మంజుల అలియాజ్ విజయ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. మేలుపట్ల గ్రామంలో వివాహిత నాగమ్మ పాల కేంద్రంలో పాలు పోసి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో ఆమెను మంజుల తన ఇంటికి తీసుకువెళ్లినట్లు సాక్ష్యాలు ఉన్నాయని హైకోర్టు పేర్కొంది. హతురాలి ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాల్ని మంజుల, మంజునాథ దోచుకుని ఆపై హత్య చేశారనే ఆరోపణలకు సాక్ష్యాలతో కింది కోర్టు నిరూపించి జీవిత ఖైదు విధించిందని హైకోర్టు తన తీర్పులో సమర్థించింది. హతురాలి శరీరంపై ఉన్న బంగారు ఆభరణాల్లో కొన్నింటిని ముద్దాయిలు విక్రయించడం కూడా కీలక సాక్ష్యమేనని పేర్కొంది. కర్ణాటకకు చెందిన మంజుల, మంజునాథలు మేలిపట్ల గ్రామంలో తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేసుకుని బంగారం కోసం వివాహిత అయిన తన సోదరి నాగమ్మను హత్య చేశారని.. హతురాలి సోదరుడు చంద్రశేఖర్ 2009లో పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మదనపల్లె కోర్టు 2011లో నిందితులు నేరానికి పాల్పడ్డారని ఇవ్వగా దానిని హైకోర్టు సమర్థించింది.

మధుమేహంతో టెన్త్ విద్యార్థిని మృతి


శ్రావణి (ఫైల్)

జూపాడుబంగ్లా: కర్నూలు జిల్లా జూపాడుబంగ్లా మండలం పారుమంచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రావణి (15) మధుమేహంతో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందింది. గ్రామానికి చెందిన బోయ తిరుపాలు, లక్ష్మీదేవమ్మ దంపతులకు కుమార్తె శ్రావణి, కుమారుడు ఉన్నారు. శ్రావణి చిన్నప్పటి నుంచి మధుమేహంతో బాధపడుతూ ఉండేది. పేదరికంలో ఉన్నప్పటికీ ఆమె తల్లిదండ్రులు అప్పులు చేసి బాలికకు వైద్యం చేయిస్తుండేవారు. శుక్రవారం తెల్లవారుజామున వ్యాధి తీవ్రం కావడంతో శ్రావణి మృతిచెందింది. విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు.. శ్రావణి మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

డాలర్ శేషాద్రికి ఊరట!

- డెప్యూటీ ఈవోపైనా కేసు ఉపసంహరణ
- బంగారు నాణేల మాయం కేసు కంచికి

సాక్షి, అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానంలో ఐదు గ్రాముల విలువైన 300 బంగారు నాణేలు మాయమైన కేసులో ఇద్దరు రిటైర్డ్ ఉద్యోగులకు ఊరట లభించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం 839, 840 జీఓలను విడుదల చేసింది. రిటైరైన సూపరింటెండెంట్ పి.శేషాద్రి (డాలర్ శేషాద్రి)తో పాటు డెప్యూటీ ఈఓ ఎ. వాసుదేవన్‌లపై కేసులను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

చైనా ఉత్పత్తులతో దేశానికి ముప్పు: వీహెచ్‌పీ

సాక్షి, హైదరాబాద్: చైనా ఉత్పత్తులతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి సురేంద్రకుమార్ జైన్ అన్నారు. బజరంగ్‌దళ్ మూడు రోజుల జాతీయ కార్యవర్గ సమావేశాలు శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి. బజరంగ్‌దళ్ అంతర్జాతీయ అధ్యక్షుడు మనోజ్‌వర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సమావేశంలో సురేంద్రకుమార్ మాట్లాడుతూ.. గోసంరక్షణ చట్టం అమలు, లవ్ జిహాద్, మత ప్రాతిపదికపైన రిజర్వేషన్లు, జాతీయ విద్యావిధానం, చైనా వస్తువుల బహిష్కరణ వంటి అంశాలపై ఈ సమావేశాల్లో సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్, ఉపాధ్యక్షుడు సుభాష్ చందర్, వీహెచ్‌పీ రాష్ట్ర ప్రచారప్రముఖ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శనివారం ॥ 19-8-2017



తినగా శెనగ!
పక్కపేజీలో...



కొత్త ప్రయాణం
సినిమా పేజీలో...





ఇంగ్లండ్‌లోని మెయిడెన్‌హెడ్ రైల్వే స్టేషన్ లో వింటన్ విగ్రహం

డాడీ వింటన్

యుద్ధంలో యోధుడెవరు? గన్ను కాల్చిన వాడా... కత్తి దించిన వాడా?
కానే కాదు. ప్రాణం కాపాడిన వాడే యుద్ధంలో నిజమైన యోధుడు.
దేవుడు ప్రేమించేది అలాంటి యోధుడినే. మనం కోరుకునేది ఇలాంటి జీవితాన్నే.
సర్ నికొలస్ వింటన్... మీ గుండెలో కట్టుకున్న 669 గూళ్లలో పక్షులకు
ఇప్పుడు రెక్కలొచ్చాయి. ఆ రెక్కల సవ్వడే మాకు వినపడుతున్న చప్పట్లు.
మీరు చేసింది కీర్తికోసం కాదు. మేము మిమ్మల్ని కీర్తిస్తున్నది మాత్రం స్ఫూర్తి కోసం!!

సూర్యుడు వెలుతురును ఇస్తాడు.
చంద్రుడు వెన్నెలను ఇస్తాడు.
అంతమాత్రాన మన జీవితాలన్నీ వెలిగిపోతున్నాయనా? కాదు!
వెలుతురు, వెన్నెల.. పైనుంచి కురిసే ఆనందాలు మాత్రమే.
మనిషి లోపల విరిసే మతాబులు వేరే ఉన్నాయి.
చిన్నారుల స్వచ్ఛమైన చిరునవ్వులు అవి.
బతుకులోని ఇక్కట్ల చీకట్లను తొలగించే చిరుదివ్వెలు అవి.
ఈ నవ్వుల దివ్వెలే లేకపోతే?
భువిపై మనుషులే కాదు..
దివిలోని సూర్యుడు, చంద్రుడు కూడా చిన్నబోతారు!
మొత్తం విశ్వానికే గ్రహణం పడుతుంది.
ఆ గ్రహణ దుఃఖం ఎలా ఉంటుందో తెలుసా?
సరిగ్గా ఎలా ఉంటుందో తెలుసా?
బోరు బావిలో బిడ్డ పడినట్లు ఉంటుంది!
పాల్లేక పసికందు డొక్కలు ఎండిపోతున్నట్లు ఉంటుంది.
పొత్తిళ్లలోని బిడ్డను ఎవరో ఎత్తుకెళ్లినట్లు ఉంటుంది.
కంకర రాళ్లను కొట్టలేక లేత చేతులు చితికిపోయినట్లు ఉంటుంది.
ఇలాంటి గ్రహణమే 1938లో లోకానికి పట్టింది!
అది జాతి విద్వేష గ్రహణం.

డెబ్బై ఎనిమిదేళ్ల సర్ నికొలస్ వింటన్.. ఒక ప్రత్యేక ఆహ్వానితుడిగా ఆ టీవీ షో కి వచ్చి కూర్చోగానే చుట్టూ ఉన్న ఆడియెన్స్ అంతా ఒక్కసారిగా లేచి నిలబడ్డారు. వాళ్లు అలా ఎందుకు లేచి నిలబడ్డారో వింటన్‌కి అర్థం కాలేదు!

వింటన్ కడుపులో 50 ఏళ్లుగా ఒక నిజం దాగి ఉంది. ఇంట్లోని అటకపై దుమ్ము పొరల్లో దాగి ఉన్న ఒక పుస్తకం అనుకోకుండా కంటపడే వరకు ఆ నిజం గురించి వింటన్ భార్యకు కూడా తెలీదు.

1938 నాటి మారణ హోమం నుంచి వింటన్ 669 మంది యూదు జాతి చిన్నారులను ఒంటి చేత్తో కాపాడాడు. అదే ఆ నిజం! ఆ పుస్తకంలో రాసి ఉన్న పేర్లు, అంటించి ఉన్న ఫొటోలు ఆ చిన్నారులవే. చెకోస్లొవేకియా నుంచి వాళ్లందరినీ భద్రంగా బ్రిటన్ చేర్చాడు వింటన్. ఆ తర్వాత, ఆ చిన్నారుల తల్లిదండ్రులలో చాలామంది, నాజీ నియంత హిట్లర్ క్రౌర్యానికి మృత్యు శిబిరాలలో బందీలై, చివరికి దుర్మరణం చెందారు.

వింటన్ డైరీని వింటన్ భార్య తన స్నేహితురాలైన ఒక చరిత్రకారిణికి ఇవ్వడంతో ఆమె ద్వారా టీవీ షో కు రమ్మని వింటన్‌కు ఆహ్వానం అందింది. వింటన్.. ఆ షో కి రాగానే గౌరవ సూచకంగా లేచి నిలబడినవారంతా.. యాభై ఏళ్ల క్రితం ఆయన కాపాడిన చిన్నారులే! వాళ్లంతా పెద్దవాళ్లయి, కొందరు తండ్రులు, తాతలు, అమ్మ, అమ్మమ్మలు కూడా అయి.. వింటన్ చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ, దగ్గరకు వచ్చి విషయం చెప్పి.. ఎంతో ఉద్వేగంగా కృతజ్ఞతలు తెలియజేస్తుంటే వింటన్ కళ్లు చెమర్చాయి.

సర్ నికొలస్ వింటన్ 2015లో తన 106 ఏళ్ల వయసులో చనిపోయారు. ఆయనలోని మానవత్వం, మంచితనమే ఆయన్ని అన్నేళ్లు బతికించిందని అనుకోవాలి. అయితే అదంత తేలిగ్గా జరగలేదు. హిట్లర్ కన్నుగప్పి ప్రపంచంలోని ఏ యూదు జాతీయుడూ బతికే పరిస్థితి లేని రోజుల్లో అంతమంది పిల్లల్ని కాపాడడం మామూలు సంగతేం కాదు.

మృత్యు శిబిరాలు

నిజానికి వింటన్ లోకం వేరు. లండన్‌లో అతడు అప్పుడప్పుడే డబ్బు కళ్ల జూస్తున్న స్టాక్ బ్రోకర్. వయసు 29. యుద్ధం వస్తే ఏ షేర్ ఎలా అప్ అండ్ డౌన్ అవుతుందన్నదే అతడి ధ్యాసంతా. అంతకు మించిన ఆలోచన ఏదైనా ఉందీ అంటే అది.. స్విట్జర్లాండ్ వెళ్లి సరదాగా స్కీయింగ్ కొట్టడం. 1938 డిసెంబరులో ఓ రోజు ఇలాగే స్విట్జర్లాండ్ బయల్దేరుతుంటే చెక్ రాజధాని ప్రేగ్‌లో ఉంటున్న మార్టిన్ బ్లేక్ అనే స్నేహితుడి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. 'వెంటనే వచ్చేయ్ నిక్.. నీకిక్కడ ఓ ముఖ్యమైన పని ఉంది' – అంతే సారాంశం.

వింటన్ ప్రేగ్ చేరేసరికి.. అక్కడంతా నాజీ సైనికులు! మొదట చెకొస్లొవేకియా పశ్చిమ ప్రాంతం సుడెటెన్‌లాండ్‌ను ఆక్రమించిన సైనికులు క్రమంగా చెక్ మొత్తాన్నీ అదుపులోకి తీసుకునే పనిలో ఉన్నారు. శరణార్థులై చుట్టుపక్కల నుంచి చెక్ దేశానికి వచ్చి తలదాచుకున్న యూదులను దొరికిన వాళ్లను దొరికినట్లుగా మృత్యు శిబిరాలకు తరలిస్తున్నారు నాజీ సైనికులు!

మాతృ హృదయాలు

'ఏమైనా చెయ్యి నిక్' అని అభ్యర్థించాడు మార్టిన్ బ్లేక్. వింటన్ ఆలోచనలో పడ్డాడు. అమాయకులైన శరణార్థి యూదు పిల్లలు అతడి కళ్ల ముందు మెదిలారు. ఆ పిల్లలకు తిండి కూడా పెట్టలేని పరిస్థితుల్లో ఉన్న తల్లులు, రక్షణ ఇవ్వలేని దుస్థితిలో తండ్రులు.. 'మేమెలా పోయినా బాధ లేదు. మా పిల్లలదే ఆలోచన. వాళ్లను బతికించండి' అన్న హృదయ విదారక విజ్ఞప్తులు వింటన్ గుండెను పిండాయి.


బ్రిటన్‌కు ఫోన్ చేసి మాట్లాడాడు. 'ఆ పిల్లలకు ఇక్కడి వారెవరైనా తల్లీతండ్రీ అయి, ఆశ్రయం ఇస్తామని హామీ ఇస్తే మాకేం అభ్యంతరం లేదు. అంతేకాదు, ఒక్కో చైల్డ్‌కి 50 పౌండ్‌ల నగదును డిపాజిట్ చెయ్యవలసి ఉంటుంది' అని బ్రిటన్‌లోని 'హోమ్ ఆఫీస్' నుంచి సమాధానం వచ్చింది. ఈ మాత్రం చాలు అని సంతోషపడిపోయాడు వింటన్.

చెక్‌లో ఒక్క మనసూ లేదు!

అప్పట్లో యాభై పౌండ్లు అంటే చిన్న మొత్తం ఏమీ కాదు. పైగా కొద్ది సంఖ్యలో కాకుండా వేలాదిగా చిన్నారులను కాపాడాలన్న పట్టుతో ఉన్నాడు వింటన్. అన్ని వేల మందికి అన్ని యాభై పౌండ్లు! పోనీ బాలల సంరక్షణకు భారీగా విరాళాలిచ్చే సంస్థలు చెక్‌లో ఉన్నాయా అంటే అవీ లేవు. ఇక తనే సొంతంగా ఒక సంస్థను ప్రారంభించాడు. 'ది బ్రిటిష్ కమిటీ ఫర్ రిఫ్యూజీస్ ఫ్రమ్ చెకోస్లొవేకియా, చిల్డ్రన్ సెక్షన్' అని పేరు పెట్టాడు. ఆ కమిటీలో అతడితో పాటు తల్లి, ఒక కార్యదర్శి, కొద్ది మంది వాలంటీర్లు ఉండేవారు. కమిటీ పేరిట విరాళాల కోసం బ్రిటన్ పత్రికల్లో ప్రకటనలు విడుదల చేశాడు వింటన్. ఆ తర్వాత ప్రేగ్‌లోని వెన్సెస్లాస్ స్క్వేర్ లోని ఒక హోటల్ డైనింగ్ రూమ్‌లో వింటన్ ఆఫీస్ ప్రారంభం అయింది.



వింటన్స్ చిల్డ్రన్: సర్ నికోలాస్ వింటన్ కాపాడిన పిల్లలు వింటన్స్ చిల్డ్రన్‌గా గుర్తింపు పొందారు. వాళ్లలో కొందరు ప్రముఖులు : **కరేల్ రీయిజ్ :** బ్రిటిష్ చలన చిత్ర దర్శకుడు; **జో షెల్సింజర్ :** కెనడా జర్నలిస్టు; **లార్డ్ ఆల్ఫ్రెడ్ డబ్స్ :** బ్లెయిర్ క్యాబినెట్‌లో మాజీ మంత్రి; **డగ్‌మర్ సిమోవా :** యు.ఎస్.విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి; **టామ్ ప్రేకర్ :** రీడర్స్ డైజెస్ట్ మేనేజర్; **హ్యూగో మారమ్ :** ప్రసిద్ధ ఏవియేషన్ కన్సల్టెంట్, ఇజ్రాయెల్ ఎయిర్ ఫోర్స్ వ్యవస్థాపకుడు; **వెరా జిస్సింగ్ :** పెరల్స్ ఆఫ్ చైల్డ్‌హుడ్



మెయిడెన్ హెడ్ రైల్వే స్టేషన్‌లోనే మరోవైపు చిన్నారులతో వింటన్ విగ్రహం. (కింద నివాళి గుచ్ఛాలు)

ఏ క్షణమైనా యుద్ధం

యూదు తల్లిదండ్రులు ఒక్కొక్కరూ వచ్చి తమ పిల్లల్ని వింటన్ చేతుల్లో పెడుతున్నారు. ఆ పిల్లల వివరాలను జాగ్రత్తగా ఒక పుస్తకంలో రాసుకోవడానికి, ఎవరి వివరాల ఎదురుగా వారి ఫొటోలను అంటించడానికి ట్రెవర్ చాద్విక్, బిల్ బరాజెట్టి అనే ఇద్దరు సహాయకులను కుదుర్చుకున్నాడు వింటన్. వీళ్లు ఇక్కడ ప్రేగ్‌లో పిల్లల్ని నమోదు చేసుకుంటూ ఉంటే అక్కడ ఇంగ్లండ్‌లో పిల్లల్ని దత్తత తీసుకోడానికి ముందుకు వచ్చిన తల్లిదండ్రులతో సంప్రదింపులకు వెళ్లి వస్తుండేవాడు వింటన్. పగలు కొంత సమయం తన స్టాక్ ఎక్స్ఛేంజీ పనులు చూసుకుంటూ, సాయంత్రాలు, రాత్రి పొద్దుపోయాక కూడా కొన్ని గంటలు పూర్తిగా పిల్లల పునరావాస బాధ్యతల్ని పర్యవేక్షించేవాడు. అయితే బ్రిటన్‌లోని హోమ్ ఆఫీస్ సిబ్బంది ఈయనలా పరుగులు పెట్టలేదు. పైగా, 'తొందరెందుకు ఓల్డ్ బాయ్, ఐరోపా సంగతి తెలియదా.. ఇక్కడంతా నింపాదిగా జరుగుతుంది' అని పనిని సాగదీసేవారు. వింటన్ బతిమాలి వాళ్ల చేత త్వరత్వరగా పనులు క్లియర్ చేయించుకునేవాడు. యుద్ధం ఏ క్షణాన్నైనా మొదలు కావచ్చని అతడికి స్పష్టంగా తెలుస్తోంది. ఆ లోపే వీలైనంతమంది పిల్లల్ని బ్రిటన్‌కు చేర్చాలన్నదే అతడి తపన.

విమానంలో, రైల్లో, ఓడలో..

1939 మార్చి 14న తొలి విమానం ప్రేగ్ నుంచి పిల్లలతో బ్రిటన్ బయల్దేరింది. మరో ఏడు బృందాలు ప్రేగ్‌లోని విల్సన్ రైల్వే స్టేషన్ నుంచి ప్రయాణం సాగించాయి. ఆ తర్వాత ఈ బృందాలు నౌకలపై ఇంగ్లిష్ చానల్ మీదుగా లండన్‌లోని లివర్‌పూల్ స్ట్రీట్ చేరుకున్నాయి. అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న 'దత్తత తల్లిదండ్రులు' జాబితాలో ఉన్న ప్రకారం ఎవరి పిల్లల్ని వారు తమ సంరక్షణలోకి తీసుకున్నారు. చివరి బృందం 1939 ఆగస్టు 2న రైల్లో లండన్ చేరుకుంది. అక్కడితో పునరావాసం దొరికిన పిల్లల సంఖ్య 669కి చేరుకుంది. పిల్లల్ని బ్రిటన్ పంపేముందు వారిని గుండెకు హత్తుకుంటున్న తల్లిదండ్రులు, అమ్మానాన్నల్ని వదల్లేక వెళుతున్న పిల్లల కన్నీళ్లు చూసి వింటన్ సంస్థ సభ్యులు కదిలిపోయారు.

చివరి ట్రైన్ మాయం!

నిజానికి 1939 సెప్టెంబర్ 1న ఇంకో బృందం బయలుదేరవలసి ఉంది. కానీ అదే రోజు హిట్లర్ పోలండ్‌ను ఆక్రమించడంతో పరిస్థితులన్నీ ఒక్కసారిగా మారిపోయాయి. దేశాల సరిహద్దులన్నిటినీ జర్మనీ తన అధీనంలోకి తీసుకుంది. ఎటూ వెళ్లే దారి లేదు. దాంతో వింటన్ ప్రయత్నాలూ ఆగిపోయాయి. కొన్ని గంటల్లోనే పిల్లలు ఉన్న ట్రైన్ మాయం అయింది. అందులోని 250 మంది పిల్లల్ని ఎవరు అదుపులోకి తీసుకున్నారో తెలీదు! వీళ్ల కోసం లివర్‌పూల్ స్టేషన్‌లో ఎదురు చూస్తున్న 250 కుటుంబాల ప్రాణాలు ఉసూరుమన్నాయి. అదృష్టం ఆఖరి నిముషంలో ముఖం తిప్పుకున్న ఆనాటి ఘటన వింటన్‌ను చాలా ఏళ్లు వెంటాడింది.

దట్ ఈజ్ లైఫ్

వింటన్ భార్య గ్రెటే ఇల్లు సర్దిస్తున్నప్పుడు అటకపై ఆ పుస్తకం బయట పడకపోయి ఉంటే బహుశా ఎప్పటికీ వింటన్‌లోని గొప్ప మానవీయత గురించి ప్రపంచానికి తెలిసి ఉండేది కాదు. ఆ పుస్తకంలో గుప్తంగా ఉండిపోయి అత్యద్భుతమైన విషయాలను గ్రెటే స్నేహితురాలి భర్త తన దిన పత్రికలో ఆర్టికల్స్‌గా ప్రచురించాడు. అవి చదివి బి.బి.సి. టెలివిజన్ యాంకర్ ఎస్తేర్ రాంట్‌జెన్ 'దట్ ఈజ్ లైఫ్' అనే ప్రోగ్రామ్ చేశారు. ఆ ప్రోగ్రామ్‌కే సర్ నికోలస్ వింటర్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి, ఆయనకు సర్‌ప్రైజ్ ఇచ్చారు! ఒక్కొక్కళ్లు ఆయన దగ్గరకు రావడం, మీరు కాపాడిన మనిషినే నేను అని చెప్పి, ధన్యవాదాలు సమర్పించడం.. టీవీ చూస్తున్న ప్రతి ఒక్కరి హృదయాన్ని పులకింపజేసింది.



1988 నాటి బి.బి.సి. షో.. 'దట్ ఈజ్ లైఫ్'లో సర్ నికొలస్ వింటన్

మానవత్వపు పరిమళాలు

మారణ హోమాలను ప్రపంచం ఎప్పటికైనా మర్చిపోతుంది. మానవత్వపు పరిమళాలు మాత్రం ప్రపంచం ఉన్నంత కాలం వీస్తూనే ఉంటాయి. వింటన్ కాపాడిన పిల్లల్లో ఒకరు ఆయనకు ఒక ఉంగరం కానుకగా ఇచ్చారు. ఆయన చనిపోయే వరకు ఆ ఉంగరం ఆయనతోనే ఉంది. యూదుల ధర్మశాస్త్రం 'తాల్మండ్'లో ఒక అద్భుత వాక్యం ఉంటుంది. ఒక జీవితాన్ని కాపాడితే, ఒక ప్రపంచాన్ని కాపాడినట్లే అని. వింటన్‌కి కానుకగా వచ్చిన ఉంగరంపై ఆ వాక్యం చెక్కి ఉంటుంది. ఆ విధంగా చూస్తే వింటన్ కాపాడిన ప్రపంచాలు తక్కువేం కాదు.

ఆత్మీయం

ఆదర్శ హనుమ



నేటి కథానాయకుల నుంచి నేర్చుకోగలిగింది, నేర్చుకోవలసిందీ ఏమున్నా లేకపోయినా, యువత హనుమను చూసి నేర్చుకోవలసింది మాత్రం చాలా ఉంది. ఆయనను పూజించడం సరే, అసలాయనను ఎందుకు పూజించాలి, ఆయన నుంచి స్ఫూర్తిగా ఏమి తీసుకోవాలో చెబితే పిల్లలే కాదు, యువకులు కూడా హనుమను ఆదర్శంగా తీసుకోవాలనుకుంటారు. అవేమిటో చూద్దాం... స్వామి కార్యాన్ని నెరవేర్చడం కోసం నూరు యోజనాల విస్తీర్ణం గల సముద్రాన్ని అవలీలగా లంఘించాడు. తాను కనీసం ఎప్పుడూ చూసి ఎరుగని సీతమ్మను గుర్తించి, ఆమె ముందు శ్రీరాముని గుణగానం చేశాడు. తనపై ఆమెకు ఏమూలో శంక మిగిలి ఉన్నదని గ్రహించి ఆకాశమంత ఎత్తుకు ఎదిగి విశ్వరూపం చూపాడు. అడ్డువచ్చిన రాక్షసులను అవలీలగా మట్టుపెట్టాడు. బ్రహ్మాస్త్రం ఏ హానీ చేయదన్న వరం ఉన్నా, రావణుని సమక్షానికి వెళ్లేందుకు ఇంద్రజిత్తు వేసిన బ్రహ్మాస్త్రానికి కట్టుబడి బ్రహ్మపట్ల తన విధేయతను చాటుకున్నాడు. లంకాధీశుని కంటే ఎత్తుగా ఉండేట్లు తన వాలంతో ఆసనాన్ని ఏర్పరచుకుని దాని మీద ఆసీనుడయ్యాడు. నిష్కారణంగా అవతలివారికి హాని తలపెడితే తమకంతకన్నా ఎక్కువ కీడు జరుగుతుందన్న వాస్తవాన్ని నిరూపించేందుకు తన తోకకు పెట్టిన నిప్పుతోనే లంకాదహనం చేశాడు. సీతజాడకోసం పరితపిస్తున్న రామునికి అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా 'దృష్టాన్ దేవి' (చూశాను సీతను) అని చెప్పి కొండంత ఉపశమనం కలిగించాడు. తాను ఆజన్మ బ్రహ్మచారి అయినప్పటికీ, ఆదర్శదంపతులైన సీతారాములను కలిపి భావితరాలకు ఆదర్శంగా నిలిచాడు. బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, చురుకుదనం, మాటకారితనం, పౌరుషం, పరోపకారం, అచంచలమైన ఆత్మవిశ్వాసం, దీక్ష, కార్యదక్షత, అపారమైన ప్రభుభక్తి, వజ్రంలా ప్రకాశించే ఆరోగ్యకరమైన శరీరం కలవాడు ఆంజనేయుడు. హనుమంతుని వంటి నమ్మినబంటు, దౌత్యవేత్త, మంత్రి మరెక్కడా కానరాడు. అందుకనే ఆయన చిరంజీవిగా.. ఆదర్శప్రాయుడిగా నేటికీ శాశ్వతంగా భక్తుల మనోఫలకంపై నిలిచిపోయాడు.

లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సర్! నేను మీకు పెద్ద అభిమానిని. రెగ్యులర్‌గా మీ లవ్ డాక్టర్ చదువుతుంటాను. నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. నేను కొన్ని రోజులుగా ఒక అమ్మాయిని హాఫ్ గర్ల్ ఫ్రెండ్‌గా ఫీల్ అవుతున్నాను. కానీ, ఒక గొడవ వల్ల నేను చాలా హర్ట్ అయ్యాను. తనకు చెప్పలేదు కానీ నాకు నేనే బ్రేకప్ చేసుకుందామని ఫిక్స్ అయ్యాను. కానీ తన ఆలోచనలు నన్ను వదలడం లేదు. తన నుంచి మెసేజ్ వస్తే రిప్లై ఇవ్వకుండా ఉండలేకపోతున్నా. మిస్ కాల్ వస్తే కాల్ బ్యాక్ చేయకుండా ఉండలేకపోతున్నా. చాలా డిస్టర్బ్ అవుతున్నా. నాకు నా భవిష్యత్, నా ఫ్యామిలీ చాలా ముఖ్యం. ఈ సమస్య వల్ల ఎందుకో భయమేస్తుంది. నిద్ర పట్టడంలేదు. ఇంకా.... నాకు ఫ్రెండ్స్ అంటే చాలా ఇష్టం, అయితే కాలేజ్ కూడా అయిపోవస్తుందని చాలా బాధగా అనిపిస్తోంది. ఏం చెయ్యాలో అర్థం కావడం లేదు. నా బాధను ఎవరితో షేర్ చేసుకోవాలో తెలియక మీకు లేఖ రాస్తున్నా. ఈ ఫోబియా నుంచి బయటికి రాలేకపోతున్నా. నీలాంబరి గారితో బాగా మాట్లాడి ఒక డజన్ అరటిపండ్లు తిని కడుపు నిండాక మంచి సమాధానం ఇవ్వండి! ప్లీజ్ సర్!!

– సమీర్



'రాక్షసుడు పండుకున్నాడా!?! నీలాంబరక్కా!'

''పండుకున్నాడురా అరటిపండా''

'ఆన్సర్ ఇవ్వడా అక్కా?'

''డజన్ మింగాడుగా ఇవాళ! డౌటే!''

'ఆ సమీర్‌కి ఆ మాత్రం తెలివి ఉండొద్దూ! మరీ డజన్ తినమని చెబుతాడా అక్కా?'

''హాఫ్ గర్ల్ ఫ్రెండ్ అన్నాడని కోపమొచ్చి గంతులు వేస్తుంటే.. నేనే చెప్పా సమీర్ ఈజ్ గుడ్ బాయ్ అని.. డజన్ తినమన్నాడని...''

'అంతటితో కోపం మింగి డజన్ మెక్కాడా అక్కా..? ఇప్పుడు ఆన్సర్ నువ్వు ఇయ్యి... భలే ఛాన్స్!'

'సమీర్ డోంట్ వర్రీ. బ్రెయిన్‌కు షుగర్ తగ్గితే ఫోబియాలు డిప్రెషన్లు వస్తాయి. నువ్వు హాఫ్ డజన్ అరటిపండ్లు తిని బీ హ్యాపీ'

''అక్కా.... ఒక రాక్షసుడు డజన్ తింటాడు.. సమీర్ అర డజన్ తింటాడు... ఇలా అయితే మా జాతి కనుమరుగు అయిపోతుంది అక్కా!' అని అరటిపండు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది.



లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాయకో సుడోకు

1				8	3		4	7
3			4	6	7	2		1
					2		3	
	4			9		1		
5		6				9		4
		7		4			6	
	2		7					
8		4	6	2	9			3
7	9		5	3				8

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

3	5	7	9	8	6	4	2	1
1	8	6	4	7	2	5	9	3
9	4	2	3	1	5	7	8	6
5	7	1	8	2	3	9	6	4
6	3	9	7	5	4	2	1	8
4	2	8	1	6	9	3	7	5
7	1	5	2	4	8	6	3	9
8	6	3	5	9	7	1	4	2
2	9	4	6	3	1	8	5	7

సెనగ తినగ



పట్టీలంటే మనకు తెలిసినవల్లా
కాళ్లకు వెండి పట్టీలు... నాల్కకు పల్లీపట్టీలు
కానీ శనగలతోనూ టేస్టీగా పట్టీలు ఒత్తుకోవచ్చు!
రోటీలంటే మన మటుకు మనం ఎరిగినవి
గోధుమరొట్టె, జొన్నరొట్టె లేదా మినపరొట్టెలే.
అయితే శనగరోటీలనూ కాల్చుకోవచ్చు!
వడలంటే మనమెరిగినవి పెసరవడలూ, గారెలే.
కానీ ఒడలు పులకరింపజేసే శనగవడలూ చేసుకోవచ్చు.
ఆత్మారాముడు... అదేనండీ సోల్ శాంతించేలా రోల్స్...
మనసు పొంగేలా శనగపొంగలీ వండుకోవచ్చు.
ఇవన్నీ తనివితీరేలా తినేయవచ్చు... తేన్చేయవచ్చు.
కానీ ఒక్కటి మాత్రం ష్యూర్...
ఈ శనగ ఐటమ్స్‌లో ఏది చూసినా... ఏది తిన్నా
అటు రుచుల వానతో... ఇటు లాలాజలవర్షంతో
నోరంతా చిరపుంజీ అయిపోవడం ఖాయం.
కాసేపట్లో ప్లేట్లోనివి మాయం అయిపోవడమూ ఖాయం.

పట్టీస్

కావల్సినవి: ఆలివ్ ఆయిల్ – టేబుల్ స్పూన్; క్యారట్ తరుగు – 2 టీ స్పూన్లు; ఉల్లిపాయ తరుగు – 2 టేబుల్ స్పూన్లు; వెల్లుల్లి రెబ్బలు – 4 (కచ్చాపచ్చాగా దంచాలి); ఉప్పు – తగినంత; ఉడికించిన సెనగలు – కప్పు; బ్రెడ్ క్రంబ్స్ పొడి – 2 టేబుల్ స్పూన్లు; నిమ్మరసం – టీ స్పూన్; సోంపు (కచ్చాపచ్చాగా దంచాలి) – అర టీ స్పూన్; మిరియాల పొడి – చిటికెడు

తయారీ: కడాయిలో ఆలివ్ ఆయిల్, కూరగాయల ముక్కలు వేసి ఉడికించాలి. ఉడికించిన శనగలను వడకట్టి, గరిటెతో లేదా పప్పు గుత్తితో వాటిని కచ్చాపచ్చాగా చిదపాలి. దీంట్లో బ్రెడ్ క్రంబ్స్ పొడి, సోంపు, ఉప్పు, నిమ్మరసం, మిరియాల పొడి వేసి కలపాలి. కూరగాయల మిశ్రమం చల్లారిన తర్వాత శనగల మిశ్రమంలో వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చేత్తో ఉండలుగా చేసి, అదిమి పెనం మీద రెండువైపులా కాల్చుకోవాలి. వడల్లాగ నూనెలో వేసి కూడా వేయించుకోవచ్చు.



గుగ్గిళ్లు

కావల్సినవి: ఉడికించిన శనగలు – కప్పు; ఉల్లిపాయ తరుగు – 2 టేబుల్ స్పూన్లు; వెల్లుల్లి రెబ్బలు – 4 (కచ్చాపచ్చాగా దంచాలి); ఉప్పు – తగినంత; ఆలివ్ ఆయిల్ – టేబుల్ స్పూన్; కరివేపాకు – రెమ్మ; నిమ్మరసం – టీ స్పూన్; నూనె – రెండు టీ స్పూన్లు; ఎండుమిర్చి – 2 ; పచ్చిమిర్చి – 1 (నిలువుగా కట్ చేయాలి); కొత్తిమీర – టీ స్పూన్; పోపు గింజలు – అర టీ స్పూన్

తయారీ: కడాయిలో నూనె వేసి, వేడయ్యాక పోపు గింజలు, ఎండుమిర్చి, కరివేపాకు, ఉల్లిపాయలు, వెల్లుల్లి వేయించాలి. దీంట్లో ఉడికించిన శనగలు, ఉప్పు వేసి కలపాలి. చివరగా కొత్తిమీర చల్లి దించాలి. పైన నిమ్మరసం పిండి సర్వ్ చేయాలి.



రోల్స్



కావలసినవి: సెనగలు – కప్పు; సెనగపప్పు – ఒకటిన్నర టీ స్పూన్; యాలకులు – 2; దాల్చిన చెక్క – చిన్నముక్క; నూనె – 4 టేబుల్ స్పూన్లు; తరిగిన ఉల్లిపాయలు – ముప్పావు కప్పు; టొమాటో తరుగు – ముప్పావు కప్పు; అల్లం తరుగు – టీ స్పూన్; పచ్చిమిర్చి తరుగు – ఒకటిన్నర టీ స్పూన్; ధనియాల పొడి – టీ స్పూన్; కారం – అర టీ స్పూన్; గరం మసాలా – అర టీ స్పూన్; చోలే మసాలా – ముప్పావు టీ స్పూన్; ఉప్పు – తగినంత; రోటీస్ – 2, గుండ్రంగా తరిగిన ఉల్లిపాయలు – కొన్ని

తయారీ: రాత్రిపూట సెనగలు కడిగి, తగినన్ని నీళ్లు పోసి నానబెట్టాలి. ఉదయాన ప్రెషర్ కుకర్‌లో వడకట్టిన సెనగలు, ఒకటిన్నర కప్పు నీళ్లు, యాలకులు, దాల్చిన చెక్క వేసి మూత పెట్టి 3 విజిల్స్ పెద్ద మంట మీద, మరో మూడ్ విజిల్స్ సన్నని మంట మీద ఉంచి దించేయాలి. కడాయి స్టౌ మీద పెట్టి నూనె వేసి, కాగాక ఉల్లిపాయలు వేయించాలి. దీంట్లో టొమాటో, అల్లం, పచ్చిమిర్చి తరుగు వేసి మూడు నిమిషాల సేపు వేయించాలి. దీంట్లో ధనియాల పొడి, కారం, గరం మసాలా వేసి మరో ఐదు నిమిషాలు ఉడికించాలి. మిశ్రమం బాగా ఉడికి, నూనె పైకి తేలాలి. అప్పుడు ఉడికిన సెనగలు, మసాలా, రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు, ఉప్పు వేసి సన్నని మంట మీద మళ్లీ ఉడికించాలి. గ్రేవీ పూర్తిగా పొడిబారేంతవరకు స్టౌ మీదే ఉంచాలి. ఒక గిన్నెలో గుండ్రంగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, చాట్ మసాలా వేసి కలపాలి. రోటీ మధ్యలో పైన ఉల్లిపాయ రింగులు, ఆ పైన సిద్ధంగా చేసుకున్న శనగల మిశ్రమాన్ని ఉంచి, రోటీ మొత్తం సెట్ అయ్యేలా స్పూన్‌తో సర్దాలి. పైన కొత్తిమీర, ఉల్లిపాయల తరుగు వేసి రోటీ చివరలు పట్టుకొని 3 సార్లు చుట్టాలి. దీని చుట్టూత టిష్యూ పేపర్‌ని చుట్టి, వెంటనే అందించాలి.

పొంగలి

కావలసినవి: సెనగలు – రెండు కప్పులు (నానబెట్టినవి); పాలు – 6 కప్పులు; బెల్లం – ఒకటిన్నర కప్పు; నెయ్యి – తగినంత; జీడిపప్పు – 10; కిస్‌మిస్ – 10; ఏలకులు – 5, కొబ్బరి తురుము – అరకప్పు.

తయారీ: ముందుగా సెనగలను నానబెట్టుకొని వాటిలోంచి ఒకటిన్నర కప్పుల శనగలను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. స్టౌ మీద మూకుడు ఉంచి అందులో కొద్దిగా నెయ్యి వేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించుకుని తీసేయాలి. తరవాత అందులోనే గోధుమరవ్వ వేయించి తీయాలి. మరికాస్త నెయ్యి వేసి, రుబ్బిన సెనగలముద్దను వేసి వేయించాలి. కొద్దిగా వేగిన తరవాత అందులో గోధుమరవ్వ, పాలుపోసి ఉడికించాలి. మిగిలిన శనగలు, బెల్లం, వేయించి ఉంచుకున్న జీడిపప్పు, కిస్‌మిస్ వేయాలి. దించేముందు కొబ్బరితురుము, ఏలకుల పొడి వేయాలి. ఇది వేడివేడిగా తింటే మంచిరుచిగా ఉంటుంది.

రోటీ



కావలసినవి: గోధుమపిండి – 250గ్రా.; సెనగలు – 100గ్రా.; ఉప్పు – తగినంత; ధనియాల పొడి – 2 టీ స్పూన్లు; జీలకర్రపొడి – 2 టీ స్పూన్లు; కారం – 2 టీ స్పూన్లు; నూనె – తగినంత.

తయారీ: సెనగలను ఒకరోజు రాత్రంతా నానబెట్టుకోవాలి. నానిన సెనగలను శుభ్రంగా నీళ్లతోకడిగి కుకర్‌లోపెట్టి నాలుగు విజిల్స్ వచ్చేదాకా ఉంచి దించేయాలి. సెనగలు చల్లారిన తరవాత మిక్సీలో వేసి మెత్తగారుబ్బుకోవాలి. ఈ మెత్తగా రుబ్బిన సెనగల ముద్దలోగోధుమపిండి వేసి కలపాలి. తరవాత ఇందులో తగినంత ఉప్పు, ధనియాల పొడి, జీలకర్రపొడి, కారం, కొద్దిగా నూనె వేసి అన్నీ కలిసేలా కలపాలి. తరవాత కొద్దిగా నీరు పోస్తూ చపాతీ పిండిలా కలుపుకుని గంటసేపు నాననివ్వాలి. తరవాత ఈ పిండిని ఉండలుగా చేసుకుని చపాతీలాగ ఒత్తి పెనం మీద వేసి నెయ్యితో కాని నూనెతో కాని కాల్చుకోవాలి. ఈ రోటీలను ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర పచ్చిమిర్చి, పెరుగు లేదా టొమాటో సాస్‌తో కాని, పుదీనా చట్నీతో కాని తింటే రుచిగా ఉంటాయి.

వడలు

కావలసినవి: శనగలు – 250 గ్రా.; పచ్చిశనగపప్పు – 100 గ్రా.; బియ్యం – గుప్పెడు; పచ్చిమిర్చి – 5; ఉల్లిపాయలు – 2; కరివేపాకు – రెండురెమ్మలు; కొత్తిమీర – చిన్నకట్ట; ఉప్పు – తగినంత; నూనె – డీప్ ఫ్రైకి సరిపడా

తయారీ: ఒకరోజు రాత్రంతా శనగలను ఒక గిన్నెలో, పచ్చిశనగపప్పు బియ్యం కలిపి మరొక గిన్నెలో నానబెట్టాలి. ఉదయాన్నేవాటిని శుభ్రంగా కడిగి నీరు ఒంపేసి, విడివిడిగానే మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా రుబ్బుకోవాలి. ఈ రుబ్బిన వాటిని ఒక గిన్నెలో వేసి అందులో పచ్చిమిర్చితరుగు, ఉల్లితరుగు, కరివేపాకు, కొత్తిమీర, ఉప్పు వేసి కలపాలి. బాణలిలో నూనె పోసి బాగా కాగాక, కలిపి ఉంచుకున్న ఈ ముద్దను వడల మాదిరిగా చేత్తో ఒత్తి, నూనెలో వేసి గోధుమరంగు వచ్చేవరకు వేయించి, టిష్యూ పేపర్‌మీదకు తీసుకోవాలి. వీటిని టొమాటో సాస్ లేదా టొమాటో కెచప్‌తో తింటే బావుంటాయి.



పిట్ట కథ

నాకు క్యూటీ కావాలి!

ఓ పదిహేను రోజులక్రితం... టైం ఎనిమిదవుతుంది... నేనింకా నిద్రలోనే ఉన్నా.. బాల్కనీ గోడ పక్కన ఓ కొత్త సవ్వడి.. ఇంతకు ముందు విన్నపక్షుల సవ్వడిలా లేదు. బలవంతంగా నిద్రలేచి తలుపు తీసి చూశాను. ఏం కనిపించలేదు. కానీ ఆ కొత్త సవ్వడి మాత్రం వినిపిస్తూనే ఉంది. మొహం కడుక్కుని స్నానం చేసే లోపు ఓ ఐదారుసార్లు వినిపించింది ఆ సౌండ్ పిట్ట మాత్రం కనిపించలేదు. ఇలా కాదని జాగ్రత్తగా సీతాఫలం చెట్టు ఆకుల మధ్యలోంచి నెమ్మదిగా చూశాను.. అప్పుడు కనిపించింది.. నేను ఊహించినట్టే ఓ కొత్త పక్షి. చాలా చిన్నగా... పిచ్చుకలో సగం సైజే ఉంది. బూడిదరంగు శరీరం... తోకమాత్రం భలే అందంగా ఉంది. నెమలీకను బీడీ సైజ్ లో కట్ చేసి అతికించినట్టుంది.

అది సీతాఫలం చెట్టు ఆకు వెనకాల దాక్కుంది.. ఆ ఆకు దానిని పూర్తిగా కవర్ చేసిందంటే అర్థం చేసుకోవచ్చు. అదెంత ఉందో. కానీ చూడ్డానికి మాత్రం భలే ముద్దుగా ఉంది. అరుపు కూడా ప్రత్యేకంగా ఉంది కాబట్టి నాకు ఆసక్తి పెరిగింది.

రెండోరోజు చూస్తే సీతాఫలం చెట్టు మీదే చిన్న గూడు కట్టుకుంది.. అసలా గూడు చూస్తే హాశ్చర్యపోతారు. కేవలం మూడంటే మూడే ఆకులతో ఎంత చక్కగా గూడు కట్టిందంటే, భలే ముచ్చటగా ఉందిలే. వెంటనే మా ఆవిడను పిలిచి చూపించాను. ముచ్చటగా కట్టుకున్న దాని ఇల్లు చూసి ముక్కున వేలేసుకుంది. మా అబ్బాయికయితే ప్రపంచ వింత చూస్తున్నంత సంబరం. వాడు స్కూల్లో టాంటాం వేశాడు తనకు కొత్త ఫ్రెండ్ అని, దాని పేరు క్యూటీ అనీ, దాని గూడు బాగుందనీ ఇలా...

క్యూటీతో చిక్కేంటంటే.. అలికిడి వినిపిస్తే గూట్లోంచి ఎగిరిపోయేది.. అందుకే మెల్లగా.. బెడ్ రూం డోర్ తీసి మెత్తగా అడుగులు వేస్తూ చిన్నగా మెడ పైకెత్తి చూస్తే దాని గూడు కనిపించేది. అందులో తలపైకెత్తి పడుకునేది. చిన్న మొహం.. పూసల్లాంటి కళ్లు.. చిన్నముక్కు.. పదేపదే చూడాలనిపించేది కానీ సెకనులో వెయ్యోవంతులో ఎగిరిపోయేది. కొన్ని రోజులు ఇదే తంతు. మేమైతే భలే ఎంజాయ్ చేస్తున్నాం ఇదంతా..

వారం రోజుల్లోనే దాంతో చిన్న అటాచ్‌మెంట్ పెరిగింది. దానికి కూడా నమ్మకం కుదిరిందేమో. ఇంతకు ముందులా మరీ వేగంగా పారిపోవడం లేదు. లేకపోతే చప్పుడు చేయకుండా చూడడం నాకు అలవాటయిందో మరి..

చెట్ల ఆకుల మధ్యలో కూర్చుని ఆ చిన్న అందమైన తోకని బోరింగ్ కొట్టినట్టు పైకీ, కిందకీ ఊపుతూ బోలెడు పాటలు పాడేది. మేం జాగ్రత్తగా తలుపు కొంచమే తెరిచి దానిని చూస్తుండేవాళ్లం. వేడివేడి టీకప్పుతో కిటికీ దగ్గర నిల్చుని బయట దానిని చూడడం నాకు గొప్పగా అనిపించేది.

ఆ మధ్య రెండు రోజులు వర్షం పడింది.

అర్ధరాత్రి మెలకువొచ్చింది.. జోరున వర్షం పడుతున్న శబ్దం నా మనసులో ఏదో అలజడి. పే...ద్ద గాలి వాన. మా తలుపు సందులోంచి సన్నగా నీళ్లు లోపలికి వస్తున్నాయ్.

అమ్మో.. ఇంత గాలివాన.. క్యూటీ ఎలా ఉందో... సిమెంట్‌తో కట్టిన ఇంట్లోకే నీళ్లొస్తున్నాయ్.. దాని ఆకుల గూడు ఎలా ఉందో! మనసులో ఒకటే దడదడ. ఫోన్‌లో టార్చ్ ఆన్ చేసుకుని నెమ్మదిగా డోర్ తెరిచి ఆకుల మధ్యలోంచి లైట్ వేసి చూశాను.

ఆశ్చర్యం.. దాని గూడు ఏమాత్రం తడవలేదు.. గాలికి దాని గూడు ఊగుతుంటే ఊయల ఊగినట్టు.. లోపల హాయిగా నిద్రపోతుంది. ఈసారి మాత్రం ఎగిరిపోలేదు.. దానిని అంత స్పష్టంగా చూడడం అదే మొదలు. ఇక నాకు ఇదే అలవాటైపోయింది.. పొద్దున్నే వాటి సవ్వడితో లేవడం... ఓసారి దాని గూట్లోకి తొంగి చూడడం.. బయటి కెళ్లి రాగానే దాన్నోసారి పలకరించడం...



ఆ చిన్న పిట్ట పుణ్యమాని మా ఇంట్లోనూ చిన్న చిన్న మార్పులు... ''ఇదిగో, పొరపాటున కూడా ఆ గోడ పక్కన ఏదీ విసిరేయకు.. దాని గూడుకి తగిలితే కష్టం. నీళ్లు.. గింజలు పెట్టావా? మరిచిపోయావా? వాడిమీద అరిచేటప్పుడు కాస్త హాల్‌లోకి వెళ్లు.. ఆ చిన్నప్రాణం భయపడితే కష్టం...'' ఇలా ఉండేవి నా హెచ్చరికలు..

మొత్తానికి నిద్రలేవడం మొదలు.. అర్ధరాత్రి దాకా దాని గురించి బోలెడు మాటలు. ఓ కుక్కనీ, పిల్లిని, చిలుకను పెంచుకునే వాళ్లలాగ మాకు ఓ బుజ్జి పిట్ట..!

ఇలా ఇరవై రోజులు గడిచాయి.

మూడు రోజుల క్రితం పొద్దున్నే దాని అలికిడి లేదు! ఏదో పోగొట్టుకున్నట్టుంది. లేచి బాల్కనీలోంచి తొంగిచూశాం. గూడు ఖాళీగా ఉంది.. ఏమైంది? పొద్దున్నే వెళ్లిపోయింటుందా?

ఆ రోజు ఇలా నాలుగైదు సార్లు చూసినా ఎప్పుడూ గూడు ఖాళీగానే కనిపిస్తోంది. నా మనసేమో కాస్త సున్నితం. అందుకే దిగులుగా ఉంది.. ఇక మా అబ్బాయి నాలుగు రోజులుగా ఒకటే ప్రశ్న ''నాన్నా.. క్యూటీ ఎక్కడికి వెళ్లింది'' అని. వారమైనా పత్తా లేదు.. రోజు రోజుకు నాకు దిగులు పెరిగిపోతోంది. ఇలా లాభం లేదని ఓ కర్ర తీసుకొచ్చి నెమ్మదిగా ఆ గూడును కదిపి చూశాం.

ఒక్కసారిగా గుండె ఝల్లుమంది. లోపల క్యూటీ నిర్జీవంగా పడుంది. తలెత్తి మిటుకు మిటుకు మంటూ చూస్తే తల పక్కకు వాలిపోయి ఉంది... జాగ్రత్తగా గమనించాను.. గూట్లో తెల్లగా పౌడర్.. చెట్టునిండా.. ఆకుల మీదకూడా. ఏం జరిగుంటుంది..? ఎవరైనా పిండి పడేసుంటారా? ఆలోచనలతో నా బుర్ర వేడెక్కిపోయింది. మా ఆవిడ రాగానే అడిగాను ఆ తెల్లపౌడర్ ఏంటని?

గుర్తు చేసుకుని చెప్పింది. నాలుగు రోజుల క్రితం మూడు ఇళ్ల అవతల ఒకరోజంతా బోర్ వేశారు.. నీళ్లు పడలేదు సరికదా.. పెద్ద శబ్దం. కింద బండ ఉందేమో.. తెల్లటి పౌడర్ కాలనీ అంతా. తను చెబుతూనే ఉంది.. బాల్కనీ తలుపుమీద.. కిటికీమీద, నేలమీద...ఒక ఇంచు మేర ఆ బూడిద పరుచుకుందనీ.. అదంతా కడిగేసరికి తల ప్రాణం కాళ్లకొచ్చిందనీ.

నాకు విషయం అర్థమైపోయింది.. ఆ పెద్ద శబ్దాలు, విపరీతంగా రేగిన బూడిద దెబ్బకు ఈ చిన్న ప్రాణం తట్టుకోలేకపోయిందనీ, ఊపిరాడక ఉన్నచోటే ప్రాణమొదిలేసిందనీ... జడివానకు, సుడిగాలికి తట్టుకునేలా గూడు నిర్మించుకుందనుకుందిగానీ, పిచ్చిది. మనుషుల సంగతి దానికేం తెలుసు? తప్పెవరిది? అమాయకంగా మా మధ్యలోకొచ్చిన ఆ చిన్ని ప్రాణానిదా? మనలాంటి జీవులు కూడా ఈ ప్రకృతిలో భాగమేనని ఆలోచించని మనుషులదా?

– వాసవీ మోహన్

సెల్ఫ్ చెక్

అభినందించటానికి మీరెంత దూరం?



ఆటల్లో గెలిచినవారు, చదువులో ర్యాంకులు సాధించినవారు, సమాజం కోసం కష్టపడి పనిచేసేవారు... ఎవరైనా ఒక మంచిపని చేసినా లేదా ఏదైనా సాధించినా కోరుకొనేది చిన్నపాటి అభినందన. ఇది లభించినప్పుడు వారు పడిన శ్రమనంతా మరచిపోతారు. అభినందించే తత్వం ఉండాలంటే ప్రేమ ఉండాలి. అసూయద్వేషాలకు దూరంగా ఉండాలి. ఇతరులను అభినందించాలంటే మీ అహం మీకు అడ్డుగా ఉందేమో ఒకసారి పరిశీలించుకోండి.

1. ఎవరైనా మంచిపని చేసినప్పుడు తప్పకుండా అభినందిస్తారు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
2. మీ అభినందనలు ఎవరికైనా తెలియచేయలేకపోతే, అంతటితో వదిలేయరు. ఎంతకాలం గడిచినా ఎప్పటికైనా వారితో మీ మనసులోని మాటను చెబుతారు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
3. మనిషి కోర్కెలకు అంతం ఉండదని మీకు తెలుసు. మీ కోర్కెలను అదుపులో పెట్టుకుంటారు. ఇతరులనుంచి ఏదీ ఆశించరు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
4. ఎదుటివారి ఎదుగుదలను ఓర్వలేరు. వారు అలా ఎందుకు అభివృద్ధి చెందాలి? అని ఆలోచిస్తుంటారు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
5. ఆనందం విలువ మీకు తెలుసు. అందుకే ఇతరులు ఏదైనా సాధించినప్పుడు మీ అభినందనల ద్వారా వారికీ సంతోషాన్ని ఇవ్వాలనుకుంటారు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
6. మీకు లభించే ప్రతివస్తువు (విద్యుత్తు, ఎలక్ట్రానిక్ వస్తువులు, హోమ్ అప్లికేషన్స్, ప్రకృతి ద్వారా లభించేవి మొదలైనవి)ను గౌరవిస్తారు. వాటిద్వారా లభించే సౌకర్యాలను అప్రిషియేట్ చేస్తారు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
7. మీరు సాధించలేని వాటి కారణాలను విశ్లేషిస్తారేకాని, వాటిగురించి ఆందోళన చెందరు. మీరు సాధించిన దానికి మిమ్మల్ని మీరే అభినందించుకుంటారు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
8. మీ దగ్గరకు ఎవరైనా సహాయం కోరి వస్తే తప్పకుండా హెల్ప్ చేస్తారు. ఎదుటివారి స్కిల్స్‌ను బయటపెట్టడానికి ట్రై చేస్తారు. వారిని ఎంకరేజ్ చేస్తారు.
   ఎ. కాదు ☐ బి. అవును ☐
9. ఇతరుల తప్పొప్పులను ఎంచటమే పనిగా పెట్టుకుంటారు. ఎదుటివారు ఎంత గొప్ప పని చేసినా అది మీ దృష్టిలో చాలా చిన్నదిగా కనిపిస్తుంది. ఇతరుల మనసు గాయపరచటం మీకలవాటు.
   ఎ. అవును ☐ బి. కాదు ☐
10. ఆత్మతృప్తి మీకుంటుంది. గడచిన జీవితం ఆనందంగానే సాగిందని నమ్ముతారు. మీకు సహాయంగా నిలిచిన అందరికీ మనసులో కృతజ్ఞతలు తెలుపుతారు.
    ఎ. కాదు ☐ బి. అవును ☐

'బి' సమాధానాలు ఏడు దాటితే మీలో అభినందించే తత్వం బాగా ఉంటుంది. స్వార్థంతో ఉండకుండా ఏదైనా సాధించిన వారిని అప్రిషియేట్ చేయగలరు. దీనివల్ల నలుగురితో మీకు పరిచయాలు ఏర్పడతాయి. మీపై మంచి అభిప్రాయం కలుగుతుంది. అన్నిటికన్నా ముఖ్యంగా మీకు సంతృప్తి మిగులుతుంది. 'ఎ' లు ఆరు దాటితే ఇతరులను అభినందించాలంటే మీకసలు నచ్చదు. అందరినీ అభినందించటం తెలుసుకోండి. చిన్న ప్రశంస గొప్ప ఆనందాన్నిస్తుంది.

కొత్త ప్రయాణం


ప్రభాస్

శ్రావణ శుక్రవారం... శుభ ముహూర్తం... ప్రభాస్ కొత్త ప్రయాణం మొదలైంది. నిన్ననే తాజా సినిమా 'సాహో' సెట్స్‌లో ప్రభాస్ ఫస్ట్ స్టెప్ వేశారు. సుజీత్ దర్శకత్వంలో ఫస్ట్ షాట్ కంప్లీట్ చేశారు. 'సాహో' కొత్త టీమ్‌తో, కొత్త స్టోరీతో రూపొందు తోంది. కానీ, సెట్ వేసిన ప్లేస్ మాత్రం పాతదే. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ స్టూడియోలో 'బాహుబలి' సెట్ వేసిన చోటే... 'సాహో' కోసం ఐదు కోట్ల రూపాయలతో సెట్ వేశారట. అందులో మొదలైన సెకండ్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొంటున్నారు. ''ఇట్స్ షూట్ టైమ్... సుమారు నాలుగున్నరేళ్ల 'బాహుబలి' ప్రయాణం తర్వాత, సరికొత్త యాక్షన్ ప్రపంచం 'సాహో'లోకి అడుగులు వేయడానికి సంతోషిస్తున్నా'' అని ప్రభాస్ పేర్కొన్నారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్‌లు నిర్మిస్తున్న ఈ సినిమాలో బీ-టౌన్ బ్యూటీ శ్రద్ధా కపూర్ హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ నుంచి ఆమె చిత్రీకరణలో పాల్గొంటారట! దావూద్ ఇబ్రహీం చెల్లెలు హసీనా పార్కర్ జీవితకథ ఆధారంగా రూపొందిన హిందీ సినిమా 'హసీనా' కోసం కొంచెం బరువు పెరిగిన శ్రద్ధా ప్రస్తుతం 'సాహో' కోసం బరువు తగ్గే పనిలో ఉన్నారట.


శర్వానంద్

జానకీనాయకుడి విజయోత్సవం

బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మించిన చిత్రం 'జయ జానకి నాయక'. రకుల్‌ప్రీత్ సింగ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. గత శుక్రవారం విడుదలైన ఈ చిత్రం విజయోత్సవం శనివారం కృష్ణాజిల్లాలోని హంసలదీవిలో జరిగింది. దర్శకుడు బోయపాటి మాట్లాడుతూ– ''పవిత్రమైన హంసలదీవిలో 'జయ జానకి నాయక' షూటింగ్ జరగడం ఈ చిత్రవిజయానికి ముఖ్య కారణమని భావిస్తున్నాం. ఈ చిత్రం విజయోత్సవం చేయడానికి ఇంతకన్నా మంచి ప్లేస్ మాకు దొరకలేదు. శ్రీనివాస్ సూపర్‌గా యాక్ట్ చేశాడు'' అన్నారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ–''మా చిత్రానికి ఘనవిజయాన్ని అందించిన ప్రేక్షకులందరికీ నా నమస్సుమాంజలి. ఇవాళ 120 థియేటర్లు పెరిగాయంటే కారణం ప్రేక్షకులు ఇచ్చిన సపోర్టే. ఇకనుంచి ఇంతకంటే మంచి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి కృషి చేస్తాను. నేను జీవితంలో


మిర్యాల రవీందర్ రెడ్డి, వాణీ విశ్వనాథ్, మండలి బుద్ధప్రసాద్, ప్రగ్యా జైస్వాల్, బోయపాటి, సాయిశ్రీనివాస్

గర్వంగా చెప్పుకొనే సినిమా ఇది. ఇలాంటి గర్వించదగ్గ చిత్రాన్ని ఇచ్చినందుకు బోయపాటి శ్రీను గారికి జీవితాంతం రుణపడి ఉంటాను'' అన్నారు. ''30 ఏళ్లుగా నన్ను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. అసలు 'హంసల దీవి' అనే ప్లేస్ ఒకటి ఉందని నాకు తెలీదు. మా బోయపాటి మమ్మల్ని తీసుకొచ్చి ఇక్కడ షూటింగ్ చేయించాడు. రెండో వారంలో సినిమా థియేటర్లు పెరగడం అంటే చిన్న విషయం కాదు. బోయపాటి సత్తా ఇది. అన్నీ తానై సినిమాని నడిపించారు'' అన్నారు జగపతిబాబు. ఈ వేడుకలో చిత్రబృందంతో పాటు కృష్ణా జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఏపీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుడే.. దసరా బుల్లోడు!

ఈ ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి', గతేడాది సంక్రాంతికి 'ఎక్స్‌ప్రెస్ రాజా' సినిమాలతో శర్వానంద్ సందడి చేశారు. ఇప్పుడీ హీరో దసరాపై కన్నేశారు. శర్వానంద్ హీరోగా మారుతి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న సినిమా 'మహానుభావుడు'. మెహరీన్ హీరోయిన్. ఓ పాట మినహా చిత్రీకరణ పూర్తయిన ఈ సినిమాను దసరాకు విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాతలు ప్రకటించారు. ఈ నెల 24న ఫస్ట్ లుక్, ఫస్ట్ టీజర్‌లను విడుదల చేస్తారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ– ''భలే భలే మగాడివోయ్' తర్వాత నాకు నచ్చిన క్యారెక్టరైజేషన్‌తో చేస్తున్న మ్యూజికల్ కామెడీ ఎంటర్‌టైనర్ ఇది. శర్వానంద్ అద్భుతంగా నటిస్తున్నారు. ఎస్.ఎస్. తమన్ మంచి పాటలిచ్చారు'' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: నిజార్ షఫీ, కూర్పు: కోటగిరి వెంకటేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: ఎన్. సందీప్, సహ నిర్మాత: ఎస్.కె.ఎన్.

లుక్... లుక్... అఖిల్ లవ్ కిక్!


అఖిల్, కల్యాణీ ప్రియదర్శన్

రోడ్డుపై రభస మొదలైంది! ఒకపక్క కార్లు తగలబడుతున్నాయ్. మరోపక్క ప్రాణాలు అరచేత పట్టుకుని కొందరు పరుగులు పెడుతున్నారు. ఇంకొందరు ఓ కుర్రాణ్ణి కుమ్మేయడానికి రెడీ అయ్యారు. అతడికి ఓ అమ్మాయి ముద్దు పెడుతోంది కదా... మిగతా లోకాన్ని మర్చిపోయుంటాడనుకున్నారు. కానీ, ముద్దుకి మురిసిపోతూనే ఆ కుర్రాడు కాలితో గట్టిగా ఓ కిక్ ఇచ్చాడు. ఓ పక్క కిస్... ఇంకో పక్క కిక్... స్టిల్ అదిరింది కదూ! కిస్ పెట్టించుకుంటూ కిక్ ఇచ్చిన ఆ కుర్రాడు అఖిల్. ఈ స్టిల్ విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో అతను హీరోగా నటిస్తున్న సిన్మాలోనిది. శుక్రవారం మధ్యాహ్నమే ఈ స్టిల్ లీక్ కావడంతో రాత్రి అఖిల్ ట్వీట్ చేశారు. ఈనెల 21న మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు. ఈ స్టిల్‌లోని అమ్మాయి హీరోయిన్ కల్యాణీ ప్రియదర్శన్. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై అక్కినేని నాగార్జున నిర్మిస్తున్న ఈ సినిమాను డిసెంబర్ 22న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ఈ సినిమా టైటిల్ ప్రకటిస్తారట!

మెహందీ.. సంగీత్... సందడి

పెళ్లికి ముందు రోజు మెహందీ (గోరింటాకు పెట్టుకోవడం) అండ్ సంగీత్... పెళ్లి తర్వాత రోజు కాక్‌టైల్ పార్టీ అండ్ రిసెప్షన్... కుటుంబ సభ్యులు, సన్నిహితుల నడుమ పర్‌ఫెక్ట్ ప్లాన్‌తో ప్రియమణి వివాహ వేడుకలు జరగనున్నాయట. ఈ నెల 23న ప్రియుడు ముస్తాఫాతో కలసి ప్రియమణి ఏడడుగులు వేయనున్నారు. అతికొద్ది మందికి మాత్రమే ఈ పెళ్లి ఆహ్వానాలు వెళ్లాయట. ఆహ్వానాలు అందుకున్నవారు చెబుతున్నదాని ప్రకారం... థీమ్ మెహందీ (అందరూ ఓ థీమ్ ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం), సంగీత్ వేడుకను 22న నిర్వహించడానికి సన్నాహాలు చేశారు. పెళ్లి తర్వాత రోజు 24న సినీ ప్రముఖులతో సహా పలువురికి కాక్‌టైల్ పార్టీ ఇస్తున్నారు. అదే రోజు రిసెప్షన్ కూడా!!


ప్రియమణి

ప్రేమ ఎంత మధురం...


చంద్రకాంత్, రాధికా మెహరోత్రా

చంద్రకాంత్, రాధికా మెహరోత్రా జంటగా గోవర్ధన్. జి స్వీయ దర్శకత్వంలో రూపొందిస్తోన్న చిత్రం 'ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం'. రఘురామ్ రొయ్యూరు సహనిర్మాత. ఈ చిత్రం మోషన్ పోస్టర్‌ను నిర్మాత బెక్కం వేణుగోపాల్ విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ– ''అమెరికాలో యాక్టింగ్ ట్రెనింగ్ తీసుకున్నవారు హీరోహీరోయిన్లుగా తీసిన ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుంది'' అన్నారు. ''సినిమాపై ప్యాషన్‌తో అమెరికాలో ఉద్యోగం వదులుకున్నాను. ఓ అందమైన ప్రేమ కథకు కాస్తంత థ్రిల్లింగ్ ఎలిమెంట్ జోడించి, తెరకెక్కించిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్న నమ్మకం ఉంది'' అన్నారు గోవర్ధన్. జి. ''యూనిట్ అందరికీ బ్రేక్ ఇచ్చే సినిమా అవుతుందనే నమ్మకం ఉంది'' అన్నారు రఘురామ్ రొయ్యూరు. తనికెళ్ళ భరణి, తులసీ, జెమిని సురేశ్ తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జితిన్ రోషన్.

ఆన్‌లైన్ గురుకుల్!

యమ్.యస్.జి. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్, ఆయన కూతురు హనీ ప్రీత్ ఇన్సాన్ ప్రధాన పాత్రల్లో రూపొందనున్న చిత్రం 'యమ్.యస్.జి. ఆన్‌లైన్ గురుకుల్'. గుర్మీత్ 50వ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ చిత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ మాట్లాడుతూ– ''సోషల్ మీడియాలో జరుగుతున్న చెడును నిర్మూలించే ఒక సైబర్ పోలీసాఫీసర్ పాత్రను ఇందులో పోషిస్తున్నాను. సినిమాల ద్వారా మంచి సందేశం ఇవ్వడంతో పాటు సేవా కార్యక్రమాలు కూడా చేయడం నాకిష్టం. ఇటీవల ఉత్తర భారతదేశంలో రక్తదానం, అవయవదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలను చేశాం. ఇప్పుడు హైదరాబాద్‌లో స్టార్ట్ చేసి దక్షిణ భారతదేశంలో కూడా చేయాలనుకుంటున్నాం'' అన్నారు. ఆదర్శ వివాహాలు చేసుకున్న భార్యాభర్తలకు ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందజేశారు.


గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్

సాక్షి స్పోర్ట్స్
శనివారం 19-8-2017



సొంతగడ్డపై భారత్ చాలా బలమైన జట్టు

భారత్‌లో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌లో ఆస్ట్రేలియాకు పెద్ద సవాల్ ఎదురు కానుందని ఆ జట్టు మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ అభిప్రాయపడ్డాడు. టెస్టులతో పోలిస్తే వన్డేల్లో పిచ్‌లు కాస్త మెరుగ్గా ఉంటాయి కాబట్టి హోరాహోరీ పోరు సాగవచ్చన్న క్లార్క్... సొంతగడ్డపై టీమిండియాను ఓడించడం అంత సులువు కాదని అన్నాడు. కోహ్లి నాయకత్వంలో అన్ని రంగాల్లో ఈ జట్టు పటిష్టంగా కనిపిస్తోందని చెప్పాడు. అశ్విన్‌లో అపార ప్రతిభ ఉంది కాబట్టి ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్‌లో కూడా రాణించగలడని క్లార్క్ అన్నాడు.

అయ్యో... అర్జున!

వివాదాస్పదమవుతున్న జాతీయ క్రీడా పురస్కారాలు • ఎంపికలో లోపించిన పారదర్శకత • నిరాశలో నిజమైన అర్హులు



దీపా మలిక్... రియో పారాలింపిక్స్ షాట్‌పుట్‌లో రజతం నెగ్గి వార్తల్లో నిలిచిన అథ్లెట్. అంతేకాదు పారాలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి భారత మహిళగానూ ఖ్యాతికెక్కింది. అయితే ఇటీవలి రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డుల జాబితాలో తన పేరు లేకపోవడం ఆమెను తీవ్ర అసంతృప్తికి గురి చేసింది. ఎందుకంటే ఆమెతో పాటే రియోలో పతకం నెగ్గిన దేవేంద్ర జజరియాకు ఇప్పుడు అవార్డు దక్కబోతోంది మరి.

ఇక భారత అగ్రశ్రేణి మోటార్ రేసింగ్ డ్రైవర్ గౌరవ్ గిల్ అయితే ఏకంగా ప్రభుత్వంపైనే విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టాడు. అర్జున అవార్డుల కోసం తన క్రీడను పరిగణలోకి తీసుకోకపోవడం దారుణమంటున్నాడు. ఓ క్రికెటర్ పది మంచి బంతులు వేయగానే అతనికి 'అర్జున' దక్కుతుందని.. ఇదో పెద్ద జోక్ అని రెండు సార్లు ఆసియా పసిఫిక్ ర్యాలీ చాంపియన్‌గా నిలిచిన గిల్ వ్యంగ్యంగా మాట్లాడాడు.

ఇక టెన్నిస్ డబుల్స్ ఆటగాడు రోహన్ బోపన్న ఎంతగా పేరు గడించినా ఇప్పటికీ అతనికి అర్జున దక్కలేదు. ఈసారి కూడా అతడి పేరును అఖిల భారత టెన్నిస్ సంఘం నామినేట్ చేయకపోవడం అతడిని ఆగ్రహానికి గురిచేసింది.

అసలు దేశంలోని ఆటగాళ్లంతా గర్వించదగ్గ స్థాయిలో ఉండాల్సిన ఈ క్రీడా అవార్డులపై ఏడాదికేడాది ఇలా విమర్శలు ఎందుకు పెరుగుతున్నాయి? అవార్డుల కమిటీ తమ ఎంపికలో ఎలాంటి అంశాలను లెక్కలోకి తీసుకుంటుంది?

సాక్షి క్రీడా విభాగం

ప్రతీ ఏడాది జాతీయ క్రీడా అవార్డుల ప్రకటన, వాటితో పాటు వివాదం వెంట రావడం పరిపాటిగా మారిపోయింది. ఈసారి కూడా అదే మళ్లీ జరిగింది. కేంద్ర క్రీడా శాఖ ఓ వైపు ఈ విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకుంటోంది. అయినా 'ఈ అవార్డులు పూర్తిగా రాజకీయమైపోయాయి.. నీకు అవార్డు రావాలంటే సంబంధాలను పెంచుకోవాల్సిందే' అనే అభిప్రాయం కూడా రోజురోజుకూ పెరుగుతోంది. ఎందుకంటే ప్రతీసారి అర్జున, రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న అవార్డుల ప్రకటన వెలువడగానే అసంతృప్తుల గళాలు కూడా ఎక్కువవుతున్నాయి. కొందరైతే కోర్టు మెట్లు కూడా ఎక్కాల్సి వస్తోంది. దేశం తరపున ఆడి పతకాలు సాధించేందుకు తమ జీవితాన్ని పణంగా పెడుతున్నా ఎలాంటి గుర్తింపు రాకపోతే ఎలా అనేది వారి ఆవేదన. ప్రభుత్వం నుంచి ఓ చిన్న గుర్తింపు తమ ఇన్నేళ్ల కష్టాన్ని మరిచిపోయేలా చేస్తుందనేది నిరాదరణకు గురవుతున్న అథ్లెట్ల ఆశ. దేశ అత్యున్నత క్రీడా పురస్కారం 'ఖేల్‌రత్న' జాబితాలో తన పేరు లేకపోవడంతో దీపా మలిక్ కమిటీ అవార్డుల కమిటీ తీరును విమర్శించింది. ఎందుకంటే పారాలింపిక్స్‌లో దేశానికి వచ్చిన పతకాలు నాలుగు. ఇందులో మరియప్పన్ తంగవేలు, దేవేంద్ర జజరియాలు స్వర్ణం సాధించారు. దీపా రజతం, వరుణ్ భటి కాంస్యం దక్కించుకున్నారు. ఇందులో దేవేంద్రకు అత్యున్నత క్రీడా పురస్కారం దక్కనుంది. 'నా ప్రతిభ ఎందుకు మిగతా వారికన్నా తక్కువగా కనిపించింది. ఈ క్రీడల్లో పతకం సాధించిన తొలి మహిళగా నేను పేరు తెచ్చుకున్నాను. కనీసం ఆ గొప్పతనాన్ని కూడా గౌరవించకపోతే ఎలా?' అని దీపా ప్రశ్నించింది. మరోవైపు భారత టాప్ ర్యాలీ డ్రైవర్ గౌరవ్ గిల్ అర్జున అవార్డు విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాడు. నిజానికి మోటార్ రేసింగ్‌ను కేంద్రం అసలు ఓ క్రీడగానే భావించడం లేదు. ఇప్పటిదాకా ఒక్క రేసర్ కూడా అర్జునను దక్కించుకోలేదు. కేవలం రెండేళ్ల కిందటే కేంద్రం రేసింగ్‌ను గుర్తించింది. భారత్ నుంచి తొలి ఫార్ములావన్ డ్రైవర్‌గా నిలిచిన నరైన్ కార్తికేయన్‌కు మాత్రం 2010లో పద్మశ్రీ దక్కింది. క్రికెటర్లు ఎప్పుడో ఒక్కసారి మెరుగ్గా ఆడినా అతడికి వెంటనే అర్జున దక్కడం ఎంతవరకు సబబని 35 ఏళ్ల గౌరవ్ ప్రశ్నించాడు. నిజానికి క్రికెట్ ఒలింపిక్ క్రీడ కాకపోయినా ప్రతీ ఏడాది వారికి మాత్రం అవార్డులు దక్కుతుంటాయని అన్నాడు. ఇక అర్జున కోసం గడువు లోపల తన పేరును కేంద్రానికి పంపకపోవడంతో అఖిల భారత టెన్నిస్ సంఘం (ఐటా)పై డబుల్స్ స్టార్ రోహన్న బోపన్న విరుచుకుపడ్డాడు. గతంలోనూ తన విషయంలో 'ఐటా' ఇలాగే వ్యవహరించిందని జూన్‌లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్‌ను గెలుచుకున్న బోపన్న తెలిపాడు. అయితే భారత్ తరపున కనీసం ఆసియా క్రీడలు లేదా కామన్వెల్త్ క్రీడల్లో ఎలాంటి పతకం సాధించని బోపన్న పేరును ప్రతీసారి కమిటీ తిరస్కరిస్తోందని 'ఐటా' చెబుతోంది. ఏదేమైనా భారత క్రీడాభిమానుల్లో మాత్రం అవార్డీల ఎంపిక వ్యాపారంగా మారిపోతోందని, దీన్ని సమూలంగా మార్చాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు.



దీపా మలిక్ అప్పీల్...

రియో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన తన పేరును ఖేల్‌రత్న అవార్డు కోసం మరోసారి పరిశీలించాలంటూ పారాలింపియన్ దీపా మలిక్ ప్రత్యేక విజ్ఞప్తి చేసింది. ఒలింపిక్స్ జరిగిన ఏడాది ఎక్కువ మందికి ఈ అవార్డు ఇచ్చే అవకాశం ఉంది కాబట్టి తాను మళ్లీ అప్పీల్ చేస్తున్నట్లు ఆమె చెప్పింది. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కూడా ఆమెకు మద్దతుగా కేంద్రానికి లేఖ రాశారు. ఇప్పటి వరకైతే అవార్డుల కమిటీ ఇచ్చిన జాబితాకు కేంద్ర క్రీడా శాఖ ఇంకా ఆమోద ముద్ర వేయలేదు. అయితే దీప పేరును పరిశీలించే అవకాశం లేదని కమిటీలో ఒక సభ్యుడు వెల్లడించినట్లు సమాచారం. రియోలో పతకం సాధించిన పారాలింపియన్లు అందరికీ అవార్డు ఇవ్వలేమని చెప్పిన ఆయన, దేవేంద్ర జజరియాకు ఇది రెండో ఒలింపిక్ స్వర్ణమనే విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు తమకు శిక్షణ ఇచ్చారంటూ ఒకరికంటే ఎక్కువ మంది కోచ్‌ల పేర్లను ద్రోణాచార్య అవార్డుకు సిఫారసు చేసే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాక్సర్ అఖిల్ కుమార్ అభిప్రాయపడ్డాడు. వారిపై 420 కేసు పెట్టాలని అతను ఘాటుగా వ్యాఖ్యానించాడు. మహిళల బాక్సింగ్‌లో ముగ్గురు అర్జున అవార్డీలు ఉండగా, ఐదుగురు ద్రోణాచార్యలు ఎలా ఉంటారని అతను ప్రశ్నించాడు.

మారాల్సిందే..

అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖేల్‌రత్న అవార్డును అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న ఒక్క ఆటగాడికి మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు ఇది ముగ్గురు, నలుగురికి ఇస్తున్నారు. మున్ముందు ఆరుగురి దాకా వెళుతుందేమో? గడువు ముగిసిన తర్వాత కూడా ఆటగాళ్ల పేర్లను సిఫారసు చేయడాన్ని క్రీడా శాఖ మానుకోవాలి. 1960 నుంచి 1980 దశకం వరకు అర్జున అవార్డు విజేతలు వీటిని చాలా గొప్పగా భావించేవారు. ఇప్పటి పరిస్థితుల్లో అర్జున, ద్రోణాచార్య అవార్డులకు విలువ లేకుండా పోయింది. త్వరలోనే ఖేల్‌రత్న కూడా ఇదే ఒరవడిలోకి వస్తుందేమో.

'తమ'వారికి సడలింపులు

2003లో ఖేల్‌రత్న కోసం ముందుగా అంజూ బాబీ జార్జి ఎంపికయ్యింది. అయితే డబుల్ ట్రాప్ షూటర్ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ఏథెన్స్ ఒలింపిక్స్‌లో దేశం నుంచి తొలి వ్యక్తిగత రజతం సాధించడంతో అంజూకు బదులు రాథోడ్‌కు ఈ అవార్డు ఇచ్చారు. నిజానికి నాలుగేళ్లకోసారి జూలై-ఆగస్టు మధ్య ఒలింపిక్స్ జరుగుతాయి. అయితే అప్పటికే జాతీయ క్రీడా అవార్డుల ప్రతిపాదన గడువు కూడా ముగుస్తుంది. కానీ ప్రభుత్వం అత్యుత్సాహంతో నిబంధనలను పక్కనబెట్టి రాథోడ్‌కు ఇచ్చింది. ఆ తర్వాతి ఏడాదికి అంజూను ఎంపిక చేశారు. తదనంతరం కూడా ఇలాంటి వ్యవహారాలు జరిగాయి.

మిల్కా సింగ్ తిరస్కరణ...



2001లో అథ్లెట్ రచనా గోవిల్, జిమ్నాస్ట్ కల్పనా దేవ్‌నాథ్‌లకు అర్జున అవార్డులు ఇవ్వడాన్ని ఆసియా డిస్కస్ చాంపియన్ అనిల్ కుమార్ కోర్టులో సవాల్ చేశాడు. దీంతో రామనాథన్ కృష్ణన్, ప్రకాశ్ పదుకొనే, సునీల్ గావస్కర్‌లాంటి మేటి క్రీడాకారులు సెలక్షన్ కమిటీలో ఉండాలని కోర్టు అభిప్రాయపడింది. అదే ఏడాది దిగ్గజ అథ్లెట్ మిల్కా సింగ్ కూడా తనకు ఆలస్యంగా లభించిన జీవితకాల సాఫల్య పురస్కారాన్ని తీసుకునేందుకు నిరాకరించారు. తన స్థాయికి ఏమాత్రం సరితూగని వారితో కలిసి ఆ అవార్డును స్వీకరించలేనని తేల్చి చెప్పారు.

కోర్టు కేసులూ ఉన్నాయి



గత కొన్నేళ్లుగా కోర్టు కేసులు క్రీడా శాఖను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. మనోజ్ కుమార్ పేరుతోనే ఉన్న మరో బాక్సర్ డోపింగ్‌కు పాల్పడితే... కపిల్‌దేవ్ నేతృత్వంలోని కమిటీ పొరపాటు పడి సీనియర్ బాక్సర్ మనోజ్ కుమార్ పేరును అర్జున జాబితా నుంచి తొలగించింది. ఈ విషయంలో మనోజ్ ఢిల్లీ హైకోర్టుకు వెళ్లాడు. కానీ మనోజ్ పేరును జాబితాలో చేర్చేందుకు రెండోసారి సమావేశం కావడానికి కమిటీ అంగీకరించలేదు. అయితే కోర్టు మాత్రం అతడికి అవార్డు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది.



ఆగస్టు 18, 2008... విరాట్ కోహ్లి భారత్ తరఫున తొలి వన్డే ఆడిన రోజు. దంబుల్లాలో శ్రీలంకతో జరిగిన ఆ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి కోహ్లి 12 పరుగులు చేశాడు. ఇప్పుడు తొమ్మిదేళ్ల తర్వాత కోహ్లి ఒక సూపర్ స్టార్. ఒకదాని తర్వాత మరో రికార్డును బద్దలు కొడుతూ ఈతరంలో నంబర్‌వన్‌గా గుర్తింపు తెచ్చుకున్న బ్యాట్స్‌మన్.

9 ఏళ్ల తర్వాత...

మరోసారి దంబుల్లాలో మ్యాచ్‌కు సిద్ధమైన వేళ కోహ్లి తన తొలి మ్యాచ్‌ను గుర్తు చేసుకుంటూ తాను ఆనాడు కూర్చున్న కుర్చీతో ఒక ఫొటోను పోస్ట్ చేశాడు. 'ఇదే రోజు ఇదే మైదానంలో ఇదే కుర్చీతో అలా ప్రస్థానం మొదలైంది. భారత క్రికెట్‌తో తొమ్మిదేళ్లు! చాలా గొప్పగా అనిపిస్తోంది' అని కోహ్లి వ్యాఖ్య జోడించాడు. భారత్, శ్రీలంక జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆదివారం దంబుల్లా మైదానంలో జరిగే తొలి వన్డేతో ప్రారంభమవుతుంది.

బీసీసీఐకి రూ. 190 కోట్ల నష్టం!

టి20 ప్రపంచ కప్ నిర్వహణా భారం





ముంబై: టి20 మ్యాచ్‌లు అంటేనే ప్రపంచ క్రికెట్‌లో అదో రకం క్రేజ్... ఇక ప్రపంచ కప్ అంటే ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. భారత్‌లో ప్రపంచ కప్ అంటే ప్రేక్షకుల వీరాభిమానం, ప్రకటనల జోరు కలగలిసి బీసీసీకి భారీ ఆదాయం తెచ్చిపెట్టాలి. కానీ క్రికెట్ ప్రేమికుల దేశంలో తొలిసారి నిర్వహించిన టి20 ప్రపంచ కప్ బోర్డుకు ఆర్థికంగా నష్టాలే తెచ్చి పెట్టిందట! 2016 మార్చి, ఏప్రిల్‌లో దేశంలోని వేర్వేరు వేదికలపై టి20 వరల్డ్ కప్ జరిగింది. ఈ టోర్నీ వల్ల బీసీసీఐ రూ. 190 కోట్లు నష్టపోయిందని ఇటీవలి ఒక నివేదిక బయట పెట్టింది. దీనిపై కొద్ది రోజుల బీసీసీఐ-సీఓఏ మధ్య జరిగిన ప్రత్యేక సమావేశంలో చర్చ కూడా జరిగింది కానీ పరువు పోతుందనే ఆలోచనతో బోర్డు ఈ అంశాన్ని దాచి పెట్టినట్లు సమాచారం. తొలిసారి సర్వీస్ ట్యాక్స్ రూపంలో భారత ప్రభుత్వానికి బోర్డు రూ. 150 కోట్లు చెల్లించాల్సి రావడమే ఇందుకు ప్రధాన కారణం. పైగా భద్రత పేరుతో మ్యాచ్ జరిగిన వేదికలకు ఒక్కోదానికి రూ. 40 లక్షల చొప్పున కూడా అందజేశారు. సాధారణంగా మన దేశంలో పోలీసులకు భద్రత కోసం రూ. 7-10 లక్షల మధ్య చెల్లిస్తూనే ఉంటారు. అయితే ఈ 40 లక్షల కోసం బోర్డు కనీసం ఐసీసీ నుంచి అనుమతి కూడా తీసుకోలేదు. దాంతో ఈ మొత్తాన్ని తిరిగి ఇచ్చేందుకు ఐసీసీ అంగీకరించలేదు.

జోహ్రి విహారం...: మరోవైపు బీసీసీఐ సీఈఓ హోదాలో రాహుల్ జోహ్రి చేస్తున్న ఖర్చులపై బోర్డు ఆఫీస్ బేరర్లు గుర్రుగా ఉన్నారు. బోర్డు కార్యదర్శి, కోశాధికారి ఖర్చుల గురించి సీఓఏ ఫిర్యాదు చేయడంతో ఆగ్రహంతో ఉన్న వారు, కలిసి కట్టుగా జోహ్రిపై విమర్శలు ఎక్కు పెట్టారు. గత ఏడాది జూన్‌లో జోహ్రి సీఈఓగా ఎంపికయ్యారు. ఈ 14 నెలల కాలంలో ఆయన ప్రయాణ ఖర్చులే రూ. 70 లక్షలు ఉన్నాయి. అధికారిక కార్యక్రమాల పేరు చెప్పి 125 రోజులు ఆయన విదేశాల్లోనే ఉన్నారు. దీనికి రోజుకు 500 డాలర్ల అలవెన్స్‌తో రూ. 41 లక్షలు ఖర్చు చేశారు. రోజుకు కనీసం రూ. 20 వేల అద్దె ఉండే ఖరీదైన హోటళ్లలో ఉంటూ వసతి కోసమే రూ. 16 లక్షలు చెల్లించారు. భారత్‌లో పర్యటించిన సమయంలో డీఏ, ఇతర ఖర్చులు కలిపి ఆయన ఖాతాకు ఏకంగా రూ. 38 లక్షలు వెళ్లాయి. దీనిని తీవ్రంగా పరిగణిస్తున్న ఆఫీస్ బేరర్లు ఎదురుదాడికి సిద్ధమవుతున్నారు. వీటికి తోడు ముంబైలో జోహ్రి ఇంటి అద్దె నెలకు రూ. 5 లక్షలు కూడా బీసీసీఐనే చెల్లిస్తుండటాన్ని వారు తీవ్రంగా తప్పు పడుతున్నారు.

సెమీస్‌లో సానియా జంట



ఒహాయో: సిన్సినాటి ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత స్టార్ సానియా మీర్జా-షుయె పెంగ్ (చైనా) ద్వయం సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సానియా-షుయె పెంగ్ జోడీ 6-3, 6-7 (1/7), 10-3తో ఇరీనా కామెలియా బేగూ-రలూకా ఒలారు (రొమేనియా) జంటపై విజయం సాధించింది. మరోవైపు ఇదే టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న (భారత్)-ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జంట క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. రెండో రౌండ్‌లో బోపన్న-డోడిగ్ ద్వయం 5-7, 7-5, 10-8తో కబాల్ (కొలంబియా)-ఫాబియో ఫొగ్నిని (ఇటలీ) జోడీపై గెలిచింది.

యు ముంబా విజయం

లక్నో: ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా శుక్రవారం ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో యు ముంబా జట్టు 37-34 తేడాతో యూపీ యోధను ఓడించింది. యు ముంబా నుంచి రిశాంక్ దేవడిగ 14 రైడ్ పాయింట్లతో కీలకంగా నిలిచాడు. యూపీలో షబీర్ 13 పాయింట్లు సాధించినా ఫలితం లేకపోయింది. ప్రథమార్ధం ముగిసేసరికి యోధ జట్టు 15-12తో ఆధిక్యంలో నిలిచింది. ఇదే జోరును చివరి ఏడు నిమిషాల వరకు కూడా కొనసాగించిన యూపీ జట్టు 31-28తో పైచేయి సాధించింది. అయితే ఈ సమయంలో యు ముంబా అనూహ్యంగా పుంజుకుంది. వరుసగా ఏడు పాయింట్లు సాధించి యోధకు షాక్ ఇచ్చింది. మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్‌పాంథర్స్ 30-28 తేడాతో బెంగళూరు బుల్స్‌పై నెగ్గింది. శనివారం జరిగే మ్యాచ్‌ల్లో తెలుగు టైటాన్స్, యు ముంబాతో... యూపీ యోధ, హర్యానా స్టీలర్స్‌తో తలపడతాయి.



బెంగళూరులో కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) ఆధ్వర్యంలో జరిగిన తిమ్మప్పయ్య ట్రోఫీ అఖిల భారత టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన ఆంధ్ర జట్టు. గుజరాత్‌తో జరిగిన ఫైనల్లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా ఆంధ్ర జట్టుకు టైటిల్ లభించింది. గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 365 పరుగులకు ఆలౌట్‌కాగా... ఆంధ్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 526 పరుగులు చేసింది. అఖిల భారత స్థాయిలో ఆంధ్ర క్రికెట్ జట్టు ఓ టోర్నమెంట్‌లో చాంపియన్‌గా నిలవడం ఇదే తొలిసారి.

ఇంగ్లండ్ 514/8 డిక్లేర్డ్


కుక్

బర్మింగ్‌హామ్: వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు (డే అండ్ నైట్)లో ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 514 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అలిస్టర్ కుక్ (407 బంతుల్లో 243; 33 ఫోర్లు) కెరీర్‌లో నాలుగో డబుల్ సెంచరీ సాధించడం విశేషం. కెప్టెన్ జో రూట్ (136) కూడా సెంచరీ చేయగా, మలాన్ (65) రాణించాడు. కుక్ అవుట్ కాగానే ఆ జట్టు ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. విండీస్ బౌలర్లలో ఛేజ్‌కు 4 వికెట్లు దక్కాయి.

ఫాల్క్‌నర్‌కు చోటు

మెల్‌బోర్న్: వచ్చే నెలలో భారత్‌తో జరిగే ఐదు వన్డేలు, మూడు టి20ల కోసం ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. పేస్ ద్వయం జేమ్స్ ఫాల్క్‌నర్, నాథన్ కౌల్టర్ నైల్ తిరిగి జట్టులోకి వచ్చారు. మరో పేసర్ మిషెల్ స్టార్క్ గాయం కారణంగా దూరమయ్యాడు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 13 వరకు ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. రెండు జట్లకు స్టీవ్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. చెన్నై, బెంగళూరు, నాగ్‌పూర్, ఇండోర్, కోల్‌కతాలో వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక హైదరాబాద్, రాంచీ, గువాహటిలో మూడు టి20లు నిర్వహిస్తారు.